శ్రీ స్వతంత్రానందనాథ విరచిత

శ్రీ మాతృకాచక్రవివేకః

ఆంధ్రవివరణ

డా॥ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి



ప్రకాశకులు :

సాధన గ్రంథ మండలి, తెనాలి.

 [వెల : రు. 15—00

శ్రీ స్వతంత్రానందనాథ విరచిత

శ్రీ మాతృకా చక్ర వివేకః

ఆంధ్రవివరణ

డా. పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి



ప్రకాశకులు :


సాధన గ్రంథ మండలి, తెనాలి.

 [వెల : రు. 15—00

*
**


అక్షయ

హేమంతము



స్వర్ణలక్ష్మీ ప్రింటర్సు,
మార్వాడీగుడి వద్ద, తెనాలి.

1987



THIS BOOK IS

PUBLISHED WITH THE FINANCIAL ASSISTANCE OF

TIRUMALA TIRUPATI DEVASTHANAMS

UNDER THEIR SCHEME

AID TO PUBLISH RELIGIOUS BOOKS

శ్రీ మాతృకాచక్రవివేకము

శ్రీ స్వతంత్రానందనాథుని రచన మాతృకాచక్ర వివేకము. ఈ ఉత్తమ గ్రంథమును నాగరాక్షరములతో అరువది ఏండ్ల క్రితము ప్రచురించినారు. అది ఇప్పుడు లభ్యము కాదు

మాతృకలనగా ఏబది అక్షరములు. ఇవే పంచాశత్ పీఠములని సహస్రనామములలో కలదు. ఇవి శ్రీచక్రమున ఇమిడియున్నవి. ఈ గ్రంథమునంత మాత్రమున శాక్తాద్వైత పరమనిగాని, శివాద్వైతపరమనిగాని భావించ వీలు లేదు. మాండూక్యమున గల జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయాతీతములను వివేచించి, ఈ అవస్థలను శ్రీ విద్యాపరముగా సమన్వయము చేయుట వలన ఈ గ్రంథము శ్రేష్ఠమైనది.

కొంత గ్రంథమునకే టీకనిచ్చితిని. అవే పదములు పునరావృత్తములగుటచే శేషించిన శ్లోకములకు వివరణను మాత్రమే ఇచ్చితిని.

ఈ గ్రంథప్రచురణకు ద్రవ్యసహాయము నిచ్చిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమువారికి నా కృతజ్ఞతలు. ఇట్టి గ్రంథముల ప్రచురణకు చేయూతనిచ్చుచున్న శ్రీ దేవస్థానమువారు చిరస్మరణీయులు.

దీనిని సర్వాంగసుందరముగా స్వల్పకాలముననే ప్రచురించిన సాధన గ్రంథ మండలి వ్యవస్థాపకులగు బ్రహ్మశ్రీ బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారికి నా ధన్యవాదాలు.

గ్రంథకర్త

నివేదన

శ్రీ మాతృకాచక్ర వివేకము



ప్రణమామి మహాదేవీం మాతృకా పరమేశ్వరీం ।
కాం హల్లోహలోల్లోల కలనాశమకారిణీం ॥

విద్వద్వరిష్ఠులు బ్ర.శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు. సంస్కృతాంధ్రములయందు విద్వచ్ఛిరోమణులబుద్ధుల సైత మెచ్చట ప్రవేశింపజాలక నిలిచిపోవునో అట్టి తావు లందు 'నల్లేరుపై బండి నడకమాకు' అనుచు నిరాఘాటముగ 'నహి ప్రతిగా' నిర్దుష్ట వైఖరిని సాగిపోవు శ్రీశాస్త్రిగారి బుద్ధివైభవము నైదుష్యము సర్వదేశ ప్రసిద్ధములు.

ఈ మాతృకాచక్రవివేకము సంస్కృతమున శ్రీ స్వతంత్రానందనాథులచే రచింపబడినది నటకణికాయ మివవృత్తః' అన్నట్లు - సర్వవేదాంతసారమును. సృష్టి స్థితి లయములను, జాగ్రత్, స్వప్న, సుషుప్తులను-బ్రహ్మ, విష్ణు, మహేశులను - అన్నిటిని మాతృకయందే వారు చూపించి నారు. 'మాతృత్వాత్ సర్వశాస్త్రాణాం మాతృకేతి నిగద్యతే' సర్వశాస్త్రములకు జననియగుటచే అక్షర

సమామ్నాయమునకు ఆదిక్షాంతవర్ణ సముదాయమునకు మాతృక' అని పేరు. మాతృకలు శ్రీచక్రమున ఇమిడి యున్నవి. ఇవే పంచాశత్పీఠములు.

శ్రీ స్వతంత్రానందనాథులవారు తమ గ్రంథమున మాతృక ఇట్లున్నది కనుక జాగ్రత్ స్వప్న సుషుప్తులు అట్లు ఏర్పడుచున్నవని, బ్రహ్మ, విష్ణు, మహేశాను లట్లున్నారు గనుక మాతృక ఇటు లేర్పడినదనియు- సర్వమునకు మాతృక కారణము సర్వము మాతృకకు కారణము అని మాతృకకు చాల నిగూఢమైన పండిత సమ్మతమైన విద్వజ్జనైక వేద్య మైన మహార్థమును నిర్వచించియున్నారు.

సంస్కృతభాషయందున్న యీ గ్రంధము ఎవలో కొలదిమంది పండితులకు మాత్రమే తనలోని అనర్ఘ విషయ రత్నములను వెల్లడించుచుండగా- ఇట్లు కాదని దీనిని ఆంధ్రీ కరించి సాధారణులు సైతము ఇందలి విషయమును గ్రహించి మేలొందవలెనని శ్రీశాస్త్రిగారు దీనిని ఆంధ్రీకరించినారు. ఆంధ్రీకరించుటయే కాదు. శ్రీ శాస్త్రిగారీ గ్రంథమును ఆంగ్లీకరించినారు. ఆంగ్లమున ముద్రణ జరుగుచున్నది.

ఈ గ్రంథము 'మంత్రాలకు చింతకాయలు రాలు తాయా' అనే వారికి 'ఔను-రాలుతాయి. ఇలారాలుతాయి


ఈ కారణంగా అసామర్థ్యం మంత్రానికి ఏర్పడుచున్నది. అనే వివేకం కలిగిస్తుంది.

మా మండలి తరపున శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాము. సాధక పాఠకుల కీగ్రంథము పరమోపకారము కాగలదు. అచిరకాలములో సర్వాంగసుందరముగా ముద్రించిన స్వర్ణలక్ష్మీ ప్రింటర్సు, తెనాలి వారికి మా కృతజ్ఞతలు.

అక్షయ
హేమంతము

ఇట్లు
బులుసు సూర్యప్రకాశశాస్త్రి
వ్యవస్థాపకుడు . సాధన గ్రంథమండలి

శ్రీ చక్రమ్



శ్రీ లలితా పంచకమ్

శ్లో॥ ప్రాతః స్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథులమౌక్తిక శోభినాసం
ఆకర్ణ దీర్ఘనయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశం ॥

శ్లో॥ ప్రాత ర్భజామి లలితా భుజకల్పవల్లీం
రక్తాంగుళీయ లసదంగుళి పల్లవాఢ్యాం
మాణిక్య హేమవలయాంగద శోభమానాం
పుండ్రేక్షు చాపకుసుమేషు సృణీ ర్దధానాం॥

శ్లో॥ ప్రాత ర్నమామి లలితా చరణారవిందం
భక్తేష్టదాన నిరతం భవసింధుపోతం ।
పద్మాసనాది సురనాయక పూజనీయం
పద్మాంకుశ ధ్వజసుదర్శన లాంఛనాఢ్యం ॥

శ్లో॥ ప్రాత స్తువే పరశివాం లలితాం భవానిం
త్రయ్యంతవేద్య విభవాం కరుణా నవద్యాం
విశ్వస్య సృష్టివిలయస్థితి హేతుభూతాం
విశ్వేశ్వరీం నిగమవా ఙ్మనసాతి దూరామ్ ॥

శ్లో॥ ప్రాత ర్వదామి లలితే తవపుణ్యనామా
కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి
శ్రీశాంభవీతి జగతాం జననీపరేతి
వాగ్దేవతేతి వచసా త్రిపురేశ్వరీతి ॥

శ్లో॥ యశ్శ్లోకపంచక మిదం లలితాంబికాయాః
సౌభాగ్యదం సులలితం పఠతి ప్రభాతే ।
తస్మై దదాతి లలితాఝడితి ప్రసన్నా
విద్యాం శ్రియం విమలసౌఖ్య మనంతకీర్తిం ॥

ఇతి శ్రీశంకరాచార్యకృత శ్రీ లలితా పంచకం సంపూర్ణమ్

శ్రీః

శ్రీ మాతృకాచక్ర వివేకః

సంజ్ఞావివేకః ప్రథమః

శ్రీ గురుభ్యోనమః

జాగ్రత్సుషుప్తి కృత రక్షిణ వామపార్శ్వాం
స్వప్న స్వభావ పరిక్లుప్త జఘన్యభాగాం
తుర్యాతితుర్య ఘటితాసన హృత్ప్రదేశాం
ప్రాణేశ్వరీం పరశివస్య పరామృశామః॥ ౧

శ్రీ గణేశాయ నమః - శ్రీ పితృభ్యో నమః

శిష్యమస్తక నిరంతరస్థితం
చిత్సుఖామృత పయోధికారణం
శ్రీ గురోరరుణ పాదపంకజం
సేవకాళి కులసంకలం భజే।

నమస్తేజస్త్రయీసర్గ విశ్రాంతిస్థాన శక్తయే
తదుత్తీర్ణోర్ధ్వ విశ్రాంతిస్ఫూర్తయే గురుమూర్తయే।

జాగ్రత్సుషుప్తికృత దక్షిణవామ పార్శ్వాం = జాగ్రత్సుషుప్తులచేత చేయబడినటువంటి కుడియెడమ భాగములు గలిగినట్టిది, స్వప్న భావ=స్వప్నభావముచేత, పరిక్లృప్త=కల్పింపబడిన, జఘన్య భాగాం=యోనిభాగముగా గలిగినట్టిది, తుర్యాతితుర్య = తుర్యాతితుర్యముల చేత, ఘటిత = కల్పింపబడిన, ఆననహృత్ప్రదేశాం = ముఖ హృదయ భాగములు గలిగినది, పరశివ = పరశివుని యొక్క, ప్రాణేశ్వరీం = ప్రాణేశ్వరిని, పరామృశామః= విమర్శించుచున్నాము.

సుషుప్తి నివర్తించిన పిమ్మట ఘటపటాదులను చిత్తుకంటె భేదముగా అనుసంధానదశలో కలదు. జాగ్రత్ సుషుప్తులచేత క్రమముగా నిరూపించబడిన దక్షిణ వామ పార్శ్వములు కలిగినటువంటిది జాగ్రత్ క్రియారూపమై నందున దక్షిణభాగము, శరీరమందు దక్షిణభాగము కర్మ ప్రధానము. నిష్క్రియాత్మకమగు వామభాగము స్త్రీ భాగము సుషుప్తి నివర్తించనిదిగా నుండగా మనస్సులో కలుగు భేదసంసారము స్వప్నము. ఆ స్వప్నావస్థచే కల్పించ బడినది యోనిభాగముగా కలిగినటువంటిది. స్వప్నము, సుషుప్తి జాగ్రన్మధ్యదైనను వికల్పసృష్టికి స్థానమైనందున యోనిత్వ మొప్పెను. సుషుప్తి సంసారముయొక్క గర్భదశ. స్వప్నము ప్రసవదశ. జాగ్రత్ను ప్రవృత్తిదశగా తెలియు

నగును. ఈ ప్రకారము శరీరచక్రమందు జీవునియొక్క అవస్థా త్రయాత్మకమగు త్రికోణమును అనుసంధానముచేసి, ఆ శరీర మందే శివత్రికోణముయొక్క అనుసంధానమును చెప్పు చున్నారు.

తుర్యమనగా నాలుగవదశ చైతన్యమునకు వ్యాప్తి గలదు. జీవునియొక్క అవస్థాత్రయమందు చిత్తే కారణముగా గల చైతన్యమునకు తిరిగి చిన్మయముగా అనుసంధానదశ యగు తుర్యమును విచారించగా తుర్యమందు చిద్వ్యాప్తిగా అవస్థాత్రయమున్నప్పటికిని అవస్థాత్రయమందు విచిత్రము లేక ఏకరసముగా నుండుటవల్ల ఏకవిధత్వమే తుర్యమునకు చెప్పబడెను తుర్యమును అతిక్రమించినది తుర్యాతీతము. సంసారకళచే తాకబడక శుద్ధమై అంతర్ముఖమైన చిద్విశ్రాంతి యీ రెంటిచేత క్రమముగా ముఖ హృదయభాగములుగా యేర్పడినటువంటిది తురీయమునకు జాగ్రదాది దశలయందు విజృంభించు చైతన్యమును కబళించుట వలన ముఖత్వము చెప్పబడెను. ముఖము చర్వణవ్యాపారము కలది. దశలకు ప్రాణభూతమైనందున హృదయత్వము నిరూపించబడెను జాగ్రదాది దశాచతుష్టయముగా భావించి చతురశ్రచక్రముగా నైనను లేక, తుర్యమందున జాగ్రదాది త్రైవిధ్యోపాధినిబట్టి శివజీవ త్రికోణములు రెండును కలసికొనుటచే షట్కోణ చక్రముగాగాని శరీరమందు భావించి, చక్ర నాభిస్థానమైన

హృదయదేశమందు తుర్యాతీతవిశ్రాంత్యాత్మకముగా ప్రాణ కళచే స్ఫురింపుచున్నటువంటిది. చతురంగినిగా గాని, షడం గిని గా గాని పరశివునియొక్క ప్రాణేశ్వరిని పరామర్శచేయు చున్నాము. పరశివస్య ప్రాణేశ్వరీం అని, పరశివునికి సత్తా సంపాదకురాలుగా జెప్పుటచే యీ పంచావస్థలకు పరమందు అఖండరూపమగు పరశివదశ ఒకటి అంగీకరించినందువలన శివాధిక్యము చెప్పబడుచున్నది ప్రాణేశ్వర అనుటవలన అట్టి పరశివదశ కూడ ఈవిమర్శశక్తి అధీనముగానే ఉండుటవలన శక్తికి కూడా అధిక్యము పరిగ్రహింపబడెను. నమస్కారాది సమస్త క్రియలను ఆలోచించగా విమర్శగర్భితములే గనుక పరామర్శించుచున్నామనిరి.

స్పర్శ స్వరోల్లిఖిత జాగర సుప్త్యవస్థాం
అంతస్థ సూచిత సుషుప్త్యుదిత ప్రబోధాం।
ఊష్మోక్త జాగర దశోదిత సుప్త్యవస్థాం
మంత్రోత్కరస్య జననీం మనసా విశామః॥ ౨

స్పర్శలచేత, స్వరములచేత బోధింపబడిన జాగర, సుషు ప్త్యవస్థలు కలిగినటువంటివి అంతస్థలచేత బోధించబడిన సుషుప్తి దశయందు పుట్టిన జాగ్రత్ కలిగినటువంటిది, ఊష్మలచేత చెప్పబడిన జాగ్రద్దశయందు పుట్టిన సుషుప్తి దశ కలిగినటువంటి మంత్రసముదాయమునకు కారణభూతు రాలైన మాతృకను మనస్సుచేత విశామః = విచారించు చున్నాము.

'క' మొదలుకొని 'మ' వరకు గల స్పర్శలతో స్పృష్టిప్రయత్నముండును. అకారము మొదలుకొని విసర్గ వరకు గలవి స్వరములు. ఉచ్చారణయందు సంకోచమునకు వికాసబాహుళ్యము వలన అని అర్థము. స్పర్శలచే జాగర మును, స్వరములచే సుషుప్తిని తెలుపుచున్నటువంటివి. య ర ల వ లు అంతస్థలు. అంతస్థలచే సుషుప్తిదశయందు పుట్టిన ఘటపటాద్యనుసంధానరూపమగు స్వప్నమును తెలుపు చున్నటువంటిది. శ ష స హ లు ఊష్మలు ఊష్మలచే జాగ్రద్దశయందు పుట్టిన సుషుప్తి అను అవస్థను తెలుపు చున్నటువంటిది. అనగా జాగ్రత్ ఊర్ధ్వమందు సుషుప్తికి పూర్వమందు కలుగు యోగనిద్ర అను పేరుగల తుర్యావస్థను తెలుపుచున్నదనుట ఇంకను సమస్త లౌకికాలౌకిక మంత్ర సముదాయమునకు కారణభూతురాలైన మాతృకను ఏకాగ్ర చిత్తముచే అనుసంధానము చేయుచున్నాము. ఇచట క్షకారము చెప్పకున్నను కూటాక్షరమైన క్షకారము తుర్యా తీతమును తెలుపుచున్నదని వివక్షింపబడినది.

సంకోచ సంశ్రయణ వర్జన భావభంగ్యా
జాగ్రత్సుషుప్తి దశయోర్గమకౌ ప్రయత్నే
ద్వౌ స్పృష్టతా వివృతతే విదితౌ సుధీభిః
స్పర్శస్వరాక్షరగతౌ పరిశీలయామః॥ 3

సంకోచ భంగ్యా=సంకోచముయొక్క, సంశ్రయణ= పరిగ్రహించుట, వర్జన=త్యాగముల యొక్క, భావ= స్వభావముయొక్క, భంగ్య = ప్రకారముచేత, జాగ్రత్సుషుప్తిదశయోః = జాగ్రత్సుషుప్తిదశలకు, గమకౌ= జ్ఞాపకములైన, స్పర్శస్వరాక్షరగతౌ=స్పర్శస్వరాక్షరముల యందు ఉన్నటువంటి, స్పృష్టతావివృతతే=స్పృష్టతా వివృతత అనునటువంటివి, సుధీభిః = పండితులచేత, విదితే = తెలియ బడిన, ద్వే = రెండైనటువంటి ప్రయత్నే = ప్రయత్నములను, పరిశీలయామః = పరిశీలించుచున్నాము.

సంకోచముయొక్క పరిగ్రహణము, సంకోచము యొక్క వర్జనము, ఈ రెండు భావములయొక్క ప్రకారము చేత అనగా సాదృశ్యముచేత జాగ్రత్సుషుప్త దశలను సూచించుచున్న స్పృష్టతా వివృతతా అను రెండుప్రయత్నములు, స్పర్శ స్వరాక్షరములయందు కలవని పండితులచే తెలుసుకొన బడెను, అట్టివాటిని పరిశీలించుచున్నాము స్పృష్టతా అనగా- కంఠతాల్వాదులయొక్క ఊర్ధ్వాధోభాగ సంఘట్టనరూప వర్ణోచ్చారణ ప్రయత్నము. వివృతత అనగా సంఘట్టితములైన కంఠాది భాగద్వయముయొక్క విఘటన ప్రయత్నము. ఘటపటాదులను గ్రహించు జాగ్రత్ యందు స్వాత్మకు సంకోచభావము. విశ్రాంతిస్థానమైన సుషుప్తియందు పూర్ణభాసము అనుభవవేద్యము. అందుచే

జాగ్రత్స్వప్నములకు స్పర్శ స్వరములచే సంకోచగ్రహణము, సంకోచత్యాగము సాదృశ్యముగా బుద్ధిమంతులచే అంగీకరించబడినది వర్ణములు అవస్థాసూచకము లైనప్పటికిని వర్ణోచ్చారణ ప్రయత్నములు కూడా సాదృశ్యమును సూచించుచున్నవి. ఇట్లు అవస్థలకు, వర్ణములకు, ఉచ్చారణప్రయత్నములకు సాదృశ్యమును పరిశీలించుట సమాధి యని ఉపదేశింపబడెను.

స్పృష్టి ర్యవర్గ విషయా వివృతత్వయుక్తా
స్పృష్ట్యన్వితా వివృతతా చ శవర్గనిష్ఠా
తౌ స్వప్నతుర్యదశయో ర్గమకౌ ప్రయత్నౌ
వేతౌ స్మరామ్యసకలా పరిపూర్తి పూర్త్యోః॥ ౪

యవర్గవిషయా=యవర్గయందు ఉన్నటువంటి, స్పృష్టి=స్పృష్టతాప్రయత్నము, వివృతత్వయుక్తా=వివృతత్వముతో కూడుకొన్నది, శవర్గనిష్ఠా = శవర్గమందున్నటువంటి, వివృతాచ = వివృతప్రయత్నము. స్పృష్ట్యన్వితా = స్పృష్టతతో కూడుకొన్నది, ఏతౌ=ఆ రెండైన, అసకలాపరిపూర్తిపూర్త్యోః = అసమగ్రమైన సంకోచభావము, అసమగ్రమైన పూర్ణభావము కలిగినటువంటి, స్వప్నతుర్యదశయోః = స్వప్న తురీయదశలకు, గమకౌ = బోధకములైన, ప్రయత్నౌ = ప్రయత్నములను, స్మరామి = స్మరించుచున్నాను.

యవర్గోచ్చారణయందున్న స్పృష్టతాప్రయత్నము వివృతత్వముతో కూడుకొన్నది. అనగా మిశ్రప్రయత్నము. ఇచ్చట స్పృష్టత ప్రధానము, వివృతత అప్రధానము. శవర్గ యందున్న వివృతత, స్పృష్టతతో కూడుకొన్నది. ఇచట వివృతతకు ప్రాధాన్యము, స్పృష్టతకు అప్రాధాన్యము. అనగా యవర్గోచ్చారణయందు స్పృష్టతాప్రయత్నము వివృతత్వముతో సంకీర్ణమైనందునవలన పూర్ణస్పృష్టతగాక ఈష త్స్పృష్టతగా నుండెను శవర్గోచ్చారణయందున్న వివృతతా ప్రయత్నము కూడ స్పృష్టతాసంకీర్ణమైనందువలన పూర్ణము గాక ఈషద్వివృతత్వమే అందువలననే ఈ రెండుప్రయత్న ములు అసమగ్ర సంకోచభావము, అసమగ్రపూర్తిభావము లైన స్వప్నతుర్యదశలను సూచించుచున్నవి ఈషత్సంకోచ రూపమైన స్వప్నమునకు ఈషత్స్పృష్టత, ఈషత్పూర్ణరూప మైన తుర్యమునకు ఈషద్వివృతతయు.

పూర్ణైవ పూర్తి రవికల్పపదే సుషుప్తౌ
జాగ్రత్యపూర్తి రపి సంసృతిధామ్ని తద్వత్
జాగ్రత్సుషుప్తి సమవాయపదే తురీయే
స్వప్నే చ తాదృశి తయోరసమగ్రతైవ॥ ౫

అవికల్పపదే = నిర్వికల్పకక్ష అయినటువంటి, సుషుప్తౌ సుషుప్తియందు, పూర్తిః = పూర్తి, పూర్ణైవ = పూర్ణ మైనదే, సంసృతిధామ్ని = సంసారపదమైన, జాగ్రతి =

జాగ్రతయందు, అపూర్తిరపి = సంకోచభావము కూడ లేద్వాత్ =అట్టి పూర్ణమైనదే, జాగ్రత్స్వషు.. పదే=జాగ్రత్స్వషుప్తులు కలుసుకున్న, తురీయే = తురీయమందు, తాదృశి = అటువంటి, స్వప్నేచ = స్వప్నమందును, తయోః = ఆ పూర్త్యపూర్తులకు, అసమగ్రతైవ = సమగ్రత లేకపోవుటయే,

నిర్వికల్పకక్ష్య అయిన సుషుప్తియందు బాహ్యాభ్యంతరేంద్రియములు విశ్రాంతిని పొందుటవల్ల పూర్తి పూర్ణముగా నుండును. వికల్పములు లేకపోవుటయే నిరాఘాటమైన పూర్ణభావము, ఇట్లు అనుభవమే ప్రమాణము ఘటపటాద్యనుసంధానరూపమైన జాగ్రతయందు అపూర్తి కూడా పూర్ణముగా నుండును. గాఢ వికల్పోదయ స్థానమైనటువంటి, విశ్రాంతి లేనటువంటి సంసారపదమైన జాగ్రతయందు సంకోచభావము సమగ్రముగా నుండును. గాఢవికల్పోదయమే మహాసంకోచ సమర్పకమని అనుభవమే ప్రమాణము జాగ్రత్స్వషుప్తి సమవాయ పదమగు మిశ్రపదమైన తురీయమందునుకూడి మిశ్ర పదమైన స్వప్నమందును పూర్తి అపూర్తులకు పూర్ణత లేదు. విచారించగా తురీయమందు విశ్రాంతి లక్షణమైన సుషుప్తికే వ్యాప్తి అయినప్పటికిని చైత్యానుసంధానముండుటచే వికల్ప సంబంధ ముండుటవలన జాగ్రతగూడ అనుసరించి ఉండుటచే

మిశ్రత్వమేగాని స్వప్నము వికల్పప్రాధాన్యమైనది తురీయము విశ్రాంతి ప్రాధాన్యమైనది. జాగ్రత్సుషుప్తి సమవాయ మున్నంతమాత్రముచేత రెండును ఏకరూపముకాదు అయి నప్పటికిని మిశ్రత్వ వివక్షమాత్రమే ఇచట సామ్యముగా చెప్పబడినది. తుర్యమందు పూర్తికి అసామగ్ర్యము. స్వప్న మందు అపూర్తికి అసామగ్ర్యమని యోచించవలెను.

స్వప్నః సుషుప్త్యనుగతో నను జాగ్రదేవ
తుర్యంచ జాగ్రదనువృత్త సుషుప్తిరేవ
స్వప్న స్తథా చ సతి జాగ్రత ఏవ భేదః
తుర్యాదశాపి చ తథైవ సుషుప్తి భేదః॥ ౬

స్వప్నః=స్వప్నము, సుషుప్త్యనుగతః = సుషుప్తిని అనుసరించినటువంటి, జాగ్రదేవ నను = జాగ్రద్దశయే, తుర్యంచ=తుర్యముకూడ, జాగ్రదనువృత్త సుషుప్తిరేవ = జాగ్రత్‌ను అనుసరించిన సుషుప్తియే, తథాచ సతి=అప్రకార మగుచుండగా, తుర్యాదశాపిచ=తుర్యదశయును, సుషుప్తి భేద ఏవ=సుషుప్తి భేదమే.

స్వప్నమనగా ఏ ప్రకారముగా జాగ్రత్‌లో ఘటపటా దులు గ్రహించబడునో, స్వప్నమునకూడ ఆ ప్రకారమే గలవు. విశేషమేమనగా స్వప్నమునందు సుషుప్తియొక్క అనువృత్తి కలదు. జాగ్రత్‌లో లేదు. తురీయమనగా

సుషుప్తియే. సుషుప్తియందువలెనే తురీయమందును. విశ్రాంతి యొక్క ఉపలంభమువలన విశేషమేమనగా తురీయమందు జాగ్రత్ యొక్క అనువృత్తి ఉండును. సుషుప్తియందు లేదు. ఈ ప్రకారము విశేషము అల్పముగా నున్నందున స్వప్న తుర్యములకు జాగ్రత్సుషుప్తి శేషిత్వము తెలియదగినది.

జ్ఞానాత్మ నాంతరుదితే ఖలు బోధసుప్తీ
స్వప్న స్తురీయమితి నామ విశేషభాజా
బాహ్య క్రియాత్మకతయో దితయో స్తయోస్స్య
దాఖ్యా ప్రబోధ ఇతి సుప్తిరితి ప్రసిద్ధా॥ 2

బోధసుప్తీ = జాగ్రత్సుషుప్తులు, అంతః = అభ్యంతర కక్ష్యయందు, జ్ఞానాత్మనా = జ్ఞానరూపముచేత, ఉదితేఖలు = పుట్టినవగుచుండగా, స్వప్న ఇతి = స్వప్నమని, తురీయమితి= తురీయమని, నామవిశేషభాజా = నామవిశేషములను పొందినవి, బాహ్యే = బాహ్యేంద్రియకక్ష్యయందు, క్రియాత్మకతయా = క్రియారూపముచేత, ఉదితయోః = పుట్టినటువంటి, తయోః = ఆ జాగ్రత్సుషుప్తులకు, ప్రబోధ ఇతి=జాగ్రత్ అని, సుషుప్తిరితి=సుషుప్తి అని, ఆఖ్యా = పేర్లు, ప్రసిద్ధా =ప్రసిద్ధమైనవి.

జాగ్రత్సుషుప్తులు మునుదుగా అభ్యంతరకక్ష్యయందు జ్ఞానరూపముచేత పుట్టినవగుచుండగా స్వప్నమని తురీయమని నామవిశేషములను పొందినవి. పిమ్మట బాహ్యేంద్రియకక్ష్య

యందు క్రియారూపముచేత పుట్టినవగుచుండగా ఆ జాగ్రత్సు షుప్తులకే ప్రబోధమని, సుషుప్తియని పేర్లువచ్చెను. ఇందుచే అభ్యంతరేంద్రియాను సంధానము క్రియారూపమని తెలియ వలెను సంసారమేమి!, విశ్రాంతియేమి! ముందుగా అభ్యం తరేంద్రియాను సంధాన సహితమై పిమ్మట బాహ్యేంద్రియ పదమును పొందును. సమస్త భావము శివశక్త్యాత్మకముగుటచే జ్ఞానక్రియా రూపమని భావము. ఈప్రకారము జ్ఞానజాగ్రత్, క్రియాజాగ్రత్, జ్ఞానసుషుప్తి, క్రియాసుషుప్తి పునఃపునః జాగ్రదాది దశాచతుష్టయాత్మకమైనటువంటి తుర్యాతీతము నాభిగాగల కాలచక్రముయొక్క పరిభ్రమణమును అనుసంధా నము చేయుతగినది.

జాగ్ర ద్బహిర్విలసనం నను భేద సృష్టేః
స్వప్నోంతరుల్లసన మిత్యుభయీ దశైవ
తుర్యాభిధాన ముపయా త్యవిభేద సృష్టౌ
సృష్టిద్వయస్య జని విశ్రమభూ స్సుషుప్తిః.

భేదసృష్టేః-భేదరూప ప్రకృతి సంసారము యొక్క బహిర్విలసనం = బాహ్యేంద్రియ కక్షయందు భాసించుట, జాగ్రత్ =జాగ్రద్దశ, అంతరుల్లసనం=అంతరింద్రియకక్షయందు స్ఫురించుట, స్వప్నః = స్వప్నము, ఇత్యుభయీ దశైవ= ఇట్లు జాగ్రత్స్వప్న రూప దశాద్వయమే, అవిభేద సృష్టౌ= నివృత్తిరూపమైన అభేదసృష్టియందు తుర్యాభిధానం=తుర్య

మను పేరును, ఉపయాతి = పొందుచున్నది, సృష్టిద్వయస్య = భేదాభేదరూప సృష్టిద్వయమునకు, జనివిశ్రమభూః = ఉత్పత్తి విశ్రాంతులకు స్థానమైనది, సుషుప్తి = సుషుప్తి.

బాహ్యేంద్రియ కక్ష్యయందు భేదరూపమైన ప్రవృత్తి సంసారముయొక్క అవభాసనము జాగ్రత్. అంతరింద్రియ కక్ష్యయందు అభేదరూపప్రవృత్తి సంసారముయొక్క అవభాసనము స్వప్నము. ఈ రెండు అవస్థలు జీవునియొక్క సంసారభూమిక అని తెలుసుకొనవలెను, ఈ జాగ్రత్స్వరూప దశాద్వయమే అవి భేదసృష్టియందు అనగా, నివృత్తిరూప సంసారమందు తుర్యమను పేరును పొందుచున్నది. సుషుప్తి స్వభావమును చెప్పుచున్నారు భేదసృష్టికి ఉత్పత్తిస్థానమును అభేదసృష్టికి విశ్రమస్థానమును ఐనది సుషుప్తి. సుషుప్తి మొదలుకొని జాగ్రద్దశవరకు పదత్రయమందు భేదరూపము చేత జీవుడు సంచరించును. జాగ్రత్ మొదలుకొని సుషుప్తివరకు అభేదరూపముచేత తుర్యమను పేరుగల పదత్రయమందు శివుడను పేరుగలవాడై విశ్రమించును. అటువంటి విశ్రమమార్గమును పొందుచున్న సుషుప్త్వమును విస్మరించుటలేదు. ఇట్లు శివుడును ఇచ్ఛాజ్ఞానక్రియలను పేరుగల భేదరహితసుషుప్తి, స్వప్న జాగ్రత్‌లయందు సంచరణము పొందును తుర్యపర్యాయమైన జాగ్రదాది సుషుప్త్యంతము నివృత్తి మార్గముచేత విశ్రమించును శివునకు ప్రవృత్తి నివృత్తి మార్గములయందు రెంటియందును

అభేదముచేత ఏకరూపముగా తుర్యవ్యవహారమున్నను. నివృత్తిమార్గమందే శివునకు ముఖ్యవ్యవహారమని ఉపదేశించబడినది అద్వైతసంసారము, ద్వైతసంసారము, ద్వైతా ద్వైతసంసారము. సర్వసమాధి అని ముందు ప్రతిపాదించబోవు ఆయా అవస్థలయందు ఆయా ప్రక్రియలు ఊహించతగినవి

సృష్టా బహిః శివచితా ప్రకృతి ర్విసర్గః
తాం స్వాత్మనా కబళయన్ శివ ఏష బిందుః
సంసార విశ్రమ జుషామితి నామధేయే
సంసారిణే పశుశివౌ పరమః శివశ్చ ॥

శివచితా=శివుడనివ్యవహరించబడిన ప్రకాశతత్త్వము చేత, బహిః = వెలుపలను వలెనే సృష్టా=వదలిపెట్టబడిన, ప్రకృతిః = స్వభావము, విసర్గః = విసర్గ అనిపించుకొనును తాం=ఆ విమర్శరూపమైన విసర్గను, స్వాత్మనా = స్వాత్మ చేత, కబళయన్ =మ్రింగుచు, ఏషః = ఈ శివః = శివుడు, బిందుః = బిందుశబ్దవాచ్యుడగును, ఇతి = ఈ ప్రకారము, సంసారవిశ్రమ జుషాః = సంసరణ విశ్రమణ స్వభావముగల వారికి, నామధేయే = పేర్లు, పశుశివౌ = జీవశివులు, పరమ శ్శివశ్చ = పరశివుడును, సంసారిణః=సంసారులే.

శివుడని వ్యవహరింపబడు చిత్ చేత అనగా ప్రకాశ తత్త్వముచేత వెలుపలకువలెనే వదలిపెట్టబడినది, పరమార్థ

మున వెలుపలకాదు. సమస్త వస్తువులకు ప్రకాశభిత్తియందు లగ్నమగుచునే సత్తా సిద్ధించుటవల్ల ప్రకాశముకంటె వెలుపల వస్తుసిద్ధి లేదు. వదలిపెట్టబడిన, వదలిపెట్టుట కూడ చమత్కారమాత్రమే ప్రకృతిః అనగా స్వభావము, విమర్శ అని తెలుసుకొనదగినది. ప్రకాశకు విమర్శ స్వభావముకలదు ప్రకాశకు ఈ విమర్శ లేకున్న ప్రకాశ స్వరూపములైన స్ఫటికాదులకు వలెనే జడత్వము సిద్ధించునని ప్రాచీన సంవిచ్ఛాస్త్రకారులచే ఉద్ఘోషింపబడినది. మంత్రమాత సమదీక్షానంతరము సంవిచ్ఛాస్త్ర సిద్ధాంతములయందు అలవాటుకలవారే పరమరహస్య రూపమైన మంత్రార్థముయొక్క ఉపదేశమందు అధికారులని మాచేత ఈ మంత్రార్థ వివేక ప్రస్తావమందు సంవిన్మత సారము మాత్రమే తెలుపబడుచున్నది. ప్రకాశము తన స్వభావ భూతమైన తనయందు విశ్రమించియున్న పరాప్రకృతి, స్వాతంత్ర్య, మాయా, అవిద్యాది శబ్దములతో అగనికులచే వ్యవహరించబడుచున్న, జగద్బీజభూతమైన విమర్శను ఒకానొకప్పుడు, ప్రపంచరచన చేయవలెనన్న స్వాత్మభిత్తియందే వెలుపలకువలెనే వదిలిపెట్టబడి, విసర్గఅని వ్యవహరింపబడును. విసృజ్యతే ఇతి విసర్గః. అనగా వదలిపెట్టబడునదిగనుక విసర్గ అనిఅందురు అట్టి విసర్గరూపమైన వేద్యాకారమగు విమర్శ వేదకుని కబళించును. అందుచే ప్రమాతకూడ అగును. ఆవేదకుడైన చిద్రూపుడు తన వైభవముపోయినవాడై ప్రమేయత్వమును పొంది జీవు

డగుచున్నాడు. ఎప్పుడైతే ఆ శివుడే ప్రపంచమును విరమింపఁజేయవలెనన్న, ఆ విమర్శరూపమైన ప్రకృతిని తానే కబళించుచు బిందుశబ్దవాచ్యుఁడగుచున్నాడు. భిద్యతే, విచ్ఛిద్యతే ఇతి బిందుః. అనగా అపరిచ్ఛిన్న స్వభావుఁడగు వని అభిప్రాయము. ఈ ప్రకారము వేదరూపమైన విమర్శకు విసర్గత్వమును, వేదకాత్మకుఁడైన ప్రకాశకు బిందుత్వమును ఉపదేశించబడెను. సంసరణ స్వభావము విమర్శ, విశ్రమస్వభావము ప్రకాశ అటు ప టి సంసరణ విశ్రమణస్వభావులకు క్రమముగా విసర్గ బిందు శబ్దములను నామములుగా అంగీకరించిరి. విసర్గసమున్మీలితమైన విచిత్రమగు సంసారము యొక్క విషయమును సామాన్య దృష్టిచే చెప్పుచున్నారు. పశువును, శివుడును, పరమశివుడును, సామాన్యముగా ముగ్గురును సంసారులని చూపించబడినది.

ద్వైతాత్మకం భవతి సంసరణం పశోః స్త
దద్వైత రూప మభవస్య పరస్య శంభోః
మిశ్రం త్రిరూప మపి సంసరణం యతి స్యా
ద్విశ్రాంతి భాగ్భవతి తత్పరధామ బిందోః ॥ ౧౦

పశోః= పశువుయొక్క, సంసరణం సంసారము, ద్వైతాత్మకం= భేదరూపమైనది, భవతి = అగుచున్నది, అభవస్య=శివునియొక్క, తత్ =అసంసారము, అద్వైతరూపం= అద్వైతరూపమైనది, భవతి = అగుచున్నది, పరస్యశంభోః = పరశివునియొక్క, సంసరణం=సంసారము, మిశ్రం = భేదా

భేదరూపమైనది, భవతి = అగుచున్నది, త్రిరూపం = మూడు విధములైన, సంసరణమపి=సంసారము,యతః = ఎక్కడనుంచి స్యాత్ = అగుచున్నదో, యత్ర = ఎక్కడ విశ్రాంతిభాక్ = విశ్రాంతిని పొందినని, భవతి = అగుచున్నదో, తత్ = అది, పరధామ = ఉత్కృష్ట స్థానమైన, బిందుః = బిందువు అగుచున్నది.

పశువుయొక్క సంసారము ద్వైత్యరూప మైనది పశుసంసారమందు విసర్గపర్యాయమైన విమర్శ అవిద్యారూపముచేత భేదచమత్కారమును చూపించుటవలన ఆ సంసారమే శివునకు అద్వైతరూపముగా నుండును అనగా శివసంసారమందు విమర్శ విద్యారూపముచే అద్వైత చమత్కారమును పరిగ్రహించుట వలన పరశంభుసంసారము మిశ్రమముగా నుండును. ఇచట విద్యావిద్యోభయరూప మైన విమర్శశక్తి ఏకకాలమందు భేదాభేదైక రస్యప్రదర్శన చమత్కారమును పొందుటవలన ఈ తృతీయ కక్ష్యయందు పరశంభు పదప్రమాణముచేత త్రికవిశ్రాంతి లేకపోయి నప్పటికిని బహుమానము సూచించబడినది. తృతీయ పదాధిష్ఠాతను గూడ సంసారులయందు చేర్చుట చతుర్థపద మందుండు శ్రద్ధచేత సంసారకళచే స్పృశింపబడని శుద్ధాంత

రున్మిఖ విశ్రమ స్వభావమైన మహాబిందు పదమును వివరించు చున్నాడు. ఎచటనుండి త్రిరూపమైన సంసారము నుదయించుచున్నదో ఎచట త్రిరూపమైన సంసారము విశ్రమించుచున్నదో అది పరమైనది, అనుత్తరమైన ధామబిందువని తెలియవలెను. ఉత్కృష్టమైన దని తాత్పర్యము, విచారించిన చతుర్థకక్ష్య సర్వసంసారమునకు ఉపాదానభూతమైన పూర్ణవిమర్శస్వభావ ముచే మహావిశ్రాంతిపద మైనప్పటికిని కక్ష్యాత్రయమందు ఒప్పుచున్న ప్రపంచ కలాను సంధాన గంధము ఉపశమించ లేదని తదుత్తీర్ణమైన ఐదవదియగు పరవ్యోమలక్షణమైన పదమును పంచమామ్నాయ పరిశోధితమైన నిష్కళంకమగు మహాబిందుతత్త్వమని తాత్త్వికసిద్ధాంతము. ఇచట ఈ విధ ముగా ఉపదిష్టమగుచున్నది ఏది పశువుయొక్క భేదరూప మైన సుప్త్యాద్యవస్థాత్రయము పిమ్మట అభేదరూపమైన శివసంబంధమైన తుర్యదశ, తదతీతమైన దశ, అనగా తుర్యాతీతదశ, కలవో స్వరస్పర్శాది వర్గములచే మంత్ర మందు చెప్పబడిన దశాపంచకమందు భేదాభేద మిశ్ర సంసార రూపమైనమూడుదశలు సర్వ సంసారైకరస్య విశ్రాంతి రూప మైన చతుర్థదశ. తదుత్తీర్ణమైన మహాబిందు దశ ఐదవది. యథాయోగముగా ఊహించవలెను. పశుసంబంధమైన సుషుప్తి జాగ్రత్స్వప్నములయందు భేదాభేదమిశ్రదశలకు సంబంధము తదతీతమందు మహాబిందుదశకు సంబంధముగా

తెలుసుకొనవలెను. త్రివిధసంసారము తదేకరస మిశ్రమును తదుత్తీర్ణ మహాఅంతర్యాభతమైనదని సిద్ధజనులయొక్క ఘంటాఘోషము. అందుచే ఈ ఉపదేశము అంతర్ముఖులైన వారికే తెలియనైయున్నది.

గౌణో హి బిందు రిహ విత్తి రభేదరూపా
శైవీ తనుర్భవతి భేదపదం తు వేద్యం
జీవస్య సంవరక మస్య తత స్స్వరూపం
సర్గో భవేద్వ్యవహృతి ర్మహతా మితీయం॥ ౧౧

శివః = శివుడు, గౌణ = గౌణమైన, అనగా అముఖ్యమైన, బిందుః = బిందువు, ఇహ = ఈ శివునియందు. విత్తిః = జ్ఞానము, అభేదరూప = అభేదరూపమైనది అభేదరూపమైన సంవిత్తి, శైవీ = శివసంబంధమైన, తనుః = స్వరూపము, భవతి = అగుచున్నది, భేదపదం = భేదస్థానమైన, వేద్యంతు = చైతన్యమైతే, జీవస్య = జీవునికి, సంవరకం = ఆవరకము, తతః = అందువల్ల, అస్య = ఈ జీవునకు, సర్గః = విసర్గ శబ్దవాచ్యమై, భవేత్ = అగును, ఇతి = ఈలాగున. మహతాం = మంత్రశాస్త్రవేత్తలయొక్క. ఇయం = ఈ, వ్యవహృతి = వ్యవహారము.

శివునకు గౌణబిందువని వ్యవహారము. ఈ శివునకు స్వరూపమేమనగా అభేదరూపమైన సంవిత్తే మిశ్ర సంసారాధి

ప్మాతకు కూడ ఈ ప్రకారము బిందుత్వము ఊహింపవలసినదే గాని వ్యవహార బాహుళ్యము శివునకుండుటచే బిందుత్వమని తెలియవలెను. ఇట్లు పశువునకును పరిచ్ఛేదమున్నప్పటికిని చిద్రూపుడగుటచే బిందుత్వమున్నదే గాని చైతన్య వ్యాప్యముచేత విసర్గత్వము భావింపబడెను. భేదస్థానమైన వేద్యము జీవునకు ఆవరకమైనందువల్ల ఏది, ఎవరికి ఆవరకమో అది వారికి స్వరూపమని భావము. అందున చైతన్యరూపుడగుటచే జీవునకు వేద్యము వలెనే విసర్గశబ్దముచే వ్యవహరింపబడిన వాడాయెను ఈ ప్రకారము మంత్రశాస్త్రవేత్తలయొక్క వ్యవహారము.

చైత్యం విమర్శ పరిణామ దశావిమర్శః
చిద్ధర్మ ఏష చ చితో జననా ల్లయాచ్చ।
నాస్త్యేవ సా చిదపి యద్య విమృష్టరూపా
ధర్మ స్తతో భవతి చిచ్చ విమర్శ శక్తేః॥ ౧౨

చైత్యం = వేద్యము, విమర్శ పరిణామదశా = విమర్శయొక్క పరిణామరూపమే, ఏషః = ఈ, విమర్శః = విమర్శ, చితః = చిత్తు నుండి, జననాత్ = పుట్టుటవల్లను, లయాచ్చ = లయించుటవల్లను, చిద్ధర్మః = చిత్తుయొక్క ధర్మము. సా = ఆ, చిదపి = చిత్తు కూడ, అవి మృష్టరూపా యది = విమర్శ లేనిదైతే, నాస్త్యేవ = లేనిదే, తతః = అందువల్ల, చిచ్చ = చిత్తున్నూ, విమర్శశక్తేః = విమర్శశక్తికి ధర్మః = ధర్మము, భవతి = అగుచున్నది.

శివశక్తి పర్యాయములైన ప్రకాశ విమర్శలయొక్క పరిణామము జగత్తని ఆగమసిద్ధాంతము. విచారించగా జగత్తు విమర్శయొక్క విలాసమని పురాతనులచే అంగీకరించబడ్డది. అయినప్పటికిని ప్రకాశలేకుండా విమర్శకు స్వరూపసిద్ధి లేనందున విమర్శ జగదాకారముగా విలసించుచున్నప్పటికిని ప్రకాశాంశముగా సోహం నిజాంశగా భాసించుచున్నదని తాత్పర్యము. అట్టి సందర్భమందు వేత్త ప్రకాశాంశ. వేద్యము విమర్శాంశ. ఇట్లుండ వేద్యపర్యాయమైన చైత్యము విమర్శయొక్క పరిణామదశ అనగా చైత్యము విమర్శే అని తాత్పర్యము ఈ విమర్శ చిద్ధర్మము. అనగా ప్రకాశము యొక్క ధర్మము. ఏలననగా చితో జననాల్ల యాచ్చ, ప్రకాశమునుంచే పుట్టుచున్నది, ప్రకాశయందే లీనమగుచున్నందున సమస్త వస్తువులకు స్ఫురణ లేక సత్తా సిద్ధించుట లేదు. ఇట్టి స్ఫురణ ప్రకాశాధీనమైనది గనుక ప్రకాశకు కూడ జగత్కారణత్వము అవశ్యము అంగీకరించ తగినది. ఇంకను శబ్దరూపమైన విమర్శకు గగనము వల్లనుంచే ఉదయము, గగనమందే లయము సంభావించబడుచున్నవి. కనుక ఆ గగనమే ప్రకాశ అని అధికారులైనవారికి విశేషముగా చెప్పవలసినది లేదు. రెండవపక్షమందు ప్రకాశ కూడ విమర్శకు ధర్మమగుచున్నది నాస్త్యేవేతి. ఆప్రకాశకు కూడ ఇది యిటువంటిది అని విమర్శలేనప్పుడు లేనిదే అగు

చున్నది కూడ. వస్తుసిద్ధి ఐన ఎడల కుండేలుకు కొమ్మున్నా దన్న చందముగా నుండును కనుక సమస్తవస్తు సత్తా సిద్ధించుటకు విమర్శను అపేక్షించుటచే ప్రకాశసత్త్వమందు విమర్శ కారణమగుటచే ఇదిఇటువంటిదిఅని విమర్శలేనప్పుడు ప్రకాశ విమర్శయొక్క ధర్మమని అవశ్యముగా అంగీకరించతగినది.

చిచ్చైత్యయో రితి సమే సతి ధర్మధర్మి
భావే పరస్పర పదాక్రమణం స్వభావః
చైత్యావృతా భవతి చిత్పశురేవ చైత్య
మావృణ్వతీ చిదథ యాతి శివప్రసిద్ధిమ్ ॥ ౧౩

ఇతి = పైన చెప్పిన ప్రకారముచేత, చిచ్చైత్యయోః = చిచ్చైత్యములకు, ధర్మధర్మిభావే = ధర్మధర్మిభావము, సమేసతి = సమానమైనదాచుండగా, పరస్పరపదాక్రమణం = ఒకరి పదమును ఒకరు ఆక్రమించుట, స్వభావః = నైసర్గిక వ్యాపారము, చైత్యావృతా = చైత్యముచేత ఆవరించబడిన, చిత్ = చిత్తు, ఏవః = ఈ, పశుః = జీవుడు, భవతి = అగును, అథ = అనంతరము, చైత్యం = చైత్యమును, ఆవృణ్వతీ = ఆవరించినదై, చిత్ = చిత్తు, శివప్రసిద్ధిం = శివుడనే ప్రసిద్ధిని యాతి = పొందుచున్నది.

ప్రకాశ విమర్శలకు అన్యోన్య ధర్మధర్మిభావమున్నందుకు ప్రయోజనమును చెప్పుచున్నారు. ఈ ప్రకారముగా

చిచ్చైత్యములకు ధర్మధర్మిభావము. సమానముగా నుండగా ఒకరి పదమును ఒకరు ఆక్రమించుచుండుట నైసర్గిక వ్యాపారమాయెను ధర్మికి ధర్మపదము వ్యాపించుట ఉచితమే గదా! ఐతే చిచ్చైత్యములు అన్యోన్య పదమును ఆక్రమించుటచే ఏదశ సంభవించునంటే, చైత్యముచేత ఆవరింపబడినపుడు చిత్తు పశువగును అనగా జీవుడగును చైత్యమును ఆవరించినప్పుడు ఆ చిత్తే శివుడని ప్రసిద్ధినొందును.

చిచ్చైత్యయో స్సమతయా స్థిమితే స్వభావే
మిశ్రంతు మధ్యమ పదం పరశంభు రూపం
చిచ్చైత్య మిశ్రణతయా తదయం త్రిరూపః
ధర్మీవ తత్తదుచితశ్చ తథా విమర్శః। ౧౪

చిచ్చైత్యయోః = చిచ్చైత్యములయొక్క, స్వభావే = స్వభావము, సమతయా=సమవ్యాప్తి కలుగుటచేత, స్థిమితే= నిశ్చలమైనదా చుండగా, మిశ్రంతు = మిశ్రమైనటువంటి, మధ్యమపదం = మధ్యమపదం, పరశంభురూపం = పరశివ రూపము, భవతి = అగుచున్నది, తత్ = అందువల్ల అయం = ధర్మీప్రమాత, చిచ్చైత్యమిశ్రణ తయా = చిత్తు చైత్యము మిశ్రమము కలవాడగుటచే త్రిరూపః = మూడురూపములు

తథా = ఆప్రకారముగా, విమర్శశ్చ=విమర్శయు, తత్తదు చితః=ఆయాధర్మములకు ఉచితమైనదై, త్రిరూపః = మూడు రూపములు గలది

చిచ్చైత్యములకు సమవ్యాప్తి కలుగుటచేతస్వభావము నిశ్చలమైన దగు చుండగా, విశ్రాంతి స్వభావములో మునిగి ఉండుటచే నిశ్చలముగా నుంట మధ్యమపదము మిశ్రమమని వ్యవహారింపబడుచున్నది పరశంభు రూపమగును మధ్యమ పదమని చెప్పుటచే ఈ పదమును తృతీయ పదమైనప్పటికిని శివజీవులయొక్క స్వభావము కలదు. ఉభయవ్యాపార సంధిగా నున్నందున మధ్యమపదమని అంగీకరించిరి ప్రవృత్తి నివృత్తి రూపములగు జీవశివ వ్యాపారములకు ఏకకాలీనత్వ పర్యాలోచనయందు ఒకదానిని ఒకటి తాకుకొనుటచే రెంటి యొక్క వ్యాపారవేగము చాలించి నిర్వ్యాపారముగనున్న దశయే సమవ్యాప్తి పదమని భావించబడుచున్నది. అట్టి స్థిమితదశయే ఉభయమూలమైన దగుటచే ఉభయపక్షము లను వ్యాపించునదై, ఆ రెంటికి మూలముగా నుండును. అనేక కొమ్మలకు మూలభూతమైన తరుశాఖ కొమ్మల యందుండు పుష్పఫలాదులయందు స్వత్వమును పొందు చున్నది. ఈ తరుశాఖ పుష్పించినది, ఫలించినది అని అందుము. ఆ ప్రకారముగా ఏకరూపముచేతనే మిశ్రపద ప్రమాతను,శివజీవ వ్యాపారములకు ఒకసారేఅనుసంధానము.

శివజీవులకు వలెనే వేరుగా ఇంకొక కర్తృ లేదు. యీ మహా
తత్త్వమునకు కూడ శివజీవులకు వలెనే వేరుగా వ్యాపారాంతర
మును అంగీకరించినచో శివజీవులయొక్క స్వభావము మూల
భూతమైన ఈ మహాతత్త్వమందు లేకపోవలసి వచ్చుటచేత
శివజీవవ్యాపారములకు యుగపదను సంధానము నంగీకరించిరి.
ఈ చెప్పిన శివాది స్వరూపమును త్రైవిధ్యముగా దృఢపరుచు
చున్నారు. చైతన్య మిశ్రరూపములచేత ఈ అపరోక్షభూతు
డైన ధర్మి త్రిరూపమాయెను. ఈ ధర్మిత్రయ మందే
వ్యవహార బాహుళ్య సృష్టిచే త్రైరూప్యమనిరి. కాని
చతుర్థపంచమదశలను అనంగీకరించుటచేత కాదు. ధర్మి
త్రైవిధ్యముచే ధర్మమునకు త్రైవిధ్యమొప్పెను. జీవునకు
ద్వైతవిమర్శ ఉచితమాయెను. శివునకు అద్వైత విమర్శ పర
శివునకు ఉభయాత్మకవిమర్శ.

"చిత్తిశ్చ చైత్యమపి తచ్చ విమర్శతత్త్వం
జ్ఞానక్రియేన హి తయోః పరమార్థభేదః
జ్ఞానం గృహీత కఠినత్వ గుణం క్రియా స్యా
జ్ఞానం భవేద్విరతి మాత్రగుణే క్రియైవ। ౧౫

టీక.- చిత్తిశ్చ = ప్రకాశమును, విమర్శతత్త్వం = విమర్శ
రూపమైన, తత్ = అ, చైత్యమపి = చైత్యమున్ను, జ్ఞానక్రియే =
జ్ఞానక్రియలు. తయోః = అజ్ఞానక్రియలకు, పరమార్థభేదః =

నిజముగా భేదము, నహి = లేదు, జ్ఞానం = జ్ఞానము, గృహీత కలితవత్వగుణం = గ్రహించబడిన కలితస్వభావము కలదై, క్రియాస్యాత్ = క్రియ అగును, క్రియైవ = విరళిమాశ్రయణీ, విరళి = విశ్రాంతిని, ఆశ్రయణీ = ఆశ్రయించినదై జ్ఞానం = ప్రకాశ, భవతి = అగును.

తా॥ ఈప్రకారము మంత్రవిమర్శోపయుక్తమైన జీవాది ప్రమాతృత్రయస్వరూపమును స్ఫుటతరముగా చెప్పి ఆ ప్రమాతలకు అత్యంతోపయుక్తమగు జ్ఞానక్రియాస్వరూపమును ఉత్పాదించుచున్నారు. చిత్తు, చైత్యము కూడ. చైత్యమనగా విమర్శకత్వము. ఈ రెండును జ్ఞాన క్రియలే, చిత్తు జ్ఞానమని చైత్యము క్రియ అని తెలియవలెను. అభేదరూపమైనది గనుక చిత్తు జ్ఞానము, భేదరూపమైనది చైత్యము క్రియ అని "ఘటోజ్ఞాతః పటోజ్ఞాతః" అని నప్పుడు ఘటపటాదులు పరస్పరము వేరైనప్పటికి, ఏకరూపమైన దగుటచేత వేరు లేకుండా జ్ఞానము అనుభూయమాన మగుచున్నందువల్ల అభేదరూపము. చైత్యరూపమైన క్రియ భేదరూపమైనది. చైత్యమున ఘటపటాదులకు అన్యోన్యము వ్యావృత్తస్వరూపములు కలవగుటచేత భేదరూపము అనుభవములోనే గలదు. చిచ్చైత్యరూపములైన జ్ఞానక్రియలకు పరమార్థముగా భేదము లేదని చెప్పుచున్నారు. చిచ్చైత్యములకు ఏభేదావభాస కలదో అది మాయాసంబంధమైన విపరీత జ్ఞానమని అభిప్రాయము.

చిచ్చైతన్యములకు అభేద మెట్లు? జ్ఞానమనగా ప్రకాశ ఆప్రకాశ గ్రహింపబడిన కతివత్వాగుణము కలదై (అనగా విమర్శాకారము చేత అని భావము) క్రియ అగుచున్నది. ఆకాశమునకు కాఠిన్యము శబ్దము, ఆ ప్రకారమే చిదాకాశమునకు కాఠిన్యము వర్ణరూపమైన విమర్శ. ప్రకాశవిమర్శలకు జలకణములకు వలెనే నిజముగా భేదములేదని తాత్పర్యము. జలకణములకు వలెనే ప్రకాశవిమర్శలకు భేదము లేకపోవచ్చును. చైతన్యాత్మక మగుటచే ఘట ఘటాదిరూపమైన క్రియకు జ్ఞానరూపమైన ప్రకాశకు భేదమెట్లు నివారించును! వర్ణరూపమైన విమర్శ తన్న పృథుబుధ్నోదరాకారములు కలిగి ఘటఘటాదులు భేదింపబడుచున్నవి. ఘటపటాది సమస్త వస్తువులు ఘట ఘటాది శబ్దరూపవిమర్శకంటె అతిరిక్తముగాక వస్వరూపము కించిత్తయినను వివేకదశయందు వుండదని శ్రీగురుకటాక్ష ముచే నశించిన మాయాంధకారము గల వారే తెలుసుకొన తగినది. ఇట్లు జ్ఞానములో క్రియకు అభేదము ప్రతిపాదించి క్రియలో జ్ఞానమునకు అభేదమును ప్రతిపాదించి క్రియలో జ్ఞానమునకు అభేదమును చూపించుచున్నారు. ఆ విమర్శ రూపమగు క్రియ కాఠిన్యమును వదలి. విశ్రాంతిలక్షణమైన విరళిమను పరిగ్రహించినదై జ్ఞానమగుచున్నది ప్రకాశైకరస్య మును పొందుచున్నదని తాత్పర్యము. ఈ ప్రకారముగా జ్ఞానమునకు బాహ్యరూపము క్రియ క్రియకు అంతరరూపము

జ్ఞానమని, వాటికి రెంటికి ఏకార్థత్వమని నిష్కర్షచేయ బడెను.

"జ్ఞానస్య సిద్ధ్యతి వినా క్రియయా నరూపం
తస్యాస్తథైవ నహి తేన వినోపలంభః।
తస్మాత్తయో ర్యమళతైవ మతం హి సైద్ధం
పూర్వాపరత్వ కలనం త్విహ పూర్వపక్షః॥ ౧౭

టీక :- హి =ఏకారణమువల్ల క్రియయావినా=విమర్శ లేకయే, జ్ఞానస్య = ప్రకాశయొక్క, రూపం = స్వరూపము, నసిద్ధ్యతి=సిద్ధించదో,తథైవ = ఆ ప్రకారముగానే, తస్యాః = ఆక్రియకు తేనవినా = జ్ఞానముతో సంబంధములేకయే, ఉప లంభః=సిద్ధి,న = లేదు. తస్మాత్ = అందువల్ల, తయోః = ఆజ్ఞానక్రియలకు,యమళతైవ = యామళత్వమే, సైద్ధం = సిద్ధ సంబంధమైన,మతం హి = మతముకదా, పూర్వాపరత్వకల నంతు = ముందు వెనుక చెప్పుట. పూర్వపక్షమేకదా.

తా॥ శివశక్తి స్వరూపములైన జ్ఞానక్రియలకు తుల్య ప్రాధాన్య ముండుటచే ఒకసారే రెంటును సిద్ధించుననుటకు మూలమైనటువంటి జంటసిద్ధాంతము మంత్రతాత్పర్య మగుటచే సిద్ధులయొక్క అభిమతమని బోధించుచు, ఇందుకు మూలభూతమైన ప్రకాశవిమర్శలకు పర్యాయములైన జ్ఞాన క్రియలకు అన్యోన్యకారణత్వముకు ఇదివరకు చెప్పినదే అనువాదము చేయుచున్నారు. ఎందువల్ల క్రియవినాగా

(అనగా విమర్శలేకుండా) జ్ఞానముయొక్క రూపము (అనగా ప్రకాశముయొక్క స్వరూపము) సిద్ధించదో, ఆ ప్రకారముగానే క్రియకును జ్ఞానమువినా ఉపలంభము సిద్ధించదు. అందువల్ల ఆ జ్ఞానక్రియలకు యమళత (అనగా జంట) మంత్రతాత్పర్యమని సిద్ధులయొక్క మతము. ఈ జ్ఞానక్రియాసిద్ధి విచార విషయములో పౌర్వాపర్య విచారణ పూర్వపక్షమగును. వేద్యవేదకాకారముగాగాని, ప్రకృతిపురుషరూపముగాగాని, దేహాత్మాకారముగాని, శబ్దార్థాకారముగాగాని, ఇంకా వీటికి అన్యాయములైన ఇతరాకారములుగా గాని, క్రియాజ్ఞానముల యొక్క సిద్ధినిబట్టి ఇదిముందు, ఇదివెనుక అను వాదము పూర్వపక్షమే.

"అర్థం క్రియా భవతి దక్షిణ మన్యదర్థం
జ్ఞానం సమత్వ మనయో రితి మధ్యమిచ్ఛా ।
ఇచ్ఛైవ బీజ మచలాంతర బాహ్యగత్వా
జ్ఞానం క్రియా చ ఖలు మూల మిహాంకురశ్చ ॥ ౧౭

టీక:- దక్షిణం =దక్షిణమునగల, అర్థం =సగభాగము, క్రియా = క్రియాశక్తి, భవతి = అగుచున్నది, అన్యత్ = ఇతరమైన ఎడమ, అర్థం = సగభాగము, జ్ఞానం =జ్ఞానము, భవతి=అగుచున్నది, అనయోః= ఈ రెంటి యొక్క, సమత్వం= సామాన్యావస్థ, మధ్యం =మాధ్యమికమైనది, ఇచ్ఛా=ఇచ్ఛాతత్త్వము, భవతి=అగుచున్నది, ఇచ్ఛైవ = ఇచ్ఛాతత్త్వమే

బీజం = బీజము, అచలా = స్థిరమైనది, ఇహ = బీజమునందు, జ్ఞానం = జ్ఞానము, క్రియా చ = క్రియయును, అంతర బాహ్యగత్యా = అంతరబాహ్యగతిచేత, మూలం = మూలమును, అంకురశ్చ = అంకురమునుగలది.

టీ॥ ఇప్పుడు జ్ఞాన క్రియలకు అన్యోన్యము అవినాభావ స్వభావ ముండుటచేత తదుభయ సమిష్టిరూపమైన ఇచ్ఛా తత్త్వము పరమశివ స్వరూపమని చెప్పుచున్నారు. పరశివునకు సోహమైన దక్షిణభాగము క్రియాస్వరూపము. కర్మకాండను దక్షిణమార్గముగా అంగీకరించినందువలన సోహమైన వామ భాగము జ్ఞానస్వరూపము. జ్ఞానకాండను వామమార్గముగా అంగీకరించినందు వలన శైవము దక్షిణాచారమని, శాక్తము వామాచారమని సిద్ధజనప్రవాదము. క్రియ విమర్శరూపమైనది గనుక శక్తిస్వరూపమని జ్ఞానము ప్రకాశరూపముగుటచే శివ స్వరూపమని అంగీకరించిరి. ఇట్లుండ క్రియకు దక్షిణత్వము, జ్ఞానమునకు వామత్వము ఎట్లు సిద్ధించును, సమాధానము చెప్పుచున్నారు. రహస్యశాస్త్రము యొక్క సారజ్ఞులైన సద్గురువుల యొక్క సేవావిముఖులకు ఈ విప్రతిపత్తి ఘట్టమును అతిక్రమించుట శక్యముకాదు. మహాగురుకటాక్షము గల వారికే తెలియనైయున్నదని ఉపదేశించుచున్నారు. జ్ఞానక్రియారూపులైన శివశక్తుల అన్యోన్యానురాగము చేత అన్యోన్యస్వభావమందు ఉపరక్తమైన స్వభావమని తెలియ

వలెను. శివుని యొక్క స్వభావము జ్ఞానము. జపాకారమైన క్రియతో ఉపరక్తమైనదై జడమైనచంద్రుని యొక్క శుక్లత చేత శుక్లమగుచున్నది. శక్తియొక్క స్వభావము క్రియ. అజడమైన జ్ఞానముతో ఉపరక్తమైనదై అజడమైన వహ్నియొక్క అరుణిమచేత అరుణ మగుచున్నది. తదుభయ మిశ్రరూపమై ఉభయవర్ణ సంసర్గవలనపీతమై హేమ సమమగుచున్నది. ఈ ప్రకారముగా జ్ఞానరూపుడైన శివుడు శక్తిస్వభావమైన క్రియాస్వరూపమందే అనుసంధానవ్యాపారము కలవాడగుటచే క్రియామార్గమైన దక్షిణాచారమందు స్థాపితుడని, క్రియారూపమైన శక్తి, శివస్వభావ జ్ఞానానుసంధానమందే వ్యాపారము కలదగుటచేత జ్ఞానమార్గమైన వామాచారమందు వ్యవస్థాపితమైనదని కాళికోపనిషత్తు. ఈ తాత్పర్యము చేతనే సూత్రకారునిచేత జ్ఞానక్రియలకు వామ దక్షిణార్థతోపన్యాసముద్వారా ఉపపాదించబడినవి. జ్ఞాన క్రియా మిశ్రపదమైన ఇచ్ఛయొక్క భాగవ్యవస్థను చెప్పుచున్నారు. ఈ జ్ఞానక్రియలకు సమవ్యాప్తికత్వ మేది కలదో అది ఇచ్ఛాలక్షణము. దక్షిణవామములకు మధ్యనున్నది. జ్ఞానక్రియాత్మకమైనటువంటిది, ఇదివరకు ప్రతిపాదించిన పరశివస్వభావమైన ఇచ్ఛాతత్త్వమునకు ఉభయపక్షములకు మూలరూపమగుటచే తదుభయబీజత్వమును సమర్థించుచున్నారు. ఇచ్ఛైవబీజమిత్యాది జ్ఞానం చ కర్మ చ పరస్పర

మూలమని చెప్పబోవు శ్లోకము చేత పత్రత్రయమునకు అన్యోన్యమూలత్వము ఉపపత్తి కలదైనప్పటికిని, సుషుప్తి పర్యాయభూతమైన ఇచ్ఛనే మాధ్యమికమనుటచే బుద్ధి మంతులైన రెండు లచేత జ్ఞానక్రియామూలత్వము ఉపదేశించ బడెను. ఇచ్ఛైవబీజమచలా ఇచ్ఛయే బీజమువలె స్తిమిత స్వభావము కలదై నిశ్చలముగానుండి బీజమమూలాంకురము లుగా ప్రసరించినట్లు అంతరగతి కలిగి నివృత్తిరూపప్రసరణ కలిగి ఉన్నది. జ్ఞానముమూలము. అధోభాగముగా ప్రస రించిన వేళ్ళవలె బాహ్యగతి కలిగి ప్రవృత్తిరూప ప్రసరణ కలదగుటచే క్రియ అంకురము. బీజమునకు ఊర్ధ్వభాగముగా ప్రసరించును.

"జ్ఞానం క్రియా తదుభయైకరసాపి చేచ్ఛా
తత్త్వత్రయం భవతి నిత్య యుతస్వభావం ।
జ్ఞానస్య మానమితి మేయమితి క్రియా యా
మాతేతి చేతర పదస్య హి నామ భేదాః ॥ ౧౨

టీక - జ్ఞానం = జ్ఞానము, క్రియా = క్రియయు, తదుభయైక రసా = అజ్ఞానక్రియాసామరస్యరూపమైన, ఇచ్ఛాపి = ఇచ్ఛ యును, తత్త్వత్రయం = ప్రమాత్రాదిత్రయము, నిత్యయుత స్వభావం = సర్వదా కూడుకున్న స్వభావము కలది, భవతి = అగుచున్నది, జ్ఞానస్య = జ్ఞానమునకు, మానమితి = ప్రమాణ మని, క్రియాయాః = క్రియకు, మేయమితి = ప్రమేయమని.

ఇతరపదస్య = జ్ఞానక్రియలకంటె ఇతరపదమైన ఇచ్ఛకు, మాతేతి = ప్రమాత అని, నామభేదాః= నామభేదములు.

జ్ఞానము, క్రియ, తదుభయ సంసృష్టిరూపమైన ఇచ్ఛ ఈ మూడును తత్త్వత్రయ మగుచున్నవి. వీటికి నిత్యయుత స్వభావము త్రిపుటీరూపమగుటచే నిత్యయుతస్వభావములైన ప్రమాత్రాదులతో ఇచ్ఛాదులకు సాదృశ్యమును చెప్పుచున్నారు. ఇచ్ఛాదులకు ప్రమాత్రాదుల యందు ఎవరికి ఎవరి ఏకార్థత (అనగా జ్ఞానముకు మానమని. క్రియకు, మేయమని, యితరపదమైన ఇచ్ఛకు మాత అని) నామభేదములు కలిగినవో ఆలోచించగా ఇచ్ఛాదులకు ప్రమాత్రాదులతో అభేదము సిద్ధించును

జ్ఞానం చ కర్మ చ పరస్పర మూల మిచ్ఛా
మూలం తయోస్తదుభయం ఖలు మూలమస్యాః।
మూర్తిత్రయం మతమిదం త్రయమేవసృష్టి
స్థిత్యంత కారణతయా త్రిగుణ స్వభావమ్ ॥ ౧౯

టీక :- జ్ఞానం చ =జ్ఞానము, కర్మ చ= కర్మయు, పరస్పరమూలం=ఒకదానికి ఒకటి మూలమైనది, తయోః= ఆజ్ఞానక్రియలకు, ఇచ్ఛా=ఇచ్ఛాతత్త్వము, మూలం=మూలమైనది, అస్యాః = ఈ ఇచ్ఛాశక్తికి, తదుభయత = ఆజ్ఞానక్రియలు,మూలంఖలు=మూలముగదా, ఇదం=ఈ ఇచ్ఛాది

త్రయమే మూర్తిత్రయం = హరిహరహిరణ్యగర్భరూపమైన
దని, మతం = సమ్మతము, త్రయమేవ = ఇచ్ఛాత్రయమే, ఇచ్ఛాదిత్రయమే, సృష్టిస్థిత్యంత కారణతయా = సృష్టి స్థితి సంహారకారణమగుటచేత, త్రిగుణస్వభావం = త్రిగుణ స్వభావమైనది.

ఇచ్ఛాదులకు మంత్రశాస్త్రమందు సిద్ధమైన త్రికోణభావము యొక్క ఉపపత్తిని ఉత్పాదించవలెనను అభిప్రాయముచేత ప్రత్యేకముగా ఇతరద్వయ మూలతను ఉపపాదించుచున్నారు. జ్ఞానము, కర్మయు ఇదివరకు చెప్పిన మర్యాదచే ప్రకాశవిమర్శస్వభావములే గనుక ఒకరికొకరు మూలము, ఇచ్ఛ ఆ జ్ఞానక్రియలకు మూలము. మిశ్రమ తత్త్వమునకు ఉభయమూలత్వము ఇదివరకు చెప్పితిమి. ఇచ్ఛకు అజ్ఞానక్రియలు రెండును మూలము జ్ఞానక్రియ మిశ్రమరూపమైన మూడవది యగు యిచ్ఛాతత్త్వము. ఈ యొక్క సిద్ధి జ్ఞానక్రియాసిద్ధిమూలమని తెలియుచున్నది. ఈ ఇచ్ఛాది త్రయమే పైనచెప్పిన మర్యాదచే అన్యోన్య మూలమగుచు మూర్తిత్రయము (అనగా హరిహర హిరణ్య గర్భరూపమని తాత్పర్యము.) ఇచ్ఛాజ్ఞానక్రియారూపమైన మహాశక్తియే లోకమందు హరిహర హిరణ్యగర్భరూపము లుగా భాసించుచున్నదని తత్త్వవేత్తల మతము. మూర్తి త్రయముకూడ పరస్పరమూలము కలవారే గనుక ఇచ్ఛాది

భావము యొక్క ఉపపత్తి వచ్చును. ఇచ్ఛాదిత్రయమే ఈ యిచ్ఛాదిత్రయమే సృష్టి స్థిత్యంతకారణము లగుటచే త్రిమూర్తులైనందులకు హేత్వంతరమును చెప్పుచున్నారు. త్రిగుణస్వభావము కలది. భేదసంసార మందేమి? అభేద సంసారమందేమి? మిశ్రసంసారమందేమి? ఇచ్ఛాతత్త్వమందు సృష్టి, జ్ఞానతత్త్వమందు స్థితి, క్రియాతత్త్వమందుసంహారము. ఇచ్ఛాదిత్రయమునకు సృష్ట్యాది హేతువగుటచే త్రిగుణస్వభావము సృష్ట్యాది క్రమముగా రజస్సత్త్వ తమస్సులు కలిగియున్నది. ఇచ్ఛాదిత్రయమే గుణత్రయస్వభావమని తాత్పర్యము.

ఏతత్త్రియాత్మకతయా సకల త్రిరూపం
సుప్త్యాదికా అపి దశాశ్చ తథైవ త్రిస్రః
సుప్తిః క్రియా జడతయా భవతి ప్రబోధో
జ్ఞానం విమిశ్ర మనయోః పద మస్త్యదిచ్ఛా। ౨౦

టీక :- సకలం = సమస్తము, ఏతత్త్రియాత్మకతయా = ఈఇచ్ఛాదిత్రయాత్మకమౌటచేత, త్రిరూపం = మూడురూపములైనది, సుప్త్యాదికాః = సుషుప్తి మొదలుగాగల, త్రిస్రః = మూడు. దశాశ్చ = దశలు, తథైవ = అప్రకారమే, సుప్తిః = సుషుప్తి, జడతయా = జడమైన దగుటచేత, క్రియా = క్రియాశక్తి, భవతి = అగుచున్నది, ప్రబోధః = జాగ్రత్, జ్ఞానం = జ్ఞానము, భవతి = అగుచున్నది, అనయోః = ఈ రెంటియొక్క

విమిశ్రం = మిశ్రమైన, అన్యత్ = ఇతరమగు, పదం = స్వప్నము, ఇచ్ఛా = ఇచ్ఛాతత్త్వము, భవతి = అగుచున్నది.

సంసారమందు సమస్తము ఇచ్ఛాది రూపమే గనుక త్రైరూప్యముగా నున్నదని చెప్పుచున్నారు. లోక త్రయమని, వర్ణత్రయమని, వేదత్రయమని సమస్త వస్తుజాత మును ఆలోచించగా ఇచ్ఛాది త్రయాత్మకమే గనుక త్రైరూప్యముగానే ఉన్నది. ప్రకృతిలో మూడైన సుప్త్యాది దశలు కూడ ఇచ్ఛాద్యాత్మకములే అని సూత్రకారుని మతము. ఉత్తరత్ర అట్టి దశను పారంపర్యముగా గురుముఖము గనే తెలిసికొనవలెను. అందలి రహస్యప్రమేయమును ఉప దేశించు చున్నారు. ఇచ్ఛాద్యాత్మకములైన సుప్త్యాదులకు అన్యోన్యమూలత కలదు. తుల్యప్రాధాన్యము గనుక త్రికోణ భావము ప్రాప్తించగా అన్యోన్యను ఆదిమధ్యాంతభావము ఏర్పడుచున్నది. అట్లు ఏర్పడి యుండగా, ఆదిమధ్యాంతముల యందున్న ఇచ్ఛాజ్ఞానక్రియాభావము ప్రత్యేకముగా కూడ ఊహించవలసివచ్చును. అది యుక్తమే. భేదసంసారమందు సుషుప్తి ఇచ్ఛ. అభేదాకార విశ్రాంతిరూపమైన దగుట వలన భేదసంసార ప్రారంభపదమగుటవలన ప్రారంభపదము ఇచ్ఛఅని ప్రహతమైన మార్గము.స్వప్నము జ్ఞానము. కించిత్సం కోచ పదమగుటవలన ఆరంభమైన దానికి కించిత్సిద్ధిపదము జ్ఞానపదమని స్ఫుటతరమైన మార్గము. జాగ్రత్ క్రియ

సంకోచము పూర్తి ఐనందువలన ప్రారంభమైన దానియొక్క నిర్వాహణము క్రియ అని ఋజుమార్గము. ఈ ప్రకారముగా సమస్తమైన ఉద్యమము కలదు. ఇచ్ఛతి జానాతి, కరోతి. అని పదత్రయముగా నున్నది. తిరిగి విశ్రమణ క్రియా సముద్యమమందు జాగ్రత ఇచ్ఛ, ఒకానొక ఉద్యమము నివృత్తమై ఇతర ఉద్యమము ప్రవృత్తముకానుండగా మధ్య విశ్రాంతి సంభవించును గనుక జాగ్రద్విరతియందు ఇచ్ఛా లక్షణమైన విశ్రాంతిపదము సంభవించును. ఈ ప్రకారము అన్యత్ర కూడ తెలుసుకోవలెను. నివృత్తి స్వప్నము.జ్ఞానము కించద్విశ్రాంతి కలుగుట వలన సుషుప్తిక్రియ. విశ్రమరూప మైన క్రియకు పూర్ణానుసంధానము వలన, ఈ ప్రకారము సుషుప్తిజాగ్రతలకు ప్రత్యేకము ఇచ్ఛాత్వము - క్రియాత్వ ములు కలవు. స్వప్నమునకు జ్ఞానత్వముకూడ నిరూపించ బడినది. అనంతరము మరియొక పదము నిరూపించబడు చున్నది. వికల్పాది కల్పోభయ రూపమైనందువలన అజడ విశ్రమ రూపమైన స్వప్నము ప్రకాశపదము. జడవిశ్రమ రూపమైన సుషుప్తి విమర్శపదము. ఈ రెంటికి అన్యోన్యభావ పరిగ్రహ ప్రక్రియయందు స్వప్నము ఇచ్ఛ. జడభావక్రియ ప్రారంభరూప మైనందువలన జాగ్రతజ్ఞానము. జాగ్రతయందు ప్రకాశకు వెలుపల భాసించుచున్న వేద్యాంశయందు జడతా పరిగ్రహమువలన జడసుషుప్తిక్రియ. అఖిలషితమైన జడీభావ క్రియకు సాకల్యముగా అనుసంధానము కలదు.పిమ్మట ఈజడ

స్వరూపమునకే తిరిగి ప్రకాశగతమైనది. అజడీభావక్రియాస ముద్యమమందుసుషుప్తి ఇచ్ఛ. అజడీభావక్రియాప్రారంభము వలన జాగ్రత్ జ్ఞానము వేదక ప్రకాశ స్ఫుర్తిచేత వేద్యమునకు కించిదజడీభావ ముదయించును గనుక స్వప్నము క్రియ కించి దజడరూపమైన వేద్యమునకుసాకల్యముగా అజడీభావక్రియాను సంధానమున్నది ఈప్రకారము స్వప్నసుషుప్తులకు ప్రత్యేకము ఇచ్ఛాత్వము, క్రియాత్వమురాగలవు. జాగ్రత్ కు జ్ఞానత్వము కలదని తెలుసుకొనవలయును. ఈ రీతిగానే జడాజడప్రమాతృ పదములైన జాగ్రత్స్వప్నములకు అన్యోన్యభావ ప్రక్రియ యందును వక్ష్యమాణ మర్యాదచే బిందువిసర్గ శ్లేషరూపమైన దగుటచేజడాజడ విశ్రాంతిరూపమైనసుషుప్తిమధ్యమకక్ష్యగా నున్నప్పుడును ప్రత్యేకము ఇచ్ఛాత్వముక్రియాత్వము గలవు అని యోజన చేయవలెను.విశ్రాంతిరూపమైనప్పటికిని సుషుప్తి చిదచిన్మయమగుట వలన జ్ఞానత్వమును చెప్పుట ఉచితమే. జీవుడు సుప్త్యవగాహనము చేత విశ్రాంతిని తెలుసుకొనుచునే శివుడగును. శివుడును సుషుప్త్యవగాహనమైనప్పుడు జడమును తెలుసుకొనుచునే జీవుడగును. ఈ ప్రకారముగా సుషుప్తికి మధ్యమపదత్వము ఉపపన్నమైనది. ఈప్రకారముగా సుప్త్యాది పదత్రయములో యేది ప్రారభించినను విలోమానులోమభావ మువలన పదత్రయప్రవాహమందు శివశక్తులకు అన్యోన్యభావ సమాధి సిద్ధించును గనుక సుప్త్యాదిదశాత్రయమును బోధించు

మాతృకాఖండత్రయ మందు ఏ ఖాడమును ఉపక్రమించి నను సాంప్రదాయకమే అని గమనించవలెను. లఘుస్తోత్ర కారులు మాతృకాసంగ్రహమైన బాలామంత్రప్రస్తావనలో క్రమముగను వ్యుత్క్రమముగను దీనిని చెప్పిరి. సుప్త్యాది దశాత్రయ ప్రతిబింబభూతమైన చతుర్దశారాది చక్ర స్కంధ త్రయాత్మకమైన శ్రీచక్రముయొక్క పూజావిషయములోను ఆ ప్రకారమే యేస్కంధమును ఉపక్రమించినను బీజ త్రయోద్దేశముచేత విలోమానులోమ స్కంధత్రయప్రవాహ మందు సమ్యగనుభవము సామయిక సిద్ధమైనదే స్వప్నజాగ్ర త్సుషుప్తులకు ఇచ్ఛాజ్ఞానక్రియాత్వము. ప్రసిద్ధమార్గము నను సరించి చెప్పచున్నారు. సుషుప్తి క్రియజాడ్యమైనది. క్రియ క్రియగదా. స్మృతికివిలక్షణమై సాక్షాదనుభవ రూపమై నందున బాహ్యమందు అనుసంధాన రూపమైనది. బహిరుప సంధానము జ్ఞానరూపమైన అంతరాను సంధానము వలె అజడముకాదు గనుక క్రియకుజడత్వము అనుభవసిద్ధము. జ్ఞానము, స్వప్నము ఇచ్ఛ అని తెలియువలెను.

అన్యోన్య లీన వపుషా రహా చైత్యచిత్యోః
సుప్త్యాదిషు త్రిషు పదేషు భవో ద్విరూపః ।
శ్లిష్టః ప్రవృత్తివినివృత్తి మయ్యో విభావ్యః
శ్రీచక్రమూల మనుసంస్థితి దర్శనేవ ॥ ౨౧

టీక :- అన్యోన్య లీలావపుషోః = అన్యోన్యము లీన మైన స్వరూపములు కలిగినటువంటి, చైత్యచితోః = జీవశివు లకు, ప్రవృత్తి వినివృత్తి మతోః = ప్రవృత్తి నివృత్తి రూపమయ ములైనటువంటి, ద్విరూపః = రెండువిధములైన, భవః = సంసారము, సుప్త్యాదిషు = సుషుప్తి మొదలుగాగల, త్రిషు = మూడు, ప్రదేషు=స్థానములయందు, శ్లిష్టః = కలుసుకొని ఉన్నదని, శ్రీచక్రముయొక్క=మూలమను, మూలమంత్రము యొక్క, సంస్థితి=సంస్థానముయొక్క, దర్శనేన =చూడడము చేత, విభావ్యః=ఊహించవలెను.

సుప్త్యాదులకు జడాజడ స్వభావము కలదు గనుక రెండువిధములుగా నుండుట సుస్పష్టము. సుప్త్యాది దశా త్రయము చిచ్చైత్య పర్యాయములైన శివజీవులకు సంసరణ విశ్రమణ వ్యవహారపదము. ప్రకాశవిమర్శ పర్యాయములైన చిచ్చైత్యములకు అన్యోన్యలీనత్వము స్వభావము. ప్రకాశ యందు విమర్శ వాసనామయముగానుండును. విమర్శయందు ప్రకాశవాసన అశ్లేః ఆ రెంటికి అన్యోన్యభావోపాదాన స్వభావముకలదు. అప్రకారముగా జడాజడత్వ వ్యవస్థచే ఆ రెంటికి ప్రత్యేకము స్వరూభూతమైన సుప్త్యాది దశాత్రయ మందు ఉన్నది. అజడమందు జడము. జడమందు అజడము వాసనారూపముచేత లీనమై పర్యాయముగా స్ఫురించుచుండు నని సూత్రతాత్పర్యము. చైత్యశబ్దము ముందుగా చెప్పినందున

ప్రివృత్తిమయమగు మాయాప్రాబల్యమువలననైత్యపర్యాయమైన జీవదశలకే ప్రథమపర్యాయ స్ఫురణ మని తాత్పర్యము. జీవశివులకు కమముగా ప్రవృత్తినివృత్తిమయమైన ద్విరూపమగు సంసారము సుప్త్యాది పదములందుండు శ్లిష్టమైనది. అన్యోన్యలీనత్వమును భావించవలెను. జీవశివదశలకు అన్యోన్యలీనతాలక్షణము కలదు. ఈ శ్రీచక్రము యొక్క మూలమంత్ర స్థితినిబట్టి విచారించగా శ్రీచక్రసంస్థితి చతుర్దశారాది స్కంధత్రయమందు ప్రతిస్కంధమున త్రికోణముల యొక్క శ్లేషకలిగియున్నది. ఆశ్లేషచేత ప్రత్యేకము త్రైరూప్యముగా ఉన్న జీవశివదశలకు అన్యోన్య లీనతాధ్యవసాయము చేత క్రమముగా స్ఫురణము కలుగుచున్నది. ఖండత్రయమగు మూలమంత్ర స్థితిని అనులోమ విలోమానువర్తనముచేత ప్రవృత్తినివృత్తిరూపవ్యవస్థచే అన్యోన్యములీనమైన శివజీవదశలకు క్రమముగా ఉల్లసనమని తెలియవలెను.

ఇచ్ఛా సుషుప్తి రబహిర్జనిత ప్రబోధో
జ్ఞానం క్రియా భవతి జాగరణం జడస్య
తుర్యస్థ జాగరపదాది సుషుప్తిసీమా
ఇచ్ఛాదయః ఖలు దశాస్త్వజడాత్మివస్య ॥ ౨౨

టీక :- జడస్య = జీవునకు, సుషుప్తి = సుషుప్తి, ఇచ్ఛా= ఇచ్ఛాతత్త్వమును,అబహిర్జనితప్రబోధః=స్వప్నము

జ్ఞానం = జ్ఞానమును, జాగరణం = జాగ్రత్, క్రియా= క్రియయును, భవతి = అగుచున్నది, శివస్య తు = శివునకైతే, తుర్యస్థ = తుర్యమందున్నటువంటి, జాగరపదాది = జాగ్రత్ పదము మొదలుకొని, సుషుప్తిసీమాః = సుషుప్తి చివరగాగల, దశాః = దశలు, అజడాః = జడములు కానటువంటి, ఇచ్ఛాదయః ఖలు = ఇచ్ఛాదులు గదా.

ఈషత్ప్రవృత్తి, ఈషద్నివృత్తి, స్వప్రవృత్తి క్రమోత్క్రమముచే ఉన్న మంత్రసంస్థానము చేత తెలుసుకొనబడు జాగ్రదాది సుషుప్త్యంత ప్రవృత్తి నివృత్తి మార్గమందు జీవశివులకు సంకోచభావము పూర్ణభావాభివ్యక్తి సహృదయసామయికులకు అభిమతము. ఆ మార్గానుసారముగా మంత్రార్థమును బోధించుచున్నారు. సుప్త్యాదులకు ఇచ్ఛాదిభావమును ఉపపాదించుచున్నారు. సుషుప్తి, ఇచ్ఛ భేదసంసారమందున్నవి. స్వప్నము, జ్ఞానము, జాగరణము క్రియ జీవునకు అభేదజాగ్రత్ స్వప్నసుషుప్తుల ఎడల తుర్యవ్యవహార మని ఇదివరకు చెప్పితిమి. అందుచేతనే ఇచట తుర్యస్థమైన అభేదజాగ్రత్ మొదలు సుషుప్త్యంతదశలని చెప్పిరి. అభేదజాగ్రత్ స్వప్న సుషుప్తులు శివునకు ఇచ్ఛాదులైన దశలగుచున్నవి. ప్రకాశమయుడైన శివుడు ప్రవృత్త్యభిముఖుడు. విమర్శమయుడగు పశువు నివృత్త్యభిముఖుడు అని ఇదివరలో చెప్పితిమి ఇచ్చట నివృత్తిరూపమగు తుర్యదశ శివునిది అని చెప్పుటెట్లు!

శమాధానమును చెప్పుచున్నారు. నివృత్త్యభిముఖుడైన పశువు శివుడనే చెప్పబడును. ప్రవృత్త్యభిముఖుడైన శివుడు పశువని అనే వ్యవహరింపబడును. ఈ ప్రకారము సూత్రకారులైన మహాగురువులయొక్క ప్రవచనము.

అంతర్ముఖీ భవతి బిందుగతి ర్విసర్గ
స్యోక్తా గతి ర్గురుజనేన బహిర్ముఖీతి
పూర్వ స్సుషుప్తి పద మధ్య ముపైతి జాగ్ర
న్మధ్యాత్తమృచ్ఛతి పరస్తు సుషుప్తిమధ్యాత్ ॥ 23

టీక :- బిందుగతిః = బిందువు యొక్క గమనము, అంతర్ముఖీ = అంతర్ముఖమైనది, భవతి= అగుచున్నది. విసర్గస్య = జీవునియొక్క, గతిః = గమనము, బహిర్ముఖీతి = బహిర్ముఖమైనదని, గురుజనేన = గురుజనముచేత, ఉక్తా = చెప్పబడినది. పూర్వః = ముందుగా నిర్దిష్టమైన బిందువు జాగ్రన్మధ్యాత్ = జాగ్రన్మధ్యము నుంచి, సుషుప్తిపద మధ్యం= సుషుప్తిస్థానముయొక్క మధ్యను, ఉపైతి=పొందుచున్నది.పరస్తు=సుషుప్తిమధ్యనుంచి, తం=ఆజాగ్రన్మధ్యను, ఋచ్ఛతి= పొందును.

జీవశివులకు బహిర్ముఖాంతర్ముఖతచే అన్యోన్య విలక్షణ స్ఫురణము ఉపపత్తికలదు. ఈ ప్రక్రియను స్మరింపచేయుచున్నారు. బిందుగతి అంతర్ముఖమని, విసర్గగతి బహిర్ముఖమని శ్రీగురువులు బోధించిరి. బిందువిసర్గలకు విక్రమణసంసరణ

స్వభావములు ఇదివరలో చెప్పినవే గనుక ఇచట చెప్పలేదు. అందువలన బిందువు జాగ్రన్మధ్యమునుంచి సుషుప్తిపదమధ్యమును పొందును. మూడుదశలకు ప్రత్యేకము జడాజడభాగనియమ మును ప్రతిపాదించినందువలన మధ్యదేశము భాగద్వయము నకు సంధిగా తెలియవలెను. జడజాగ్రత పరిసమాప్తి విన తరువాత ఉద్బుద్ధమైన తుర్యపర్యాయమగు అజడజాగ్ర త్ప్రారంభపదము జాగ్రన్మధ్యమము. ఆ మధ్యమునుంచి అభేద సుషుప్తి పరిసమాప్తిపదమును పొందును. విసర్గసుషుప్తిమధ్య మునుంచి అజడసుషుప్తి (పరిసమాప్త్యనంతరము) ఉద్బుద్ధమైన జడసుషుప్తికి పూర్వావధి. ఈ ప్రారంభపదమునుంచి భేద జాగ్రత్ ఉత్తరావధిలో సమాప్తిపదమును పొందును. ఈ ప్రకారము బిందువిసర్గలకు అంతర్బహిః ప్రసరణప్రక్రియ మంత్రార్థ వివేకమందు అత్యంత ముపయోగమని సూత్ర కారులచేత స్ఫుటీకృతమైనది.

సుప్త్యాది జాగ్రదవధి త్రితయం దశానాం
జంతోః ప్రవృత్తివపుషోఽథ నివృత్తిమూర్తేః॥
తజ్జాగ్రదాద్యవధిభూతి సుషుప్తి శంభో
రారోహసీమ సముపక్రమణోఽవరోహః। ౧౪

టీక .— ప్రవృత్తి వపుషః = ప్రవృత్తిస్వరూపుడైన, జంతోః = జీవుని యొక్క, దశానాం = దశల యొక్క, త్రితయం = మూడును, సుషుప్త్యాది జాగ్రదవధి = సుషుప్తి

మొదలుగాగలిగి జాగ్రత్ అవధిగాగలది. నివృత్తిమూర్తేః = నివృత్తిస్వరూపుడైన, శంభోః = శివునియొక్క, తత్ = అదశా త్రితయము, జాగ్రదాద్యవధి తురీయసుషుప్తి జాగ్రత్ ఆదిగాగలిగి సుషుప్తి అవధిగాగలది, అవరోహః = అవరోహము, ఆరోహ సీమ సముపక్రమః = ఆరోహసీమప్రారంభముగాగలది.

స్ఫుటీకృతమైన అర్థమునే ద్విపద్యులకు మరియొక ఉదాహరించి ప్రతిపాదించుచున్నారు. ప్రవృత్తిస్వరూపుడైన శివునకు దశాత్రితయమున్నది. సుషుప్త్యాది జాగ్రదవధికలు. నివృత్తిస్వరూపుడైన శివునకు ఆ దశాత్రితయము జాగ్రదాది సుషుప్తి అవధిగానున్నది. ఇదివరకు చెప్పిన మర్యాద ననుసరించి తనదశలకు వైలక్షణ్యముగా శివదశలకు జాగ్రదాది ప్రవహాణ్యప్రక్రియయందు ఉదాహరించి చెప్పుదురు. ఆరోహణ రూపప్రక్రియయొక్క ఏ అవధులలో అచట ప్రారంభించి అవరోహణము కలదు. అందువలన ప్రవృత్తిరూప తనదశావధి చరమమగు జాగ్రత్ అవరోహణపర్యాయముగ నివృత్తిరూప మైన శివదశాప్రారంభదశ యగుచున్నది:

తస్మాత్ప్రవృత్తివినివృత్తి మయోభయార్థః
స్వప్న స్సుషుప్తి రథ జాగ్రదితీతి గోప్యం ।
భేదాదిభేదమయతః శివశివాంగకానాం
వర్ణాం విజ్ఞాన మిదం ప్రకృతి ర్దశానామ్ ।   ౨౫

టీక :- తస్మాత్ = అందువలన, స్వప్నః = స్వప్నము, సుషుప్తిరపి = సుషుప్తియు, జాగ్రదపి = జాగ్రతయు, ప్రవృత్తి నివృత్తిమయో భయార్థః = ప్రవృత్తి నివృత్తిమయములు గనుకనే ఉభయార్థమైనవి, ఇతి = ఈవిధమున, గోప్యం = రహస్యము, భేదాభేద . కానాం = భేదాభేదమయములు గనుకనే శివజీవులకు, అంగకములైనటువంటి, షణ్ణాం = ఆరు, దశానాం = దశలకు, ఇదం = ఈ, విమిశ్రమణం = కలసి కొనుట, ప్రకృతిః = స్వభావము.

ప్రవృత్తినివృత్తి పర్యాయములగు చైత్యచిత్తులకు ఆరోహావరోహణముల యందు వచ్చునట్టి దశాత్రయము ఒకటి ఐనను దశలకు ప్రత్యేకము భాగద్వయాంగీకారము రహస్యమార్గమని, ఉపదేశించుచున్నారు. ఇదివరకు ప్రతి పాదించిన గ్రంథతాత్పర్యమున ప్రవృత్తికర్త ఐన జీవుడే నివృత్తిని అంగీకరించి శివుడని చెప్పబడును. శివుడును ప్రవృత్తిపదమందు జీవుడని వ్యవహరింపబడును. తిరిగి నివృత్తి పదమందు శివశబ్ద వ్యవహారము వచ్చును. నిజముగా జీవశివులకు భేదములేదు. దశాభేదముచేత భేదమొచ్చెను. శివజీవులకు పర్యాయములైన ప్రకాశవిమర్శలకు ఈ ప్రకార ముగా ఏకార్థతను అనుసంధానము చేయవలెను. ఈప్రకారను ప్రవృత్తినివృత్తి కర్తలకు ఏకార్థత్వమందు ఏ ప్రవృత్తిరూప క్రియకలదో దానికే నివృత్తిని భావించవలెను. అట్లుగాక ఒకచో ప్రవృత్తే, ఒకచో నివృత్తి ఐనో జీవునకు అన్యత

ప్రాప్తమైన ప్రవృత్తిరూపబంధము కాదు. అన్యత్ర నివృత్తి రూపమైన ముక్తికిబంధసహితమే గనుక నిరాకులానందరూప మైన తల్లక్షణమును పొందలేదని ప్రవృత్తినివృత్తులకు ఐక పద్యమే ఒప్పుచున్నది. ఆ ప్రవృత్తిరూపమైన దశాత్రయము నకే నివృత్తిరూపత అని ప్రత్యేకము అవస్థాద్వయరూపత్వ మును అంగీకరించవలెను. ఆ అవస్థాద్వయమే భాగద్వయము. అందువలన స్వప్నము ప్రవృత్తిమయమైనది, నివృత్తిమయమై నది ఉభయార్థమైనది. సుషుప్తిని ఈ ప్రకారమే, జాగ్రత్ ను భావించవలెనని రహస్యాంశము. ఈ ప్రకారము ప్రవృత్తి నివృత్తులచే సంభవించిన భేదాభేదములచే ప్రత్యేకము ద్వి స్వభావములైనవి గనుక ఆరైన జీవశివాంగకములైన దశలకు అన్యోన్యవిమిశ్రణము అన్యోన్యలీనతాలక్షణా శ్లేషము, స్వభావ మగు శివస్యాభ్యంతరే శక్తిః, శక్తేరభ్యంతరే శివః ఏప్రకార ముగా శివశక్తులకు అన్యోన్యాంతరావస్థానమో ఆప్రకారము భేదాభేదవిభాగముచేత తదంగభూతములైన జాగ్రదాదుల యొక్క భాగద్వయమునకు అన్యోన్యాంతరావస్థానమని తెలియవలెను.

స్వప్న ప్రజాగర సుషుప్తి మయాష్టకోణ
షట్కస్త్రయుగ్మమనుకోణ విరాజమానే
యంత్రేశ్వరే హి శివజీవ సమన్వయోఽయం
దృష్టస్సమస్త పరమార్థ విదిష్టదేవే ।

టీక :- స్వప్న త్రితజాగర ... విరాజమానే = స్వప్న జాగ్రత్సుషుప్తి మయములైన, అష్టార,దశారయుగ్మ, చతుర్ద శారములచేత ప్రకాశించుచున్నది. సమస్త పరమార్థ విదిష్ట దైవే = సమస్త పరమార్థమును గుర్తెరిగిన మహానుభావులకు ఇష్టదైవమైనది అగు. యంత్రేశ్వరే = శ్రీచక్రరాజమందు, అయం= ఈ, శివజీవసమన్వయః = శివజీవులయొక్క, అనన్య త్వము, దృష్టోహి = కన్పించునది.

తత్ప్రతిబింబభూతమైన చక్రరాజమందు ప్రత్యేక ముపపాదించబడిన భేదాభేదభాగముల యందు ద్విరూప మైన జాగ్రదాదికమునకు అన్యోన్యత్వమును చూపించు చున్నారు. స్వప్నాది ప్రతిబింబభూతములైన అష్టకోణ, దశారయుగ్మ, మనుకోణములను తీసికొనుము. అష్టకోణము స్వప్న ప్రతిబింబము యకారాది హకారాంత అష్టవర్ణముల చేతస్వప్నతత్త్వావయవము లున్నవి. కళాదికర్త్రంతమువరకు చెప్పినారు.జాగ్రత్ప్రతిబింబమగు పఙ్క్త్యశ్రయుగ్మము కకారాది వకారాంతము ఇరువది వర్ణములచేత జాగ్రత్తత్త్వావయవము లైన పృథివ్యాది శ్రోత్రాంతమువరకు రాగలవు. సుషుప్తి ప్రతిబింబభూతమైన-చతుర్దశకోణమందుఅకారాది ఔకారాంత చతుర్దశవర్ణములలో సుషుప్తి తత్త్వావయవములైన పృథివీ సంస్కారాది బింద్వావర్త సంస్కారాంతము వరకు ఉన్నది. ఈ ప్రకారము స్కంధత్రయాత్మకములైన చక్రములతో

విరాజమానమగు మహాయంత్రమందు ప్రత్యేకము అవస్థాత్రయాత్మకులైన శివజీవుల యొక్క మేళనము కనబడుచున్నది. ఇచట అష్టకోణాది చతుర్దశకోణాంత చక్రములయందు ఏ త్రికోణద్వయము సంశ్లేష చూపబడుచున్నదో అది జీవశివాంగభూతములైన స్వప్నాదుల యొక్క జడాజడభాగమేళనము యొక్క ప్రతిబింబమని తెలియవలెను. జాగ్రదాది దశాత్రయముయొక్క త్రికోణము ప్రతిబింబమనుట యుక్తమే. ఒక్కొక్కటి ఐన జాగ్రదాది పదమందు త్రికోణభావమూలభూతమైన త్రైరూప్యోపపత్తి సంభవించును. అవస్థాదులు ఇచ్ఛాదిరూపములే గనుక ఇచ్ఛాదిత్రయము నిత్యయుత స్వభావములు. ఇదివరలో చెప్పిన మర్యాద ననుసరించి ఒక్కొక్కపదమందు త్రిపుటితో సంబంధమున్నవే మాతృకా మంత్రమునకువలెనే యంత్రరాజమందుకూడ మహాప్రమాణము నుపపాదించుచున్నారు. యంత్రరాజము సమస్త పరమార్థవేత్తలగు మహానుభావులకు ఇష్టదేవతారూపమని చెప్పుచున్నారు. ఇందుచే శిష్టోపాదేయత చెప్పబడినది. మంత్రదేవతలకంటె అతిరిక్తమైనది ప్రామాణికము కాదు గనుక మాతృకాచక్రములచేత బోధించబడు భావమును సంశయింపబనిలేదు.

సుప్తిశ్శీ జడతయా తపనోహి జాగ్ర
చ్చైతన్యస్య సంతపనమాత్ర చిదాత్మకత్వా।

త్స్వాప్నే ఽనలో గళిత చైత్యతయా పశుత్వే
సో ఽప్యర్క ఏవ దహన స్సకలం శివత్వే ॥ ౨౭

టీక :- సుప్తి = సుషుప్తి, జడతయా = జడమైన దగుటచేత, శశీ = చంద్రుడు, జాగ్రత్ = జాగ్రత, చైత్యస్య = చైత్యము యొక్క సంతపనమాత్ర చిదాత్మకత్వాత్ = శోషింపచేయ తగునదై చిదాత్మకమైన దగుటవలన, తపనః = సూర్యుడు, స్వప్నః = స్వప్నము, గళిత = కబళించబడిన, చైత్యతయా = చైత్యము కల తగుటచేత, అనలః = అగ్ని హోత్రుడు, పశుత్వే = పశుదశయందు, సోఽపి = ఆ అగ్ని హోత్రుడు కూడ, అర్క ఏవ = సూర్యుడే, శివత్వే = శివదశ యందు, సకలం = సుషుప్త్యాది త్రయము, దహనః = అగ్ని.


జీవశివులకు దశాత్రయమందు స్వాత్మాభిమాన దార్ఢ్యము సర్వత్ర ఉన్నదా, ఏకత్ర కలదా, అను ప్రశ్న రాగా మంత్రతాత్పర్యమును చెప్పుచున్నారు. చైత్యము అత్యంత భేదముగా విజృంభించు అవధిగా కలిగిన జాగ్రత్ లో భేదపరమావధియందు జీవునియొక్క ప్రతిష్ఠ. స్వాత్మాభిమాన దార్ఢ్యముతో ఉండుటచే జాగ్రత్పద బోధకములైన స్పర్శలయందు మకారము జీవకళాస్థానముగా చెప్పబడెను. శివునకు స్వాత్మాభిమాన దార్ఢ్య మెచట? విమర్శ కలది గనుకనే జాడ్యమలములేని జాగ్రత్సుషుప్తి దశలకు మధ్య భాగమం దని తెలియనగును. ఇచట జాగ్రత్ అనగా అభేద

వికల్పపదమని వివక్షు. నిర్వికల్పపదమైనది సుషుప్తి. ఆ రెంటికి మధ్యభాగ మందు సంధిరూపమైన పదము వికల్పా వికల్పోభయపద వ్యాపకముగా నుండును. అభేద వికల్పా వికల్పసంధి పదబోధకమైన ఉకారము శివకళాస్థానముగా చెప్పితిమి.

చైత్యాతివిస్ఫురణసీమ్ని ఖలు ప్రతిష్ఠా
జాగ్రత్యణో రథ తురీయ పదాంతరేచ
శంభో ర్విమర్శవతి జాడ్యమల వ్యపేతే
జాగ్రత్సుషుప్తిదశయో స్సమ మధ్యభాగే। ౨౮

టీక :- చైత్యాతివిస్ఫురణ సీమ్ని = చైత్యము అత్యంత భేదముగా విజృంభించుటకు అవధిఅయిన, జాగ్రత్ = జాగ్రత్ యందు. అణోః = జీవునియొక్క, ప్రతిష్ఠా = సంస్థానము, అథ = అనంతరము, తురీయపదాంతరేచ = తురీయపదము యొక్క అంతరమందు, విమర్శవతి = విమర్శగలది గనుకనే జాడ్యమలవ్యపేతే = జాడ్యమలములేనటువంటి, జాగ్రత్సుషుప్తి దశయోః = జాగ్రత్సుషుప్తిదశలయొక్క, సమమధ్యభాగే = సమానమైన మధ్యభాగమందు, శంభోః = శివుని యొక్క, ప్రతిష్ఠా = అవస్థానము.

స్వర స్పర్శ వ్యాపకములకు చంద్ర సూర్యాగ్ని వ్యవహారోపపత్తి కలదు. తదర్థభూతమైన సుప్త్యాదులకు చంద్రాదిత్యోపపత్తి కూడదు. ఈ ప్రమేయమును ఉపపాదించు



చున్నాడు. సుషుప్తియగు చంద్రుడు జడమైనందువలన బ్రహ్మాండమందు యే విజడస్వరూపము చంద్రుడో పిండాండమందు సుషుప్తిగా అతడు ఉండును. బ్రహ్మాండపిండాండములకు అన్యోన్యకారణత్వము గలదు గనుక వీటికి ఏకస్వభావమున్నది. జాగ్రదవస్థ సూర్యుడు. చైత్యమగు ఘటపటాదులను సుషుప్తిగతమైన జాడ్యమును పోగొట్టి అజడత్వస్ఫూర్తి రయొక్క ఉపలంభనముచేయుగా, ప్రకాశిమ్మచేత శోషింపచేయు తగుమాత్ర చిదాత్మకమైనదగును. కాని తదైకాత్మ్య పర్యంతము దహించుట లేదు. జాగ్రత్‌కు పరిచ్ఛిన్న ప్రకాశ కలదు గనుక సూర్యునకు వలెనే బహిర్గతమైన చైత్యప్రకాశనమే. అగ్నికివలెనే స్వాంతర్గతమైన దగుటచేత స్వాభేదపర్యంతము ప్రకాశనము లేదు. స్వప్నము అనలము. తనలోపలనే ఇమిడిన చైత్యము కలది గనుక స్వప్నమందు చైత్యము స్వమనోగర్భమందేలీనమై భాసించుచున్నది. ఈ ప్రకారము వహ్నిగా సంభావితమైన స్వప్నమునకు పశుత్వమందు సూర్యత్వమే చెప్పవలెను. 'పశుత్వే సోప్యర్కఏవం' పశువు స్వప్నమందు తనమనస్సులో స్వాంతస్థమైనప్పటికిని జగత్తును మాయచే జాగ్రత్‌లో వలె తనకు వెలపలగా నున్నదను అనుసంధానముచేయును. అందుచే జాగ్రత్ వలె స్వప్నము కూడ పశువుకు సూర్యుడే అని అనుభవమువల్ల తెలియుచున్నది. శివత్వమందు సుప్త్యాదులకు

విశేషము కలదు. శివత్వమందు సకలము సుప్త్యాదిత్రయము అనలమే. శివునకు అన్నిదశలయందు అభేదవాసనాపాటవము చేత జగత్తును కబళించుట కలదు.

మాతా శశీ భవతి మేయపదం పశుత్వే
వహ్నిః ప్రమాణ మిహ తిగ్మరుచిః క్రియాగ్ర్యం ।
మాతానలః శివపదే హి మగుః ప్రమేయం
జ్ఞానాగ్ర్యభాగ మిహ తుర్యరవిః ప్రమాణం ॥ ౨౯

టీక :- పశుత్వే = పశుదశయందు, శశీ = చంద్రుడు, మాతా = ప్రమాతా, భవతి = అగుచున్నాడు, వహ్నిః = అగ్ని, మేయపదం = ప్రమేయము, ఇహ = ఈపశుత్వమందు, తిగ్మరుచిః = సూర్యుడు, క్రియాగ్ర్యం = వేద్యాంశము ప్రధానముగా కలిగిన, ప్రమాణం = ప్రమాణము, శివపదే = శివదశయందు, అనలః = అగ్ని, మాతా = ప్రమాత, హిమగుః = చంద్రుడు, ప్రమేయం = ప్రమేయము, ఇహ = ఈ శివపదమందు, తుర్యరవిః = తుర్యరవి జ్ఞానాగ్ర్యం = జ్ఞానము ప్రధానముగాగల, ప్రమాణం = ప్రమాణము.

జాగ్రన్మధ్యపదమైన మార్గముయొక్క ప్రమేయమును చెప్పుచున్నారు.

పశుత్వమందు శశీ (అనగా సుప్త్యాత్మక స్వరఖండార్థమగు చంద్రుడు) ప్రమాత అగుచున్నాడు. పశుత్వమందు

చంద్రరూపమైన వేద్యమునకే వ్యాప్తి. మేయపదమువహ్ని. అనగా స్వాత్మాత్మక వ్యాపక ఖండార్థము అగ్ని ప్రమేయ పదమగును. పశుత్వమందు వహ్నిరూపమైన వేదకునకు వ్యాప్యత్వమువలనపశుత్వమందు జాగ్రదాత్మక స్పర్శఖండార్థమైన సూర్యుడు వేద్యాంశప్రధానమైన ప్రమాణము. పశుదశలో వేద్యవేదకోభయాత్మకమైన ప్రమాణమందు వేదకాంశముకన్న వ్యాపకమై నందువలన వేద్యాంశము ప్రధానముగా నుండును. పిమ్మట శివత్వమందు చంద్రాదులకు భావాంతరగ్రహణము కలదు. శివపదమందు వేదకుడు వ్యాపకుడగుట వలన, చంద్రుడు ప్రమేయము గనుక వ్యాప్యముగా నుండును. అభేదజాగ్రద్రూపుడైనరవి, వేదకాంశ ప్రధానమైన ప్రమాణము. ఇది సుప్త్యాది స్వాప్నాంతమార్గమని తెలియవలెను.

చైత్యప్రమాతు రిహ యజ్జడమేవ మానం
తచ్చిత్ప్రమాణ మనుజీవతి తచ్చచైత్యం ।
చిత్తత్త్వ మేవ నియమా దనుజీవ దేత
న్నాత్యేత్యన్నతే స్వమివ చిత్తదిదం విభేది ॥ 30

టీక :- ఇహ = జాగ్రన్మధ్యమందు, చైత్యప్రమాతుః = చైత్యప్రమాత యొక్క, యత్ = ఏ, జడమేవ = జడమైన మానం = ప్రమాణము, తత్ = ఆ ప్రమాణము, చిత్ప్రమాణం = చిత్తుయొక్క ప్రమాణమును, అనుజీవతి = అనుసరించి జీవిం

చును, తత్ = ఆ, చైత్యంచ = చైత్యప్రమాతయు, చిత్తత్వ మేవ = చిత్తత్వమును, నియమాత్ = నియమించుటవలన, అనుజీవత్ = అనుసరించిజీవించుచున్నదై, ఏతత్ = ఈచిత్తత్వమును, చిత్ = చిత్తు, స్వమివ = తననువలెనే, నాత్యన్తే = అత్యంతములేని దానినిగా చేయదు, తత్ = అందువలన, ఇదం = ఈ చైత్యము, విభేది = భేదము కలది.

విసర్గరూపమైన వేద్యప్రమాత భేదరూపముగా నుండుటలో ఉపపత్తి కలదు. ఈ జాగ్రన్మధ్యపదకమైన మార్గమందు చైత్యప్రమాత క్రియారూపమైనది గనుక జడమగు ప్రమాణము వేదకుని కబళించుటకు సాధనమైన వేద్యప్రమాణము జ్ఞానరూపమగు చిత్ప్రమాణమును అనుసరించి జీవించును. పశుత్వమందు వేదకుని కబళించు పృథివ్యాది రూపమైన వేద్యప్రమాతకు శబ్దాదిపంచకము సాధనము పృథివ్యాదులు స్వధర్మభూతములగు శబ్దాదిసాధనములచేత. వేదకుని బంధించుచున్నది. శబ్దాదులు జడమైనందున వేద్యముయొక్క సాధనము విమర్శరూపమైనవి గనుక అజడమైన శ్రోత్రాదికమును అనుసరించుచు జీవించుచున్నవి. శ్రోత్రాదులు శబ్దాది వ్యాప్తిని అనుసంధానము చేయుచుండుటచేతనే శబ్దాదులకు వ్యాప్తిప్రవాదను సిద్ధించుచున్నది. అందువలన వేద్యప్రమాణముకు వేదకప్రమాణ సాపేక్షచే కార్యకారిత్వమున్నది. ఆ చైత్యప్రమాత కూడ

అచిత్తత్త్వమునే నియమములో అనుసరించి జీవించుచు, చిత్తత్త్వము లేనిచో ఈచైత్యవ్యాప్తిని అనుసంధానముచేయువాడు లేకపోయిన చైత్యవ్యాప్తికే సిద్ధిలేకపోవలసివచ్చును. చైత్యస్వరూపమునకేమందు సిద్ధిలేకపోవును. ఇందుచే చైత్యవ్యాప్తిపదమందు చిత్తుయొక్క శిరోదర్శనము ఆవశ్యకము. చిద్వ్యాప్తియందు చైత్యోచ్ఛేదమువలె చైత్యవ్యాప్తిపదమందు చిత్తుయొక్క ఉచ్ఛేదములేదు. అందువలన చైత్యము తనయొక్క వ్యాప్తిపదమందు చిత్తుతో సహా ఉంచినని భేదమునకు ఉపపత్తి. చిత్తు తనను కబళించినట్లుగా చైత్యము చిత్తత్త్వమును అత్యంతము లేనిదిగా చేయదు అందువలన ఈ చైత్యము భేదము కలది.

జాడ్యా దచిన్న విమృశ త్యపి మాతృభావే
తాం చిత్కలైవ గళితాత్మ పదాం మృశంతీ
మోహేన కల్పయతి మాతృదశా మముష్యా
వ్యాప్తి ర్హి మాతృద లక్షణలోపపన్నా । ౩౧

టీక.-అచిత్ = చైతన్య, మాతృభావేపి= మాతృభావమందుకూడ, జాడ్యాత్ = జడతవలన, నవిమృశతి =విమర్శించదు, తాం=అచైత్యమును, చిత్కలైవ = వేదకుడైన చిత్కళయే గళిత=వ్యాప్తమైన, ఆత్మపదాం =ఆత్మపదమును, మృశంతీ= విచారించుచున్నదై. అముష్యాః = ఈ చైత్యమునకు, మోహేన= మోహముచేత, మాతృదశాం=ప్రమాతృదశను, కల్పయతి=కల్పించుచున్నది, మాతృపద = ప్రమాతృపదము

యొక్క, లక్షణతా = లక్షణము, వ్యాప్తిః = వ్యాపకముగా, ఉపపన్నాహి = ఉపపన్నమైనది.

పైన చెప్పిన అర్థమునే స్పష్టపరచుచున్నారు. చైత్యము జడమైనందువలన తనయొక్క వ్యాప్తిపదమందు కూడ విమర్శింప జాలదు. చైత్యమగు పృథివ్యాదులయందు విమర్శ లేదు. ఆ చైత్యమును చిత్కళ ఐన వేదకుడే కబళించబడిన ఆత్మ పదముగల దానినిగా చేసి, చైత్యముచేత నేను వ్యాపించబడితి నని ఆలోచించుచు, ఈ చైత్యమునకే మోహముచేత ప్రమాతృత్వమును కల్పించుచున్నాడు. విమర్శకుడైన వేదకునికే వేద్యవ్యాప్తి పదమందునూ ప్రమాతృత్వమును చెప్పరాదా! వీలు లేదు. ఏది వ్యాపకమో అదే ప్రమాత అని వ్యాప్తి లక్షణము గనుక విమర్శవంతుడైన వేదకునకు తృతీయ పదము వ్యాప్యతాభిమానదోషము చేతనే వచ్చినది. వ్యాప్యత్వము చేత ప్రమాతృత్వము కూడ లేదు.

మానం తృతీయపద భాస్యపి బాహ్యతస్తు
మధ్యే విమిశ్రణ మిదం ఖలు మేయ మాత్రోః।
మిశ్రం హి మధ్యమపదే నిఖలస్య దృష్టం
ద్వైరూప్య మస్య చ నపుంసకతా చ భామ్నః॥ 3౨

టీక :- మానం = ప్రమాణము, తృతీయపద భాస్యపి = విశ్రాంతియందు తృతీయపదమును పొందినప్పటికిని, బాహ్య

తస్తు = వెలపల, మధ్యే = మధ్యయందు, స్థితం = ఉన్నది, ఇదం = ఈ ప్రమాణము, మేయమాత్రోః = ప్రమేయ ప్రమాతలయొక్క, విమిశ్రణం ఖలు = వ్యామిశ్రమముగదా. నిఖలస్య = సమస్త వస్తువులకు, మిశ్రం = మిశ్రస్థానము, మధ్యమపదే=మధ్యమపదమందు, దృష్టం హి = చూపబడు చున్నదిగదా, అన్యధామ్నః=ఈ పదమునకు, ద్వైరూప్యం= ద్విస్వభావము, నపుంసకతా చ = నపుంసకత్వమును, వేది తవ్యం = తెలిసికొనవలెను.

ఇపుడు స్వర్థార్థమగు జాగ్రద్రూపమైన ప్రమాణాత్మక మాక్యనకు మేయమాతృమిశ్రరూపమగుటచేత తదుభయ సిద్ధి, అనంతరము సిద్ధిరూపమైన తృతీయపదమునకు తగి ఉండగా మధ్యమరూపమైన ద్వితీయపదమున కెట్లుచితము అను ఆశంకను నివారించుచున్నారు.

ప్రమాణము తృతీయపద మందుండ తగినదైనను విశ్రాంతిపదమందు మేయమాతృలు ఆగ్రహములేకనే సిద్ధి స్వరూపులు. బాహ్యమందైన ఉభయులకు అన్యోన్య వ్యాప్తి స్వభావము గనుక అన్యోన్యస్వభావ పరిగ్రహ సన్నాహరూప ప్రమాణమునకు ద్వితీయకత్వయుండుండుట సిద్ధించును. విశ్రాంతి యందు అంతర్ముఖులైన మేయమాతృ లకు అన్యోన్యవ్యాప్తి యందు ఆగ్రహము పుట్టకపోయినందున ఉభయవ్యాప్తి పదము వచ్చినది గనుక ఉభయాత్మకమైన

ప్రమాణమునకు తాటస్థ్యమే. బాహ్యములైన అన్యోన్యము అగ్రహము కలిగి అభిముఖులైనపుడు మధ్యయందు ప్రమాణ పదావిర్భావ మని తెలియవలెను. ప్రమాణమునకు విశ్రాంతి యందు తృతీయపదత్వము, బాహ్యమందు మధ్యమ కక్ష్యా రోహణముచేత ద్వితీయపదత్వము అని నిష్కర్ష. ఇందుకు ఉపపత్తి ఈ ప్రమాణము మేయమాతృల యొక్క మిశ్రణము అన్యోన్యభావ గ్రహణ మార్గముగుట వలన (మేయ మాతృలు కలసికొన్న స్థలము) సన్నివాతస్థలము, మిశ్రమపదమునకు మధ్యత్వమందు ఉపపత్తి కలదు. అహోరాత్రాది సమస్త వస్తువులకు మిశ్రమమైన సంధ్యాదిరూపపదము మధ్యపద మందు చూడబడుచున్నది. ఈ పదమునకు ద్వైరూప్యము కలదు. శక్తి శివాత్మకము గనుక స్త్రీ పుమాత్మక మేయ మాతృ సంకరముచే నపుంసకత్వము వచ్చును.

> రశ్మ్న నూదయతి బింబ మత స్సర్వేషు
> సర్గ స్సితాంశు రణుబిందు రత శ్చ నాదా ।
> యాదా శిఖ మహితబిందు రితి త్రిఖండ్యా
> వర్ణక్రమేణ విదితం త్రిమహోమయత్వమ్ ॥ 38

టీక :- బింబం = సూర్యాదుల యొక్క బింబము, రశ్మ్ననను = కిరణోదయము ననుసరించి, ఉదయతి = ఉదయించును, అతః = అందువలన, సర్వేషు = సర్వములయందు, విసర్గః = విసర్గఅయిన, సితాంశుః = చంద్రుడు అధిష్ఠాత,

కాదా = స్పర్శకదంబకమందు, అణుబిందుః = పరిచ్ఛిన్నబిందువైనః ఇనః = అధిష్ఠాత సూర్యుడు, యాదా = యకారాది వర్ణగణమందు, మహితబిందుః = క్షకారరూపుడైన, శిఖ = అనలుడు అధిష్ఠాత, ఇతి = ఈ ప్రకారముగా, వర్ణక్రమేణ = వర్ణక్రమముచేత, త్రిఖండ్యాః = మాతృకాఖండత్రయమునకు, త్రిమహోమయత్వం = చంద్రాదితేజస్త్రయ స్వభావము విదితం = ప్రసిద్ధమైనది.

స్వరాదులకు ప్రసిద్ధమైన చంద్రాదిభావమును ఉపపత్తి సహితముగా ప్రతిపాదించెదము. సూర్యాదులబింబము కిరణోదయమైన పిమ్మట ఉదయించును. అవయవములు ఉదయమైన పిమ్మట అవయవి ఉదయము బహుమతము. అందువలన స్వరములయందు విసర్గయందు చంద్రుడు అధిష్ఠాత అని తెలియవలెను. విసర్గాపేక్షయా అకారాది బిందువువరకు ముందు ఉచ్చరించుటచే ఇది చంద్రునికళలని తెలియవలెను. అకారాది బింద్వంతము గల పదిహేను స్వరములు కళలు, షోడశకళారూపుడైన విసర్గచంద్ర స్వరూపము. ఆ ప్రకారముగనే కాది స్పర్శకదంబమందు అణుబిందువను పరిచ్ఛిన్న బిందువు అన్యోన్యము, అంతర్గతమైన మేయమాత్రు మిశ్ర స్వభావము కలవాడు. పాదిభాంతచతుర్వర్ణ కళాద్వయ రూపమునకు అంగభూతుడైన సూర్యుడు అధిష్ఠాత. సూర్యుడు ద్విస్వభావుడు గనుక కళలు అక్షరద్వయాత్మకములైనవి.

అందువలన కకారాది నకారాంతము ఇరువది వర్ణములచేత పదికళలు ఏర్పడును. ఆ పదిని అవయవకళలని, పదహేను పన్రెండు కళలను అవయవిరూపమని యకారాది వర్ణగణ మందు మహితబిందువు అని క్షకారమునకు అగ్నిఅధిష్ఠాత అని చెప్పవలెను. ఈ రీతిగా వర్ణక్రమముచేత మాతృకా ఖండత్రయమునకు చంద్రాది తేజస్త్రయ స్వభావత్వము విదితమైనది. క్షకారమునకు మహితబిందువని సంప్రదాయము ఇదివరలో ప్రతిపాదించిన స్వప్నమధ్యపదమార్గమునందువలెనే జాగ్రన్మధ్యపదమార్గమందు కూడ చైత్యచిత్పర్యాయములైన విసర్గబిందువులకు అన్యోన్యలీనతాలక్షణాశ్లేషను సుప్త్యాది పదత్రయావబోధకమగు స్వరాదిఖండత్రయమందు ఊహించవలెను. స్వరములయందు ఏకమాత్ర, ద్విమాత్రరూపములైన బిందువిసర్గకళలు ప్రథమద్వితీయోచ్చారణోపలక్షితములైన అంతర్బహిః కత్వ్యలయందున్నది. ఆ ప్రకారముగనే చివర కూడ ముందు బిందువు అనంతరము విసర్గ ఉచ్చరింపబడు చున్నది. ఇచట జడవిశ్రాంతిపద మగు సుషుప్తియందు వెలుపల విసర్గ లోపలబిందువు 'శక్తేరభ్యంతరేశివః' చైత్య పర్యాయశక్తితత్వముయొక్క అధ్యవసాయము. పిమ్మట అజడ విశ్రాంతిరూప స్వప్నావబోధకమైన వ్యాపకవర్గయందు యవర్గము ఈమత్సృష్టతా విషయమగుటచే భేదప్రమాతృ కళలుగా నున్నది గనుక విసర్గకళాత్వము శవర్గ వివృతతా

విషయము గనుక అభేదప్రమాతృబిందుకళాత్వము. ప్రవృత్తి నివృత్తి మేళనాత్మకమగు వ్యాపకవర్గకు ఉభయపర్యంత మందున్న మకారక్షకారములు భేదాభేదకళలయొక్క బిందు విసర్గరూపములగు అధిష్ఠాతలు. ఇచట కూడ ప్రథమద్వితీయోచ్చారణోపలక్షితమగు అంతర్బాహ్య కక్ష్యయందు 'బిందుగర్భవిసర్గః శివస్యాంభ్యంతరేశక్తిః', స్వాప్నాత్మకమగు విశ్రమపదమునకు శివతత్త్వముయొక్క అధ్యవసాయము. అనంతరము అన్యోన్యగ్రహణపదమైన జాగరావస్థాబోధకమగు స్పర్శఖండమందు కార్యరూపములైన పృథివ్యాదులు ఐదు. జ్ఞేయరూపములైన గంధాదులు ఐదు. మొత్తము పది విషయముల యొక్క పాయ్వాది కర్మేంద్రియములు ఐదు ఘ్రాణాది జ్ఞానేంద్రియములు ఐదు కలసి పది ఇంద్రియముల యొక్క మేళనముచేత దశకళానివృత్తియగుచున్నది. ఇచట విషయములు జడము గనుక విసర్గరూపత. ఇంద్రియములు అజడములు గనుక బిందురూపత. ఈ అన్యోన్య గ్రహణపదమందు కకారాద్యక్షరములు ముందుగా ఉచ్చరించుట కలదు. ఐనను గ్రాహకత్వాభివ్యక్తిద్వారా వేద్యతత్త్వమునకు ప్రథమవ్యాప్తి కలదు. సుషుప్తి స్వప్నములయందు విశ్రాంతిపదము గనుక అత్యంతము లీనమగుటచే సుషుప్తియందు బిందువునకు స్వప్నమున విసర్గకు పూర్వనిపాతము చెప్పబడినది. స్పర్శలకు చివర సాదిక్షాంతవర్ణ చతుష్కము

ద్విద్విర్వర్ణయోగముచే బిందువిసర్గరూపమున అధిష్ఠాతృ ద్వయముగా అంగిరూపములో కలవు. ప్రమాణకళలు మేయ మాతృమిశ్రములు గనుక ద్విద్విర్వర్ణములచే నిష్పన్నము లగుచున్నవి. ఇట్లుండగా వేద్యమునకు ప్రథమవ్యాప్తిచేత ఖండత్రయమందు ప్రవృత్తిపదమందు విసర్గాంశకే వ్యాప్తిః నివృత్తిపదమందు విసర్గాంశకే వ్యాప్తిః. నివృత్తిపదమందు వేదక వ్యాప్తిచేత ఖండత్రయమందు బింద్వంశకు వ్యాప్తి అని అనుసంధానము చేయవలెను. ఖండత్రయమందు ప్రథమము స్వరాది పాఠము. అనంతరము వ్యాపకాది పాఠము. ముందు వేద్యముచేత వేదకాక్రమణము. పిమ్మట వేదకునిచే వేద్యాక్రమణవ్యాప్తి గలదని ఉత్తరసూత్రమున బోధించు చున్నారు.

ఖండక్రమేణ శశినో దహనాంగతోక్తా
తద్వ్యుత్క్రమేణ జడభానుగుణత్వ మగ్నేః ।
ఖండేషు చక్రమవిలోమజపేన చైత్య
చిత్యోః పరస్పర పదాక్రమ రీతి రుక్తా ॥ 38

టీక ;- ఖండక్రమేణ = స్వరాదిఖండముల యొక్క అనులోమపాఠముచేత, శశినః = చంద్రునకు, దహనాంగతా = దహనుడు అంగమగును అని, ఉక్తా = చెప్పబడినది. తద్వ్యుత్క్రమేణ = అస్వరాదిఖండముల యొక్క విలోమ పాఠముచేత, అగ్నేః = అగ్నికి, జడభానుగుణత్వం = చంద్రుడు

గుణముగా, ఉక్తం = చెప్పబడ్డది, ఖండేషు = స్వరాదిఖండములయందు, క్రమవిలోమజపేన = అనులోమ విలోమజపము చేత, చైత్యచితోః = విసర్గబిందువులకు, పరస్పర పదాక్రమరీతిః=ఒకరి స్థానమును ఒకరు అక్రమించుకొను పద్ధతి, ఉక్తా= చెప్పబడినది.

స్వరాదిఖండముల క్రమపాఠము చేత చంద్రునకు దహనుడు అంగము. విలోమపాఠముచేత అగ్నికి చంద్రుడు అంగము. అకారాదిఉకారాంతము, ఉకారాదిఅకారాంతము ఖండత్రయము. క్రమవిలోమపాఠములచే చైత్యచిత్తులను ఒకరిస్థానమును ఒకరు అక్రమించుకొనుట చెప్పబడినది. అనులోమముగా జపించినపుడు చైత్యముచేత చిదాక్రమణము విలోమజపమందు చిత్తుచే చైత్యాక్రమణము అని రూహింపవలెను.

స్వప్నశ్చ జాగ్రదపి వాసర పూర్వయామౌ
తుర్యం పదద్వయవ దుత్తర యామయుగ్మం ।
సుప్తి స్తురీయ లయ భూః ప్రథమం ఉపార్థం
స్వప్న ప్రజాగర దశాలయభూ ర్ద్వితీయమ్ ॥ 39

టీక.- స్వప్నశ్చ =స్వప్నము, జాగ్రదపి=జాగ్రతయు వాసరపూర్వయామౌ = వాసరముయొక్క మొదటి రెండు జాములో, పదద్వయవత్ = నివృత్తి జాగ్రత్స్వప్నరూపపద ద్వయ యుక్తమగు, తుర్యం = తుర్యము, ఉత్తరయామ

యుగ్మం = వాసరముయొక్క మూడు నాలుగు జాములు, తురీయలయభూః = నివృత్తిజాగ్రత్స్వప్నరూపదశలకువిశ్రాంతి స్థానమైన, సుప్తిః = సుషుప్తి, ప్రథమం = మొదటిదైన, ఉపార్థం = యామద్వయము, స్వప్నప్రజాగరదశాలయభూః = స్వప్నజాగరదశలకు లయస్థానమైనది, ద్వితీయంఉపార్థం = రెండవదైన యామద్వయము.

స్వప్నమధ్యమార్గమందు దశల పునఃపునః ఆవృత్తి చేత కాలరూపముయొక్క వ్యవస్థ కాగలదు. అష్టయామాత్మక మగు కాలము అహోరాత్రరూపమైనది. అందు స్వప్నము జాగ్రత, వాసరము యొక్క రెండు పూర్వయామములు వాసరముయొక్క ప్రథమయామము స్వప్నము. సుప్తిరూప మగు రాత్రికి అనంతరము ప్రవర్తించును. వాసరముయొక్క రెండవజాము జాగ్రత్, స్వప్నానంతరము ప్రవర్తమానమై నది. గ్రాహకరూపుడైన ప్రమాణసూర్యుని భేదస్ఫురణ పరమావధి. నివృత్తిజాగ్రత్స్వప్నరూపపదద్వయ యుక్తమగు తుర్యము వాసరముయొక్క ఉత్తర యామయుగ్మము. అందు తుర్యజాగ్రత్ తృతీయయామము. భేదసంసారముయొక్క నివృత్తి ప్రారంభించును. తుర్యస్వప్నము చతుర్థయామము. భేదజాగ్రద్రూపుడైన సూర్యునికి భేదరూపసంతాపము అతి మాత్రము నివర్తించినందును, పిమ్మట ప్రథమ ఉపార్థము,

అనగా రాత్రిలో మొదటి సగము రెండుయామములు సుప్తి కాలము. పైన చెప్పిన నివృత్తి, జాగ్రత్స్వప్నరూపతుర్యదశా విశ్రాంతిభూమి. సుషుప్తి భేదాభేదరూపసంసారదశలయొక్క విశ్రమస్థానము. కారణరూపమైనందువలన తురీయ జాగ్ర ద్విశ్రాంతిపదము. సుషుప్తిరూప మగు రాత్రియొక్క మొదటి యామము. తురీయ స్వప్నవిశ్రాంతిపదము రాత్రి ద్వితీయయామము. ద్వితీయము, ఉపార్థము. మిగిలిన రెండు యామముల సుప్తికాలము. స్వప్నమిశ్రమపదము తృతీయ యామము, జాగ్రత్ మిశ్రమపదము రాత్రి చతుర్థయామము. ఈ ప్రకారము మంత్రార్థమందు ప్రాణభూతముగా నున్నది గనుక ఉపదేశింపబడినది. ఇది అనుభవము గలవారికి హృదయంగము.

విమర్శానందనాథేన విరజానంద పుత్రేణ వ్యాఖ్యాతం
మాతృకాచక్ర వివేకే ప్రథమపదమ్.
స్వతంత్రానందనాథుని మాతృకాచక్రవివేక మందలి
సంజ్ఞావివేకమను ప్రథమ స్కంధమునకు
శివానందదేశికుని వ్యాఖ్యానుసారమైన
వివరణ

—o—

అథ సుప్తి వివేకః ద్వితీయః

మాయాబలా త్ప్రథమభాసి జడస్వభావం
విద్యోదయా దథ వికస్వర చిన్మయత్వం
సుప్త్యాహ్వయం కిమపి విశ్రమణం విభాతి
చిత్రక్రమం చిదచిదేకరస్య స్వభావమ్ । ౧

టీక :- మాయాబలాత్ = మాయయొక్క బలమువలన, ప్రథమభాసిజడస్వభావం = ముందుగా భాసించు జడస్వభావముగలిగి, అథ = అనంతరమందు, విద్యోదయాత్ = విద్యోదయమునుంచి, వికస్వరచిన్మయత్వం = వికసించు చిన్మయస్వభావముగలిగినదియు, చిదచిదేకరసస్వభావం = చిదచిత్తులయొక్క రసస్వభావమైనదియు, చిత్రక్రమం = చిత్తరవుయొక్క క్రమమువంటి క్రమము కలిగినదియు, కిమపి = అనిర్వచనీయమైన, సుప్త్యాహ్వయం = సుషుప్తి అను పేరుగలదియునై, విశ్రమణం = విశ్రాంతిస్థానము, విభాతి = ప్రకాశించుచున్నది.

మంత్రఖండములకు నాలుగుదశలను ప్రతిపాదించుచున్నాము. ముందుగా జీవశివులకు విశ్రాంతిపదము, సర్వ సంసారబీజమునైన సుషుప్తిని బోధించు సర్వఖండమును

వివరించవలెను. జడాజడరూపమగు సుషుప్తియొక్క ఏకపద మందుగల సామరస్యము చేత స్థితిచమత్కారమును స్తోత్రము చేయ నగును. చిదచిత్తులకు 'గజవృషభచిత్రన్యాయము' వలన అన్యోన్యము విరోధము లేక ఏకపదమందు అనుప్రవిష్టమైన ఉభయతత్త్వమయమగు రసమే స్వరూపముగా గలదు. ఏరస మందు అజడజడతత్త్వములకు ప్రత్యేకభాగ నిర్ణయము లేకుండా సర్వతః స్వరూపాను ప్రవేశమున్నది. గజవృషభముల చిత్రవిశేషమందు భాగనిర్ణయములేకుండా, సాకల్యముగా ప్రత్యేకము అను ప్రవేశమున్నది. అటువంటి సుషుప్తి అను పేరు గల అనిర్వచనీయము, అనుభవైకవేద్యమునగు విశ్రాంతి ప్రకాశించుచున్నది. అందరకు ఇది అనుభవవిషయమే. ఒకే సుషుప్తి విశ్రమమందు జడాజడపర్యాయములైన విసర్గ బిందువులకు ప్రత్యేకముగా అంతట ప్రవేశము గలదని చిత్ర విశేషసాదృశ్యమువలన సుషుప్తిదశయందుజడత్వము అందరకు అనుభవమే. 'ఇంతకాలము సుఖముగా నేను నిద్రించితి'నని సుప్త్యంతమందు భావించిన సుప్తిసుఖముయొక్క అనువాదము చేత అజడత్వమందు కూడ తోచుచున్నది. చిత్రశబ్దమునకు గల అద్భుతార్థమును తెలిసికొనవలెను. ఒకే సుషుప్తియందు అన్యోన్యవిరుద్ధములగు జడాజడసామరస్యము అద్భుతము. ఇట్లు సుషుప్తిలో విషయములగు జడాజడప్రతీతుల రెంటి లోను జడప్రతీతికే ప్రాధమ్యము గలదు. విద్యకంటె

మాయయే బలముకలది. బాహ్యశక్త్యయందు విలసన స్వభావ ముండుటచే ముందుగా స్ఫురించుచుండును. విద్య ఐనచో అంతఃశక్త్యయందు విలసన స్వభావము కలది. పిమ్మట క్రమ ముగా స్ఫురించుటచే ప్రాథమ్యలక్షణమును పొందలేదు. ఉత్పత్తియందైన విద్యకే ప్రాథమ్యము. మాయకులేదు. అందుచే మాయాబలమువలన ముందుగా జడస్వభావమే భాసించుచున్నటువంటిది. పిమ్మట విద్యోదయమువలనచిన్మయ ముగా స్ఫురించున్నది. చిదచిత్సామరస్యముచేత నిష్పంద మైనదియగు తత్త్వమునకు ఒకసారియే జడాజడముల అన్యోన్య వ్యాప్తిరూప స్పందచమత్కారమని, సామరస్య జడాజడ పర్యాములైన ఇచ్ఛాజ్ఞానక్రియలకు యామళత్వము సిద్ధాంత ముగా మంత్రముచేత చెప్పబడుచున్నది. ఇచ్ఛాజ్ఞానక్రియా శక్తిమయములైన సామరస్య స్పంతద్వయ స్వరూపపదత్రయ మునకు సుప్త్యాది దశలయందు యామళత్వ ముండుటచేతనే దీని తరువాత ఇదేనను నియమము లేకపోయెను. అందువలననే త్రితయబోధకములైన మంత్రఖండములకు పౌర్వాపర్య క్రమము అవసరములేదు. తదాత్మకమైన ఇచ్ఛాజ్ఞానక్రియా త్మకమగు మహాచక్రాంగభూతచక్రత్రయమునకు క్రమ నియమము లేదని, సర్వత్ర స్కంధత్రయమునకు ప్రత్యేకముగా ప్రాధాన్యాభివ్యక్తి నిమిత్తమై తత్తదాద్యావర్తన ప్రక్రియను ఇదివరకే చెప్పితిమి.

మాతా నభః క్షితి విమిశ్రపదం ప్రమాణం
వాయు శ్శిఖ చ సలిలం చ మహీ చ మేయం
జ్ఞానాత్మ పూర్వపఠితం యుగళత్రయేఽపి
పశ్చాదుదీరిత మిహాభిమతం క్రియాత్మ ॥ ౨

టీక .. నభఃక్షితిమిశ్రపదం = ఆకాశ, పృథివీమిశ్రపదము, మాతా = ప్రమాత, వాయుః = వాయువు, శిఖచ = అగ్నియు, ప్రమాణం = ప్రమాణము, సలిలంచ = ఉదకము, మహీచ = భూమియు, మేయం = ప్రమేయము, యుగళత్రయేపి=యుగళత్రయమందు, పూర్వపఠితం = ముందుగా చెప్పబడినది, జ్ఞానాత్మ = జ్ఞానస్వరూపము, ఇహ = ఈ యుగళత్రయమందు. పశ్చాత్ = తరువాత, ఉదీరితం = చెప్పబడినది, క్రియాత్మ = క్రియాస్వరూపము, ఇతి = ఈ విధము, అభిమతం = సమ్మతమైనది.

స్వరవర్గ ప్రస్తావమందు స్వరవర్గములకు సారభూతమైన భూతపంచకాభిధాయకత్వమును చెప్పుటకై ఈ భూత పంచకమునకు సకల సంసారరూపమైన ప్రమాతృప్రమాణ ప్రమేయాత్మకతను ఉపపాదించగలము. ఆకాశపృథివీమిశ్ర పదము ప్రమాత. పృథివ్యాకాశాదిరూపులైన దేహాత్మల కిద్దరకు ప్రమాత చిదభిమానరూపుడగుట వలన వాయ్వగ్నులు రెండును ప్రమాణములు. జలము, పృథివి అనునవి ప్రమేయ

ములు. శివజీవాత్మలలో ఒకరికి ప్రమాతృత్వమున్నప్పుడు రెండవ దానికి ప్రమేయత్వముండును గనుక పృథివ్యాకాశములకు ప్రమేయత్వము సంభవించును. ఇప్పుడిచట ఆత్మయొక్క ప్రమాతృత్వాపేక్షచే పృథివికి ప్రమేయత్వము నిశ్చయించబడినది. జ్ఞానక్రియలకు పరస్పరము అవినాభావ సంబంధముండుటచే ప్రమాత్రాది పదత్రయమందు కూడా ప్రత్యేక పదమందు జ్ఞానక్రియాస్థితిని విభాగించి చెప్పనగును. యుగళ త్రయమందు (నభః క్షితి, వాయు, శిఖి, సలిల మహీరూపమైన యుగ్మత్రయమందు)పూర్వపఠితమైన నభోవాయు సలిల రూపమును జ్ఞానాత్మ అని తరువాత చెప్పబడు క్షితి, శిఖి, మహీరూపమును క్రియాత్మ అని వివరణ. నభస్వరూపమైన ఆత్మజ్ఞాన ప్రమాత. క్షితిరూపమైన దేహము క్రియాప్రమాత. జ్ఞానప్రమాణము వాయువు, క్రియాప్రమాణము వహ్ని. జ్ఞాన ప్రమేయము సలిలం. క్రియాప్రమేయము భూమి. ఈవిభాగము నిచట చూపించి ఉత్తరప్రమాతలు ఒకరినొకరు వ్యాపించునపుడు ప్రమాణాది పదద్వయమందు వారివారి అంశయే ఏర్పడుననినారు.

వర్ణాః ఖ వాయు శిఖ తోయధరాః క్రమేణ
స్యుః కంఠ తాలుక శిరో రదనోష్ఠ జాతాః ।
స్యాద్వ్యుత్క్రమః పశుపదే వియదాదికానాం
స్థానోచ్చయాపచయజో మహదల్పభావా । 3

టీక :- కంఠతాలుకశిరోరదనోష్ఠజాతాః = కంఠము, తాలుక, శిరస్సు, రదనము, ఓష్ఠములనుంచి వచ్చిన, వర్ణాః= వర్ణములు, క్రమేణ=క్రమముగా, ఖ వాయుశిఖితోయధరాః= ఆకాశ, వాయ్వగ్ని. సలిల, మహీరూపములు, స్యుః=అగును. పశుపదే = పశుపదమందు, వియదాదికానాం=ఆకాశాదుల స్థానోచ్చ్రయా పచయజౌ = స్థానములయొక్క ఉచ్చత్వ నీచ త్వమువలన పుట్టిన, మహాదల్పభావాః= మహాదల్పభావములు వ్యత్క్రమః=వ్యతిరేకముగా, స్యాత్ =అగునవి.

ప్రపఞ్చాకారాదిరూపముచే సకల సంసార కలాపమగు భూతపంచకమునకు వర్ణావబోధ్యత్వమును సంబంధప్రవచన పూర్వకముగా ఉపపాదించెదము.కంఠాది ఓష్ఠాంత పంచస్థాన సంభూతములైన వర్ణములు క్రమముగా ఆకాశాది పృథివ్యంత పంచభూతబోధకములు.కంఠాదిస్థానములనుంచిపుట్టిన వర్ణము లకు ఆకాశాదిబోధనయందు సంబంధము కలదు. మహావృత్తి అల్పవృత్తి అనువాటిచేత పరస్పరము ప్రసిద్ధములైన ఆకాశా దులకు అన్యోన్యాపేక్షచే మహత్తని, అల్పమని రెండు స్వభావములు కంఠాదులయొక్క ఉచ్ఛత్వనీచత్వముల వలన కలిగినవి. వర్ణములకు సప్తాదిదశావబోధన మందు ఏ ప్రకారము సాదృశ్యసంబంధమో, అప్రకారమే ఆకాశాద్యవ బోధనాసంబంధమును కూడ సాదృశ్యసంబంధమే.స్థానపంచక ములో కంఠము సర్వోన్నతస్థానము గనుక మహావృత్తికలది.

భూతపంచకమందు మహాప్రవృత్తియగు ఆకాశమును సాధనము చేత బోధించుచున్నది. ఈ ప్రకారమే తాలవ్యమైనవర్ణను శిరోభవ మైనదానికంటె మహాప్రవృత్తి కలది. అగ్న్యాద్యపేక్షచే మహాప్రవృత్తియి వాయువును సాదృశ్యముచేత బోధించుచున్నది. ఈ ప్రకారముగా పంచభూతములకు ఊహించవలెను. శిరస్సుకు పంచస్థానముల లోపల మాధ్యత్వేన మతమైనందున సర్వోచ్చత్వము శంకించ తగినదికాదు. కంఠజాదులకు ఆకాశాదిబోధనము పశుపదమందు వ్యుత్క్రమమును పొందు చున్నది. పశుపద మనగా చైత్యవ్యాప్తి కలది. ఆ పదమందు వ్యాప్తిని పరిగ్రహించుటచే పృథివికి ఆకాశభావము వ్యాప్తి భ్రంశవలన కలుగును. ఆకాశమునకు పృథివీభావమువచ్చును. అప్పుడు కంఠజములైన వర్ణములచే ఆకాశభావమునుపొందిన పృథివీ రాగలదు. తాలుభవములైన వర్ణములచే వాయుభావ మును పొందిన సలిలమున్నది. శిరోభవములైన వర్ణములచే అజడాంశశక్త్యనుపొందిన జడాంశకు వహ్ని చెప్పబడును. వహ్ని జడాజడరూపమగు తేజస్సని, వాయువు అజడరూప తేజస్సని సలిలమురూపతేజస్సని జాగ్రత్ స్కంధమందు చెప్పితిమి. రదన ములచేత పృథివ్యుదకరూపములైన వాయ్వాకాశములు చెప్ప బడుచున్నవి. సర్వత్ర క్రియావ్యాప్తి గలదు. పశుపదమందు క్రియారూపపృథివియే జ్ఞానాంశమైన జలమును వ్యాపించు చున్నది. దంతోష్ఠ్యములకు పృథివీజలబోధకత్వమే ఉపపన్న

మైనది, దంతోష్ఠ్యములయిన లకార, వకారములకు పృథివీ జలబీజత్వము ప్రసిద్ధమైనందున కూడ ఉపపన్నత కుదిరినది. ఏపంచవర్ణములు వివృతత్వాది ప్రయత్నములచే సత్వ్యాది బోధకములు. ఆ ప్రకారమే కంఠాదిస్థానతారతమ్యముచేత ఆకాశాది బోధకములని మంత్రతాత్పర్యము.

"అకుహావిసర్జనీయానాం కంఠః. ఇచుయశానాం తాలుః. ఋటురషాణాం మూర్ధా. ఌతులసానాం దంతః. ఉపూపధ్మానీయానామోష్ఠః." ఇది వ్యాకరణమతము.

ఇచ్ఛాద్వయం భవతి తాలుభవోష్ఠ్యవర్ణా
మూర్ధన్య దంత్య తనుమానయుగం క్రియాది ।
సంకోచభావ తదభావ వశాదకారః
సర్గోపి బిందురపి సంశ్రితే మాతృభావః ॥ 8

టీక :- తాలుభవోష్ఠ్యవర్ణా=తాలువులనుంచి, ఓష్ఠములనుంచి పుట్టిన, వర్ణా=ఇకార ఉకారవర్ణములు, ఇచ్ఛాద్వయము, భవతి=అగుచున్నవి మూర్ధన్యదంత్యతను=శిరస్సునుంచి, దంతములనుంచి పుట్టిన ఋకార, ఌకారములు, క్రియాది = కర్మేంద్రియము అదిగాగల, మానయుగం = ప్రమాణయుగము, భవతి = అగుచున్నవి, అకారః = అకారము, సంకోచభావతదభావవశాత్ = భేదాభేదభావముల వలన, సర్గోపి= విసర్గయు,బిందురపి= బిందువుకూడ, సంశ్రిత మాతృభావః=ఆశ్రయించబడిన, ప్రమాతృభావముకలవి.

సకలసంసారమునకు కారణరూపమైన సుషుప్తియందు కార్యకారణములకు ఐకరూప్యతానియమము వలన వాసనా రూపముగా సర్వసంసారముండు నని అకారాది పంచస్వర ములయందు భేదాభేదరూపవాసనా సంసారసన్నాహమును వివరింతుము. తాలుభ్యోష్ఠ్యవర్ణౌ - తాలువులనుంచి, ఓష్ఠ ములనుంచి పుట్టిన ఇకార ఉకారములు రెండును జడాజడ ప్రమాతలగు విసర్గబిందువులకు ఇచ్ఛలగుచున్నవి. ఇకార ఉకారములకు వ్యాప్యపదమందే ఇచ్ఛాత్వము. వ్యాపకపద మందు కాదు. విసర్గవ్యాప్తియందు విసర్గరూపము అకారమే. ఇచ్ఛ ఇకారము విసర్గకుసాధనము. అకార ఇకారములు క్రియయే గనుక ఐకరస్యములేదు. బిందువ్యాప్తి యందు బిందురూపము అకారమే. ఇచ్ఛ ఉకారము. జ్ఞానరూపము గనుక ఉకారము బిందువుతో కలియును. అందువలన ఎపుడు విసర్గ వ్యాపకముగా నుండునో అపుడు ఉకార మునకు బింద్విచ్ఛాత్వము. బిందువునకు ఉపరూపమే గనుక ఎపుడు బిందువ్యాపకమో అపుడు ఇకారమునకు విసర్గే చ్ఛాత్వము. విసర్గకు ఉపరూపముగనుక మూర్ధన్యదంత్యము లకు ఋకారఌకారస్వరూపములు క్రియాదిరూపయుగళము. కర్మేంద్రియ, జ్ఞానేంద్రియరూప, ప్రమాణయుగళ మని తాత్పర్యము. సంకోచభావమనగా భేదరూపత, తదభావ మనగా అభేదరూపత. ఈరెంటివలన అకారమే విసర్గబిందువు

ప్రమాతృభావమును ఆశ్రయించును. ఇచట రహస్యమే మనగా అకారమే అభేదరూపమగు బిందువు. అకారమే భేద రూపమగు విసర్గ. ఆ బిందువిసర్గలయొక్క సామరస్యపదము కూడ అకారమే. సామరస్యపదమందు నిష్పందమైన అకారమే జ్ఞానక్రియారూపబిందు విసర్గేచ్ఛారూపముచేత బహిస్పంత చమత్కారమును పరిగ్రహించును. అందు మొదట ఎపుడు విసర్గరూపముగా స్పందమగునో అపుడే ప్రమాతృభూత విసర్గ రూప అకారస్పందసమకాలమందే ఇకారాది వర్ణచతుష్ట యాత్మకమగు త్రిపుటీరూప సంసారకలాపము రాగలదు. అకారగర్భమువలన బహిస్పందమగును. ఎపుడు బిందురూప ముగా అకారస్పందమో అపుడు బిందుప్రమాతతో కూడ నివృత్తిరూపమైన ప్రాగుక్తవర్ణచతుష్టయాత్మక సంసార కలాపము పూర్వమువలెనే అకారగర్భమందే స్పందమగును. అందుచే అకారమే సామరస్యపదము, అకారమే బిందువిసర్గ రూపముగా బహిస్పందమగును. అకారమునుంచియే సకల సంసారకలాపభూతమైన పంచభూతముల ఉత్పత్తి. అకారమే మాతృకోదయ విశ్రాంతిస్థానము.

మూలద్వయే స్ఫురతి మాతృయుగం తదంత
రిచ్ఛాద్వయం భవతి మానయుగం తదంతః।
ఏతత్సమం పద మతో విషమం ద్విరూపం
చైత్యేచ్ఛయే స్ఫురతి జాతుచిదు చ్ఛ్రయేవ॥ ౫

టీక:- మూలద్వయే= ఉభయమూలములలో, మాతృయుగం=ప్రమాతృయుగళము, స్ఫురతి=ప్రకాశించుచుండును, తదంతతః =ఆప్రమాతలయొక్క వ్యాప్యప్రదేశమందు,ఇచ్ఛాద్వయం= ఇకార,ఉకారరూప ఇచ్ఛాద్వయము, భవతి=అగుచున్నది. తదంతతః = ఆ ఇచ్ఛలయొక్క, వ్యాప్యపదమందు, మానయుగం = ఋకార ౠకారరూప ప్రమాణద్వయము. భవతి=అగుచున్నది. ఏతత్ = ఈ, పదం=పదము, సమం= సమవ్యాప్తి పదము, అతః= ఈ సమపదముకంటె, విషమం = అసమానమైన, పదం= పదము,ద్విరూపం=రెండురూపములు కలది, భవతి = అగుచున్నది. జాతు = ఒకానొకప్పుడు, చైతో(ఽ)చ్ఛ్రియే=విసర్గవ్యాప్తియందు,స్ఫురతి= స్ఫురించును. జాతు = ఒకానొకప్పుడు, చిద్రుచ్ఛ్రియేపి = బిందువ్యాప్తియందును, స్ఫురతి=స్ఫురించును.

అనంతర వర్ణముల గర్భమందు వాసనారూపముగా ఉన్న స్పందద్వయవశముచే బహిర్వ్యాలసితమైనవి. విసర్గబిందు సంసారద్వయ సన్నాహసంస్థానము యొక్క స్వరూపమును చెప్పెదము. మూలద్వయమందు అనగా సంసారకలాపము యొక్క ఉభయమూలముల యందు, విసర్గబిందురూపమైన ప్రమాతృద్వయము స్ఫురించుచుండును. ఆప్రమాతలయొక్క వ్యాప్యప్రదేశమందు ఇచ్ఛాద్వయమగు ఇకార ఉకారము లుండును. విసర్గయొక్క అంతస్సన్నిధియందు ఇకారము,

బిందువుయొక్క అంతస్సన్నిధియందు ఉకారము, ఆ ఇచ్ఛా ద్వయముయొక్క వ్యాప్యపదమందు ఋకార ౠకారరూపమైన ప్రమాణద్వయ ముండును. విసర్గరూపమైన అకారము మొదలుకొని అకార ఇకార ఋకార ౠకార ఉకార అకారములు విసర్గాది బింద్వంత షడ్వర్ణరూపమైనది సమపదము. ఇది విసర్గబిందువులయొక్క సమవ్యాప్తిపదము. ఈసమపదము కంటె విషమమైనది రెండు రూపములుగా నున్నది. ఒకానొకప్పుడు విసర్గవ్యాప్తియందు బిందురూప అకారముయొక్క దర్శనముండక ఉకారరూపముగానే ఉండును. ఇందుచే పంచాంగత్వము ఒకప్పుడు బిందువ్యాప్తియందు విసర్గరూప అకారముయొక్క దర్శనముండదు. ఇకారరూపముగా ఉండును. ఉకారము కూడా బిందురూప అకారమందే ఐకరూప్యతచే చతురంగత కలది యగును. ఈ ప్రకారమున విషమపదము. ఉత్తరత్ర ప్రతిపాదించునపుడు యోజనీయమైనది. ఈ ప్రకారము పంచాంగమైన విసర్గపదమునకు సుప్త్యాద్యవస్థాత్రయ సంభావితమైన త్రైరూప్యమందు పంచత్రికోణములు ఏర్పడుచున్నవి. అందు చతురంగమైన బిందుపదమునకు చతుస్త్రికోణములు ఏర్పడుచున్నవి. పంచత్రికోణరూపమై శక్తిపర్యాయమైన విసర్గయొక్క చతుస్త్రికోణరూపముగు శివపర్యాయబిందువుయొక్క సమపదమందు అన్యోన్యశ్లేషచేత

నవత్రికోణాత్మకమైన శ్రీమహాయంత్రముయొక్క సంపత్తి గలదు.

సామ్యం భవేత్ప్రకృత మత్ర చమత్క్రియైవ
వైషమ్య మద్భుత తరా హి విమర్శవృత్తిః
నిష్పందతాం సమపదే సతతం భజంతీ
ప్రస్పందతే చ చిదచిత్కలితోచ్ఛ్రితత్వాత్ ।   - ౬

టీక :- అత్ర = ఈ సమవిషమరూపపదత్రయమందు, సామ్యం = సమత్వము, ప్రకృతం = స్వభావము, భవేత్ = అగును, వైషమ్యం= స్పందరూపమైనవిషమత్వము, చమత్క్రియైవ= చమత్కారము మాత్రమే. విమర్శవృత్తిః=విమర్శ వ్యాపారము, అద్భుతతరాహి = ఆశ్చర్యకరమైనది గదా, సమపదే = సమవ్యాప్తిపదమందు, సతతం=ఎల్లప్పుడు,నిష్పం దతాం = నిష్పందత్వమును, భజంతీ = పొందుచున్నదై, చిదచిత్కలితోచ్ఛ్రితత్వాత్ = చిదచిత్ప్రమాతల యొక్క వ్యాప్త్యతిశయమువలన, ప్రస్పందతేచ=స్పందించుచు ఉన్నది.

పైనచెప్పిన మర్యాదచే షడంగరూపమైన సమపదము యొక్క పంచాంగరూపమైన విసర్గపదము చతురంగరూపమైన బిందుపదముయొక్క స్వాభావిక వైకారిక కక్ష్యావిభాగమును వివరింతుము.సమవిషమరూపమైన పదత్రయమందుసమత్వము స్వాభావికము. విచారించగా యామళన్యాయముచేత పదత్ర యమునకు పౌర్వాపర్యము లేకపోవుటచే స్వాభావిక, ఆగంతుక

పర్యాలోచనకు అవకాశములేదు. ఐనను నిష్పంద విశ్రాంతి రూపమగుటచేసమపదమునకు స్పందరూపపదద్వయాపేక్షయా నిర్విరూపత్వము అనుభవమందు స్ఫురించుచున్నది. సమపదమునకు ప్రకృతిత్వము, మూలరూపత్వమని తాత్పర్యము. వైషమ్యమనగా స్పందరూపవిషమత్వము. ఇది చమత్కారముగా ప్రశ్నే. విచారించగా స్పందకాలమందు భిత్తిభూతముగ నిష్పందస్వభావముఅను వృత్తమైనది గనుక విరుద్ధములైన స్పందాస్పందములకు సామానాధికరణ్య మెట్లుండును! సకల సంసార మూలభూతమైన మహాప్రకృతియగు విమర్శయొక్క వ్యాపారముఅగ్ భితతరమైనది సమపదమందు సతతము నిష్పందముగానుండి విరుద్ధములైన చిదచిత్ప్రమాతలయొక్క వ్యాప్తి రూప ఔన్నత్యమువలన స్పందమగుచుండును. ఒకపర్యాయమే నిష్పందస్పందద్వయ ప్రక్రియ నిష్పందస్వరూపానుభవకాలమందు స్పందద్వయము వ్యావృత్తిరూపముగా అనుభవింపబడుచున్నది. నిష్పంద విశ్రమమందు స్పందము స్ఫురించుట లేదని స్పందద్వయమును, అనుసంధానముచేసి నిష్పంద స్ఫురణ అనుసంధానముచేయవలెను. అందువలన నిష్పందపదమందు వ్యావృత్తి విషయముగా ఉభయ స్పందముల అనుభవము నియతమే. ఈ ప్రకారము జడస్పందానుభవకాలమందు విశ్రాంతి, అజడస్పందము వ్యావృత్తిరూపముగ అనుభవము. అజడస్పందానుభవకాలమందు విశ్రాంతి,

జడస్పందానుభవములు ఆ ప్రకారమే. చైత్రాదులయొక్క సంవిత్తు ఏకాకారమైనదే గనుక ఏకత్వమందు చైత్రుడు విశ్రమించెను, మైత్రుడు బహిర్ముఖుడయ్యెను. దేవదత్తుడంతర్ముఖుడయ్యెనన్నప్పుడు, పదార్థములకు యోగపద్యమే గనుక విమర్శవృత్తి అద్భుత తరమైనది.

చైత్ర్యం యదోల్లసతి సంఘటితస్వకేచ్ఛం
చిత్స్వం స్వభావమణు మాశ్రయతే నిజేచ్ఛాం
అంతర్భవేసథ చిదుల్లసనే తు చైత్యం
పంచాంగకం జడపదం చతురంగ మన్యత్ ॥ 2

టీక :- చైత్ర్యం = విసర్గ, యదా = ఎప్పుడు, సంఘటిత స్వకేచ్ఛం = సంఘటన చేసికొనబడిన, తన ఇచ్ఛకలదై. ఉల్లసతి = ప్రకాశించునో. తదా = అప్పుడు. చిత్ = చిత్తు, అణుం = సంకుచితమైన, స్వం = స్వకీయమైన, స్వభావం = స్వరూపమగు, నిజేచ్ఛాం = తనయొక్క ఇచ్ఛను, ఆశ్రయతే = ఆశ్రయించును, అథ = అనంతరము, చిదుల్లసనేతు = చిద్వ్యాప్తియుండైన, చైత్యం = చైత్యము, అంతర్భవేత్ = అంతర్భవమగును, జడపదం = విసర్గపదము, పంచాంగకం = పంచాంగకమైనది, అన్యత్ = అజడపదము, చతురంగం = చతురంగమైనది.

చైత్యము బహిఃపృథివీరూపముగా అంతఃప్రకృతి రూపముగా ఎపుడు తన ఇచ్ఛతో కలుసుకొని విలసిల్లునో చవర్గయకారశకార ప్రతిపాద్యముగ, గంధాద్యహంకార స్వరూపిణియగు ఇకారప్రతిపాద్యమైన స్వీయేచ్ఛతో తన రూపాంతరముతో సంబంధమై విలసిల్లునో అపుడు చిత్తు. అణుసంకుచితమైన స్వసంబంధి స్వభావముగు నిజేచ్ఛను ఉకార, వకార, మకార ప్రతిపాద్యపరిమిత ప్రమాతృరూపమును ఆశ్రయించును. తదాకారేణ వుండును. చిదుల్లసనమందైన చైత్యము తన్మయుడగు పరిమిత ప్రమాతయు చిత్తు యందు అంతర్ధానమగును. చైత్యముయొక్క రూపాంతరము ఇచ్ఛ మాత్రమున ఉండును. అందువలన జడపదము పంచాంగకము అజడపదము చతురంగకము.

అంతర్బహిః కరణ జృంభణ యోరదీర్ఘ
దీర్ఘస్వరేషు జడసంసరణం ద్విరూపం
ఏఐ ఇతి ద్వయ మిహోల్లిఖతి క్రమేణ
స్వీయేచ్ఛయా పదయుగే ఘటితం జడస్య ॥ ౮

టీక.- అంతర్బహిఃకరణజృంభణయోః=అంతరింద్రియ బాహ్యేంద్రియ సమున్మేషలయందు, అదీర్ఘదీర్ఘస్వరేషు = హ్రస్వదీర్ఘస్వరములయందు, ద్విరూపం = రెండురూపము లైన, జడసంసరణం= జడసంసారమును, ఏఐ ఇతి = ఏఐను, ద్వయం = రెంటు, ఉల్లిఖతి = బోధించుచున్నది, ఇహ =

ఇచ్ఛాట, క్రమేణ=క్రమముచేత, పదయుగే = అంతర్బహిరూప పదయుగళమందు, జడస్య= జడప్రమాతయొక్క, స్వీయేచ్ఛయా = తనదైన ఇచ్ఛలోటి, ఘటితం = కలుసుకొన్నదై, ఉల్లిఖతి = బోధించుచున్నది.

ప్రమేయ, ప్రమాణ, ప్రమాతృరూపమగు కత్ర్యాత్రయోపలక్షితములైన స్వప్నాదులకు కారణరూపమగుటచే, కత్ర్యాత్రయము కలిగిన సుషుప్తిపదమందు పంచపంచరూప హ్రస్వదీర్ఘ స్వరవర్గద్వయముచేత విభజింపబడిన బిందువిసర్గ పదద్వయాత్మకమగు ప్రమేయకక్ష్యకలదు. ఇది సుషుప్తి. సుషుప్తియందు భేదాభేదమిశ్రప్రమాతృ సంసార వాసనను కారణాత్మకముగా చెప్పి ఇపుడు సంధ్యక్షరచతుష్కరూపమగు సుషుప్తి ప్రమాణపదమందు గ్రాహకపదమగుట వలన భేదాదిప్రమాతృసంసార విలాసమును చూపించుచున్నారు. అంతరింద్రియ సమున్మేషము కలుగుచుండగా జడసంసారము స్వప్నజాగ్రద్రూపముచే రెండు విధములు. ఏ.ఐ. అను వర్ణద్వయము ఐదైదుగా విభజించబడగా ఆ దీర్ఘదీర్ఘస్వరముల యందు ఏకారము హ్రస్వము, స్వరములయందిలి స్వప్నరూపమైన అంతస్సంసారము. ఐకారమ దీర్ఘస్వరములయందు జాగ్రద్రూపమైన బహిస్సంసారము. క్రమముగా ఈ పదయుగమందు ఏకమాత్ర, ద్విమాత్రా కారస్వరూపమై జడప్రమాతతో ఘటనముగుచు బోధించుచున్నవి. ఏకార, అకార

ఇకార, ఘటనరూపమైనది. ఆ ఏకారమందే అకార ఇకార ద్వితీయమాత్రాయోగముచేత నిష్పన్నమైన ఆకార ఈకార ఘటనరూపము ఐకారము. ఇచ్చట స్పర్శవ్యాపక బోధ్యము లైన జాగ్రత్స్వప్నరూపసంసారపదముల రెంటియందు మొదట ప్రమేయకక్ష్య, మధ్య ప్రమాణకక్ష్య, చివర ప్రమాతృకక్ష్య, చూపబడుచున్నవి. కారణరూపము సుషుప్తి. మొదట హ్రస్వదీర్ఘస్వరములు పది కలిసి ప్రమేయ కక్ష్య. సంధ్య క్షర చతుష్టయము ప్రమాణకక్ష్య. బిందువిసర్గలు ప్రమాతృ కక్ష్య. ఇట్లుండ ప్రమేయకక్ష్య జడవిశ్రాంతిపదము. ప్రమాతృ కక్ష్య అజడవిశ్రాంతిపదము ప్రమాణకక్ష్య జడాజడసంసార పదము. విశ్రాంతిరూపమైన ప్రమేయపదమందు సంస్థాన వాసన ఇచ్ఛాద్వయం భవతీత్యాదినా సూత్రచతుష్టయము చేత నిరూపించబడినది. ఈ సూత్రముచేత సంధ్యక్షరరూప మైన ప్రమాణపదమందు ఏ. ఐ. అను వర్ణద్వయముచేత జడ ప్రమాతయొక్క అంతర్బాహ్యసంసారములు ప్రతిపాదించ బడెను. ప్రమాణము గనుక సంధ్యక్షరములకు ద్విద్వివర్ణ రూపత. సుషుప్తియందు విశ్రాంతి పదము గనుక ఇచ్ఛా మాత్రమే సంసారముయొక్క ఉపపత్తి. విసర్గఐన అకారము యొక్క ఇచ్ఛఅగు ఇకారమందు ఋకార, ౠకార, ఊకార రూపసంసారము విలీనమై యుండును. అందుచే అటువంటి ఇచ్ఛతో కలుసుకొనుటయే విసర్గకు చిత్పదగ్రాహకత్వమని

ఏకారమునకు గ్రాహ్యగ్రాహక ఉభయాత్మకత ఇట్లు ఐకారాదుల యందు యోచించవలెను. స్వప్నప్రమాతృయే బహిర్ముఖుడైన జాగ్రత్ప్రమాత గనుక ఏకారమునకే అకార ఇకార ద్వితీయ మాత్రాయోగముతోటి సంధివశమునలన ఐకారత్వము కేవల అకార ఈకార యోగనిష్పన్నమైనది కాదు, అకార. ఈకార సంధివలన, ఏకారత్వమే వచ్చును. కాని ఐకారత్వమురాదు. ఇందువలన స్వప్నమునకు అంతస్సీమ గనుక బిందుపదత్వము. జాగ్రత్ కు బాహ్యసీమ గనుక విసర్గ పదత్వము సూచించబడినది.

అంతర్బహిః కరణవృత్తి వశాదదీర్ఘ
దీర్ఘస్వరేషు జడసంసరణం ద్విరూపం
ఓ ఔ ఇతిద్వయ మిహోల్లిఖతిక్రమేణ
స్వేచ్ఛయా ద్విరజడస్య పదస్యయోగం ॥ ౯

టీక :- అంతర్బహిః = కరణవృత్తి, వశాత్ = అంతరింద్రియ బాహ్యేంద్రియవృత్తివశము వలన, అదీర్ఘదీర్ఘ స్వరేషు = హ్రస్వదీర్ఘ స్వరములయందు, అజడసంసరణం = అజడసంసారము, ద్విరూపం = రెండురూపములైనది, ఇతి = ఈవిధమున, ఓ ఔ = ఓ ఔ అను, ద్వయం = రెండును, క్రమేణ = క్రమముగా, అజడస్యపదస్య = అజడప్రమాతయొక్క, స్వేచ్ఛయా = తనదైన, ఇచ్ఛతో ద్విః = రెండుపర్యాయములు, యోగం = సంఘటనను, ఉల్లిఖతి = సూచించుచున్నది.

అంతర్బహిష్కరణ వృత్తివశమువలన అజడప్రమాతృ సంసారముపూర్వమువలెనే ద్విరూపమని అదీర్ఘ దీర్ఘస్వరముల యందు అజడప్రమాతయగు బిందువుయొక్క స్వీయేచ్ఛతో అంతర్బాహ్యకత్యలయందు రెండుపర్యాయములు సంఘట వను ఓఔ అను అక్షరములు రెండును సూచించుచున్నవి. అకారాత్మకబిందువునకు హ్రస్వస్వరముల యందు స్వీయేచ్ఛ ఐన ఉకారముతో అంతఃపదమందు యోగమును, అఓకార మునకే బాహ్యపదమందు దీర్ఘస్వరములయందు ద్వితీయ మాత్రాయుక్త అకారము ఊకారరూప ఇచ్ఛతో యోగ మును తద్యోగ నిష్పన్న స్వరూపులయిన ఓఔలు సూచించు చున్నవి. గ్రాహ్యగ్రాహకోభయరూపత్వము పూర్వమువలె.

భేదేఽపి బిందు రవిభేదపదే విసర్గో
జ్ఞానక్రియా స్థలతయాంతర బాహ్యసీమ్నోః
దృష్ట్వా విహా పకరణస్య బలా త్స్వభావం
నైవాప్నుతః స్ఫుట మభేద విభేద రూపమ్ ॥ ౧౦

టీక :- భేదేపి= భేదసంసారమందు,బిందుః= బిందువు కూడ,అవిభేదపదే=అభేదసంసారమందు. విసర్గః= విసర్గయును ఉభౌ = యిద్దరు, అంతరబాహ్యసీమ్నోః=భేదస్వప్న, అభేద జాగ్రద్రూపమైన అంతరబాహ్యసీమలయందు, జ్ఞానక్రియా స్థలతయా = జ్ఞాన క్రియా స్థలము లగుటచేత, దృష్ట్వా= ఓకార,

ఓంకారరూపముగా చూపబడిరి. ఇహ = ఇక్కడ, ఏతౌ = ఈ బిందువిసర్గలు, ప్రకరణస్య = ప్రకరణము యొక్క, బలాత్ = ప్రాబల్యమువలన, అభేదవిభేదరూపం = అభేద విభేదరూపమైన, స్వభావం = స్వభావమును, స్ఫుటం = స్పష్ట ముగా, నైవాప్నుతః = పొందకపోయిరి.

బిందువు అభేదరూపము. విసర్గ భేదరూపము భేద ప్రమాతకు అంతఃపదస్వప్నమందు బిందుత్వమెట్లు? అభేద ప్రమాతకు బాహ్యపదమైన తుర్యజాగ్రతయందు విసర్గత్వ మెట్లు వచ్చును? భేదసంసారమందు హ్రస్వస్వరవర్ణానిష్పాత మైన బిందువు అభేదసంసారమందు దీర్ఘస్వరవర్ణానిష్పాత మైన విసర్గ భేదస్వప్న, అభేదజాగ్రద్రూపములైన అంతర బాహ్య సీమలయందు జ్ఞానక్రియాస్థలములను బట్టి ఏకార ఓంకారరూపముగా గుర్తించబడిన బిందువిసర్గలు భేదాభేద ప్రకరణబలమువలన అభేదవిభేదస్వరూపమైన స్వభావమును, బిందువుకు అభేదరూపముగా నున్న స్వభావమును, విసర్గకు భేదరూప స్వభావమును, స్ఫుటముగా పొందకపోయిరి. ఇందుచే కించిత్స్వభావమును పొందిరని తెలియవగును. భేద స్వప్నపదమందు నివిష్టుడైన బిందువు భేదప్రకరణబలమువలన అభేదరూపమైన స్వభావమును స్ఫుటముగా పొందలేదు. కొద్దిగనే పొందినవాడు. శుద్ధభేద పదముగు జాగ్రత్ కన్న స్వప్నమందు అభేదస్పర్శవశమువలన విశేషమున్నది. ఇట్లే

తుర్య జాగ్రన్ని విష్టుడైన విసర్గ అభేదప్రకరణ బలము వలన భేత రూపమగు స్వభావమును స్ఫుటముగా పొందలేదు. కొద్దిగనే పొందెను. శుద్ధఅభేదపదమైనతురీయ స్వప్నము కన్న తురియ జాగ్రతకు భేదస్పర్శన్ వశము వలన విశేషమున్నదని తలచ వలెను.

బిందుః కళా అపి విసర్గకళా గుణాస్స్యుః
సర్గః కళా అపి చ బిందు కళాంగ భూతాః
బింద్వగ్ని రష్ట కళ ఏవ విసర్గపాయీ
సర్గస్తు షోడశకళో ధృతబిందు రిందుః ॥ ౧౧

టీక :- బిందుః = బిందువు, కళాఅపి = కళలుకూడ, విసర్గకళాగుణాః = విసర్గకు విసర్గకళలకు అంగములు, స్యుః= అగుచున్నవి. విసర్గః = విసర్గయు, కళాఅపి = విసర్గకళలు కూడ, బిందుకళాంగభూతాః = బిందువునకు, బిందుకళలకు అంగభూతములు, స్యుః = అగుచున్నవి. విసర్గపాయీ = విసర్గను కబళించిన, బింద్వగ్నిః = బింద్వగ్ని, అష్టకళ ఏవ = ఎనిమిది కళలుకలవాడు, ధృతబిందుః= ధరించబడిన బిందువు కలిగిన, సర్గః = విసర్గరూపుడైన, ఇందుః=చంద్రుడు షోడశ కళః=షోడశకళలు గలవాడు.

ఈ సుషుప్తిపద మందు బిందువిసర్గలకు, తత్కళల అన్యోన్యశ్లిష్టతచే అంగాంగీభావము సమానము బిందువిసర్గ లకు బింబస్వరూపమును ఉత్పాదింతును. బిందురితిబిందుకళలు

విసర్గకళలకు గుణములగును. అంగములగునని తాత్పర్యము. విసర్గవ్యాప్తిస్థానములోనని భావము. తిమ్మట విసర్గకళలు బిందువునకు, బిందుకళలకు గుణము లగును. ఇది బిందు వ్యాప్తిస్థానమందు కలదు. బిందుకళ లెన్ని ? విసర్గకళ లెన్ని ? అగ్నిరూపబిందువు అష్టకళలు గలవాడు. హ్రస్వ స్వరములు ఐదు. ఏకార ఓకారములు రెండు. అం అనే స్వరూపకళ ఒకటి, కలసి బిందువునకు ఎనిమిది కళలు. బిందువునకు అంగభూతములైన విసర్గ కళలు కూడ ఎనిమిది ఉన్నవి. విసర్గను బిందువు కబళించుచున్నాడు కనుక బింద్వగ్ని యందు కళలతో కూడ విసర్గ ఏకారమును పొందుటచే బిందువు నకు అష్టకళలే అని తాత్పర్యము. తన వ్యాప్తియందు బిందువును ధరించి ఉండును గనుక చంద్రరూపవిసర్గ షోడశ కళలు గలది. బిందువునకు ఉచ్ఛేదమే చెప్పిన విసర్గస్వరూప మునకే సిద్ధి లేకపోవును. అందుచే ధృతబిందువనిరి. అంగభూత మైన బిందుకళలతో కూడ దీర్ఘస్వరములు ఐదు. ఐకార ఔకారములు, అః కారరూప విసర్గకళలు పదహారని బోధించ బడెను.

బిందోః కళా అపి విసర్గకళాశ్చ సప్త
సప్తైతదవ్యయ వశేన చతుర్దశారం ।
12]

బింద్వగ్ని రష్టదళ పద్మ గత స్తదంతః
సర్గశ్చ షోడశదళాబ్జ గతో ఉస్యచాంతః॥ ౧౨

టీక :- బిందోః = బిందువుయొక్క, కళాఅపి = కళలు కూడ, సప్త = ఏడు, విసర్గకళాశ్చ = విసర్గకళలు, సప్త = ఏడు, ఏతదన్వయవశేన = సప్తకద్వయము యొక్క కలిసి కొనుట చేత, చతుర్దశారం = చతుర్దశారము, తదంతః = ఆ చతుర్దశకోణము యొక్క లోపల, బింద్వగ్నిః = బిందు రూపాగ్ని, అష్టదళపద్మగతః = అష్టదళపద్మమును పొందినవాడు, అస్య = ఈ అష్టదళపద్మము యొక్క, అంతః = లోపల, సర్గశ్చ = విసర్గయు, షోడశదళాబ్జగతః = షోడశదళపద్మమును పొందినవాడు.

ఇపుడు బిందువిసర్గలకు తత్కళలకు అన్యోన్యశ్లేషను మహాయంత్రముయొక్క సుషుప్తి పదమైన చతుర్దశారచక్రమందు చూపింతుము. బిందువుయొక్క కళలు ఏడు. విసర్గ కళలు ఏడు. ఉభయత్రి అవయవకళలు గాకనే ఈ సప్తక ద్వయముయొక్క అన్వయవశముచేత కలసికొనుటచేత చతుర్దశారము ఏర్పడినది. ఆ చతుర్దశారకోణముయొక్క అంతరమందు ప్రాగుపదిష్ట విభావనా మర్యాదచే బింద్వగ్ని అష్టదళ పద్మగతుడు. ఈ అష్టదళపద్మరూపబింబమైన బిందువుయొక్క అంతరమందు విసర్గషోడశదళపద్మమును పొంది ఉండును. ఇచట ప్రాక్ప్రతిపాదిత ప్రక్రియయే అనుసంధానము.

హ్రస్వ స్వరాష్టదళ భాగ నలోఽహిదీర్ఘ
మాత్రాత్మ షోడశ దళాంబుజ భాక్ఛశాంకః ।
చంద్రార్కయో స్త్రిగుణితాష్టకళాత్మనో స్స్యా
ద్బిందా ప్లుతాష్టక దళాత్మ నియుక్తి రగ్నౌ ॥ ౧౩

టీక :- అనలః= బిందువు, హ్రస్వస్వరాష్టకళాభాక్= హ్రస్వస్వరాష్టదళ పద్మగతుడు, శంకాకః = చంద్రుడు, దీర్ఘమాత్రాత్మదళాంబుజభాక్= దీర్ఘ స్వరమాత్రాత్మ దీర్ఘ స్వరములచేత షోడశమాత్రాత్మక షోడశదళ పద్మగతుడు, త్రిగుణితాష్టకళాత్మనో = త్రిగుణితమైన అష్టకళాత్మకుడగు, చంద్రార్కయోః= చంద్రసూర్యులకు, ప్లుతాష్టకదళాత్మని= ప్లుతాష్టకమే అష్టదళస్వరూపముగా గల, బిందా = బిందు స్వరూపుడగు,అగ్నౌ= అగ్నియందు, యుక్తిః= సంయోగము స్యాత్ = అగును.

ప్రకారాంతరముగా బిందుకళాతిరిక్తముగనే విసర్గకు షోడశకళలు చూపింతురు. బిందు విసర్గ తత్సామరస్యరూప మైన పద్మత్రయమును, స్వరవర్గమును చూపెదము. అనలః బిందువు. హ్రస్వస్వరాష్టదళ పద్మ బింబ గతుడు. శశాంకః విసర్గ దీర్ఘ మాత్రాత్మక షోడశదళాంబుజభాక్ ఎనిమిది దీర్ఘస్వరములయందున్న ఏ పదహారు మాత్రలు కలవో తదాత్మకమగు షోడశదళాంబుజ బింబసంశ్రితుడు. ఈ ప్రకారము షోడశమాత్రాసంపన్నములైన దీర్ఘస్వర వర్ణముల

యందు విచారించగా ఎనిమిది మాత్రలు బిందురూపములే. బిందుసాహిత్యముగనే విసర్గసంస్థాన నియమముకలదు. ఐనను బిందువునకు హ్రస్వ స్వరరూపముయొక్క వివిక్త విషయము గలదు. షోడశమాత్రాత్మకమైన దీర్ఘస్వరాష్టకము విసర్గకు వివిక్త విషయమని అభిప్రాయము. ఈ ప్రకారమున విసర్గ బిందువులకు అభేదపదాధిష్ఠాత ఐన బిందువునకు అర్కత్వ మును సూచించబడుచున్నది. అభేదఖండమునకే అధిష్ఠాత ఐన అగ్నివలె అభేదచమత్కార సంపత్తి లేదు గనుక సావశేష జగత్స్వాత్మీకరణుడు సూర్యుడు. నిరవశేష జగత్స్వాత్మీ కరణుడుఅనలుడు. అందువలన బిందువ్యవాహారము ఉభయు లకు అనిభావము. అందువలన త్రిగుణితమైన అష్టకళాత్మకు లగు విసర్గబిందురూప చంద్రార్కులకు బిందువునకుఅష్టకళలు విసర్గకు దీర్ఘస్వరమాత్రారూప షోడశకళలు కలసి ఇరువై నాల్గు కళలగు చున్నది. ఆ ఇరువై నాల్గు మాత్రలచేత ఎనిమిది ప్లుతములు యేర్పడుచున్నవి. ప్లుతమనగా మూడు మాత్రలు. అటువంటి ప్లుతాష్టకదళాత్మకుడైన మహాబిందువగు అగ్నియందు ఆచంద్రార్కుల కలియిక గలదు మహాబిందువు భేదాభేదోభయపక్షవ్యాపి గనుక మహాబిందువు అనలుడే సూర్యుడు కాడు. ఏకాత్మకమగు సామరస్యపదమునకే ప్రవృత్తి, నివృత్తి, స్పందశక్తి భూతమగు నిష్పందతత్వమునకు శాశ్వతత్వమని ఉపదేశించబడినది.

(అవిభేద విభేద మిశ్రకైః త్రిభిరంగై ర్ఘటితైక
మూర్తికా హృదయేషు విభాతి శాంకరీ స్వరవర్గా
ర్థమయీ మహాత్మనామ్ నిత్యాషోడశికాత్మికా
స్వరకలా నిత్య(త్రికోణాకృతి ర్ద్విపైర్ధ)వ్యరసై
రదళ) లహరీ సాక్షాత్కృత వ్యోమభిః, యస్స
మ్యక్పరిపశ్యతి స్ఫురణ యాతస్యాంబికానుగ్రహాత్
గూఢోప్యేష స్ఫురేత్స్వరగణస్యార్థః కృతార్థత్వభూః)

విమర్శానందనాథేన విరజానంద పుత్రేణ ద్వితీయం
మాతృకాచక్ర వివేకే వ్యాకృతం పదమ్
ఇతి మాతృకాచక్ర వివేకమున సుప్తివివేకము
ద్వితీయ స్కంధము



అథ స్వప్న వివేకః తృతీయః

విశ్వస్య కారణదశేతి విచారితైవం
కార్యక్రమో భవతి కార్యమిదం విమర్శాత్
విశ్రాంతమాత్మని పరాహ్వయవాచి సుప్తే
విశ్వం వమత్యథ విబోధపదే విమర్శః ॥ ౧

టీక.- ఇతి= ఈవిధమున,విశ్వస్య=ప్రపంచముయొక్క కారణదశా = కారణదశ, నిరూపితా = నిరూపించబడినది. ఏవం = ఈ ప్రకారముగా, కార్యక్రమః = కార్యక్రమము, భవతి = అగుచున్నది. ఇదం = ఈ, కార్యం = కార్యము, విమర్శాత్ = విమర్శనుంచి, భవతి = అగుచున్నది,విమర్శః= విమర్శ, సుప్తే = సుషుప్తికాలమందు, పరాహ్వయవాచి = పరావాక్ అను పేరుగల,ఆత్మని=స్వాకారమందు, విశ్రాంతం= లీనమైన, విశ్వం =ప్రపంచమును.అథ= సుషుప్తి అనంతరము విబోధపదే = ఉత్థానదశయందు, వమతి = వెలుపలికి వదలి పెట్టును.

స్కంధాంతరమును ప్రారంభించదలచితిమి. పూర్వోత్తరముల సంబంధదర్శనము కొరకు పూర్వస్కంధతాత్పర్యానువాద పూర్వకముగా ఉత్తరస్కంధప్రమేయమును ప్రస్తావించినారు. ఉక్తప్రకారముగా విశ్రాంతి సంసారరూపముచేత కారణ

కార్యరూపమైన విశ్వముయొక్క కారణదశ. ఈ విశ్రాంతి రూపావస్థనిరూపించబడినది. విశ్రాంతిరూపమైన సుషుప్తి, కారణరూపముగు విశ్వము. సంసారరూపములైన స్వప్నాదులు కార్యరూపముగు విశ్వమని భావము. ఏ ప్రకారముగా కారణ క్రమమో ఆ ప్రకారముగనే కార్యక్రమము కలదు. కారణ కార్యములు ఏకరూపముగుటవలన ప్రమేయాది కర్తృత్వత్రయ సంపన్నత్వ జడాజడ వ్యాప్త్యాదికములతో నున్నది కారణ క్రమము. ఈ ప్రకారముగనే కార్యక్రమము కూడ కలదు. ఈ కార్యరూపమైన విశ్వము విమర్శనుంచి అగుచున్నది. ఇది ఇటువంటిది అని అనుసంధానము మూలముగా కలిగిన భావి వికల్పరూపకార్యము విశ్వము. అనుసంధానరూపము విమర్శ. అందువలన కార్యరూపముగు విశ్వమునకు విమర్శ మూలత్వమున్నది. ఈ విమర్శ సుషుప్తి యను విశ్రాంతి యందు ఏ రూపముగా నున్నదనగా- విమర్శ సుషుప్తికాల మందు తన ఆకారమైన పరా అను పేరుగల వాక్కుయందు (పరావాగ్రూపమందు) విశ్రాంతమైన విశ్వమును సుషుప్త్య నంతరము ఉత్థానదశలో వెలుపలకు వదలిపెట్టును. ఇందుచేత విశ్వమునకు విమర్శగర్భమందే స్థితి ఉపదేశింపబడినది. అవిమర్శ విలాసరూపమైనది గనుక విమర్శవిలాసే విశ్వవిలాసః ఆ విశ్వవిలాసమును సుషుప్తిదశయందు పరావాగ్రూపముచేత విశ్రాంతితత్త్వమందు లీనమైన విమర్శలోగలదు. తాను కూడ

లీనమైనదై ప్రబోధపదమందు అంతర్బాహ్యేంద్రియాత్మకముగా స్ఫుటస్స్వరూపమైన విమర్శనయొక్క గర్భమువల బైలుదేరునని భావము.

వాణీ పరా ఖలు ఋకార ౠకార రూపా
సంకోచ గంధసహితా గగనేఽపి సుప్తౌ
సంకోచ ఏవ చిదచిద్ఘనఖస్య వాణీ
తద్వ్యోమ సంకుచతి చ ప్రకృతౌ విమర్శే । ౧

టీక .- పరా = పరారూపమైన, వాణీ = వాక్కు, ఋకార ౠకారరూపా ఖలు = ఋకార ౠకారరూపమైనది గదా, గగనేఽపి = శూన్యరూపమైనప్పటికిని, సుప్తౌ = సుషుప్తియందు, సంకోచగంధసహితా= సంకోచగంధముతో కూడుకొన్నది, చిదచిద్ఘనఖస్య=చిదచిత్సామరస్యరూపమగు ఆకాశమునకు, సంకోచ ఏవ=విశ్రాంతికి సంకోచమే, వాణీ= వాక్కు, తద్వ్యోమ=ఆ విశ్రాంతిగగనము, విమర్శే=విమర్శ ప్రకృతౌ=స్వభావమగుచుండగా, సంకుచతిచ= సంకోచమును పొందును.

విమర్శ పరావాగ్రూపముచేత సుషుప్తి విశ్రాంతియందు ఉండునని చెప్పబడినది. ప్రమేయ, ప్రమాణ, ప్రమాతృరూపమై అకారాది ఊకారాంత విశ్రాంతి పదమందు పరావాక్కునకు స్థానమేది ! స్వభావమేమి ! అనగా చెప్పుచున్నారు. పరావాక్కు ఋకార ౠకార రూపము గదా.

ఇందుచే పరావాగ్రూపమైన విమర్శకు ప్రమాణత్వము చెప్పబడినది. ఉత్థానపథముల యందు, విమర్శ ప్రమాణ రూపమని తెలుసుకొనవలెను. ప్రమాణరూపమైన ఇంద్రియ ములు అనుసంధానరూపమగును. అనుసంధానము విమర్శ రూపమువలన పర్యవసితమగును. ఇంద్రియములే విమర్శ యొక్క స్వరూపమని భావము. ఋకార ౠకారాత్మక మై ప్రమాణమగు పరావాక్తత్త్వమే విమర్శరూపమనుటలో మరి యొక ఉపపత్తి గలదు. శూన్యరూపమైనప్పటికిని పూర్ణ స్వభావమైన సుషుప్తి యందు ఋకార ౠకారములు సంకోచ గంధముతో కూడుకొన్నవి. అకార,ఇకార,ఉకారాపేక్షయా సంకోచభావము వ్యంజనవర్ణములయందు వలెనే స్థూలానుభవమువలన సంకుచితమగు చున్నవి. పరావాక్కు ఐన విమర్శకు సంకోచభావమైనచో సంకోచభావముతో కూడు కున్న ఋకార ౠకారాత్మక ప్రమాణత్వము ఉపపత్తిగానే కలదు. పరావాక్కు ఐన విమర్శకు సంకోచభావమును ఉప పాదించుచున్నాము. చిదచిత్సామరస్యరూపగగనమునకు విశ్రాంతి సంకోచమే. నిర్విమర్శదశ ఐన విశ్రాంతియందు స్వభావము పూర్ణముగా అనుభవించబడును. ఆ స్వభావమే ఎప్పుడు అనుసంధానభూమికను పరిగ్రహించునో, అప్పుడు గ్రాహ్యగ్రాహకోభయావభాసాత్మక మగు విమర్శరూప ముగా సంకోచించును, గగనమునకు శబ్దాకారముగా

13)

సంకోచము గదా? విశ్రాంతిరూపమైన గగనమునకు శబ్దరూప విమర్శాత్మకముగా సంకోచ భావముగలదని స్పష్టమగు చున్నది. ఐతే పూర్ణముగా నున్న ఆ విశ్రాంతి గగనము ఏ హేతువువలన విమర్శాకారముగా సంకోచభావమును పొందుచున్నది? అవిశ్రాంతి గగనము విమర్శ, స్వభావమును పొందుచుండగా సంకోచించును. విమర్శాత్మనా సంకోచ భావ పరిగ్రహామే విశ్రాంతితత్వమునకు స్వభావము. మరి యొక హేతువు కాదని భావము.

ధర్మే స్వకే స్వరసవాహిని వాక్స్వరూపే
లగ్నం పరం గగనమప్యుపయాతి సత్తాం
సత్తాయ నిత్య ముపగూఢ విమర్శతత్వం
తద్ధర్మతాం గగన మప్యుపయాతి చిత్రమ్ । 3

టీక :- స్వరసవాహిని = స్వతంత్రముగా ప్రవహించు స్వభావము కలిగినది, వాక్స్వరూపే = వాగ్రూపమైనది, స్వకే=తనదైన, ధర్మే=ధర్మమందు, లగ్నంసత్ = లగ్న మగుచు. పరంగగనమపి = విశ్రాంతితత్వముకూడ, సత్తాం= సత్తను, ఉపయాతి = పొందుచున్నది, అతః = అందువలన సత్తాయ=సత్తాసిద్ధికొరకు, నిత్యం= నియతముగా, ఉపగూఢ విమర్శతత్వం=ఆలింగితమైన, విమర్శతత్వముగల,గగనమపి= విశ్రాంతి గగనము కూడ, తద్ధర్మతాం = అవిమర్శకు, ధర్మ

త్వమును, ఉపయాతి = పొందుచున్నది, అద్భుతం = చిత్రము.

కార్యరూప జగత్తునకు బీజమైన విమర్శకు కారణ రూపజగత్తునకు బీజత్వమును ప్రతిపాదించుచు మహో తత్త్వమునూ, ఉపపాదించుచున్నాము. ఇతర ప్రేరణలేకనే స్వయముగా ప్రసరించు స్వభావము కలిగినది. ఇతర ప్రేరణ ఉన్నదనినచో ఆ ప్రేరకుని ప్రేరణ సంకల్ప రూపమగు విమర్శ లేకుండా ప్రేరణయొక్క ఉపపత్తి లేదు. అట్టి విమర్శకు విమర్శానంతరము లేక ప్రవహణము లేదను అనవస్థ రాగలదు. విమర్శకు కట్టకడకు స్వరసవాహినీత్వ మును అంగీకరించ తగినది. వాగ్రూపమై స్వీయమైనది. ప్రాక్ప్రతిపాదిత మర్యాదచే ధర్మమైన విమర్శయందు లగ్న మగుచు చిదచిత్సారస్వరూపమైన విశ్రాంతితత్త్వము కూడ సత్తాను పొందుచున్నది. ప్రాగుక్త ప్రక్రియచే విమర్శసీమాను ప్రవేశము లేకపోయినచో విశ్రాంతితత్త్వముయొక్క స్వరూప మునకు సిద్ధిలేదు. అందువలన సత్తాసిద్ధికొరకు నియతముగా ఆలింగనము చేసికొనబడిన విమర్శతత్త్వము కలిగినది.గగనము చిదచిత్సామరస్యరూప విశ్రాంతియను గగనము కూడ ఆ విమర్శకు ధర్మమగుచున్నది. అన్యోన్య ధర్మధర్మి భావము అద్భుతమని తాత్పర్యము. ఈ అర్థమును ఇది వరకు చెప్పి తను విమర్శయొక్క సర్వప్రకార జగన్మూలత్వ ప్రవచన


ప్రస్తావనలో తిరిగి విమర్శప్రభావమును జ్ఞాపకము చేయుచున్నామని తాత్పర్యము.

తస్మాత్పరైవ జననీ సముపాసనీయా
వ్యోమ్నః పరస్య గతజాడ్య మియం హి రూపం
బధ్నాతి చేయ మిద మంశ సముచ్ఛ్రయేణ
జంతూ న్విమోచయతి చోన్నమితాహమంశా ॥ ౪

టీక :- తస్మాత్=అందువలన, జననీ=సర్వమాతృకారూపమైన, పరైవ = విమర్శశక్తియే, ఉపాసనీయా= ఉపాసన చేయ తగినది, పరస్యవ్యోమ్నః = పరాగగనమునకు, గతజాడ్యం = శంకారహితమైన రూపమును, ఇయం హి = ఈ పరావాక్కే గదా, ఇయం = ఈ విమర్శరూపమగు పరావాక్కు, ఇదమంశసముచ్ఛ్రయేణ = ఇద మంశముయొక్క అతిశయముచేత, జంతూన్ = జీవులను,బధ్నాతి = బంధించుచున్నది, ఉన్నమితాహమంశా = అహమంశయొక్క అతిశయముకలదై, మోచయతి = ముక్తులనుచేయుచున్నది.

సర్వమునకు మూలము గనుక విమర్శతత్త్వమే ఉపాసించతగినది. విశ్రాంతికి మూలము గనుక సర్వమాతృకయగు విమర్శశక్తియే ఉపాసించ తగినది. ఉపాస్యత్వేన సంభావితమైన పరగగనమునకు జాడ్యశంకారహితమైనరూపము ఈపరావాక్కువలన చైతన్యరూప మగుటచే ఉపాస్యమగు పరగగన

ము నకు చైతన్యకళాస్థానమువచ్చును. అందువలననే అభ్య
ర్థితమైనది. ఇందుచేత విమర్శకు ప్రకాశైకాత్మ్యము ఉప
పాదించబడినది విమర్శ పరమోపాస్యమని చెప్పుటచే తదా
త్మకమైన ప్రమాణతత్త్వమును విశేషముగా ఉపాసించ వలసి
నదని తాత్పర్యము. ఈ అర్థమును మహాయంత్రమందు
ముందుగా ఉపాసించుటకు యోగ్యమై ప్రముఖస్థానమందు
చతురశ్రరూపమగు ప్రమాణచక్రముయొక్క సన్నివేశము
నుంచి అభివ్యక్తమగుచున్నది. ఉపాస్యత్వేన అభిమతమైన
విమర్శయొక్క ఉపాసనాప్రవృత్తి మూలమగు బంధమోక్షైక
కర్తృత్వమును ప్రతిపాదించుచున్నాము. ఈ విమర్శ భేదా
భేదరూపము కలది. స్వస్వరూపోభయ భాగములగు ఇద
మహమంశలయొక్క మధ్యయందున్నది. ఇదమంశసముచ్ఛ్రి
యముచేత జీవులను బంధించుచున్నది. సర్వవస్తువులయందు
ఇదమాకార ప్రతీతిని, దేహమాత్రమందు అహమాకార
ప్రతీతిని కలుగజేయును. ఈ రెంటిలో ఇదంతా ప్రతీతి అతి
శయించినపుడు బంధము. అహమంశకు ఉచ్ఛ్రియముచేత
ముక్తులను చేయుచున్నది. ఇదంప్రతీతికి మారుగా సర్వత్ర
అహమను ప్రతీతియొక్క ఔల్బణ్యమే మోక్షమని భావము
ఈబంధమోక్షములకు విమర్శరూపిణియగు శక్తియేమూలము
స్వరసవాహినియైనది పరాశక్తి ఎవరి హృదయమందు
ఇదంతా హెచ్చుగాను,అహంతతక్కువగాను ప్రవహించునో



వాడుబద్ధుడు. ఎవని హృదయమందు ఇదంతాతగ్గి,అహంతా హెచ్చునో వాడు ముక్తుడగును అనిభావము.

త్రిభేద మితనామిత్యి స్ఫురణాత్మికాయా
స్తస్యా స్స్వరూప ముభయాంశ సమాసమత్యైః।
తద్ధర్మసంగతి వశేన తథాత్రిరూపో
ధర్మీచ చైత్యచితిమేళన సిద్ధరూపః॥ ౫

టీక .- ఇదమితి = ఇది అని, అహమితి= నేను అని, స్ఫురణాత్మికాయాః = స్ఫురణస్వరూపమైన తస్యాః = ఆ విమర్శయొక్క, స్వరూపం = స్వరూపము, ఉభయాంశ సమాసమత్యైః = ఇదమహమంశలయొక్క సమాసమత్వము చేత, ఇదమహమంశలచేత, త్రేధా=మూడువిధములు. ధర్మీ చ = ప్రమాతయు, తద్ధర్మసంగతి వశేన = అవిమర్శయొక్క సంసర్గవశమున, చైత్యచితిమేళనసిద్ధిరూపః = చైత్యవ్యాప్తి, చిద్వ్యాప్తిఅనుపాటి సామ్యముచేత, సిద్ధరూపః = సిద్ధించిన రూపముగలవాడై, తథా=ఆప్రకారము, త్రిరూపః = మూడు రూపములు గలవాడు,

పూర్వసూత్రముచేత విమర్శాత్మక పరాశక్తి స్వరూపములైన ఇదమహమాత్మక ప్రత్యయములు రెండు భాగములని సూచించబడినది. ఈ సూత్రమున ఆ అర్థమునే స్పష్టము చేయుచున్నారు. ఇదమని అహమని, స్ఫురణ ద్వయాత్మకమగు ఆ పరాశక్తియొక్క స్వరూపము గలదు.

ఇదమని, అహమని, స్ఫురణరూపము ఒ ఉభయాంశలయొక్క పమాసమత్వములు రాగలవు. ఇదమహం అంశల సామ్యము ఒకభాగము. వాటి అసమానత్వమందు ఇదమను స్ఫురణ యొక్క విస్తారము రెండవ భాగము అహమను స్ఫురణము యొక్క విస్తారము మూడవభాగము. అగుచున్నది. ఈ ధర్మ రూపమైన విమర్శపర్యాలోచనవలన ధర్మియు త్రిరూపుడగు చున్నాడు. వ్యాప్తికలిగిన చైత్యముచేతను, వ్యాప్తికలిగిన చితిచేతను తదుభయమును మేళవించుటచే సిద్ధస్వరూపు డగుచున్నాడు. ఇదం తోల్లేఖన సంసర్గవశమున వ్యాపక చైత్యరూపుడు ధర్మియు, అహంతోల్లేఖన సంసర్గవశమున వ్యాపక చిద్రూపుడు ధర్మియునగును. ఇదంతాఽహంతా సామ్యభావముచేత ధర్మియే సామరస్యరూపు డగు చున్నాడు.

విశ్రాంతి ధామని నిజాశ్రయయో ర్విమర్శః
చిచ్చైత్యయో ర్భవపదే స్వయమాశ్రయోఽపి
ఏతద్ద్వయం నిజసమాశ్రయ మేవ కుర్వన్
స్వైరక్రమేణ విలసత్యబహి ర్బహిశ్చ ॥ ౭

పిమ్మట సూత్రద్వయముచేత పరశివభట్టారికయొక్క స్వాతంత్ర్యశక్తి అగు విమర్శశక్తియొక్క నిరాఘాటవిలసన చమత్కారములనుచూపించుచున్నారు.విమర్శ విశ్రాంతిస్థాన మైన సుషుప్తిలో తనకు ఆశ్రయులైన చిచ్చైత్యములయందు

లీనమైయుండును. భవపదమందు తాను ఆశ్రయమైనప్పటికిని లీనమగును. భవపదము వికల్పమూలమైనది. వికల్పమనిన విమర్శయే. సంసారపదమందు ప్రమాత్రాది సర్వార్థము విమర్శమూలమే చిచ్చైత్యరూపప్రమాతలకు ఆశ్రయమైన విమర్శ చిచ్చైత్యరూప ధర్మిద్వయమును తనకు ఆశ్రయమును గాచేయుచున్నది. అంతస్సీమయందు, బాహ్యసీమయందు, స్వాతంత్ర్యక్రమముచేత బాహ్యమునుండి అంతరమునకు, అంతరమునుండి బాహ్యమునకు ప్రకాశించుచుండును.

స్వప్నే స్ఫురత్యబహిరింద్రియ మూర్తి రంత
ర్బాహ్యే బహిః కరణమూర్తి రథ ప్రబోధే
సంకోచ మాశ్రయతి పూర్వపదేఽత్రికించి
దత్యర్థ ముత్తరపదేతు తమాధథాతి ॥ ౭

స్వప్నమందు మనోబుద్ధి స్వరూపమైనదై, అభ్యంతర కక్ష్యయందు జగద్రూపమైన స్వవిలాసమును చూపించును. స్వప్నశబ్దము ప్రకృతిసంసారమునకు ఉపలక్షకము. ప్రకృతి సంసారమందు విమర్శ బుద్ధిరూపముచేత జగద్భ్రమనము చేయుటవలన అని తెలియవలెను. అనంతరము సుషుప్తి వదలి శుద్ధమైన జాగ్రద్రూపమందు శ్రోత్రాదివాగాది జ్ఞానక్రియేంద్రియ స్వరూపమై బాహ్యకక్ష్యయందు ప్రకాశించును. అత్రి ఈ స్వప్నజాగ్రతల రెంటిలో పదే స్వప్నమందు కొద్దిగా సంకోచ భావమును ఆశ్రయించును సుషుప్తియందు విశ్రాంతితో

ఐక్యరస్యమును పొందుటచే పూర్ణమైన విమర్శకు తదనంతర పదమైన స్వప్నమందు ఈషత్సంకోచము, జాగ్రత్ లో మహా సంకోచము. ప్రమాతృప్రమేయములకుకూడ అట్టి సంకోచమే ఇక జాగ్రత్సంకోచము. స్వప్నాంతరమైన జాగ్రత్ లో ఆ సంకోచమును మిక్కిలిగా అంగీకరించును.

సంకోచవృత్తి పరసీమని బాహ్యారంగే
వ్యాప్తిం సమర్పయతి నాంతరధామ్ని పూర్ణే
విశ్రాంతిమల్పయతి పూర్ణతరా మితోపి
మాయా చ మత్కృతి మవాప్య జడో విమర్శః ॥ ౮

పశుసంసార పదమందు విమర్శకు మాయాచమత్కార పరిగ్రహముచేత విపరీత ప్రతీతరూపముగ విలాసమును చూపించుచున్నారు. సంకోచవృత్తి సంకోచభావ పరమావధియైన జాగ్రత్పదమందు, వ్యాప్తిని సమర్పించును. పూర్ణతను ఆరోపించునని భావము. ఘటపటాదులు ప్రస్ఫుటముగ సాక్షాత్కారమగుటచే జాగ్రత్ప్రకాశయే పూర్ణమైనదని అనుసంధానము చేయును జాగ్రదపేక్షయా పూర్ణమైన అనగా ఈషన్మాత్ర సంకోచము గలదియే గావున ఆంతర కక్ష్యయందు అనగా స్వప్నమందు పూర్ణతను ఆరోపించదు. స్వప్నప్రకాశజాగ్రత్ప్రకాశకన్న అల్పమని తలంచును. ఘట పటాదులు సాక్షాత్కరించినను జాగ్రత్ వచ్చునంతనే అవి

అంతర్ధానమగుటచేత అని భావము. స్వప్నప్రకాశ నివృత్తికాక సుషుప్తి తుల్యమనియే తలంచును. స్వప్నముకంటె అతి పూర్ణమైన సుషుప్తిని స్వప్నముకంటె అల్పముగా తలంచును అతిసంకోచపదమును పొందును. ఒక ఘటముగాని పటముగాని ప్రతీతముకావందున అని యర్థము. ఈ ప్రకారము విమర్శకు విపరీత ప్రతిపత్తియందు నిమిత్తమును చెప్పుచున్నారు. విమర్శ మాయాచమత్కారమును పొంది, జడమగుచు, విపరీతమగునని భావము. విమర్శకంటె మాయగాని విద్యగాని వేరుగానున్న తత్త్వముకాదు. ఇదంతా అతిశయముచే భాసించుచు మాయయనియు అహంతాతిశయముచే విద్యయనియు చెప్పబడునది విమర్శయే.

> ఇచ్ఛాద్వయాంతరిత మానయుగే యవర్గే
> స్వాప్నే జడా ఖలు దశా సముపేయుషీయా
> మాతృత్వమాత్ర మనసో హి లకారమూర్తేః
> స్వప్నే హి మానసిక సంసరణం ప్రసిద్ధమ్ ॥ ౯

ఇచ్ఛామాత్ర సంసారమగు సుషుప్తికి అనంతరము జ్ఞానక్రియాసంసారములైన స్వప్నజాగ్రత్‌లలో విసర్గప్రకరణమునుబట్టి క్రియాప్రాధాన్యముచేత జాగ్రత్ వివేకమే ప్రథమమైనను ఉత్పత్తిక్రియాదృష్టి ననుసరించి జ్ఞానమే ప్రథమమని భావించిరి. కనుక ముందుగా జ్ఞానసంసారమైన స్వప్నము యొక్క వివేకమును ఆరంభింతుము. ఈషత్సంకోచరూపమైన

స్వప్నదశను ఉమత్సంకోచము గలిగిన యవర్గయందు నిరూపించవలెను. స్వరపదప్రక్రియానుసారము ఇకార, ఉకార సంకోచరూపములైన యకార, వకారములకు జడాజడేచ్ఛాత్వమున్నది. ఇచ్ఛాద్వయము వలన అంతరితమైన అనగా మధ్యగా చేయబడిన ఋకార, ౡకార, సంకోచరూపములగు రేఫ,లకారాత్మకమైన క్రియాజ్ఞాన రూపప్రమాణ యుగళము కలిగియున్న యవర్గయందు జడము ఎ జీవసంబంధమైన శివ స్వప్నదశ విచారింపదగినది. ఉమత్సంకోచరూపములైన యవర్గ స్వప్నదశలకు సాదృశ్యమువల్లన ఇది సంభవమని భావము. స్వప్నమందు లకారస్వరూపమగు మనస్సునకే ప్రమాతృత్వము. లకారము జ్ఞానప్రమాణస్థానీయమైనది. అంతఃకరణసంసారమైన స్వప్నమందు జ్ఞానరూపప్రమాణము మనస్సే శ్రోత్రాదులుకావు. ఐతే స్వప్నమందు శ్రోత్రాదీంద్రియములే తమ తమ విషయముల యందు ప్రవర్తించుచున్నట్లు అనుభవము. అపుడు మనస్సునకు శ్రోత్రాదులకు బహిరూపమని, అంతరరూపమని రూపద్వయము గలదు. ఎపుడు శ్రోత్రాదులు బహిర్నిమీలితములై అంతర్ముఖముగా ప్రవర్తించునో అపుడు శ్రోత్రాదులకే అంతరరూపము మనస్సని చెప్పబడును. ఎపుడు బహిర్ముఖములగునో అపుడు శ్రోత్రాది వ్యవహారమని తెలియవలెను. అందువలన శ్రోత్రాదులకు అంతఃపదమందు మనస్సునే వ్యవహారమువలన

జ్ఞానేంద్రియస్థానీయమైన లకారము మనస్సే ఈ ప్రకారముగ కర్మేంద్రియస్థానీయమైన రేఫబుద్ధి. కర్మేంద్రియములకు కూడ అంతరరూపము బుద్ధి అని తెలియదగినది స్వప్నమందు మనస్సే త్రిపుటీభావ పరిగ్రహ చమత్కారముచేత సంసరణము చేయును. కాని కాల్పనిక దేహరూపమునకు ప్రమాతృత్వము లేదు. కాల్పనిక దేహమునకే ప్రమాతృత్వమునిన, స్వప్నాను భూతములైన అర్థములు జాగ్రతయందు కూడ ఉండవలసి వచ్చును. అందువలన విమర్శరూపమగు మహాశక్తి మనస్సే. స్వప్నమందు త్రిపుటీరూపముగా విలసిల్లును. ఆ మనస్సే వెలుపల శ్రోత్రాదిరూపముగాను, విషయాకారముగను కూడ విలసిల్లును. కాని అంతరమందుగాని, వెలుపలగాని, ఎచ్చటను జగత్తుకు విమర్శకంటె అన్యముగా పరమాణ్వాది సిద్ధి కాదని గురుకటాక్షముచే నిరస్తమైన మాయాంధకారము గల వారికే తెలియదగినది. స్వప్నసంసారము కాల్పనిక దేహ ప్రమాతృకర్తృత్వమే జాగ్రత్ యందు తత్సంవాదాభావిత్వము కారణము. అట్టి సంవాదమనుభవ విరుద్ధము స్వప్నము మనో విలాసమని లౌకికులకు కూడ తెలిసినదే. స్వప్నమున నిర్వి వాదముగా మనస్సునకే ప్రమాతృత్వమని చెప్పబడినది. ఎట్లనగా స్వప్నము మానసిక సంసరణమని ప్రసిద్ధమే

స్వాప్నే స్వశక్తి రవమర్శమయీ స్వగర్భే
గ్రస్త స్తథైవ మనసా వపురాది మూర్త్యా

ఆత్మా స్వరశ్మిపటల స్థగితోఽర్యమేవ
నాభాతి కించిదపి కంచుక పంచకాంతః ॥ ౧౦

ఇపుడు చిత్తత్త్వమగు ఆత్మలో గల విమర్శపర్యాయమైన మనశ్శక్తిచేత దేహాద్యంతః ప్రపంచముగా, పృథివ్యాది బాహ్యప్రపంచముగా, సంసరణచమత్కారమును ఉపపాదించుచున్నారు విమర్శరూపమగు శక్తి తన సంబంధమైనదే. ఈ శక్తియొక్క ఉనికియు, తన గర్భమందే ధర్మమగుటచే గర్భమందే యుండునని భావము. మనోరూపమైనట్టి దేహాది ప్రపంచభూమికా పరిగ్రహము కల్గిన ఆ విమర్శశక్తిచేతనే కబళింపబడితినని విమర్శయొక్క విపరీత ప్రతీతిగలదు. చమత్కారభావమువలన, గ్రసనమని తెలియునది ఇది చమత్కార విషయమేగాని, పరమార్థముగా మ్రింగుట లేనేలేదు. విద్యోదయమైన, పిమ్మట స్వస్వరూపపర్యాలోచనయందు తనను ప్రపంచము మ్రింగుట విమర్శ చమత్కారమాత్రముగనే తెలియుననియు భావము. తన ధర్మవిలాసము తననే ఆవరించినదని చెప్పుటకు సదృష్టాంతమును సాధించినారు. తన కిరణసమూహముచే కప్పబడిన సూర్యునివలె అల్పముగా అయిదు కంచుకముల లోపలనున్నవాడై, అనగా మనశ్శక్తిచే కల్పితమైన పరిచ్ఛిన్న సంకల్పరూప కలా అవిద్యాది పంచాంగ పదమధ్యమందున్నవాడై ప్రకాశించుట లేదు. ఏ ప్రకారముగా సూర్యుడు స్వరశ్మిపటలముచే ఆచ్ఛాదితుడై

బింబ మగు పదకుండ ఉండునో అటులనే ఈ ఆత్మస్వశక్తి విలాసము చే అనగా స్వరశ్మి చక్రరూపమైన ప్రపంచముచేత అంతర్హితుడై చిదాత్మకమూలరూపమును గావకున్నాడని యర్థము.

ఆత్మాన్వితం వపు రహంకృతిధామనాంసి
త్రీణ్యంతరాణి కరణాని పదం ప్రమాతుః ।
ఏతన్మనో విలసితం యదిపంచరూపం
మాయాపదం పదమిదం ప్రకృతేస్తు సాక్షాత్ । ౧౧

అనంతరము విసర్గవ్యాప్తియందు భావింపబడిన పంచాంగరూప స్వప్నపదముయొక్క సంస్థానమును చూపించుచు చెప్పబోవు ప్రకృతిసంసారపదముకంటె స్వప్నమునకు భేదము నుపాదించుచున్నారు. ఆత్మతో గూడ పరిగణితమైన శరీరమును అహంకారబుద్ధి మనోరూపములను మూడుఅంతర కరణములతో కలసియున్న ప్రమాతయొక్క పదము అనిరి. పంచాంగకమైన స్వప్నరూపమునకు ఆత్మయే ప్రమాతయని చెప్పబడినది. ఈ పదము ఆత్మశక్తియైన మనస్సుయొక్క విలాసరూపమే. ఆత్మవిలాసరూపత్వము అర్థాత్తు సిద్ధమైనది. జాగ్రత్ యందు మానసికసంసారరూపమైన ప్రకృతిపదము వక్ష్యమాణ 'ప'వర్గరూపమైనది. అచటను కూడ ఆత్మా పర్యాయ ప్రకృతి, అహంకారాద్యంతఃకరణత్రయము కలిసి పంచాంగకమైన పదము. అందుచే ప్రకృతిపదముకంటె స్వప్న

పతమునకు ఏమి భేదమనిన, ఈపంచాంగకమైనపదము కాత్త్విక దేహాప్రమాతతో అపేక్షలేక మనస్సుయొక్క విలాసమే కావున స్వప్నపదమైనది. నేను ఈ ప్రకారము స్మరించు చున్నానని జాగ్రత్ లో ప్రకృతిరూప ప్రమాతృమూలమైన ప్రకృతియొక్క పదము అగుచున్నది.

మాయాపదే స్వమన ఏవ శరీరతాభాక్
ఇత్యాదికంత్యణువిదో త్రవకారగర్భ
తద్బాహ్యతోపి చ లకార మస్మరంతః
పంచాంగకం పదమిదం చతురంగమేవ ॥ ౧౨

స్వప్నపదము విసర్గవ్యాప్తి విషయమగుటచే పంచాంగక మనిరి. ఇచట యకారాది వకారాంతవర్ణ చతుష్టయము జడేచ్ఛాపరిమాణద్వయ, అజడేచ్ఛాస్థానీయములు. విసర్గ పరిమాతృస్థానకమైన వర్ణము వినబడదు. కనబడదు. ఈ పదమునకు పంచాంగత్వమును చెప్పుచున్నారు. మంత్ర వేత్తలు స్వప్నపదమందు భేదవిమర్శకు స్వప్నపదమే ప్రథ మాభివ్యక్తి స్థలమనిరి. స్వప్నపదమునకు మాయాపదమని వ్యవహారము. లకారరూపమగు మనస్సే దేహాప్రమాతృ భావమును పొందినది. మనస్సుకంటె వ్యతిరేకముగా స్వప్న మందు వ్యవహరించు దేహములేదని ఇదివరలో చెప్పితిమి. అందువలన మనస్సే శరీరమైనదనిరి. ఈసందర్భమున వకారము యొక్క అంతరపదమందు, వకారమునకు పూర్వపదమందు

లకారమును యోజనచేయుచున్నారు. మనస్స్థానీయమైన లకారమునకు దేహస్థానీయమందు యోజనచేయగా, మనస్సునకే దేహత్వముకూడ ప్రాప్తమైనదని తోచుచున్నది. అందుచే ఈప్రకారముగా యోజనచేయుటయే సంప్రదాయమని ఉపదేశించిరి. వకారముకంటె పూర్వపదమందు బాహ్యముగా, మనస్థానీయ లకారమును అనుసంధానము చేయవలెను. వకారముకంటె పరపదమందు అంతరముగా దేహస్థానీయమైన లకారముయొక్క సన్నివేశమని అనుసంధించునది. ఐతే విసర్గవ్యాప్తిపదమందు, విసర్గప్రమాతృరూపమైన దేహమునకు ఆత్మస్థానీయమైన వకారముయొక్క గర్భమందెట్లు సన్నివేశమనగా చెప్పుచున్నారు. స్వప్నపదమందు విసర్గయొక్క స్థితిబిందుగర్భమందే అయినను, బిందువునువిసర్గ వ్యాపించినట్లుప్రతీతి అందుచే స్వప్నమునకు చిదచిద్వ్యాప్తి సంకరస్థానమగుటచే మిశ్రాధ్వత్వము చెప్పబడినది. జాగ్రత్ యందైన విసర్గప్రమాతకు బిందుబహిర్భాగమందే సన్నివేశము. అందువలననే జాగ్రత్కు అశుద్ధత చెప్పబడెను. దేహము ఆత్మాంతర్గతమగుటచే అంతఃకరణత్రయము ఆత్మాంతర్గతమే అని ఊహించును తద్బహిర్గతత్వ సన్నివేశము. తద్వ్యాప్తి ప్రతీత్యపేక్షచే ఉపపన్నమైనది. ఈ పదము పంచాంగకమని చెప్పుటచేచతురంగకమైన శవర్గతోకూడ అష్టకోణమందు సమ సంఖ్యగా నెట్లు సన్నివేశమగును. చతురంగపదమనిన విస

వ్యాప్తికి భంగము వచ్చును. కాని వకారమునకు వెలుపల లకార సన్నివేశమందు చతురంగమగునని మంత్రవేత్తల యొక్క సంప్రదాయానుసారముగా, వకారగర్భమందు లకార సన్నివేశరహస్యమువలన పంచాంగకమని విశేషజ్ఞులచేత అంగీకరింపబడిన దని తెలియవలెను.

పృథ్వీ లకార ఇహ దేహమయీ ఖధామా
కర్మేజ్ఞతేన్య మరుదగ్నిమయా యరేఫౌ
వ్యాప్త్యేతయోః క్షితిజలే వికృతే లకాచ
స్వాత్మస్థితస్య వపుషః కరణాని గర్భః ॥ ౧౩

ఉక్తమర్యాదవలన విసర్గవ్యాప్తభిమానమందు పంచాంగకమైన స్వప్నపదముయొక్క అంగములు పశుపదమగుటచే పృథివ్యాదులకు వ్యుత్క్రమముచేత సన్నివేశమును చూపించుచున్నారు. ఈ స్వప్నపదమందు వకారాంతర్వర్తి లకారము వ్యాప్తిపదమగు ఆకాశస్థానమును పొందిన దేహరూపమగు పృథివి, ఈపృథివీరూప దేహప్రమాతకు వాయ్వగ్నిరూపములైన యకార రేఫలు క్రియాజ్ఞానకరణములు. చిద్వ్యాప్తిపద మందు జలాగ్నిరూపమైన పదద్వయమే గలదు. ఇపుడు వ్యుత్క్రమ పదమందు వాయువు అజహాగ్నిస్థానమును పొందెను. యకార రేఫరూపములతో ఉపలక్షితమైన పృథి

వ్యాత్మక దేహప్రమాతకు చిత్తును వ్యాపించుటకు సాధన భూతమైన క్రియాజ్ఞానశక్తిద్వయము అగునని భావము. క్రియా స్వరూపమైన దేహమునకు ప్రమాతృత్వము గనుక తత్సాధనము క్రియాప్రధానమే యగుచున్నదని తెలిసికొనవలెను. వకారమునకు పూర్వలకారము, వకారము కూడ యకార రేఫరూప వాయ్వగ్నులయొక్క వ్యాప్యస్థలమందు వికారమును పొందినవై పృథివీజలములయ్యెను. అనగా స్వభావముచే వాయ్వాకాశరూపములైన ఆ రెంటికి వికారము రాగా, క్షితి జలభావమేర్పడెను. ఆత్మస్థానీయమై వకారగర్భమందున్న దేహప్రమాతయొక్క గర్భమందు అహంకార, బుద్ధిమనస్సులుం కలవు. విసర్గకు తన వ్యాప్తిపదమందు స్థానము. చిత్పదముయొక్క ఉచ్ఛేదము లేకుండుట నియమమే ఆకాశాదిరూపవిసర్గపదముయొక్క సంస్థానవిశేషముచేతనే, చిత్తుయొక్క అనుచ్ఛేదము తోచుచున్నది. విసర్గప్రమాతృసాధనములైన వాయ్వగ్నుల చేత పృథివీజలముల ఉచ్ఛేదము సిద్ధింపదు. వాయువుచే జలముయొక్క ఉచ్ఛేదము, అగ్నిచేత పృథివియొక్క ఉచ్ఛేదము సంభవించును గాని, వాయువుచేత పృథివియొక్క ఉచ్ఛేదము, అగ్నిచేత జలముయొక్క ఉచ్ఛేదము సంభవింపదని భావము.

మగ్నః పుమాన్వపుషి చిత్తే మహాంక్రియాయాం
బుద్ధ్యాజహాంశ జశరేఽప్యజడస్తదంశః

ఇత్థం ప్రమాతరి జడాంశగతాఽజడంశే
జ్ఞానక్రియాంతరపభారి మహావజాండః ॥ ౧౪

ఇపుడు ఆత్మకు తనగర్భస్థమైన దేహములచేవ్యాప్తిని నిరూపించుచున్నారు. మనోబుద్ధిరూపమగు విమర్శయొక్క- దేహాహంకారరూపమగు అంతర్జగద్వమనాంతరము, బాహ్య జగద్వమన చమత్కారమును చూపవలెను. లకారరూప శరీరమందు మగ్నుడై వకారరూపుడై ఆత్మకలదు. పూర్వ లకారరూపమైన మనస్సు యకారరూపమైన అహంకార మందు మగ్నమైనది. బుద్ధిరూపమైన జడాగ్నియందు అజ డాగ్ని మగ్నమైనది. బుద్ధికి అగ్నిత్వము మహాజడరూపత్వము ప్రతిపాదింపబడినవి. వాయురూపమైన అహంకారముచే పృథివీరూపమైన చిత్తముయొక్క- కబళనము, అగ్ని రూపమైన బుద్ధిచేత జలరూపమగు ఆత్మకబళనము పూర్వ సూత్రముచే చెప్పబడినది. ఇపుడు ఆత్మకు దేహముచేత కబళనమెట్లు చెప్పబడెననగా జ్ఞానక్రియారూపమైన కరణ ద్వయము ప్రమాతకు అంగమే. అంగములచేత కబళన మన్నను, పర్యవసానము ప్రమాతృకబళనమే విరోధములేదు. ఈ చెప్పబడిన నిమజ్జనప్రక్రియచేత వకారరూపుడగు ప్రమాత విసర్గయందు, విసర్గాంగములయందు, తాను తన అంగములను కూడ నిమజ్జనము చేయును. అప్పుడు మనోబుద్ధిగర్భమునుండి మనోబుద్ధిరూప విమర్శగర్భమునుంచి, అతివిస్తారమైన

బ్రహ్మాండము ప్రకాశించును. విమర్శ తనగర్భమునుంచి ప్రపంచోన్మీలనానంతరము బాహ్యప్రపంచమును వెలువర్ణించునని భావము. స్వప్నమందు బ్రహ్మాండమునకు పిండాండము కారణమని లౌకికునకు కూడ విదితమే. జాగ్రతయందైతే బ్రహ్మాండ పిండాండమునకు కారణమని దక్షిణమార్గమున గల లౌకిక ప్రతీతి. వామమార్గస్థ యోగికైతే జాగ్రతయందు కూడ పిండాండమే బ్రహ్మాండమునకు కారణమని నిశ్చయము. సిద్ధదర్శనమగు యామళమందైతే ఆరెంటికి అన్యోన్య కారణత్వము. యౌగపద్యస్థితి, శివశక్త్యాత్మకములైన పిండాండ బ్రహ్మాండములకు అవినాభావమనిరి. అంతఃపదమందు పిండాండమునకు అంగమైనది బ్రహ్మాండము. బాహ్యపదమందు బ్రహ్మాండమునకు అంగమైనది పిండాండము.

పిండాండమూలమపి మూలమివాస్య భాతి
బ్రహ్మాండమంతరపి బాహ్యమివాస్యచిత్రం
మాయావిమోహితదృశా తదణుర్నిరీక్ష్య
స్వాంగాని పంచకలయా త్య ఖశక్తికాని ॥ ౧౫

ఇపుడు స్వస్వరూపభూతమైన పిండాండమునుండియే పుట్టిన బ్రహ్మాండముయొక్క దర్శనముచే పశువుయొక్క విపరీత ప్రతీకరూపమైన విమర్శ విలాసమును వివరించవలెను. బ్రహ్మాండము పిండాండమే మూలముగా కలిగినదైనను, స్వప్నమందు మనోమూలకత్వము నిర్వివాదమే. ఈపిండాండ

మునకు కారణముగా భాసించుచున్నది. ఈ పిండాండము యొక్క అంతస్థమైన బ్రహ్మాండమంతయు మనోనిష్ఠమైనదే గనుక అంతస్థమైనదని భావము. బహిస్థితమైనది వలె భాసించుచున్నది. తనలోనున్నది తనకంటె వ్యాపకముగా తోచుట అద్భుతము. సంకుచితప్రమాత ఆ బ్రహ్మాండమును మాయా చమత్కార పరిగ్రహముచేత వికారమును పొందిన దృక్కును విమర్శచేత, చూచి పంచపిండాండస్థానములైన దేహాది పంచకమగు తన అంగములను బ్రహ్మాండాపేక్షయా అల్పసారములు కలవానినిగా తలంచుచున్నాడు.

సంక్లిప్త వాయు శిఖి భూ జలఖాపకర్షా
బంధాస్త్వ రంతరణుకస్య కలాప్యవిద్యా
రాగశ్చ కాలనియతే ఇతి కంచుకాస్తే
మాయాత్మనః ప్రథమకంచుకతా సుషుప్తేః॥ ౧౬

పశువునకు పంచమహాభూతాత్మక బ్రహ్మాండాంగదర్శనముచేత సంకుచితభూతాత్మక స్వస్వరూప పిండాండాంగముల అపకర్షయొక్క సంకల్పములే అంతర్బంధములు. ఇవి కళాది శబ్దములచే వ్యవహరింపబడుచు షట్కంచుకములై అగుచున్నవి. సంక్లిప్త వాయు శిఖి భూ జలాకాశముల అపకర్షలు యకార, రేఫ, లకార, వకార, హకారస్థ లకారస్థానక, వాయ్వగ్నిక్షితిజలాకాశ సంకోచములు. ఇవి పరిచ్ఛిన్న ప్రమాతకు అంతరబంధములు అగుచున్నవి. పశువునకు

అంతస్సులోనే సంకల్పములుండును గనుక అంతర్బంధములు ప్రపంచవ్యాప్తి లక్షణ బంధమూలముచేత అంతర్బంధత్వము. స్వసంకల్పవశము వలననే బంధమని ప్రసిద్ధి. అట్టి సంకల్ప రూపు బంధములకు యకారాది స్థానక వాయ్వాదిక్రమముచేత సిద్ధసంప్రదాయ ప్రసిద్ధమైన కళాదిషట్కంచుకరూపకను, క్రమముగా అనువాదము చేయుచున్నారు. యకారస్థానక వాయుసంకోచసంకల్పము కళా అను కంచుకము. రేఫస్థానక అగ్నిసంకోచసంకల్పము అవిద్యానామకంచుకమగును. లకార స్థానకపృథివీసంకోచ సంకల్పము రాగమనుకంచుకము. వకార స్థానక జలసంకోచసంకల్పము కాలమనుకంచుకమగును. ఆకార స్థానక ఆకాశసంకోచ సంకల్పము నియతి అను కంచుకము అపరిచ్ఛిన్న పరమాత్మపదమందు సర్వకర్తృత్వమైనవాయువు నకు పశుపదమందు సంకోచమువలన కళామాత్రకర్తృత్వమని కళాసర్వజ్ఞత్వముగల అగ్నికి సంకోచమువలన వైపరీత్యముగా అవిద్యాత్వము. పూర్ణత్వశక్తియైన పృథివియొక్క సంకోచ మందు నాకిది ప్రాప్యమను స్పృహకు పర్యాయమగు రాగో దయమువలన రాగత్వము. నిత్యత్వశక్తి అయిన సలిలము యొక్క సంకోచమందు అనిత్యతాకలనము వలన కాలత్వము వ్యాపకత్వశక్తియైన ఆకాశముయొక్క సంకోచమందు అత్రైవాహంమితి అను దేశనియమమువలన నియతిత్వము. ఈ విధమున కళాదుల నామోత్పత్తిలో ఆరని ప్రసిద్ధియుండగా అందు మాయ మొదటిదిగా తెలియబడుచున్నది. కంచుక

రూపమగు స్వప్నముకంటె పూర్వముగానున్న తత్కారణ భూతమైనఏసుషుప్తి గలదో అదియే మాయ. భేదసంసారము మాయారూపము గనుక అట్టి మాయాస్వరూపసుషుప్తికి ప్రథమకంచుకత్వము. ఈకారాది కకారాంతవర్ణములు శివాదిక్షిత్యంత షట్త్రింశత్తత్వరూపములని సంప్రదాయప్రసిద్ధి. అవర్ణములు ద్విరూపఅకారములతో కూడ ముప్పదియైదు. ళకారక్షకారములు ఏకవర్ణమని సంప్రదాయము. అందువలన స్వరవర్గమైన మాయాతత్వరూపము అంతస్థలయొక్క మూలమున సన్నివేశమును పొందుటచే వర్ణములయందు షట్త్రింశత్తత్వస్థితి నిర్వివాదము. స్వరఖండము వ్యాపకఖండమునకు మూలముగదా. యవర్గ రూపభేద స్వప్నమునకు బీజము. శవర్గ రూప అభేదస్వప్నమునకు విశ్రాంతిపదము. కావున ఉత్పత్త్యపేక్షయాజ్ఞానమునకు ప్రాధాన్యము. ప్రతీత్యపేక్షయా క్రియా ప్రాధాన్యము జ్ఞానక్రియాసంసారరూపములైనస్వప్నజాగ్రత్తల మధ్య సర్వకారణమైన స్వరవర్గరూపమగు సుషుప్తియొక్క సన్నివేశము. స్వరవర్గయందు స్వప్నవాసనారూపమైన ఏకారము మాయాతత్వస్థానమని వివేకము.

కర్తృత్వశక్తిరనిల స్సకలజ్ఞతాగ్ని
ర్భూః పూర్ణతా విలతాంబు వియద్విభుత్వం।
పంచాపిశక్తయ ఇమా వితతాస్స్వరూపం
శంభోర్భవంత్యపి చ సంకుచితాః పశోస్తు। ౧౭

యకారాదిస్థానములైన వాయ్వాదిభూతముల పూర్ణాపూర్ణతయందు శివజీవుల స్వరూపమైన కర్తృత్వాది పంచశక్తిత్వము ప్రతిపాదింతుము. వాయువు సర్వకర్తృత్వశక్తి. అగ్ని సర్వజ్ఞతా శక్తి. సర్వజ్ఞత్వశక్తి అగ్ని. భూమిపూర్ణతాశక్తి ఉదకము నిత్యత్వశక్తి. ఆకాశము వ్యాపకత్వశక్తి. ఈ పంచశక్తులు కూడ పూర్ణములైచో శివునియొక్క స్వరూపము రాగలదు సంకుచితములైనచో జీవునియొక్క స్వరూపము అగుచున్నది. సమస్త క్రియాస్పందరూపము. స్పందమువాయురూపము. వాయువునకు కర్తృత్వశక్తి జ్ఞానము భాసనరూపము. భాసనము తేజోరూపము. వహ్నికి సర్వజ్ఞత్వశక్తి సంపన్నతాపర్యాయమగు పూర్ణత్వము సకల భోగ్యవస్తురూపము. సకలభోగ్యవస్తువులు పృథివీ మూలకములు. కావున పృథివికి పూర్ణత్వశక్తితః నిత్యత్వము ఆప్యాయనావిచ్ఛేదమూలకమగుటచే ఆప్యాయనము జలధర్మము. కావున జలమునకు నిత్యత్వశక్తితా విభుత్వము వ్యాప్తిమూలకమగుటచే వ్యాప్తి ఆకాశధర్మము. కావున ఆకాశమునకు విభుత్వశక్తితా అని తెలియవలెను.

స్వాత్పంచశక్తిమయతా ప్రకృతి శ్శివస్య
స్వాంత ర్జగత్కలన మప్యథ దేహినస్తు
బాహ్య జగత్కలనమేవ భవేద్విభేదః
స్వాభ్యంతరస్థ జగతోపి విమోహశక్త్యా । ౧౮

శివజీవులకు పంచశక్తిమయత్వము సామాన్యముగ నుండగా, భేదకమైన ధర్మమును ఉపపాదించుచున్నాము శివునకు పంచశక్తిమయత్వము స్వభావముగును. ఆకాశము మొదలు అష్టమూర్తులు శివునకు ప్రసిద్ధి. ఆ సందర్భమందు చంద్రార్కుల తేజస్సులగు వహ్నియందు అంతర్భావము. చిదాత్మయైన యజమానుడు ఆకాశమందుగాని, తేజస్సునందుగాని అంతర్భావము బ్రహ్మాండరూపముగా పరిణమించిన పంచభూతములే శివునిస్వరూపమని ఉపపన్నమగుచున్నది. శివునకు జీవునికంటె భేదమైన ధర్మమును చెప్పుచున్నాము. మహాభూతపరిణామములగు భూర్భువాది జగత్తులు మహాభూతములయందే ఉండుటవలన, తదాత్మకుడైన శివునకు స్వాంతర్జగత్కలనము. తన లోపలనే జగత్తులన్నియు ఉండుటయే శివుని స్వభావము. అనంతరము జీవునకు తన లోనే జగత్తులున్నను, పంచశక్తు లనగా, పంచభూతములే తన్మయమైన పిండాండ స్వరూపము. జీవునియొక్క పిండాండము వలననే బ్రహ్మాండ ముదయింపగా, విమోహశక్త్యా విపరీత ప్రతీతరూపవిమర్శశక్తి వలన వ్యాప్తిపదమందు జగదవస్థానసంకల్పమే శివునకంటె భేదకమైన ధర్మము. ఎపుడు నిజ స్వరూపమైన పిండాండమును బ్రహ్మాండమునకు మూలమని, బ్రహ్మాండముకంటె అధికమని తలంచునో అపుడు స్వస్వ

రూపమే బ్రహ్మాండమగుచుండగా, తదుత్తీర్ణమగుచుండగా విశ్వమయ విశ్వోత్తీర్ణ స్వభావము గల శివతత్త్వమును జీవుడే పొందుచున్నాడని తాత్పర్యము.

అంతస్స్థితస్య జగతో నహి పూర్తియోగః
చైత్యస్య తత్కబళితత్వ వినిశ్చయాయాః
తద్వ్యాప్తేరపి న పూర్తి రతో దశేయం
పశ్యద్వయే స్ఫురదపూర్త్యభి పూర్తియోగాత్ ॥ ౧౯

స్వప్నమునకు మిశ్రాధ్వతా ప్రతిపాదన కొరకు అచట చిదచిద్వ్యాప్తి సాంకర్యమును చూపించెదము. దేహ బ్రహ్మాండరూపమైన వేద్యమునకు పూర్త్యుపపత్తి లేదు. ఉభయవిధ చైత్యముచేత కబళింపబడినను నిశ్చయము గల వకారస్థాన ఆత్మకు చైత్యమునకువలె పూర్తి లేదు. పరమార్థముగా చైత్యము చిదంతర్గతమే కదా. కావున చిద్వ్యాప్తియే చెప్పవలెను. అన్యథా ప్రతిపత్తిదోషము చేత పరమార్థమునకు వ్యాహతి చెప్పవలెనా? అనిన కాదని చెప్పుచున్నాము. నిర్వికల్పమైన పరమార్థమూలక వస్తువునందు వికల్పవశము వలననే గదా సంసారాధ్యవసాయము. పరమార్థముగా లేదు. అందుచే కాంతిరూప విమర్శచే భాసితములైన భావములు అబద్ధమని త్రోసివేయరాదు. అట్లు చెప్పినచో సర్వసంసారమునకు అపహ్నవనీయత్వ ప్రసక్తి వచ్చును. కావున రహస్యోపదేశసమయమందు అంతరాయకథలు చాలును. చితచిత్తుల

వ్యాప్తినిర్ణయమందు నిర్ధారణలేనందువలన ఈ స్వప్నదశ చిదచిద్వ్యాప్తిరూప పక్షద్వయమందు స్ఫురించుచున్న, అపూర్తిపూర్తులయొక్క సంసృష్టికలదు.

అధ్వాభ వేచ్ఛిదపర్ష వశాదశుద్ధః
శుద్ధ స్స్వపో భవతి చైత్యపదాపకర్షాత్
చిచ్చై) త్యయో రుపచయాపచయా విశేషా
న్మి(శో హి మాయికపదం భవతీద మధ్వా ।   ౨౦

స్వప్నమునకు అశుద్ధశుద్ధాధ్వతా ప్రహాణప్రస్తావమందు సర్వాధ్వముయొక్క స్వరూపమును ఉత్పాదించవలెను. చైత్యవ్యాప్తిచేత చిత్తత్వమునకు వ్యాప్యత్వము ప్రాప్తమైనందువలన శుద్ధముకాని మార్గముకలుగుచున్నది. ఎచట చిత్తుకు వ్యాప్యత్వమువలన అపకర్షయో ఆ పదము అశుద్ధాధ్వమని తాత్పర్యము. జడసుషుప్తులు అశుద్ధాధ్వము అచటను చైత్యవ్యాప్తి యొక్క ఏకాధిపత్యముచేత చిత్తుకు వ్యాప్యత్వము సంభవము. ఈ మార్గమే చైత్యపదముయొక్క అపకర్షమువలన శుద్ధమైనది అగుచున్నది. తుర్యపదము శుద్ధాధ్వ చిద్వ్యాప్తియొక్క ఏకాధిపత్యముచేత చైత్యమునకు వ్యాప్యత్వమువలన కలుగును. స్వప్నపదము చిచ్చైత్యములకు వ్యాపకత్వవ్యాప్యత్వములలో విశేషములేకపోవుటచే చిచ్చైత్యములకు ప్రత్యేకము వ్యాప్యవ్యాప్తి సామాన్యము వలన మిశ్రమైన మార్గము అగుచున్నది. విశ్వము పరమార్థ

కముగా చిన్మయమే గనుక తద్వ్యాప్తి ప్రతీతియే శుద్ధము. అది కలవాడు శుద్ధుడు. చైత్యవ్యాప్తి చమత్కారమాత్రమగుటచే చిత్స్వరూపావరకమై, మలమగుచుండగా, చైత్యవ్యాప్తిప్రతీతి అశుద్ధి. అదికలవాడు అశుద్ధుడు. జాగ్రదాదిదశలలో జీవశివులు సంచరింతురు గనుక అధ్వవ్యవహారము.

ఆత్మా వకారవపుషా ఉరుకాశ ఏవ
దేహాత్మనైవ ఖలు సంసృతిరస్య జంతోః
దేహం చ తాత్త్వికమముష్య సుషుప్తమేవ
స్వప్నే తదత్ర మనఏవ శరీరతాభాక్ ॥ ౨౧

ప్రకరణమును ఉపసంహరించుచు స్వప్నమందు మనస్సునకే శరీరత్వమని సవిశేషముగా ప్రతిపాదించుచున్నాము. అకారాదిరూప సుషుప్తిపదమందు ఆత్మస్థానీయమైన ఉకారరూపుడు ఆత్మవకారరూపముచేతసంకుచితుడు. ఈ వకారరూపుడైన జీవునకు దేహరూపముచేతనే సంసరము గదా శివునకువలెనే దేహబంధము లేకుండ చిదాకాశరూపముచేత సంసరణలోవలె చమత్కారానుసంధానము సంభవింపదని భావము. అందువలన జీవునకు సంసరణమందు దేహమావశ్యకము. స్వప్నమందు అమనఃకల్పితమైన దేహము నిద్రపోవుచునేయున్నది. నిమీలితమైన బాహ్యేంద్రియగ్రామము కలదై శయ్యాతలమును వదిలిపెట్టదని భావము.

తాత్త్విక దేహమున కీస్వప్న సంసరణమందు అధిష్ఠాతృత్వమును చెప్పిన స్వప్నసంభావితములైన అంగుళిభేదాదులు జాగ్రత్ లో ఉండవలసివచ్చును. విచారింపగా తాత్త్విక దేహము మనో మూలకమే యైనను, లౌకికప్రతీత్యపేక్షచేత తాత్త్విక దేహము అమనఃకృతమనియే ప్రసిద్ధి. అందువలన స్వప్నమందు మనస్సే శరీరత్వమును పొందుచున్నది. తాత్త్విక దేహము పడియే యుండును. మిగిలినది మనస్సే గనుక లౌకికునకు స్వప్నమందు మనోశరీరమే అని సంప్రతిపన్నమైనది.

విమర్శానందనాథేన విరజానంద పుత్రేణ శ్రీమాతృకా
చక్ర వివేకే స్వప్నస్కంధస్య వాఖ్యేయం తృతీయః
ఇతి శ్రీ మాతృకాచక్ర వివేకమున స్వప్నవివేకమను
తృతీయ స్కంధము.



అథ జాగ్రద్వివేకః చతుర్థః

ఇత్యంత రీషగిహా సంకుచితే విమర్శే
సంకోచ మాశ్రయతి బాహ్యపదే ప్రగాఢం
ప్రత్యేక మేవ కలయ త్యథ పంచభావం
భూతాని పంచ జగతో నియతః కలాపః ॥ ౧

స్కంధాంతరమును ప్రారంభించువారై, పూర్వోత్తర స్కంధముల సంబంధమును చూపించుట పూర్వస్కంధ ప్రమేయముయొక్క అనువాదపురస్సరముగ ఉత్తరస్కంధ ప్రమేయమును ప్రస్తావించుచున్నారు. ఉక్తప్రకారముగా అంతఃకరణకర్తృకమైన ఈ స్వప్నదశయందు కొద్దిగా సంకోచ మును పొందిన విమర్శ, బాహ్యేంద్రియకర్తృకమగు జాగ్రత యందు అతిమాత్రము సంకోచభావమును ఆశ్రయించు చున్నది. జగత్తుయొక్క నియతమైన కలాపమగు పంచ భూతములకు (జగత్తు భూతపరిణామరూపమగుట వలన) నియమముగా జగత్కలాపత్వమని తలంచవలెను. ప్రతి భూతముపంచ భావమును పొందుచున్నవి. విమర్శయొక్క అతిసంకోచపదమైన జాగ్రత్ లో భూతములకు అతిసంకోచ పరిగ్రహమువలన పృథివ్యాదులగు ప్రతిభూతమునకు పంచ రూపతచే అతిసంకోచము. పశుప్రమాతృపదమైన సలిలము నకు పురుషప్రకృత్యాదిరూపముచేత పంచభూతాత్మకముగా

అతిసంకోచము. పశుప్రమాత్ర జ్ఞానేంద్రియపదమగు పృథివికి శ్రోత్రత్వగాది రూపేణ పంచభూతాత్మకముగ అతిసంకోచము పశుప్రమాత్రుక కర్మేంద్రియపదమగు అగ్నికివాక్పాదాది రూపేణ పంచభూతాత్మకముగా అతిసంకోచము. పశుప్రమాత్ర జ్ఞేయ వేద్యపదమగు వాయువునకు శబ్దస్పర్శాదిరూపేణ పంచభూతాత్మకముగ అతిసంకోచము పశుప్రమాత్రు కార్య వేద్య రూపమగు ఆకాశమునకు ఆకాశవాయ్వాదిరూపేణ అతిసంకోచము. ప్రతిభూతమునకు పంచభూతాత్మకముగా విలసనము స్వభావము కలదు. ఆస్వభావము సుషుప్తి స్వప్నములయందు గల ఈ మత్సంకోచమును బట్టి వికసించదు. అతిసంకోచపదమైన జాగ్రత్ లో వికసించును. ఇందుచే అన్నిభూతములకు పరస్పరము అవినాభావసంబంధమని తెలియదగినది.

యద్వర్ణ పంచక మపూర్వక మాదివర్గ్య
మంతస్థతాం భజతి సంకుచితం తదీమత్
తత్కాదివర్గ తనుసంకుచితం నితాంత
మూషాత్మకం చ తద థాంకురితాభిపూర్తి॥ ౨

జాగ్రత్ప్రస్తావమందు కాదిమాంత స్పర్శవర్ణముల సంకోచాధిక్యము చూపించుటకై సర్వవర్ణములకు కారణభూతమైన అకారాది వర్ణపంచకముయొక్క స్ఫురణపరిపాటి ప్రక్రియను ఉపపాదించుచున్నాను. స్వరవర్గ యందలి అకారము పూర్వముగాగలవి అకార, ఇకార, ఋకార,

ఌకార, ఉకారరూపములగు వర్ణపంచకము. అది ఈషత్సం కుచితమై ఈషత్స్పృష్టతాప్రయత్న విషయమగుటచే ఈషత్సంకుచితమైనది యకారాదిరూపతను పొందును.ఇకారము యొక్క ఈషత్సంకోచము యకారము. ఋకారమునకు రేఫ ఌకారమునకు లకారము . ఉకారమునకు వకారము. లకార స్థానమైన మనస్సే విసర్గ పర్యాయ దేహరూపమగుటవలన అకారసంకోచములేదు. ఈ ప్రకారము అకారాదివర్ణపంచకమునకే రూపాంతరము. ఆ వర్ణపంచకమే స్పృష్టతావిషయముచే మిక్కిలి సంకుచితమగుచు.కకారాదివర్గపంచక స్వరూపమగును. అకారముయొక్క అతిసంకోచము కవర్గ. ఇకారమునకు చవర్గ. ఋకారమునకు టవర్గ. ఌకారము తవర్గ. ఉకారమునకు పవర్గ. అనంతరము ఆవర్ణపంచకమే. ఈ షద్వివృత ప్రయత్న విషయమగుటచే అంకురిత పూర్ణత్వమగుచు, ఊష్మాత్మకముగా అనగా వర్గపంచకముగా, సంకుచితమైనది అకారాదివర్ణపంచకమునకు ఈషత్ పూర్ణత్వరూపము ఊష్మ అని యర్థము. చవర్గకు ఈషత్ పూర్ణత్వము, శకారము. టవర్గకు షకారము తవర్గకు సకారము. కవర్గకు ఈషత్పూర్ణత్వము హకారము. ఈ ప్రకారము కారణరూపమగు అకారాదివర్ణపంచకమునకే దశావిశేషము వలన తత్కార్య రూపములు సర్వవర్ణములు అని తాత్పర్యము.

స్థానేనసానిత ధరాప్రభృతి స్వభావే
వర్ణోత్కరే భవతి మాతృపదం పవర్గః
ఆత్మా మనస్తదను బుద్ధి రహంక్రియాచ
ప్రాక్చేతనః ప్రకృతి రప్యవరోహభంగ్యా । 9

స్పర్శకదంబమునకు స్థానవశము వలన పృథివ్యాదిరూపత్వ వివేకమును ప్రాగుక్త ప్రక్రియచే సూచించుచు పరిమిత ప్రమాతృపదమైన పవర్గయొక్క వర్ణపంచకమందు తత్ప్రతి పాద్యమగు తత్వపంచకమును ఉపపాదించుచున్నాము. కంఠ తాల్వాదులవలన ప్రాగప్రక్రియనుబట్టి నీచోచ్చస్థాన పర్యాలోచన చేత నిశ్చితమైన పృథివ్యాదిస్వభావముగలస్పర్శ వర్ణకదంబకమందు పవర్గ స్పర్శమాతృస్థానము అగుచున్నది. విచారింపగా కవర్గకే ప్రమాతృస్థానముండుటచేత ప్రమాతృ పదత్వమైనను చైత్యమునకు ప్రమాతృత్వము వైకారికము, చిత్తుకు ప్రమేయత్వము కూడ వైకారికమే. ఇపుడు చిత్పద మైన పవర్గకు ప్రమాతృపదవ్యవహారము విసర్గమైన పూర్వ వాసనచేతనని అనుకొనుట నిరవద్యము. విలోమక్రమముచేత (మకారమారభ్యపకారపర్యంతమని అర్థము). ఆత్మ, మనస్సు, బుద్ధి, అహంకారము, ప్రకృతి అనువాటికి చెందిన తత్త్వపంచక రూపత మకారముఆత్మ, పురుషతత్వముఅని అర్థము, భకారము మనస్తత్త్వము. బకారము బుద్ధితత్వము. ఫకారము అహం

కారతత్వము.ఉకారము ప్రకృతితత్వముఅని తెలియవలెను.పకారాది వర్ణపంచకమునకు పృథివ్యాది ఆకాశాంతభావముండగా ప్రకృత్యాది వ్యవహారమున్నది. పృథివిఅంశ ప్రకృతిజలాంశ అహంకారము. అగ్న్యంశబుద్ధి. వాయ్వంశముమనస్సు. ఆకాశాంశ పురుషుడు.ఈ ప్రకారముగా ఇతర వర్గచతుష్టయమునకు ప్రథమవర్ణము మొదలుకొని పృథివ్యాద్యంశత్వము కలదు.ఇది చెప్పబోవు తత్త్వత్స్వరూపమని తెలియవలెను. పురుషతత్వానంతరము ప్రకృతితత్త్వమని ప్రవాదముండగా ఇచట క్రమ విరోధమెట్లనిన చెప్పుచున్నారు.మనస్సుకంటె ముందు ప్రకృతియైనను,అనగా తత్త్వోదయ క్రమమందు ప్రకృతిమనస్సుకంటె ప్రథమమైనను ఆకాశపృథివీరూపులగు పురుషప్రకృతులను ధర్మిద్వయానంతరము ధర్మభూత మనోబుద్ధ్యహంకారముల యొక్క ఉదయమునకు ఉపపత్తి కలదు. ఐనప్పటికిని ఆధర్మములకు ధర్మిద్వయ మధ్యయందే ఉదయమగుటచే మధ్యగా పరిగణన. ఉదయాపేక్షచేతనైనచో ధర్మములకు ధర్మిద్వయానంతరమే స్థిత్యపేక్షచేత ధర్మిద్వయ మధ్యయందని భావము. ఆ మధ్యలో కూడ మనస్సు పురుషధర్మము కనుక పురుష సమీపమందే దానికి అవస్థానము. అహంకారము ప్రకృతి ధర్మము గనుక ప్రకృతి సమీపమందే దానికి అవస్థానము. మనోహంకారముల మధ్య ఉభయధర్మమైన బుద్ధియొక్కస్థితి అని తెలియవలెను. విసర్గ వ్యాప్తియందు ప్రకృత్యహంకార బుద్ధి మనఃపురుషులు అని, బిందువ్యాప్తియందు పురుషమనో

బుద్ధ్యహంకార ప్రకృతులుఅని క్రమము,ఇపుడువిసర్గవ్యాప్తికి
ప్రాధన్యముగా ప్రకృత్యాదిక్రమమును అంగీకరించవలెను.

శ్లో॥ శ్రోత్రాదికం ఖలు తవర్గమయం విలోమా
ద్వాగాది పంచకమిదం చ టవర్గరూపం
శబ్దాదికాద్యపి చవర్గకవర్గరూప
మేతాని వాయుదహనాంబుమహీ విలాసాః॥ ౪

పవర్గ ప్రతిపాద్యములైన తత్వములను చెప్పి తవర్గాది
వర్ణప్రతిపాద్యములైన తత్వములను, ఉపపాదించుచున్నారు.
శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణరూపమైన తత్త్వపంచకము విలో
మమువలన తవర్గరూపమైనది. చకారాది, తకారాంతవర్ణ
పంచకరూపమని యర్థము. ఇచట నకార ప్రతిపాద్య శ్రోత్ర
తత్త్వము ఆకాశాంశ. ధకారప్రతిపాద్యమగు త్వక్కు
వాయ్వంశ.దకారప్రతిపాత్యమగు చక్షుస్సు అగ్న్యంశ.థకార
ప్రతిపాద్యమగు జిహ్వా జలాంశ. తకార ప్రతిపాద్యమగు
ఘ్రాణముపృథివ్యంశ అని తెలియవలెను. ప్రత్యక్షనిర్దేశ్యమైన
వాక్పాదపాణ్యుపస్థావాయురూపమైన తత్త్వపంచకము విలో
మమువలన టవర్గరూపమైనది. ణకారము ఆకాశాంశ, వాక్
ఢకారము వాయ్వంశ పాదము. డకారము తేజోంశ, పాణి.
ఠకారము జలాంశ, ఉపస్థ. టకారము పృథివ్యంశ, వాయువు.
శబ్దస్పర్శరూపరసగంధరూపమైన తత్త్వపంచకము. ఆకాశ
వాయ్వగ్ని జలపృథివీరూపతత్త్వపంచకము కూడ చవర్గ,కవర్గ
రూపము. ఞకారముయొక్క ఆకాశాంశ. శబ్దము,ఝకారము

వాయ్వంశ, స్పర్శము. జకారము తేజోంశ, రూపము. ఛ కారము సలిలాంశ, రసము. చకారము పృథ్వ్యంశ, గంధము. ఙకారము ఆకాశము. ఘకారము వాయువు గకారము తేజస్సు. ఖకారము జలము కకారము పృథివి. తవర్గాదవర్గ చతుష్టయతత్త్వములు వాయుదహనాంబు మహీవిలాసములు. వాయువు తవర్గాధిష్ఠాతగాన తవర్గప్రతిపాద్యతత్త్వములు వాయువిలాసములు. అగ్ని టవర్గాధిష్ఠాత గనుక టవర్గ ప్రతిపాద్యతత్త్వములు అగ్నివిలాసములు. జలము చవర్గాధిష్ఠాత గాన చవర్గ ప్రతిపాద్యతత్త్వములు జలముయొక్క విలాసములు. పృథివి కవర్గాధిష్ఠాత కనుక వర్గప్రతిపాద్యతత్త్వములు పృథివీ విలాసములని తాత్పర్యము.

దేహాత్మికా ప్రకృతి రాంతరరూప ముర్వ్యాః
సూక్ష్మం ఖలు జలస్య రూప మహం క్రియాస్యా
దగ్నేస్తు బుద్ధి రనిలస్య మనోంతరాత్మ
సర్గః ఖలు ప్రకృతిజః క్షితి సర్గబీజం ॥ ౫

క,చ,ట, త వర్గాత్మకమైన స్థూలమగు పృథివ్యండము నకు పవర్గరూపమైన ప్రకృత్యండము. సూక్ష్మరూపమగుటచే కారణమని ప్రతిపాదించుచున్నారు. దేహరూపమైనది ప్రకృతి దేహాభిమానమే ప్రకృతి యని వ్యవహరింపబడును. కవర్గ రూపమైనది పృథివి. అంతఃకక్ష్యయందున్న సూక్ష్మరూపమైన కారణరూపమైనది. దీని స్వరూపము చవర్గరూపజలము

నకు సూక్ష్మమైన రూపము అహంకారమగును. టవర్గరూపమైన అగ్నికి అంతరరూపముబుద్ధి. తవర్గరూపమైన వాయువునకు అంతరరూపము మనస్సు. ఈ ప్రకారము ప్రకృతి వలన సంసారమువచ్చెను. పవర్గ వర్ణ చతుష్టయరూపప్రకృతి సంసారమని అర్థము. ఉతిసర్గ కవర్గాది చతుష్టయాత్మకమగు పృథివి సంసారమునకు కారణము. సూక్ష్మమైన ప్రకృతి సంసారమునకే స్థూలభావము. పృథివీసంసారమని పిండాండరూపమైన ప్రకృతిసంసారమునకు కారణత్వమని,బ్రహ్మాండపర్యాయమైన పృథివి సంసారమునకు కార్యత్వమని స్వాభావికము. ప్రకృత్యండమునకు పృథివ్యండమూలకత్వ ప్రతీతిఅయితే మాయావిలాసమని తాత్పర్యము. అందువలననే చతురశ్రరూపమైన ప్రకృత్యండమునకు రవిబింబత్వము, దశారయుగ్మరూప పృథివ్యండమునకు రశ్మిచక్రత్వము మహాయంత్రమందు భావన చేయుచున్నారు.

దేహాత్మనోః ప్రకృతిపూరుషయోః ప్రమాతా
దేహోఽత్ర తస్య నిలయోపి తరంగ మాత్మా
ఆత్మా యదా భజతి మాతృపదం వపుశ్చ
తల్లీన మస్త్వవిరహా శ్శివయో స్స్వభావః ॥ ౬

ప్రకృత్యండ విచారము ప్రారంభింపబడుచున్నది. దేహాత్మపర్యాయములైన ప్రకృతిపురుషులకు మధ్య ఈవిసర్గ ప్రకరణమందు దేహము ప్రమాత. ఆ దేహమునకు ఆశ్రయ

మైనను (అపిశబ్దముచేత అంగిత్వసంభావన కలదు.) విమర్శ పరిణామరూప దేహాత్మకు ప్రకాశాంశ లేకుండా ఎచటను స్థితికలుగదు. ధర్మమునకు ధర్మియందే ఆశ్రయణము అను నియమమువలన అని తాత్పర్యము. ఆత్మ ఆ దేహమునకు అంగము. దేహాంతర్గతమగుటచేత దేహమునకు అంగత్వము విసర్గప్రమాతృపదమందు ప్రకృతిపర్యాయమైన దేహమునకు వ్యాప్తి కలుగుచుండగా, ఆత్మ దేహాంతర్గతమై తదంగత్వమును పొందును. ఎపుడు ఆత్మ ప్రమాతృస్థానము నుపొందునో, అపుడు బంధవ్యాప్తిపదమందు ఆయాత్మయందులీనమై ఏకరసీభూత మై శరీరమున్నది. కాని పరమోచ్ఛేదము ను పొందదు. అట్లు చెప్పిన విమర్శపదమునకు తిరిగి ఉదయప్రసంగము లేకుండును. పునఃపునః విమర్శ ఉదయించుటవలన ప్రకాశవ్యాప్తియందు విమర్శకు అత్యంతోచ్ఛేదము సంభవింపదని ఊహింపవలెను. ప్రకాశవిమర్శలకు పరస్పరవ్యాప్తియందు ఉభయులకు అనుచ్ఛేదమును ప్రతిపాదించుచున్నారు శివశక్తులకు అన్యోన్యము అవినాభావము నైసర్గికము. ప్రకాశలేక విమర్శయుండదు. విమర్శలేక ప్రకాశ ఉండదు. ప్రకాశవ్యాప్తియందు విమర్శ ప్రకాశైకరస్యముగానుండును. విమర్శవ్యాప్తియందు ప్రకాశ భిన్నరసముగానుండును.

జాడ్యా దహంకృతిరితి ప్రథతే విమర్శో
బుద్ధి ర్జడాజడత యాథమనస్త్వజాడ్యాత్

త్రైగుణ్య మేతదబహిఃకరణ త్రయం స్యాత్
సౌషుప్త జాగ్రదవశేష దశా నిదానమ్ ॥ 8

దర్శిరూపులగు దేహాత్మల స్వరూపమును విచారించి, అహంకార మనోబుద్ధిరూపమును త్రివిధమగు విమర్శాభిన్నమైన ధర్మముయొక్క స్వరూపమును విచారించుచున్నారు. విమర్శ జడత్వభూమికా పరిగ్రహమువలన అహంకారమని ప్రసిద్ధమగును. జడత్వభూమికా పరిగ్రహమందు విమర్శయే అహంకారశబ్దముచేత వ్యవహరింపబడును. దేహమందు అహమనే ఏవిమర్శకలదో అదియే జడవిమర్శ. అహంకారము జడీభూతమైన దేహమును ఆశ్రయించి దానికి ధర్మమగుట వలనఅని ఎరుంగవలెను. అజడవిమర్శయే అంతఃకక్ష్యయందు అహంకారమగుచు దేహధర్మముగా బహిఃకక్ష్యయందు శబ్దాదిపంచకరూపకమగును. భూతచతుష్టయము అంగముగా గల అంగిరూపపృథివికి ధర్మము. విమర్శయే జడాజడత్వ భూమికా పరిగ్రహమందు బుద్ధియని వ్యవహరింబడును. జడాజడత్వభూమికా పరిగ్రహముచేత బుద్ధిఅని ప్రసిద్ధినొందును. క్రియాసాధనమైన ఇంద్రియము స్వయముగా స్థూల్యముచేత క్రియారూపమగుటవలన అజడము. స్వతఃస్పందమానమైనందున జడము అందువలన క్రియాసాధనరూపముచే జడాజడమగు విమర్శ అంతఃకక్ష్యయందు బుద్ధియని, బహిఃకక్ష్యయందు వాగాది పంచకమని చెప్పబడును. విమర్శయే

అజడత్వభూమికా పరిగ్రహము వలన మనస్సని ప్రసిద్ధి నొందును. విమర్శకు అజడత్వము జ్ఞానసాధనరూపముచేత నని తెలియనగును. జ్ఞానసాధనమైన మనస్సు చక్షురాదిక ముగా అంతర్బహిఃకర్మలయందు విభక్తమై సూక్ష్మరూప మగుటచే బుద్ధివాగాదులకంటె విలక్షణమగుచు అజడమైనది. ఇట్లు విమర్శరూపమగు అహంకారాది అంతఃకరణత్రయమే గుణత్రయమని చెప్పుచున్నారు. అంతఃకరణత్రయము సత్త్వాది గుణత్రయసమాహారము అగును. అహంకారము రజోగుణము ఉత్పత్తిరూపమైనది, బుద్ధిసత్త్వము, స్థితిరూపమైనది. మనస్సు తమోగుణము, సంహారరూపమైనది. సంహార మనగా చిదేకా కారము. అట్టి ప్రకాశ విశ్రాంతిరూపము అలౌకికులచే మనస్సని చెప్పబడును. ఆ సందర్భమును బట్టి ఈ మనస్సునకు అలౌకికాపేక్షచేత తమస్త్వము. అనంతరము క్రియయొక్క సంహారపక్షమందు క్రియారూపమైన అహంకారము తమస్సు. జ్ఞానరూపమైన మనస్సురజోగుణము. అజడత్వము జగదుత్పత్తి దశ. జడత్వము తత్సంహారము. ఈ విధమున లౌకికపక్ష మున్నది. జడత్వము జగదుత్పత్తిదశ. అజడత్వము సంహార దశఅని యోగసిద్ధాంతము. అందువలన జడాజడములగుఅహం కార మనస్సులకు యథా వివక్షితముగా, తమో రజోగుణ యోగము చేయదగినది. ఈ అంతఃకరణత్రయమే సుప్త్యాది దశాత్రయబీజమని చెప్పుచున్నారు. సుషుప్తి జాగ్రత్స్వప్న

దశలకు కారణమైన అహంకారము జడమైనది గాన సుషుప్తి నిదానము. బుద్ధి జడాజడము గనుక జాగ్రన్నిదానము మనస్సు అజడము గాక స్వప్ననిదానమని వివేకము.

దేహీ గుణత్రయమయ ప్రకృతిర్దశాసు
సుప్త్యాదికాసు నియమాత్ప్రతిబంభ్రమీతి
తాస్వప్యహంకృతి పురస్సరణాత్త్రిపుట్యాం
మేయోన్నతిం కలయ ప్రముఖ క్రియాంశం ॥ ౮

దేహికి గుణత్రయమయ ప్రకృతిసంబంధముచే సుప్త్యాది దశాత్రయ పరిభ్రమణమని చెప్పుచున్నాము. దేహాభిమాని యగు ప్రమాత గుణత్రయసంసృష్టిరూపమైన స్వభావము కలవాడు. దేహము కలవాడని అర్థము. ఇందుచే గుణత్రయ సంసృష్టియే ప్రకృతి అని ప్రకృతిలక్షణము చెప్పబడినది. ఇటువంటి ప్రకృతిగల జీవుడు సుషుప్తి మొదలుగాగల దశల యందు నియమముగా పునఃపునః తిరుగుచుండును. ఆదశల యందు కూడ దేహధర్మమైన అహంకారము యొక్క ప్రాధాన్యమువలన ప్రమాతృప్రమాణప్రమేయరూప సంసార కలాపసంపుటిక యందు ప్రమేయవ్యాప్తిని క్రియాంశయే ప్రధానమగునట్లు విమర్శించును. దేహమునకు ప్రమాతృ త్వమువచ్చినపుడు తద్ధర్మమైన విమర్శజడమైనందున జడపక్ష

మైన ప్రమేయముయొక్క వ్యాప్త్యను సంధానము కలుగునని తాత్పర్యము.

మేయాదికా సతతయుక్త్రిపుటీ మనస్తాం
మేయాది భాసయతి మూఢ మహంక్రియాత్మ
మాత్రాది భాసయతి చాత నిజస్వభావా
ద్బుద్ధిశ్చ మధ్యమపదే మనఏవ చొద్యమ్ ।

సర్వాంతఃకరణకు మనస్సే ప్రధానము. అహంకారాదులు మనస్సుయొక్క భూమికలు. మనస్సు విమర్శయొక్క ప్రథమరూపమైనందున విమర్శ వైభవము మనో వైభవమని ప్రతిపాదించుచున్నారు మేయమాతృరూపమైన త్రిపుటి సతతము అన్యోన్య వినాభావస్వభావముకలది. ఆ త్రిపుటిని విమర్శరూపమైన మనస్సు జాడ్యభూమికా పరిగ్రహముచేత మూఢమై అహంకారస్వరూపమగుచు, ప్రమేయాదిక మగునట్లు భాసింపజేయును. మేయముయొక్క వ్యాప్తిని చూపించును.మనస్సే అహంకారమందు అనుసంధానముచేయును. అనంతరము మనస్సే స్వకీయస్వభావమువలన, అనగా అజడరూపమైన నిజస్వభావమును పరిగ్రహించి ఆ త్రిపుటిని ప్రమాత్రాదికమగునట్లు భాసింపజేయును.చిత్ప్రమాతృ వ్యాప్తిని చూపించును. మనస్సే జడాజడసమానపదమందు, జడాజడపరిగ్రహణముచేత ప్రమేయప్రమాతలయొక్క సమవ్యాప్తిని చూపించు బుద్ధిని మనస్సేయని తెలియనగును.

తస్మాత్ప్రకారవపుషః ప్రకృతేః ప్రమాతుః
ఆత్మా మకారవపు రంతరఏవ లీనః
తన్మధ్యత స్థితి రహంకృతిధీహృదాం స్యాత్
ఏత త్ప్రమాతృపద మింద్రియలగ్న విశ్వమ్ । ౧౦

పైన చెప్పిన ప్రమేయమును కారణముగా చేసికొని, విసర్గయందు ప్రకృత్యాది సన్నివేశమును దృఢముగా చూపించుచున్నారు. పూర్వోక్త ప్రమేయరూపకారణమున, పకారస్వరూపమైన దేహపర్యాయ ప్రకృతిరూపమగు ప్రమాతయొక్క వ్యాప్యపదమందే మకారస్వరూపుడైన పురుషుడు లీనుడగును. ఆ ప్రకృతిపురుషులమధ్యభాగమందు అహంకారబుద్ధి మనస్సుల యొక్క సన్నివేశము కలదు. విచారింపగా, మకారస్వరూపుడగు ఆత్మకు ప్రమాతృపదమైన వ్యాపకవర్గయందు సన్నివేశము ఉన్నను పవర్గవ్యాపక వర్గల మధ్యగల సన్నివేశమువలన ఉభయపక్షప్రక్రియా సంబంధమును తెలిసికొనవలెను. స్పర్శకదంబకము ప్రమాణ పదము గనుక మకారరూపుడగు ప్రమాతకు ఆ కళలయందు పరిగణనచేయబడలేదు. చేయకపోయినను తాటస్థ్యమువలన ప్రమాణపద క్రియాసంబంధము మాత్రము అంగీకరింపవలసి నదే. అందుచే ప్రకృతివ్యాప్తి పురుషపర్యంతము ప్రవహించు ననునది నిరవద్యము.చతురశ్రచక్ర సన్నివేశమందైతే, పురుష రూపమును గ్రహించిన మనోబుద్ధులను అహంకారప్రకృతులు

వ్యాపించును. తిరిగి ఆ అహంకార ప్రకృతులను మనోబుద్ధులను వ్యాపించునని వివేకము. ఈ ప్రకృత్యండమందు స్వప్నపదమందు వలెనే మనోబుద్ధులయొక్క బహిర్గంతోన్ముఖల చమత్కారమును చూపించుచున్నారు. ఈ ప్రమాతృపదము అనగా, ప్రకృత్యండరూపము, మనోబుద్ధిరూపములైన జ్ఞానక్రియేంద్రియములందు సంబంధమైన విశ్వము కలది అగును.

ఏతచ్చ మాతృపద మింద్రియసంశ్రితం చ
తత్సంశ్రయశ్చ మనఏవ హీంద్రియం స్యాత్
తద్గ్రామణీంద్రియకులస్య విమర్శశక్తిః
చిచ్చైత్యమిశ్ర మఖిలం ఖలు తద్విలాసః ॥ ౧౧

ఈ అంతర్బాహ్య జగద్విలసనమంతయు మనోమూలమని ప్రతిపాదించుచున్నారు. ఈ ప్రకృత్యండరూపమైన ప్రమాతృపదము ఇంద్రియముల నాశ్రయించినది మనోబుద్ధిరూపమగు ఇంద్రియవిలాసమే ప్రమాతృపదము. మనోబుద్ధులను ఆశ్రయించినదని అర్థము. ఆమనోబుద్ధులకు ఆశ్రయము ద్విరూపమగు ఇంద్రియము ఆలోచింపగా మనస్సేయగును. మనస్సుయొక్క దశావిశేషమే బుద్ధియని చెప్పబడినది. అంతర్బహిఃకరణజాలమునకు ప్రవర్తకమైన ఆ మనస్సే విమర్శశక్తి. విచిత్రమైన విశ్వముయొక్క ఉన్మనానుకచర్వణక్రియయందు సమర్థమైనదని ఉన్మేషనిమేష సంభ్రమముకలదని చెప్పబడు ఆవిమర్శశక్తియే మనస్సు. ప్రమాతృప్రమేయ

ప్రమాణ రూపమైన సమస్తము ఆ మనస్సుయొక్క విలాసమే గదా. ఆ మనస్సుచేతనే జాగ్రతయందు కూడ ఇంద్రియ జాల నైనవమంతయు నడిపింపబడుచున్నది

స్వప్నే చ జాగరణ మాతృపదే చ వేద్య
మిచ్ఛాత్మనో మనస ఏవ విభాతి కుక్షౌ
పూర్వత్ర మాతృమన ఏవ శరీరతాభాక్
ప్రత్యక్షము స్తరపదే తు శరీరమేవ ॥ ౧౨

ఈ ప్రకారము స్వప్నప్రకృతిసంసారముల యందు విశ్వము ఇచ్ఛాత్మకమైన మనస్సుయొక్క గర్భమందేవిలసిల్లు చున్నది. స్వప్నమందు జాగ్రదవస్థయందైన ప్రమాతృపద మందును, అనగా జాగ్రదవస్థయందు అవైకారికమగు పవర్గ ప్రతివాద్యప్రకృతిసంసారమందు, అంతర్బహిఃప్రపంచరూపము ఇచ్ఛాస్వరూపమైన మనస్సు యొక్క గర్భమందే ప్రకాశిం చును, స్వప్నప్రకృతిసంసారములు ఇచ్ఛాసంసారము లని అర్థము. జ్ఞానేంద్రియ కర్మేంద్రియ సంసారములు జ్ఞాన క్రియాసంసారములని భావము. స్వప్నమునకు జ్ఞానసంసార మని జాగ్రతకు క్రియాసంసారమని, విశ్రాంతిరూపమైనను సుషుప్తి ఇచ్ఛాసంసారమని ఇదివరలో ఉపదిష్టమైనది. ఇపుడు అన్యథా ఉపదేశమెట్లని తలంచరాదు. అబహిర్ముఖ మగుటచే విశ్రాంతియే ఇచ్ఛాసంసారము. స్వప్నమే జ్ఞాన సంసారము. జాగ్రతే క్రియాసంసారము, జడవిశ్రాంతిఅని అజడ

విశ్రాంతిఅని సుషుప్తిస్వప్నములకు జడాజడ విశ్రాంత్యభిమానమందు జాగ్రతకే జ్ఞానక్రియేంద్రియ వ్యాపారవ్యవస్థచేత జ్ఞానక్రియాసంసారత్వము, అథవా ప్రకృతిసంసారము జ్ఞానసంసారమని భావము. పార్థివసంసారము క్రియా సంసారమని తెలియనగును జడాజడసుషుప్తికే జడాజడేచ్ఛా సంసారత్వమును అభిమానించినపుడు, స్వప్నము జ్ఞానసంసారము. జాగ్రత్ క్రియాసంసారమని వివేకము. అందువలన ఇచట స్వప్నవిశ్రాంతికి అజడేచ్ఛాసంసారతాభిమానముచేత ప్రకృతిసంసారమునకు స్వప్నమువలెనే మానసికసంసారమే గనుక, ప్రకృతిసంసారమునకు ఇచ్ఛాసంసారత్వము చెప్పబడినది. స్వప్నప్రకృతిసంసారములు ఇచ్ఛాసంసారమగుటచే ఏకరూపమగుచుండగా, ఇదివరకు చెప్పిన భేదమునే ఉద్ఘాటన చేయుచున్నారు. పూర్వత్ర స్వప్నమందు శరీరమునుపొందిన మనస్సే ప్రమాత. ప్రకృతిసంసారమందైతే, అమానసికమైన శరీరమే ప్రమాత. ఈ రెండు సంసారములందు ఇదే భేదమని తెలియవలెను.

చేతశ్చమత్కృతిపదం వమతి స్వలీనం
విశ్వం బహిః శ్రుతిముఖేంద్రియవర్గ భావాత్
తత్రాపి ధీంద్రియగణః పవనోపి పృథ్వీ
క్షేత్రజ్ఞైరపి మరుద్భిరుదీరితోఽంతః ॥ ౧౩

పార్థివసంసారప్రక్రియను ఉపక్రమించుచున్నారు. చమత్కారములకు స్థానమై విమర్శకు మూలరూపమైన మనస్సు స్వాంతర్గతమైన ప్రపంచము, (అనగా స్వప్నసంసారమందు వలెనే ప్రకృతిసంసారమందు కూడ ప్రపంచమును) లౌకికులచే గూడ మనోవిలాసమాత్రముగానే అనుభవమునందు గలదు. వెలుపలకు బహిర్వమనము మనస్సుయొక్క చమత్కార విశేషమే. శ్రోత్రాది, వాగాది జ్ఞానక్రియేంద్రియవర్గ స్వరూపమును అంగీకరించుటగలదు. శ్రోత్రాది భూమికా పరిగ్రహముచేత అని యర్థము. ఈ స్వరూపమును వదలి పెట్టును. శ్రోత్రాదులవల్ల జ్ఞేయరూపమైన విశ్వముయొక్క విసర్గమనము. రాగాదులవలన కార్యరూపమైన విశ్వము యొక్క నిర్గమనము కలుగును. నియమముచేత కలుగు ఇంద్రియ ప్రకాశాంతర్భాసనమువలన విశ్వమునకు ఇంద్రయి కారణత్వమున్నది. విశ్వము ఇంద్రియ రూపాంతరమే. ఇంద్రియప్రకాశతో అభేదము పర్యవసానమగుచున్నది. ఇంద్రియ ప్రకాశోన్మేషయందే స్ఫురణము. అనున్మేషము అస్ఫురణము. ఇట్లు అన్వయవ్యతిరేకములచే విశ్వమునకు ఇంద్రియప్రకాశమే కారణము. పరమార్థముగా ఇంద్రియ ప్రకాశ్యమైన విశ్వమునకు పశువిషయమైన విపరీతప్రతీతి ప్రక్రియను చెప్పుచున్నారు. తత్రాపి బహిఃకక్ష్యయందు కూడ ఏప్రకారము అంతఃకక్ష్యయందు ప్రకృతిసంసారమందు పశువునకు విపరీత ప్రతీతియో, ఆ ప్రకారముగా, బహిఃకక్ష్య

యగు పార్థివాండసంసారమందు కూడ విపరీతప్రతీతిలో జ్ఞానేంద్రియవర్గము పరమార్థమైన చిద్వ్యాప్తిసంసారమందు వాయుస్థానమైనప్పటికిని, సంకోచభావమువలన స్థానమును పొందినది చిద్వ్యాప్తియందు జలస్థానమైనప్పటికిన్ని విపరీతపద మందు వ్యాప్తిచేత వాయుస్థానమును పొందిన జ్ఞేయరూపము లైన వేద్యములచేత స్వాభ్యంతరమందు ఉంచబడెను. తవర్గ రూపములైన జ్ఞానేంద్రియములకు చవర్గరూపములైనశబ్దాదుల చేత వ్యాప్తి అని యర్థము.

కర్మేంద్రియాణి కఠినత్వ పరాంతభాంజి
వహ్న్యాకృతీని ఖపదస్థ ధరాశ్రితాని
పృథ్వమయ ప్రకృతి సంగ్రహణోన్ముఖానా
బోధ్యాని భూతవికృతే రిహ వైపరీత్యే ॥ ౧౪

కర్మేంద్రియములకు కార్యరూపవేద్యములకు వైపరీ త్యమును చెప్పుచున్నారు. టవర్గప్రతిపాద్యములైన వాగాదులు కఠినత్వముయొక్క పరమావధిని పొందినది. క్రియయొక్క సంకోచనిర్వహణపదము కారణము. కర్మేంద్రియములకు కార్యరూపవేద్యములకును అతిసంకోచభావము వలన అతి కాఠిన్యముకలవు. చిత్తును వ్యాపించుటయందు జడాంశ ప్రధానవహ్నిమయము. చిద్వ్యాప్తియందైతే కర్మేంద్రియ ములకుఅజడాంశ ప్రధానవహ్నికమయత్వము.వహ్నికజడాజడ మయత్వము వెనుక చెప్పబడినదే. వ్యాపితమైన ఆకాశ

పదమునుఆక్రమించినట్టి పృథివిని ఆశ్రయించినవి విచారింపగా వాగాదులకు పశుపదమందు దేహపర్యాయమైన ప్రకృతియే ఆశ్రయమైనను కార్యవేద్యములలో ప్రధానభూతమైనపృథివీ వ్యాప్తిను సంధానమువలన, పృథివ్యాశ్రితత్వమున్నది. పృథ్వీమయమైన ప్రకృతియొక్క గ్రహణమందు ఉన్ముఖమైన వాటనిగా చిద్వ్యాప్తిపదమందు పూర్ణరూపముచేత ఉపచరితమైన ఆకాశరూపమగు మహాప్రకృతియే పశుత్వమందు (పృథివీమయమైన ప్రకృతి) ప్రకృతిగ్రహణమందు ఉన్ముఖములైన వనియర్థము. ఇచట భూతసముదాయమునకు వైపరీత్యమును తెలిసికొనదగినది. పశువుయొక్క జ్ఞానేంద్రియములు జ్ఞేయములైన శబ్దాదులయందు కొలదిగనే తెనిసికొనుటకు సమర్థములగును. సర్వమును తెలిసికొనుటకు చాలవు.అందుచే జ్ఞానేంద్రియములు జ్ఞేయములచేత వ్యాప్తములైనవి.వాగాదులు కార్యావస్థయందువచనాదిభావముచేత స్థూలత్వమునుపొంది, ఆకాశాదులగునని, కర్మేంద్రియములు వచనాదిమాత్రమైన ఆకాశాదికమును చేయజాలవు అందుచే ఆ కర్మేంద్రియములు మహాభూతములైన కార్యములచేత వ్యాప్తములైనవి. ఈ ప్రకారము ద్వివిధమైన ఇంద్రియవర్గము ద్వివిధమైన వేద్యవర్గముచేత వ్యాప్తమగుచు, ఆత్మదేహరూపమగు ప్రమాతృద్వయమునకు జ్ఞేయకార్యవర్గములచేత వ్యాప్తిని సమర్పించును. చిద్వ్యాప్తియందైతే ఆత్మసాధనములైన

జ్ఞానేంద్రియములచేత జ్ఞేయవేద్యమును వ్యాపించుచు, స్వాత్మీకరించును. అశేష జ్ఞేయమును స్వాత్మీకరించుట వలన సర్వజ్ఞుడగును. దేహము కూడ (ఆకాశము) స్వసాధనము లైన కర్మేంద్రియములచేత కార్యవేద్యమును వ్యాపించుచు, ఆ కార్యవేద్యమును స్వాత్మీకరించును అశేష కార్యస్వాత్మీకరణమువలన సర్వకర్తఅగుచున్నాడు. ఇట్లు జ్ఞానక్రియేంద్రియముల ప్రకృతి వికృతిభావ ప్రక్రియను తెలిసికొనవలెను.

మానాత్మకస్య తరణే ర్ద్వయతో హి సిద్ధి
ర్మాయాబలా త్ప్రథమతాత్ర చ మేయకోట్యాః
గ్రాహ్యగ్రహీతృ పదవర్గ సమన్వయేన
యోజ్యాః కళా బహి రథాంతరపి క్రమజ్ఞైః ॥ ౧౫

ప్రమేయ ప్రమాతృమిశ్రరూపుడగు ప్రమాణసూర్యుని కళల సంస్థాపనప్రక్రియను చెప్పుచున్నారు. ప్రమాణరూపుడైన సూర్యునకు ప్రమేయప్రమాతలవలన స్వరూపసిద్ధిగదా. ఇచటకూడమాయాబలమువలనప్రమేయకోటికే ప్రాధాన్యము ప్రమాతృకోటికి ద్వితీయపదత్వము. విసర్గవ్యాప్తియే ప్రథమమని యర్థము. అందువలన ప్రమాణసూర్యునకు ద్విద్వివర్గములచేత ప్రతిపాద్యములైనవి కళలు. గ్రాహ్యస్థాన కవర్గము లకు అనంతరము గ్రహీతృస్థానక వర్ణములకు యథాయోగముగా సమన్వయము కలదని యర్థము. కవర్గాది తవర్గాంత రూప పృథివ్యండమందు గ్రాహ్యగ్రాహక వర్ణక్రమవేత్తల

చేత కళలను సంఘటితము చేయవలెను. కవర్గ, టవర్గ వర్ణములకు యథాక్రమముగా యోగము, చవర్గ తవర్గములకు యోగము, పకార బకారములకు యోగము, ఫకార భకార ములకు యోగము. ఇట్లు దశారయుగ్మము, రవియొక్క రశ్మిచక్రము. చతుశ్రము, బింబచక్రము, మతాంతరమందు- కకారాది ఠకారాంతము, అనులోమపతిత ద్వాదశవర్ణముల తోటి భకారాది డకారాంతము విలోమపతిత ద్వాదశవర్ణ ముల యొక్క యోగము. ద్వాదశ సూర్యకళల యొక్క పరికల్పనాపారంపర్యమున ప్రమేయ ప్రమాత్మకుడగు సూర్యు నకు స్వరూపభూతములైన చతుర్వింశతి స్పర్శాక్షరము లందు కలదు. సగము ప్రమేయకోటి, సగము ప్రమాతృకోటి. ఉభయిపక్ష సమన్వయము వలన ద్వాదశకళా నిర్వర్తియని ఉపపత్తి ఉపపన్నమైనను, చక్రసంస్థానలక్షణము కుదర లేదని మాతృకాచక్ర మర్మవేత్తలగు మహానుభావులచేత ఉపేక్షింపబడినది.

మాతా దశేంద్రియమయో దశధా చ మేయం
తన్మేళనా ద్దశకళాత్మ దశారయుగ్మం
అంతః కళాద్వయ మిహ ప్రకృతౌవిలీన
స్త్రైగుణ్యమాతరి పుమాం శ్చతురస్రబింబే ॥ ౧౫

వెలుపల లోపల గ్రాహ్యగ్రహీతృపదవర్గ సమన్వ యముచేత, కళలను యోజనచేయవలెనని, పూర్వసూత్రి

మున సూచించిరి. కళాయోజనప్రకారమును చక్రసంస్థానము చేత సంపాదించుచు మతాంతరమును ఆక్షేపాభిప్రాయము చేత స్ఫుటముగానుపదేశించుచున్నారు. బాహ్యమందు తవర్గ, టవర్గ ప్రతిపాద్య దశేంద్రియమయము, ప్రమేయము దశవిధములు. ఆ ప్రకారమే చవర్గ కవర్గ ప్రతిపాద్యమైన శబ్దాది ఆకాశాది దశకరూపములు. వాటి మేళనచేత, యథా క్రమముగా కార్యవేద్య ప్రతిపాదకమైన కవర్గాక్షర పంచకముతో పాయ్వాది కర్మేంద్రియ ప్రతిపాదక టవర్గాక్షరపంచకముయొక్క మేళనము. ఇట్లే గంధాదిప్రతిపాదక చవర్గాద్యక్షర పంచకముతో ఘ్రాణాది ప్రతిపాదకతవర్గాక్షరపంచకముయొక్క మేళనము. రెండైదులు కలసి, దశకళాత్మకమైన దశార యుగ్మమగును. లోపల పవర్గరూపమైన ప్రమాతృపదమందు కళాద్వయము, కార్యవేద్యబీజభూత ప్రకృతిప్రతిపాదకమైన పకారముతోటి కర్మేంద్రియ బీజభూతబుద్ధిప్రతిపాదకబవర్ణము యొక్క మేళనము ఇది ఒకకళా జ్ఞేయవేద్యములకు బీజభూతమైన అహంకార ప్రతిపాదక ఫకారముతోటి జ్ఞానేంద్రియ బీజభూతమైన మనఃప్రతిపాదక భకారముయొక్క మేళనము. ఇది మరియొక కళా. కలసి రెండు కళలు చతురక్షరములచే నిష్పన్నమైన కళాద్వయాత్మకమగు చతురస్రబింబమందు త్రిగుణములకు జనకమైన ప్రకృతియందు మకారరూపుడగు ఆత్మ లీనుడాయెను. అనగా, అహంకార సహితమైన ప్రకృతి యందు బుద్ధిమనస్సులయొక్క యే నిలయము కలదో ఆ

నిలయనమే పురుషునియొక్క నిలయనమని పర్యవసానము. స్పర్శవర్గచక్రము ప్రమాణచక్రము గనుక, మనోబుద్ధిరూపము ఈ చక్రమునందు పురుషునియొక్క సంస్థానముగాని స్వరూపమైన మకారరూపముగాని లేదు. ఐనను మనోబుద్ధులు పురుషునియొక్క రూపాంతరము లగుటచే మకారరూపపురుషునకు ప్రమాణప్రమాతృచక్రములయొక్క మధ్యవర్తిత్వము వలన ఉభయచక్రసంబంధమని, ప్రకృతియందు పురుషుడు లీనమైనట్లు చెప్పబడినది.

మానాత్మనైవ చిదచిద్గ్రన్థిరత్ర చక్రే
భేదాత్మకే న భవతీహ విసర్గబిన్దోః
మస్యానుషక్తి రపి ముఖ్య సమన్వయస్య
బిన్ద్వేకభోగ పద మాతృపురోచితస్య ॥ ౧౨

పూర్వసూత్రముచే సూచింపబడిన మకారప్రతిపాద్యమగు పురుషతత్త్వమునకు ప్రమాణప్రమాతృరూపమగు ఉభయచక్ర సంబంధమును స్ఫుటము చేయుచున్నారు. భేదస్వరూపమైనది ప్రమాణచక్రము ప్రమాణచక్రము గ్రాహ్యగ్రహీతృ భేదావిర్భావభూమి కనుక దశారయుగ్మరూపము. చతుర్దశారమువలె, అష్టారమువలె, ఏకచక్రము కాదు. అందువలన ప్రస్ఫుటభేదస్వరూపమైన ప్రమాణచక్రమందు ప్రమాతృప్రమేయములయొక్క స్థితి ఇంద్రియరూపముచేతనే ప్రమాణపర్యాయములైన ఇంద్రియములు గ్రాహ్య

గ్రాహకరూపముచేతనే పరిమేయప్రమాతృస్థితియనియర్థము. అందువలన ప్రమాణచక్రమందు స్వతః బిందుత్వముండగనే, విసర్గబిందులైన (భేదమయుడు కన కనని తెలియవలెను) మకారప్రతిపాద్యపురుషునకు అనుషంగములేదు. చతుర్వింశత్యక్షరాత్మకమైన ద్వాదశకలారూప ప్రమాణచక్రమందు ఇరువదియైదవదియగు పురుషస్థానక మకారమునకు సన్నివేశము లేదు. ఆ మకారపురుషునకు ఈచక్రమందు సన్నివేశ సంబంధము లేదా యనిన చెప్పుచున్నారు. ప్రమాణచక్రమందు ప్రాధాన్యముచేత సంబంధము కలవాడైనను ప్రకృతి వ్యాప్తినిబట్టి సంబంధమున్నను. ఇచట సన్నివేశము లేదని సమన్వయము బిందువునకు ముఖ్యముగా భోగస్థానమైన అష్టారరూప ప్రమాతృపురమునకు ఉచితుడు. ప్రమాతలు ఇద్దరు గదా. అభేదానుసంధాత, భేదానుసంధాత. అందు మకారప్రతిపాద్యుడు భేదానుసంధాత గాన, మకారప్రతిపాద్యుడగు ప్రసిద్ధుడైన ప్రమాతృ ప్రమాతృపురసన్నివేశము నకే తగును, గాని ప్రమాణపురసన్నివేశమునకు తగదు. ప్రమాణపురమందు ఆయన రూపాంతరములైన మనోబుద్ధులకే సన్నివేశము. మకారప్రతిపాద్యునకు ప్రమాణచక్రమందు సంబంధము ఉన్నదనియే నిష్కర్ష.

స్వప్నేస్మృతం తదను జాగ్రతి సత్యకల్పం
బంధం ప్రపద్య వపుషా స్వవిమర్శశక్త్యా

త్రిత్యా చ తత్పరవశో హ్యాశమాతృభావో
మధ్యందిన ద్యుమణి రేవ మకారబిందుః । ౧౮

విసర్గవ్యాప్తి ప్రకరణమును ఉపసంహరించుచు, మొదటి నుండి, చిన్నగరణరూపమైన ప్రకరణప్రమేయమును క్రోడీకరించుచున్నారు. స్వప్నమందు మనస్సుచే సంకల్పింపబడినది నిమ్మల జాగ్రతయందు దృఢమైన అనుభవము యొక్క ఆరూఢిచే పరమార్థమువలె భాసమానముగను. (పరమార్థమున గాదు.) అంతఃకర్త్యయందు విమర్శింపగా సర్వకల్ప చిదాత్మకుడైన శివుడు నిత్యనిరావరణముగా భాసించుటయే కారణము. వెలుపల భాసమానమగు ప్రవృత్తిరూప విమర్శ స్పందవిప్లవమంతయు చమత్కారమాత్రము, లోపల తన విమర్శశక్తి స్వరూపమైన ప్రకృతిపర్యాయముచేత వెలుపల పృథివికి స్వాధీనుడై బంధమును పొంది, ఆ రెంటికి పదవశుడై ఆ రెంటిచే హరింపబడిన ప్రమాతృభావము కలవాడై (ప్రమేయత్వమును పొందెనని భావము) మకారప్రతిపాద్యుడగు బిందువు(చిత్తత్వము పురుషుడని యర్థము)మధ్యాహ్నకాల సూర్యుడాయెను. ఏ ప్రకారముగా మధ్యాహ్న సూర్యుడు తన కిరణజాలముచేత ఆచ్ఛాదితుడై ప్రకాశింపడో ఆ రీతిగనే ఈ చిదాత్మ కూడ, విమర్శశక్తి యొక్క విజృంభణ రూపమైన అంతర్బహిః ప్రపంచముచేత, ఆచ్ఛాదితుడై తన మూలరూపమును విచారింపని వాడాయెను.

యత్త్వాదివర్గ వసుభాగ్ర చతుష్టయస్య
సంకోచవర్జన మిదం ఖలు తంత్రరీత్యా
తుర్యస్థితం హముఖశాంత చతుష్టయాత్మ
యోజ్యం క్రమేణ బహిరంతర భేదసృష్ట్యోః ౧౮

ప్రకరణాంతమందు చిద్వ్యాప్తిరూపమైన ఉత్తర ప్రకరణప్రవేశమును సూచించుచు, ఈ జాగ్రచ్చక్రమందు స్వప్నచక్రమందు కూడ విసర్గ ప్రమాతకు ప్రతిబింబాసనమైన తుర్యజాగ్రత్స్వప్నరూపపదద్వయమును తంత్రన్యాయముతో ఏకమాతృకచే భాసిల్లునట్లు ఉపపాదించుచున్నారు. విలోమముగా పవర్గాదిచతుష్టయమునకు యవర్గయందు, వకారాది వర్ణచతుష్టయమునకు అనగా పవర్గ, తవర్గ,టవర్గచవర్గ రూప వర్గచతుష్టయమునకు ఏకక్రియచేత ప్రయోజనద్వయసిద్ధి రూపమైన తంత్రన్యాయముచేత ఈ శవర్గ. స్పృష్టఈషత్స్పృష్టతా ప్రయత్నకృతమైన సంకోచముయొక్క త్యాగము గదా తుర్యమందు విలోమముగా హ మొదలుకొని శ, వర్గకు చతుష్టయాత్మక వర్గకదంబరూపము కలదు. అనగా పవర్గకు వకారమునకు, సంకోచత్యాగరూపము హకారము. తవర్గకు లకారమునకు సంకోచత్యాగరూపము సకారము. టవర్గకు,రేఫకు, అట్లు షకారము. అట్లే చవర్గకు, యకారమునకు, శకారము. కవర్గ దేహప్రతిపాదక లకారము. విసర్గ ప్రమాతృరూపమగుట వలన చిద్వ్యాప్తిపదమందు దానికి

చిత్స్వరూపమునందే అంతర్ధానము. పదద్వయమందు హాకార మందే నిలనయము. అందుచే వాటికి సంకోచత్యాగరూప హాకారాది శకారాంత వర్ణచతుష్టయము పదద్వయరూప మగుచు, క్రమముగా వెలుపల లోపల గలదు. అభేదసృష్టి ద్వయమందు భేదసృష్టియందు, అభేదసృష్టియందును (అనగా భేదజాగ్రతకు ప్రతియోగి అభేదస్వప్నపదమందుఅని అర్థము.) దశారయుగ్మార్థ పదమందు, అష్టారార్భపదమందును అని యర్థము. ఈరీతిగా యోజనచేయదగినది.

విమర్శానందనాథేన విరజానంద పుత్రేణ శ్రీమాతృకా
చక్ర వివేకే జాగ్రత్స్కంధస్య వ్యాఖ్యా చతుర్థః
ఇతి శ్రీమాతృకాచక్ర వివేకమున జాగద్వివేకమను
చతుర్థ స్కంధము.

—o—

20)

అథ తురీయ వివేకః పంచమః

అక్షేషు వేద్యవిలయః ఖలు శుద్ధవిద్యా
దేహే తదక్షవిలయో భవతీశ్వరత్వం
ఈశో హి విశ్వమయ దేహకృతాభిమానో
జాగ్రచ్ఛివస్య పశు జాగర చక్రలగ్నమ్ । ౧

నివృత్తిరూపమైన తుర్యస్కంధమును ప్రారంభించుచున్నారు. నివృత్తికి జాగ్రదుపక్రమము గనుక నివృత్తి జాగ్రతకు అధిష్ఠాతయైన శివుని యొక్క సర్వకర్తృత్వ భూమికాభూతమైన ఈశ్వరాఖ్య ప్రమాతను చెప్పుచున్నారు. తద్బాహ్యదశయందుశుద్ధవిద్యాప్రమాతలో కూడ చూపించుచున్నారు. పాయ్వాది, ఘ్రాణాది ఇంద్రియములయందు, పృథివ్యాది, గంధాదివేద్యములయొక్క ఏకీకరణము, శుద్ధ విద్యఅనబడును. శుద్ధవిద్యాశ్రయుడైన ప్రమాతనే శుద్ధ విద్యయందురు. పశుత్వమందు ఇంద్రియ ప్రకాశకంటె ఇంద్రియ వెలుపలగా ఇంద్రియాదులకంటె వేరుగా భాసించుచున్న వేద్యములకు ఇంద్రియప్రకాశగర్భమందే అవభాసనము. ఇంద్రియప్రకాశ విలాసరూపముగా అధ్యవసాయము కలుగును. ఇంద్రియైకాత్మ్యానుభవరూపమగు శుద్ధవిద్యాపాశవ్యామోహమును హరించు గుర్వనుగ్రహమూలముగా వికసించును. ఈ శుద్ధవిద్య పశుత్వదశయందు ఇదం ప్రత్యయైక విషయ

ములైన వేద్యములయందు, పాశవ్యావృత్తి కాగా, స్వాత్మేంద్రియ ప్రకాశతో తాదాత్మ్యమును పొందును. అహం ప్రత్యయ విషయత్వమును అర్పించును. పాశనివృత్తి ప్రథమ పదమందు మాయోత్తీర్ణుడు కాగానే, ఆ ప్రమాతయందు ద్యోతమానమగు అనుభవమునకే శుద్ధవిద్యయని చెప్పుదురు. ఈ ప్రకారము ప్రమాణపదమందు ప్రమేయనిమజ్జనరూప శుద్ధవిద్యాప్రమాతృపదమును ఉత్పాదించిదానికిపైన ఈశ్వర దశను చెప్పుచున్నారు. దేహప్రమాతయందు శుద్ధవిద్యా దశలో అభ్యాసముచే ప్రమేయములను స్వాత్మీకరించుచున్న ఇంద్రియముల విలయము, ఏకరసీకరణము ఈశ్వరతత్త్వమగుచున్నది. శుద్ధవిద్యాదశయందు ప్రమాణపదము నిమజ్జనము నొందినది ప్రమేయములు. ఇది ప్రమాణపదముతో కూడ దేహాత్మరూప ప్రమాతృపదమున దేహాంశలో నిమజ్జనము నొందుట ఈశ్వరత్వమనియర్థము. ఈపదమందు ప్రమేయాత్మకమగు విశ్వముయొక్క కించిదిదం ప్రత్యయముచేత అధివాసితమైనది అహంప్రత్యయ విషయత్వము. దేహపదమందు నిమజ్జితమైన విశ్వమునందు దేహమునందువలెనే దృఢమైన అహంప్రత్యయ విషయ మగును. ఈశ్వరునకు విశ్వమే దేహముగా పనిచేయును. అందువలననే ఈశ్వరునకు సర్వకర్తృత్వము అని తెలియవలెను. శుద్ధవిద్యాపదమందైతే, ఇదం ప్రత్యయ, అహం ప్రత్యయములలో, ఇదంప్రత్యయమే

హెచ్చుగా నున్నందున, విశ్వచేష్టకత ఉదయింపలేదు. ఈ సందర్భముచే విశ్వశరీరుడైన ఈశ్వరుడు శివజాగ్రత్పదము గాన పశుజాగ్రత్పదమందే సంశ్లేష యని ప్రతిపాదించు చున్నారు. విశ్వమయమైన దేహమందు చేయబడిన అభిమానముగల ఈశ్వరుడు, శివునియొక్క జాగ్రత్ పరిచ్ఛిన్న దేహాభిమానియగు పశువుయొక్క దశారద్వయాత్మకము జాగ్రచ్చక్రమందు శ్లిష్టమైనది. పశుజాగ్రత్పదమందు శివ జాగ్రత్ యొక్క శ్లేష ఉచితమైనందువలన అని యర్థము. జడాజడపదము లైన సుప్త్యాదిదశాత్రయమందు అన్యోన్య శ్లేషస్వభావమని ఇదివరకు ప్రతిపాదించితిమి.

యద్బాహ్య బాహ్యపదమజ్జన మంతరంత
స్తచ్చిత్పదే జడపదే విపరీత మేతత్
అహాత్మవేద్య మిహా శ స్సహి శుద్ధవిద్యా
దేహావిభిన్న కరణేంద్రియ మీశ్వరస్థః ॥ ౨

నివృత్తిరూపుడైనను ప్రమేయములయందు అభ్యసింప బడిన అహంభావము గల శుద్ధవిద్యాప్రమాతకు భేదము శాంతించలేదని, అభేదజాగ్రత్పదవికి అధిష్టాతృత్వము అంద లేదు. చిద్వ్యాప్తిపదమందు నిమజ్జనరూపమైన స్వభావమును వర్ణించుచు, శవర్గయందు శుద్ధవిద్యాది అభేదప్రమాతల యొక్క విషయభాగమును చూపించుచున్నారు.

లోలోపల స్థానముల యందు బహిర్బహిష్పదముల యొక్క నిమజ్జనముకలదో, అనగా ప్రమేయములు, ప్రమాణ పదమందు మజ్జనము, ప్రమాణములు, పమాతృపదమందు మజ్జనము అని యర్థము. చిద్వ్యాప్తి పదమందు అగును. చైత్యవ్యాప్తి పదమందు ఈ నిమజ్జనము వైపరీత్యముగా నుండును. అంతరంతఃపదము బహిర్బహిః పదమందు నిమజ్జనము విపరీతము. ప్రమాతృపదమునకు ప్రమాణపద మందు మజ్జనము. ప్రమాణమునకు ప్రమేయపదమందు మజ్జనము. శుద్ధవిద్యేశ్వర సదాశివశక్తి అను పేరుగల ప్రమాతృచతుష్టయమునకు సాధారణపదమైన శవర్గయందు ఇంద్రియప్రకాశతో ఐక్యమును పొందిన ప్రమేయస్థానీయము శవర్గము. విచారింపగా, చవర్గ, యకార సంకోచత్యాగాత్మక మగుశకారమునకు శబ్దాదిమాత్ర వేద్యస్థానీయత్వముయుక్తమే. సర్వప్రమేయము ఉపలక్షణమే. చిత్ప్రదమైన హాకారమందు కవర్గ అకారములయొక్క మజ్జనమువలన, బహిరవభాసమాన మగు చవర్గ, యకారముల రూపాంతరమగు శకారము సర్వ ప్రమేయోపలక్షణ మనియే తెలియవలెను. ఆ శకారము శుద్ధవిద్యాప్రమాత. ప్రమాతృప్రమాణప్రమేయరూప పద త్రయముచేత నిష్పాద్యమగు స్వరూపముగల ప్రమాతకు ఎట్లు ప్రమేయమాత్ర ప్రతిపాదక శకారమునందు స్వరూపోప పత్తి అనిన చెప్పుచున్నారు. వర్ణచతుష్టయాత్మకమైన

శవర్గ అంతయు శుద్ధవిద్యాది ప్రమాతృచతుష్టయమునకు ప్రత్యేకముగా స్వరూపమగును. అయినప్పటికిని శుద్ధవిద్యాది నాలుగు ప్రమాతలకు శకారాది నాల్గువర్ణములు. ఒక్కొక్క ప్రమాతకు ఒక్కొక్క స్వరూపసిద్ధికి హేతుభూతమైన విశేషమును ప్రతిపాదించునని తెలుపుటకు నాల్గుగా చూపించిరి అదియుక్తమే గదా. శుద్ధవిద్యా ప్రమాతయందు వేద్యములు ఇంద్రియములతో ఐక్యమును పొందినవని విశేషము. అందు వలన ఆశుద్ధవిద్యాప్రమాతకు ఇంద్రియైకాత్మ్యమును పొందిన వేద్యములను ప్రతిపాదించు శకారరూపత్వము. దేహముతో అభిన్నమగు స్వాత్మీకృత కార్యవేద్య కర్మేంద్రియత్వము షకారము ఈశ్వరుడు ఈశ్వరప్రమాతకు దేహాభిన్న కార్య వేద్యైకాత్మ్యక కర్మేంద్రియత్వము స్వరూపసిద్ధికి హేతువగు విశేషము.

జ్ఞానేంద్రియం స హి సదాశివ ఆత్మనైక్యే
స్వాత్మా ఖః క్రమమయో హ ఇతీహ శక్తిః
ఏతత్తురీయపద మంగ చతుష్టయాఢ్యం
బాహ్యాంతరాళ పదయోః శ్రితరూపసామ్యమ్ । 3

సదాశివ, శక్తి ప్రమాతృ స్వరూపవర్ణద్వయమును చెప్పుచున్నారు. సదాశివప్రమాతకు ఆత్మతో అవిభిన్నమగు స్వాత్మీకరించుకొన్న జ్ఞేయవేద్యజ్ఞానేంద్రియత్వము స్వరూపసిద్ధికి హేతువగు విశేషము. అందువలన ఆసదాశివు

నకు అటువంటి జ్ఞానేంద్రియ ప్రతిపాదక సకారరూపత్వము. ఆత్మతో తాదాత్మ్యము కలుగుచుండగా జ్ఞానేంద్రియము సకారముగదా. సదాశివుడని యర్థము. అపరిచ్ఛిన్న చిద చిత్సామరస్యరూప ఆకాశ విశ్రాంతిమయమైన దేహాత్మో భయలక్షణస్వరూపము హకారమను వర్ణము. ఈ శవర్గ యందు శక్తి అనుప్రమాత అపరిచ్ఛిన్న విశ్రాంతిమయమగు దేహాత్మ సామరస్యలక్షణ స్వరూపత్వమున శక్తిస్వరూపసిద్ధికి హేతువగు విశేషము. ఆ శక్తిప్రమాతకు, అట్టి స్వరూపప్రతి పాదకమైన హకారరూపత్వము. ఈప్రకారముగా శుద్ధవిద్యా దులకు హేతు విశేష ప్రతిపాదకవర్ణముల ఆశ్రయణము చేత కలుగును. విషయ విభాగమును ఉపపాదించి, ఈ శవర్గరూప మైన పదమునకు బాహ్యమందు స్పర్శసంకోచత్యాగరూపము నకు, ఉభయత్ర రూపసామ్యము ప్రాగుపదిష్టమైనను, స్ఫుట ప్రత్యయముకొరకు ఉపపాదించుచున్నారు.

మహాభూతచతుష్టయము గర్భమందు గల మహాపృథ్విని, ప్రకృతి చిత్పదమైన హకారమందు విమజ్జనమైనందున, ఉభయత్ర అంగచతుష్టయముచేత ఒప్పుచున్న అభేదజాగ్ర త్స్వప్నరూపమైన తురీయపదము స్పర్శాంతస్థ ప్రతిపాద్య జాగ్రత్స్వప్నపదములయొక్క రూపసామ్యమును ఆశ్రయించి నది. చవర్గయొక్క, యకారముయొక్క సంకోచత్యాగమందు శకారము టవర్గయొక్క రేఫయొక్క సంకోచత్యాగమందు షకారము ఈప్రకారము మిగిలిన వాటిని ఊహించవలెను.

ఏతత్పద పద మఖండిత మేవ శుద్ధ
విద్యాదికస్య ఖలు తత్త్వచతుష్టయస్య ।
దేద్యాద్యుదంచిత చితిస్ఫురణక్రమేణ
తత్తద్దశావతరణం విభుధైర్విభావ్యమ్ । ౪

శివర్గ శుద్ధవిద్యాదులకు సాధారణమైన పదమని చెప్పితిమి. ఈ శివర్గరూపమైన పదము అవిభక్తమైనదే. శుద్ధవిద్య మొదలుగాగల తత్త్వచతుష్టయముయొక్క పదముగదా. ప్రమాణప్రమేయములు అంగముగా గల ప్రమాతను ఏకవర్గముమాత్రముచేత ప్రతిపాదించుట అసాధ్యము, ఐనను శుద్ధవిద్యాదులకు ఏకైకవర్ణ వ్యవహారోపచారమందు ఇదివరకు చెప్పిన ఉపపత్తినే స్వాత్రీకరించుచున్నారు. చైత్యవాస్త్యవసానమందు ఎపుడు చిదున్మేషము ప్రారంభమో, ఈ ప్రారంభమందు ముందుగా వేద్యాదులయందే కలుగుచుండుటకు అనుభవమే ప్రమాణము. పాశవాసానమందు సాధకుడు గుర్వనుగ్రహముచేత వికసించిన వివేకదృష్టికలవాడై వేద్యమునే స్వాత్మేంద్రియ ప్రకాశయందు విలయము చేయుచున్నాడు. ఈ ప్రకారము ప్రమేయమును ప్రమాణమందు నిమజ్జనాభ్యాసముచేయుట వలన ఆరూఢమైన శుద్ధవిద్యాస్వభావము కలవాడు అగును. తదనంతరము స్వాత్మీకరించిన ప్రమేయముగల ప్రమాణమును ప్రమాతృపదమందు విలయము చేయుటకు ఉద్యుక్తుడై ముందు శరీరరూపమైన ప్రమాతృ

భాగమందు స్వాత్మీకరించిన కార్యప్రమేయముగల కర్మేం ద్రియ వర్గరూపమై ప్రమాణమును నిమజ్జనము చేయు చున్నాడు. అందువలన విశ్వశరీరుడైన విశ్వచేష్ట కలవాడగు టచే సర్వకర్తృత్వ శక్తి గలవాడై ఈశ్వరతత్వకక్ష్యను ఆరూఢిం చును. తదనంతరము స్వాత్మీకరించిన జ్ఞేయప్రమేయముగల జ్ఞానేంద్రియ ప్రమాణమను ఆత్మరూపప్రమాతయందు నిమజ్జ నముచేయును. అందువలన విశ్వాత్మకుడై ఆవిర్భూతమైన సర్వజ్ఞశక్తి కలిగి, ఆరూఢ సదాశివకక్ష్యగలవాడై జ్ఞానశక్తి తగ్గి యుండగా, క్రియాశక్తిని, క్రియాశక్తి తగ్గియుండగా, జ్ఞానశక్తిని అనుసంధానముచేయును. తదనంతరము జ్ఞానక్రియాసామరస్య భూమికయగు అపరిచ్ఛిన్న విశ్రాంతిమయమైన ఇచ్ఛాశక్తి కక్ష్యను ఆరోహించు ప్రక్రియచేత వేద్యాదులయందు ఒప్పు చున్న చితిస్ఫురణక్రమము రాగలదు. ఉక్తమర్యాదచే శుద్ధ విద్యాది తత్తద్దశావతరణము విద్వాంసులచే ఊహింప దగినది. వేద్యములు ప్రారంభించి చిన్మయములగుచుండగా శుద్ధవిద్యాదులలో ఏ ఏ భాగము నధిష్టించిన స్వరూప లాభమో, ఆ యా భాగమును ప్రతిపాదించు వర్గమునకు ఆయాప్రమాతృపదత్వము ఔపచారిక మని భావము.

సాదాశివస్య ఖలు బిందుమయ స్తవర్గ
స్త్రైశ్వరాంగమయ మంతరభావ యోగ్యః
21)

జ్ఞానక్రియే తను శివస్య సదాశివేశౌ
వంతర్బహిశ్చ నియతాంగపదౌ క్రమేణ ॥ ౫

బాహ్యేంద్రియ ప్రతిః దశ తవర్గసంకోచత్యాగరూపమైన సకారరూప సదాశివ శక్తియున్నను, ఈశ్వరునకు అంగమే. అంతఃపదమందు రేఫసంకోచత్యాగరూపమైన షకారరూప ఈశ్వరశక్తి సదాశివునకు అంగమని ఉపపాదించుచున్నారు. చిన్మయమైన, అనగా సంకోచత్యాగమైన తవర్గ సకారముగదా. ఈ సకారము సదాశివస్వభావము. స్వప్న రక్షణజ్ఞాన శక్త్యసముచితుడైన ఈ సకారరూప సదాశివుడు క్రియాప్రధానమైన బాహ్యపదమందు ఈశ్వరునకు అంగమే. క్రియాపదమందు జ్ఞానాంశ తగ్గియుండును. ఇందుకు ఉపపత్తిని చెప్పుచున్నారు. సదాశివ ఈశ్వరులు శివునకు జ్ఞానక్రియా శక్తులుగదా. శివునకు జ్ఞానశక్తి విలాసరూపము సదాశివుడు. క్రియాశక్తి విలాసరూపము ఈశ్వరుడు. ప్రస్తుతము అందేమి ఉపపత్తి కుదిరి నదనగా, ఈ సదాశివేశ్వరులు క్రమముగా లోపల వెలుపల నియతమైన అంగపదముగలవారు. సదాశివునకు అంతఃశక్త్యయందు నియతాంగి పదత్వము. ఆయన జ్ఞానస్వభావము కలవాడగుటకు అంతఃపదమందు జ్ఞానమునకు ప్రాధాన్యము కారణము. బహిఃశక్త్యయందైతే అంగపదమే. ఈశ్వరుడు క్రియాస్వభావము కలవాడు గనుక, బాహ్యమందు క్రియకే ప్రాధాన్యము. అంతఃశక్త్యయందైతే ఈశ్వరునకు

అంగపదమే. అందువలన రేఫసంకోచత్యాగరూపమైన మకారరూప ఈశ్వరకళలకు అంతఃకత్వమందు అంగత్వమే అని వివేకము.

ఇచ్ఛా పపంచ కవ బిందుమయీ హి శక్తిః
జ్ఞానక్రియాసహపదం ఖలు సోభయాత్మా ।
బింకోసమున్మిషతి సర్గపదే క్రమేణ
సంసృష్టి రాపరిసమాప్తి తయో ర్ద్విభావ్యా । ౬

సదాశివకళను అంతఃప్రాధాన్యము. ఈశ్వరకళకు బహిఃప్రాధాన్యమని చెప్పఁబడినది. ఇచ్ఛాత్మికమగు శక్తికళకు సామ్యము వలన తదుభయమూలమగుటచే బాహ్యమందు, అంతరమందు కూడ ప్రాధాన్యమని ప్రతిపాదించుచున్నారు. వర్ణపంచకాత్మకమగు పవర్గయొక్క, వకారముయొక్క, బిందుస్వరూపమైన, అనగా సంకోచత్యాగమైన మకార ప్రతిపాద్యమగు శక్తిదగ ఇచ్ఛాస్వభావము. ఆ ఇచ్ఛాశక్తి జ్ఞానక్రియాసాధారణ్యముచే మూలపదము. ఇచ్ఛ వినాగా జ్ఞానక్రియలు ప్రవర్తింపవు. ఇందుచే జ్ఞానక్రియలకు ఇచ్ఛయే అంతరమగు కూటస్థరూపము. అందువలన జ్ఞానక్రియాద్వయమునకు మూలరూపము. కావున ఆ ఇచ్ఛాశక్తి జ్ఞానపదము లోపల క్రియాపదమునకు వెలుపల ప్రాధాన్యమే గాని, అంగత్వములేదు. ఇపుడు విసర్గపదమందు వేద్యాది క్రమముచేత బిందూన్మేషము ప్రవృత్తమగుచుండగా క్రమ

ప్రవృత్తిశాలియగు ఈ బిందూన్మేషము ఎంతవరకు స్వప్న పదమును కూడ వ్యాపించునో, అంతవరకు విసర్గగంధము యొక్క అనువృత్తివలన బిందువిసర్గల సంసృష్టియేగాని, బిందువునకు ఏకాధిపత్యములేదు.

బిందువు వికసించునదై యుండగా బిందువ్యాప్తి నివృత్తిపర్యంతము, ఆబిందువిసర్గలకు త్రిపుటీరూపపదమందు ఒకచోట బిందూన్మేషము,ఒకచో విసర్గ స్ఫురించుచుండునని ఊహింపదగినది. శుద్ధవిద్యాప్రమాతయందు వేద్యములు ఇంద్రియ ప్రకాశనిమజ్జనముచేత వేద్యాంశమునందే బిందూన్మేషము. ఇంద్రియములు ప్రమాతృపదమందు నిమజ్జనాభ్యాసపాటవము లేకపోవుటచే ఉత్తరోత్తరపదములైన ఇంద్రియాదులందు భేదమునకు ప్రశమనము లేదు.

భేదముయొక్క స్ఫురత్తనుబట్టి బిందువిసర్గసంసృష్టి. ఈశ్వరకళ శుద్ధవిద్యోత్తరపదము గనుక ప్రమేయములందు బిదున్మేషము సిద్ధమే. విశేషమేమన స్వాత్మీకరించిన స్వవిషయములు గల కర్మేంద్రియములకు దేహాత్మకప్రమాతృపదమందు నిమజ్జనము. స్వాత్మీకరించిన స్వవిషయములు గల జ్ఞానేంద్రియములకు ఆత్మరూప ప్రమాతృపదభాగమందు నిమజ్జనప్రాధాన్యము లేనందువలన, ఉత్తరపదమందు భేదము స్ఫురించుచున్నదని విసర్గసంసృష్టి.సదాశివదశయందు ఈశ్వరదశాపర్యంతము చిదున్మేషము సిద్ధమే. స్వాత్మీకరించిన జ్ఞేయ

వేద్యముగల జ్ఞానేంద్రియములకు విశ్వమయమైన స్వాత్మ ప్రమాతృకత్వపదమందు నిమజ్జనమున్నను, నిరాకులమైన చిద్విశ్రమరూపమగు ఇచ్ఛాశక్తికి తత్త్వైకాత్మ్యకము మిగిలి యున్నదని తదంశయందు భేదగంధమువలన విసర్గస్పర్శ. శక్తి దశయందైతే విశ్రమరూపమైనది గనుక, అపరిచ్ఛిన్నమైన దానియందు అభేదసామ్రాజ్యమని తాత్పర్యము.

బిందూన్మేష పదమందు విసర్గానువృత్తి తారతమ్య వివేకము శుద్ధవిద్యాదితత్త్వముల ప్రస్ఫుటజ్ఞానకారణమని కర్తవ్యమందు ప్రోత్సాహము.

పూర్వత్ర నైవహి పరో నియతః పరత్ర
పూర్వో భవేన్నియత ఏవ శహాదిబృందే
ఏకత్ర సంవిదుదయే హ్యపరత్ర భాస
స్తస్యా ఇతీద మథవా సమమేవబిందుః ॥ 2

శుద్ధవిద్యాదులయందు బహిర్బహిదశయందు అంతరంతర్దశ అంతర్భావముగానుండదు. అంతరంతర్దశయందు బహిర్బహిర్దశ అంతర్భావముగానుండును. శహాది ప్రతిపాద్యమగు శుద్ధవిద్యాది బృందమందు శుద్ధవిద్యాది పూర్వదశయందు పరదశ నియతముకాదు. శుద్ధవిద్యయందు ఈశ్వరదశ నియతముగాదు. ఈశ్వరదశయందు సదాశివ, సదాశివదశయందు శక్తి, ఆ ప్రకారమే నియతముకావు, ఈశ్వరదశాదిదశ యందైతే, శుద్ధవిద్యాదిదశ నియమముగా నుండునదే. ఈశ్వర

దశయందు శుద్ధవిద్యాదశ అంతర్భూతమైయున్నది. సదాశివ దశయందు ఈశ్వరదశ, శక్తిదశయందు సదాశివదశ, ఆ ప్రకారమే ఉన్నవి. ఇపుడు వేద్యోపక్రమముచేత సంవిదు దయమగుచుండగా, క్రమము వినాగా వేద్యాదిప్రతిపాదక మైన శివాదిబృందము సర్వము సంవిన్మయూఖములయొక్క నిరాఘాట ప్రసరణముచేత ఒక్కమాటుగనే సంకోచత్వాగ మగునని పక్షాంతరమును చూపించుచున్నారు. వేద్యాంశ భాగమందు సంవిదుదయమగుచుండగా, ప్రమాణాదిపద ముండంతటను అసంవిత్తుయొక్క కాంతులు ప్రవహించునని అట్లుకాని యెడల శివాద్యక్షరచక్రపుష్టము ఒక మాయగానే బిందువగును. బిందుశబ్దముచేత సంకోచభావ మగునని యర్థము. వేద్యోపక్రమముచేత బిందూన్మేషమగుచుండగా శుద్ధవిద్యాదిదశలకు కాలవిలంబాపేక్షక్రమము నియతము కాదు. ఒకప్పుడు ప్రమాతయొక్క భాగ్యాధిక్యమునుబట్టి శక్తిపాతము అతితీవ్రముగా నుండి శుద్ధవిద్యాదిదశలు నిర్విలంబముగనే క్షణమాత్రములోనే, ఒకసారియే ఆవిర్భవ మగును. ఒకప్పుడు క్రమాపేక్షచే మెల్లగా సంభవించునని పక్షద్వయమును ఇచట అనుసంధించవలెను.

జాగ్రచ్ఛివస్య పశుజాగర యుక్తదైశ
మంతర్దశార మిహకోణగతం బహుత్వం।
భేదోదయోల్లసిత మేత దభేదకోట్యాం
ప్రాప్నోతి సంగ్రహమితి ప్రతిపద్రహస్యమ్। ౮

శకారాది అక్షరచతుష్టయాధిష్ఠానమైన శివునకు బాహ్యాక్షర సన్నివేశము కల్గినదశారయుగ్మరూప పశుజాగర చక్రమందు ఎట్లు సన్నివేశౌచిత్యము అను శంకకు సమాధానము నిచ్చుచున్నారు. శివుని జాగ్రదవస్థ పశుజాగ్రదవస్థ యందుకలసిఉన్నది. నియత శ్లిష్టమని యర్థము. ఆకారణము వలనదశేంద్రియసన్నివేశపదమైన వ్యాప్యదశారము. ఈశ్వరాధిష్ఠాత్మకమైనది. ఈశ్వరాధిష్ఠాత్మకమైనదశారచక్రపదమందు భేదవిజృంభణచేత సముదంచితమైన ఏ కోణగతమైన బాహ్యవర్ణమో, అదిఅభేదపరావిర్భావమందు అభేదపదమునకు ఉచితమైన బాహ్యత్యాగమును పొందుచున్నది. ఈ విధముగ జ్ఞానరహస్యమున్నది. సకల భేద సముజ్జృంభణస్థలమైన విసర్గవ్యాప్తిలో చతుర్వింశత్యక్షరాత్మకమైన స్పర్శకదంబకమందు పంచవర్గలుగా సంవిభక్తమైన ఏపంచాంగమైన పదముకలదో, అది పశుజాగ్రతయందు, చతురశ్రమందును దశారయుగ్మముయొక్క నాలుగుకోణపంచకములయందును కలదు. శివజాగ్రతయందైతే. భేదసంక్షయమగుచుండగా, చతురస్రపదవందున్న పాదివర్ణచతుష్టయము, హకారముగా పరిణమించెను. బహిర్దశారకోణపంచకగతమైన కవర్గకు హకారమందు అంతర్దానమున్నది. అవశిష్టకోణపంచకగత చవర్గ శకారముగా పరిణమించెను. అంతర్దశారకోణపంచకగత టవర్గ షకారముగా పరిణమించెను. అవశిష్టకోణపంచకగత తవర్గ సకారముగా పరిణమించెను మకారము హకారముగా పరిణమించిన

పవర్గయందును సంబంధమును పొందుచున్నది. ప్రమాతృ శక్త్యయందును వక్ష్యమాణత్రికోణబింబమందును సంబంధ మును పొందుచున్నది. ఈ విధమున విసర్గపదమందు బింద్వా విర్భావప్రక్రియ చతురశ్రపదశారయుగ్మరూపమైన చక్ర త్రయము కోణచతుష్టయాకారముచే పరిణమించును. విసర్గ పదమందు, బిందుపదమందు, వర్ణములకు ఏకరూపమనితలంచు వారు భేదాభేదదశలయందు విశేషమును గుర్తించరైరి.

యః పార్థివే చిదుదయ స్సహి శుద్ధవిద్యా
యః ప్రాకృతే సపున రీశ్వరతా కలాండే
యో మాయికే స తు సదాశివతేతి శాచే
స్త్రైరూప్యధీ రిహ రహస్యతమం గురూణామ్ ॥ ౬

పక్షాంతరాశ్రయణముచేత ఇంద్రియదేహాత్మ నిమజ్జిత ప్రపంచముగల శుద్ధవిద్యేశ్వర సదాశివులకు, పృథివీ, ప్రకృతి మాయాండములు చిన్మయీకృతములుగా కల్పించుచున్నారు దశేంద్రియవిషయరూప పార్థివాండమందు ఏచిద్వ్యాప్తియో ఆ చిదుదయముగదా శుద్ధవిద్య. శుద్ధవిద్య ఇంద్రియ ప్రకా శైకాత్మీకృత ప్రమేయత్వలక్షణము కలది. పార్థివాండమందు ప్రమాతృస్థానీయమైన పవర్గ సంబంధము కలది. త్రిపుటి నిత్యయుక్తత్వనియమము కలది అని యర్థము. అందువలన త్యక్తసంకోచముగల పార్థివాండమందు చతుర్వర్ణరూపమైన శవర్గసర్వము ఉన్నట్లే. ఈ పక్షమందు శుద్ధవిద్యాప్రమాతకు

భేదప్రశమనము యొక్క ఉపక్రమపదము. కనుక పశు జాగ్రచ్చక్రమందు గోణబావబళ్యము ఉండగా సన్నివేశము నకు ఉపపత్తి రాగలదు. స్పర్శలు శవర్గాకారముగా పరిణామావస్థలో నుండగా శుద్ధవిద్యాప్రమాతయందు భేదము యొక్క శిరోదర్శనమున్నది. ముఖ్యవృత్తిచేత శివజాగ్రతమైన ఈశ్వరునకే పశుజాగ్రచ్చక్రమందు సంశ్లేష. శుద్ధవిద్యకు అపరిణతి అని వివేకుల అంగీకారముకొరకు పాక్షికముగా సంశ్లేషయని చెప్పిరి ఏప్రాకృతాండమందు చిదుదయమో, శవర్గాకారేణ సంకోచత్యాగమో, ఆ చిదుదయము ఈశ్వరత్వము గదా. ఇచట ఉపపత్తి ప్రతిభామాత్రగమ్యము గనుక "కిల' అని సాంప్రదాయికముగా నుపయోగించిరి. ఇచట పవర్గకు శవర్గాకారముగా సంకోచత్యాగము. ఈ ప్రకార మూహించవలెను. ఓష్ఠ్యవర్గమైన మకారముయొక్క సంకోచత్యాగము కంఠ్యవర్ణమైన హకారమని సుగమము. ప్రకృతివర్ణము ం పకారము చిత్పదమైన హకారమందు అంతర్భావము. ఫకారాది వర్గత్రయమునకు శకారాది వర్ణత్రయమునందు యుక్తిని చెప్పుచున్నారు. ఫకార, బకార. భకారములు, జలాగ్నివాయువులు. శకార, షకార, సకారములు అట్టివియే. అందువలన ఫకారాదివర్ణ సంకోచత్యాగరూపత్వము శకారాదుల సమానతత్త్వ ప్రతి

పాదకమగుటచే, శకారాదులకు జలాదితత్త్వప్రతిపాదకత్వము ప్రాగుక్తభూతవైపరీత్యముచే భావవిమర్శయందు స్ఫుట మాయెను. పకారాదులకు చెప్పబడుచున్నది. పవర్గప్రథమ వర్ణము. అల్పప్రాణము కలది. ఇతర భూతాపేక్షచే పృథివి అల్పవృత్తి కలది. అందువలన పకారము పృథివీప్రతిపాదకము పవర్గ ద్వితీయవర్ణము మహాప్రాణము కలది. పృథివ్యపేక్షయా జలము మహావృత్తి కలది. అందుచే ఫకారము జలప్రతిపాద కము. పవర్గతృతీయ వర్ణము నాదము కలది. మహాప్రాణము కంటె నాదమధికవృత్తి కలది. జలముకంటె అధికవృత్తి గలది అగ్ని. అందుచే బకారమగ్ని ప్రతిపాదకము. పవర్గ చతుర్థ వర్ణము కేవల నాదవత్తుకంటె భకారము నాదవత్తును, ఘోష వత్తునుగాన, అధిక వృత్తి కలది. అగ్ని కంటె అధికవృత్తి కలది వాయువు అందుచే భకారము వాయుప్రతిపాదకము. మకార ము పైనచెప్పిన సకల ధర్మసంసృష్టిరూపమగు పవర్గపంచమ వర్ణము. పృథివ్యాది నాల్గుభూతముల కంటె అధికవృత్తి గలది ఆకాశము. అందుచే పంచమవర్ణమైన మకారము ఆకాశప్రతిపాద కము. అందువలన శకారాదులు ఫకారాది ప్రతిపాద్య ప్రతిపా దకతత్త్వ ప్రతిపాదకములు, గనుక సంకోచత్యాగరూపమందు ఫకారాది పరిణామరూపములని తెలియుచున్నది. ఈశ్వరుడు విశ్వమను ప్రకృత్యభిమానలక్షణము కలవాడుగాన, త్యక్త సంకోచమైన ప్రకృత్యండము ఈశ్వరపదత్వమునకు అర్హమగు

చున్నదనిఅభిప్రాయము.ఏమాయికాండమందుచిదుదయమో ఆ చిదుదయము సదాశివతత్త్వము.మాయికాండైన స్వప్నము ఆత్మప్రకాశపదము గనుక సదాశివుకు విశ్వాత్మత్వలక్షణము కలవాడు కనుక త్యక్తసంకోచమైన మాయికాండము సదాశివపదము. కకారాది వర్గచతుష్టయముయొక్క పృథివ్యండమందు, ప్రకృత్యండమందు, మాయికాండమందు, ప్రసిద్ధమైన త్రైరూప్యము, ఏకరూపత్వమున ఉండుట. అవస్థానకృతమైన త్రైవిధ్యముయొక్క వివేకము. ఇది శుద్ధవిద్యాది దశావివేక ప్రస్తావమందు గురూణాం గురువులఅతిరహస్యము.

బిందూదయే విశతి సర్గ ఇమం తథైవ
సర్గోదయే తమథనోపి పదే గదంతః
కస్మాద్యథాకార హృది లక్ష్చ వకారగర్భే
బాహ్యే తు చిత్ప్రకృతి సర్గముఖే విభక్తాః ॥ ౧౦

కవర్గయందు కవర్గయొక్కయు, దేహప్రతిపాదక లకారముయొక్కయు సంకోచత్యాగరూపవర్ణము కనపించనందుకు ఉపపత్తిని చెప్పుచున్నారు బిందువ్యాప్తియందు ఈబిందువు దీనికి వ్యాపకమగు విసర్గ బిందువు నందుకే ఏకీభవించును. పూర్వము బిందుగర్భమునుండియే బయటకు విడువబడిన విసర్గ, తిరిగి బిందువును ప్రవేశించును. ఆప్రకారముగనే విసర్గవ్యాప్తియందు ఆవిసర్గను అనంతరము ఆబిందువు కూడ ప్రవేశించును. ఆ కారణమువలన బిందువ్యాప్తి స్థల

మందు జలాదిభూతచతుష్టయప్రతిపాదకమైన ఖాదివర్ణచతుష్టయాం తర్గర్భమందు గల పృథ్వీప్రతిపాదకమగు కకారము, హకారముయొక్క హృదయమందు కలదు. హకారమం దంతర్భావము నొందును అని యర్థము. స్వప్నము కూడ అంతరపదమే గనుక స్వప్నమందును విసర్గప్రమాతయగు లకారమునకు చిత్పదమైన హకారముయొక్క గర్భమందు స్థితిని చెప్పుచున్నారు. లకారము వకారగర్భమందును, చకారమువలన హకారేచ, అంతస్థ సంకోచత్యాగరూపమైన శవర్గలోని హకారగర్భమందును, లకారము అంతర్ధానమైన దని యర్థము. విసర్గకు బిందుసమావేశమందు దానితో ఏకరసత్వమే బిందువునకు విసర్గసమావేశమందు విశేషమును చెప్పుచున్నారు. విసర్గవ్యాప్తి స్థలమందైతే, బిందువు ప్రకృతిరూపవిసర్గయొక్క సమ్ముఖమందు ఉంటున్నను, వేరుగనే యున్నది. ప్రకృతియందు అంతర్ధానము కాదు. ఇంకను వేరుగనే కనబడుచుండును. మకారము పకారరూపప్రకృతికి తత్సమీపస్థితిచేత సూచితమైన అబహిరోన్ముఖణమునకు కర్మయే. కాని, దానిచే అంతర్ధానము చేయబడదు. ఆ ప్రకృతియందు ఐకరస్యమువలన స్వరూపహాని పొందదు. బిందువుచే బహిర్విస్పష్టమైన పృథివీరూప విసర్గకు బిందువును ఏకరసీకరించుటలేదు. పవర్గరూపముగా బిందువుయొక్క

దర్శనము కలదు. అందుచే విసర్గవ్యాప్తిలో బిందుస్వరూప లోపములేదు.

అంతఃపదం భవతి తచ్చతురంగమైక్యా
చ్చిచ్చైత్యయోః కరణసీమ్న్యపి భావితైక్యమ్
పంచాంగకం భవతి బాహ్యపదం ప్రకృత్యామ్
చిద్వహ్నిగర్భ కుహరా దధీ నిర్గతాయామ్ ॥ ౧౧

విసర్గబిందువునందు విలయనముచేత, అంతఃపదము చతురంగమని, విసర్గయందు బిందువుయొక్క అవిలయనము చేత, బాహ్యపదము పంచాంగమని, ఇదివరకు చెప్పబడినది. ప్రస్ఫుటముగా తెలియుటకు మరల ఉద్ఘాటనచేయుచున్నారు. ఆకారణముచే అనగా బిందువునందు విసర్గయొక్క విలయన రూపహేతువువలన, అంతఃపదము చతురంగమైనది. ఎందు వల్లననిన చెప్పుచున్నారు. చిచ్చైత్యములయొక్క ఐక్యము, చిత్తునకు చైత్యమును ఏకరసము చేసికొను సామర్థ్యము కలదు. ఆ అంతఃపదమెట్టి దనిన,విసర్గ ప్రమాతయొక్కసర్వ పదమును ఉపలక్షణమే. చిన్నిమజ్జన మగుచునే బహిర్భాసన మగు కరణత్రయ పదమందు భావింపబడిన చిదైక్యము కలది. విసర్గపదమైన కవర్గ హాకారమందు మజ్జనమగుటచే, ఉప లక్షణముచేత కరణత్రయస్థానీయ చవర్గ, టవర్గ, తవర్గ సంకోచత్యాగరూపములైన శ ష సలు కూడ హాకారమందే నిమజ్జనమని భావింపవలెను. అశషసలయొక్క బహిఃస్ఫురణ

చేత శుద్ధవిద్యాది స్ఫురణ వివేచనము. ఆ హాకారమందు నిమజ్జనమగుచునే కలుగుచున్నదని తెలియవలెను. అందుచే అభేదరూపమైన చిత్పదము ఏకాంగకము. శ, ష, స లు హాకారమందు నిమజ్జనమగుటచేత కనబడునప్పుడు శుద్ధ విద్యాది స్వరూపము తెలియబడదు. తద్విజ్ఞానముకొరకు హాకారాంతర్గతములైన శ,ష,స లే బహిరవభాసనమగుచున్న వని తెలియవలెను. విసర్గపదమందు చిత్తును వహ్నిగర్భ కుహరమువలన విసర్గ బయలువెడలిన దగుచుండగా, (కరణ త్రయముతో సహా బయలువెడలిన దనియే ఇచట అభి ప్రాయము,) బాహ్యపదము పంచాంగకమగును. చైత్యమునకు చిత్పదములేకుండ, స్వరూపము సిద్ధించదు గాన అలుప్తముగా చిత్పదముతో కూడ కలసిన పంచాంగకమగును.

జ్ఞానక్రియోన్ముఖ హాకారమయో ర్వయేచ్ఛా
విశ్రాంతి రంతరబహిరున్ముఖ విశ్రమాత్మా
కూటాక్షరాత్మ తను రేవ శివ స్సుషుప్తి
విశ్రాంతి రేవ సవికల్ప కళాల్పగంధా ॥ ౧౨

శక్తిరూపమైన హాకారముయొక్క స్వరూపమును విశదముగా ఉపపాదింతుము. దీనికి ఉత్తరపదమైన శకార, క్షకారరూప కూటాక్షరప్రతిపాద్యమైన శివతత్త్వముయొక్క స్వరూపమును బోధించుచున్నారు. సదాశివేశ్వరాత్మకము లైన జ్ఞానక్రియలకు ఉన్ముఖమైన (ఆ రెంటికి అధిష్ఠాతృత్వ

మైన దగుటచేత) హాకారస్వరూపమగు అభేదేచ్ఛ అనునది విశ్రాంతి. ఏది అపరిచ్ఛిన్న జ్ఞానక్రియాత్మకమైన సదా శివేశ్వర రూప జ్ఞానక్రియాకరణములకు అధిష్ఠాతయో, అది జ్ఞానక్రియలకు కూటస్థత్వలక్షణమైన కదధిష్ఠాతృత్వముచేత ఇచ్ఛా అను వ్యపదేశమునకు విషయమైనది. జ్ఞానక్రియా కూటస్థమే ఇచ్ఛాలక్షణము. ఇచ్ఛాస్వరూపమగు శక్తి శక్తి తత్వమని ఆగమికులచే చెప్పబడుచున్న ద్వైతసృష్టిరహిత మైన హాకారప్రతిపాద్యమగు మహావిశ్రాంతి కలదు అదియే అంతఃపదమందు ప్రపంచమునకు అనభిముఖ విశ్రాంతి స్వరూపమైనదియు, వికల్పకళ యొక్క అల్పగంథముతో కూడుకొనిన స్వరూపానుభవ మాత్ర వికల్పముతో కూడుకొన్న సుషుప్తియే. శకార, షకారోభయైక్య రూప కూటాక్షరాత్మకమగు నిజస్వరూపమును గల్గిన ఈ అపరో క్షానుభవగోచరమగు శివతత్త్వము. జాగ్రత్ యందే సంభవిం చునది, సోమాదిసాధక భాగ్యవశమువలన గాని, స్వతః ప్రవృత్తమైగాని, కల్గిన సుషుప్తివిశ్రాంతి అంతర్ముఖమైన శివతత్త్వమగును. అదియే బహిర్ముఖమైన శక్తితత్త్వముగా వ్యవహారయోగ్యమగును.

నాస్త్యస్తి వే త్యుదిత సంశయ జాగ్రతీవ
సుప్తౌ శివే జగదభేద విభేద రూపం
జ్ఞానక్రియాత్మకతయా ప్రతిరూపభిన్నమ్
ఏవం చతుర్విధ మధిశ్రిత బీజమాత్రమ్ ॥ ౧౩

అంతరున్ముఖమైన అజడసుషుప్తి విశ్రాంతి రూపమగు శివునకు జడసుషుప్తి విశ్రాంతి రూపమగు స్వరప్రతిపాద్యమైన శక్తికి వలెనే జగత్కారణత్వముండుటచేత. ఆ శివునియందు కూడ జగద్బీజస్థితి ఉచితము. కటాక్షర రూపముచేత విభావ్యమానమగు తదవస్థానమును ఉపపాదించుచున్నారు లేదా ఉన్నదా, అను సంశయము కల్గిన జాగ్రత్ కలిగిన సుషుప్తి స్వరూపమైన శివునియందు అభేదవిభేదముచేత ద్వివిధమైనదియు, జ్ఞానక్రియాస్వరూపముగా ప్రతిరూపమున తిరిగి భేదమును పొందినట్టిది. జ్ఞానక్రియాస్వరూపముగా భేదము రెండువిధములు. అట్లే అభేదము కూడ రెండువిధములు. ఈ ప్రకారము నాల్గువిధములైన జగత్తు బీజమాత్రముచేత అధిశ్రితమైనది. భేదస్వప్నరూపమైన అంతఃపదమందు భేదజ్ఞానరూపము, భేదజాగ్రద్రూపమైన బహిఃపదమందు భేదక్రియారూపముకలవు, ఆ ప్రకారముగనే అభేదస్వరూపమని సంగ్రహముగా జగత్తు చతుర్విధముగను శివతత్త్వమందు కూటాక్షరరూపముచేత బీజమాత్రముగను ఉన్నదని చెప్పిరి.

జ్ఞానం ద్వయాద్వయమయం ల సకార రూపం
తాదృక్చ కర్మ క షకారమయం మిథస్తత్ ।
శ్లిష్టం పుర స్స్ఫురిత సద్వయకోటి శ క్ష
రూపం పరస్పరగతం చ సమం చ కూటమ్ ॥ ౧౪

లకార, సకార, కకార, మకార రూప వర్ణచతుష్టయ కలాపమైన కూటాక్షరమునకు చతుర్విధ జగద్బీజసంసృష్టి రూపమును చెప్పుచున్నారు. భేదాభేదాత్మకమైన జ్ఞానము లకార, సకార రూపమైనది. భేదజ్ఞానపదమైన అంతస్థవర్గ యందు ప్రకృతిప్రతిపాదకమైన లకారమునకే జ్ఞానప్రమాతృత్వము. ఆ పదము జ్ఞానపదము. ఆ పదమునకు అధిష్ఠాతయగు లకారమునకే జ్ఞానప్రమాతృత్వము. మనఃప్రతిపాదకమైన లకారమునకు తిద్వ్యాప్యత్వాభిమాన దోషము వలన జ్ఞాతృత్వమనుటకు ఉపపత్తి లేదు. తన్మూలరూపమైన వకారమునకు కూడ అంతే. జ్ఞేయస్థానమైన యకారమునకు జ్ఞాతృత్వ శంకయే లేదు. జ్ఞేయవర్గమైన గంధాదులు సర్వత్ర పృథివ్యాదులకు అంగమగుటయే కారణము. ప్రకృత్యాకారపృథివీ రూప లకారమునకు అంతఃపదమగుటచే క్రియాప్రమాతృశంక సముచితముగాదు. అందువలన లకారమునకు జ్ఞాతృత్వము నిశ్చయింపబడినది. శవర్గపదమందు సదాశివాత్మకమైన సకారమునకైతే అభేదజ్ఞానత్వము నిర్వివాదము. అటువంటి భేదాభేదాత్మకమైన క్రియయు, కకార, పకారరూపమైనది. భేదక్రియారూపమైన స్పర్శస్థలమందు టవర్గకు కవర్గవ్యాప్యత్వాభిమాన దోషము వలన కర్తృత్వము లేదు. ఇక కవర్గకుఅధిష్ఠాతయైన కకారమునకే కర్తృత్వము. అభేదక్రియాపదమందైతే కవర్గ

యందు ఈశ్వరాత్మకమైన షకారమునకు కర్తృత్వము స్ఫుటము. ఆ చతుష్కము అన్యోన్యము భేదజ్ఞానమైన లకారముతో, అభేదజ్ఞానమైన సకారమునకు, భేదక్రియయగు కకారముతో, అభేదక్రియయగు షకారము కలిసినది. భేదాభేదములకు అన్యోన్యశ్లిష్టతా స్వభావము దీనికి హేతువు. మాయాబలమువలన ముందుగా ద్వైతకోటిస్ఫురించును. శ్లిష్టములైన అక్షరద్వికముల ద్వైతకోటి స్ఫురణ యెట్లిదనిన చెప్పుచున్నారు. లకార, సకారముల శ్లేషయందు భేదరూపమైన లకారము ముందు స్ఫురించగా, ళ అను వర్ణమగును. జ్ఞానముతో జ్ఞానము ఏకరసమగును గాన లకారమందు సకారము సామరస్యమునందును సకారయోగముచేత సంభవించిన ఉచ్ఛ్వాసభావము కలదై, లకారమే ళ అని వినబడును. కకార షకారముల శ్లేషయందు ద్వైతరూపమైన కకారముయొక్క స్ఫురణలో క్రియయందు క్రియాసామరస్యము పొందదు. కనుక క్షకారమగును. ఈ కూటము క్రమముగా పరస్పరము వ్యాప్తమగుచుండును. ముందు లకారముచేత సకారము వ్యాపింపబడిన ఆసంస్థానము భేదసంసారబీజము. అనంతరము సకారముచేత లకారము. ఈసంస్థానము అభేదసంసారబీజము. క్రియాపదమందును ముందుగా కకారముచేత షకారము వ్యాపింపబడును. అనంతరము షకారముచేత కకారము. సంస్థానకృతమైన భేదాభేదబీజత్వము. పూర్వమువలెనే అని

తెరీయనలెను మధ్యమపదము సమవ్యాప్తికలదిగావ నిష్పంద మగును. భేదాభేదోభయమిశ్రణబీజమగును. భేదసంసారబీజ భూతిమైన సంస్థానముచేత దృశ్యమానము కూటమున కని భావము. ఈ ప్రకారముగా సంస్థాపనప్రక్రియ గురుముఖతః పారంపర్యముగా వచ్చుచున్నదని ప్రతిభావంతులచేత అను సంధానము చేయుదగినది. శివతత్త్వవ్యంజకమైన కూటమునకు ఏకాక్షరమే వ్యంగ్యమగు శివతత్త్వ మొకటియే గనుక సాస్నాదిమత్త్వముచేత వ్యంగ్యమగు గోత్వజాతికివలెనే స్థూల రూపకూటాక్షరముచేత వ్యంజితమైన శివతత్త్వమునకు విశ్రాంతిరూపతాభంగమేమియు లేదు.

జ్ఞానాత్మ జాగర సుషుప్త్యవధీ మకార
కూటాత్మకౌ పశుశివౌ గుణకోణ బిందోః।
శ్లిష్టౌ వశాది చతురస్ర యుగాన్వయోత్థః
నాగాశ్ర రశ్మ్యుదరగౌ నను సర్గబిందూ॥ ౧౫

మకారాది క్షకారాంత దశాక్షరరూపమైన ప్రమాతృ పదమునకు అష్టారత్రికోణబిందుచక్రములయందు సన్నివేశ మును చెప్పుచున్నారు. జ్ఞానాత్మక జాగరముయొక్కయు, జ్ఞానాత్మకసుషుప్తి యొక్కయు, స్థానభూతమైనది, అనగా అవధిస్థానమందున్నది. జ్ఞానజాగరమనగా, అంతస్థప్రతిపాద్య మగుస్వప్నము దాని అవధియందనగా యకారప్రాంతమందు ప్రవృత్తి ప్రథమపదమ స్వప్నము జాగ్రదభిముఖముగా

ప్రవర్తించునది. కనుక వకారము ప్రారంభించి యకారమందు పరిసమాప్తి. తదనంతర పదమందుండువాడు గనుక మకారమునకు స్వప్నావధిస్థానత్వము జ్ఞానసుషుప్తి అనగా శివర్గప్రతిపాద్యమగు నిర్విభేద జాగ్రత్స్వప్నరూపమైన పదద్వయము. దానియొక్క అవధియందు అనగా హకారముయొక్క ఉత్తరభాగమందు, ళకారరూపుడు నివృత్తిరూపమైన జ్ఞానసుషుప్తినుంచి సుషుప్త్యభిముఖముగా ప్రవర్తించువాడు. శకారము ప్రారంభించి హకారమునందు పరిసమాప్తి. తదనంతర పదమందుండువాడు గనుక ళకారమునకు జ్ఞానసుషుప్త్యవధిస్థానత్వము. ఈ రీతిగా జ్ఞానజాగర జ్ఞానసుషుప్తి అవధిగాగలిగిన మకారకూటాక్షర స్వరూపులగు పశుశివేజీవశివులు త్రికోణ బిందుచక్రములయందు కలసికొనుచున్నారు. త్రికోణగర్భమందు బిందువు. బిందుగర్భమందు త్రికోణమని జీవశివులకు అన్యోన్యవ్యాప్తి స్వభావమునుబట్టి శ్లేషయని తెలియవలెను. భేదము త్రైగుణ్యరూపము గనుక త్రిగుణావచ్ఛిన్నుడగు భేదప్రమాతయైన జీవునకు త్రికోణరూపత. అభేదము ఏకరూపము గనుక అభేదప్రమాతయగు శివునకు నిర్గుణత్వసూచకమగు నిష్కోణ బిందుస్వరూపత. ఐతే భేదప్రమాతృత్వము ప్రకృతికిగాని, పృథివికిగాని, తగినదని భేదమందు జీవునకు ప్రమేయత్వమని, పూర్వము ప్రతిపాదించి యుంటిమి. ఇచట భేదప్రమాతృత్వము జీవునకెట్లు చెప్పబడి

నది ? అభేదప్రతిసింహాసనారోహణమును, ఈ జీవునకు చెప్పు చుంటిరి అనిన సమాధానము చెప్పుచున్నారు. ప్రమాతృత్వ మనగా అనుసంధాతృత్వలక్షణము కలది. కనుక ముఖ్య వృత్తిచే చిత్పదమునకే ఉపపత్తి. చైత్యపదమందు వ్యాప్తిని అనుసరించి, గౌణవృత్తిచే చైత్యమునకు ప్రమాతృత్వమును ఉపచారముగా చెప్పినారు. ఫలసమయమున జీవునకే భేదపదీయ మైన వ్యవహారమందు చైత్యమునకు చెప్పిరి. ఇచట త్రికోణ బిందువుల యందు శ్లిష్టమైన జీవశివులు. వకారాది వర్ణముల చేత, శకారాది వర్ణములచేత, ఉత్థితమైనది చతురస్ర యుగము. వ మొదలు య వరకు గల నాల్గువర్ణములచేత ఒక చతురస్రము. శ మొదలు హ వరకు గల నాల్గువర్ణములచేత ఇంకొక చతురశ్రము. ఆ రెంటియొక్క అన్వయముచేత (శ్లేషచేత) ఉద్భూతమైన నాగాస్రము కలదియే (అష్టకోణము) రశ్మిచక్రము. క్షకారాత్మకుడైన శివునకు శాదివర్ణనిష్పన్న మైన చతురస్రము రశ్మిచక్రము. మకారాత్మకుడైన జీవునకు వాదివర్ణచతుష్టయ నిష్పన్నమైన చతురస్రము రశ్మిచక్రము. ఆ రెండు చతురశ్రములయొక్క మధ్య అధిష్ఠాతలుగా విసర్గ బిందుస్వరూపులు గలరు. త్రికోణాత్మకుడైన జీవునకు విసర్గ రూపత. బిందుచక్రాత్మకుడైన శివునకు బిందురూపత అని భావము.

జ్ఞానక్రియాత్మక సుషుప్తి విబోధ మధ్య
సంస్థౌ క్షమా పృథగుపక్షగ బిందుసర్గౌ
తౌ వ్యాపకౌ తదుభయస్య తదంగిభూతౌ
జాగ్రత్సుషుప్తి సమవాయ పదేఽనుమన్తౌ ॥ ౧౬

క్షకార మకారాత్మకులగు శివజీవులకు జ్ఞానక్రియా సుషుప్తుల మధ్యపదమందు, జ్ఞానక్రియాజాగ్రతల మధ్యపదమందు యథాక్రమముగా సన్నివేశౌచిత్యమును చెప్పుచున్నారు. జ్ఞానాత్మకమైన సుషుప్తి కలదు. శవర్గ ప్రతిపాద్యమగు అభేదజాగ్రత్స్వప్నరూపమైనది. క్రియాత్మకసుషుప్తి యును కలదు. స్వరములయందు బిందుభాగ ప్రతిపాద్యమైన అభేదసుషుప్తి యున్నది. ఆ రెండు సుషుప్తులమధ్య క్షకార రూప శివసంస్థానము. జ్ఞానాత్మకవిబోధ అనగా అంతస్థప్రతిపాద్యమగు భేదస్వప్నము. క్రియాత్మకవిబోధ యనగా స్పర్శప్రతిపాద్యమగు భేదజాగ్రత. ఆ రెంటియొక్క మధ్యభాగమందు మకారరూప జీవునియొక్క సన్నివేశము. జ్ఞానవిబోధ యను జ్ఞానసుషుప్తి కూడ ఉపలక్షణముగ తెలియనగును అభేదజాగ్రత్స్వప్నరూపము పూర్వకోటిగా గలిగి, అభేద సుషుప్తి ఉత్తరకోటిగా గలిగి, ఆ రెంటిమధ్య ఏప్రకారముగా శివునియొక్క సన్నివేశమో, ఆ ప్రకారము భేదసుషుప్తి జ్ఞాన జాగరము పూర్వకోటిగా నుండి, క్రియాజాగ్రత్ ఉత్తర కోటిగా నుండగా ఈ రెంటిమధ్య జీవునియొక్క సన్నివేశ

ముని తెలియవలేను. ఈ ప్రకారము నిరూపింపబడిన సన్నివేశ స్థానములు గల తకార, మకారాత్మలగు శివజీవులు ఉభయ పక్షములను పొందిన బిందువిసర్గరూపులు. అనగా జ్ఞాన క్రియాసుషుప్తి లక్షణములతో ఉభయపక్షములను పొందిన వాడు తద్వ్యాపకుడు. అనగా ఆ రెంటికి అధిష్ఠాతయైన వాడు తకారరూపబిందువు. భేదసుషుప్తి సహితజ్ఞానజాగరము కేవల క్రియాజాగరము. ఈ రెండుపక్షములకు వ్యాపకుడు, అనగా తదధిష్ఠాతయైన విసర్గరూప మకారము ఆ ఇద్దరు ఈ ప్రకారము సుషుప్తిరూప ఉభయపక్షములకువ్యాపకులు. నివృత్తిరూపమైన ద్వివిధసుషుప్తికి, ప్రవృత్తిరూపమైన భేద సుషుప్తిసహితమగు ద్వివిధజాగ్రత్ కు అధిష్ఠాతృత్వ సూచక ముగామధ్యయందుగల సన్నివేశముచేత నివృత్తిప్రవృత్తిరూప ములు, అభేదభేదములకు అంగిభూతులును, జాగ్రత్సుషుప్తులు కలిసికొన్న పదమందు(అంతస్థవర్గ ఊష్మవర్గ జాగ్రత్సుషుప్తుల సమవాయుపదము) సమానమైన .వానికే సమవాయుపదము గాని వ్యస్తములైన వాటికి లేదు. అంతస్థపదమందు జాగ్ర త్సుషుప్తులకు సమవాయము. అంతస్థవర్గ ఈషత్స్పృష్టతా విషయమైనది. కనుక ఊష్మపదమందు జాగ్రత్సుషుప్తులకు సమవాయము, ఊష్మవర్గ ఈషద్వివృతతావిషయమైనదిగాన వ్యాపకవర్గదశాక్షరాత్మకము. స్వరస్పర్శపదములకు వ్యాపక మైనదిగాన దీనికి వ్యాపకమని సంజ్ఞ. మధ్యపదమందు పక్ష

ద్వయవ్యాపక మైనదియు, మధ్యపదమునకు ఉచిత మైనట్టిదియు, నగుటచే శివజీవుల సన్నివేశము ఉపపత్తియుతముగనే యున్న దని తాత్పర్యము.

సంకోచపూర్తి పరసీమ పదోభయార్థ
శ్రీచక్రమధ్యనిలయా త్రిపురేశ్వరీసా
త్రేధా విసర్గపద మేక విధం పదం చ
బిందో స్త్రికీయ మితి బాహుచతుష్టయాధ్యా ॥ ౧౭

దశారయుగ్మమునకు, చతుర్దశారమునకు, వ్యాపక మైన అష్టారాత్మకమగుమధ్యచక్రమునకు అధిష్ఠాతృత్వముచేతజీవ శివాత్మక మైన మకార, ఉకారసామరస్యమే సర్వచక్రాధిష్ఠాతృత్వభూత మైనటువంటిది, మధ్యచక్రము నిలయముగా గలిగి నదియు నైనదియు, త్రిపురేశ్వరియొక్క స్వరూపమని చెప్పు చున్నారు. సంకోచభావమునకు పూర్ణభావమునకు, పరమావధిస్థాన మైనది. అనగా, జాగ్రదాత్మక దశారయుగ్మరూపము సుప్త్యాత్మక చతుర్దశారరూపము, తదుభయార్థము నైనది పరమేశ్వరి. ప్రమేయ, ప్రమాణ ప్రమాతృ లక్షణ పుర త్రయాత్మక శ్రీచక్రముయొక్క మధ్యప్రదేశము అష్టారము అనగా స్వప్నాత్మకమగు అష్టరరూపమైన ప్రమాతృపదము. ఆప్రమాతృపదమే స్థానముగా గలిగినది త్రిపురసుందరి. ఇందుచేత మకార, ఉకారములకు అష్టారాధిష్ఠాతృత్వము కలదు గనుక ఆ మకార, ఉకారముల సామరస్యమే త్రిపురేశ్వరి

స్వరూపమని బోధింపబడినది. అనంతరము సుషుప్తి జాగర తుర్యములే లక్షణములుగా గలిగిన సకలచక్రార్థ స్వరూపిణి యగు త్రిపురేశ్వరికి దశాచతుష్టయమే అంగచతుష్టయము.ఆ విభాగమును చెప్పుచున్నారు. మూడువిధములైన భేదపదము భేదసుషుప్తి, భేదస్వప్న భేదజాగ్రద్రూపమైనది. బిందువు యొక్క ఒకేవిధమైన తుర్యపదము. ఈ తుర్యపదమందును, విచారింపగా, అభేదసుషుప్తి అభేదస్వప్న, అభేదజాగ్రత్, రూపములచేత త్రైవిధ్యము సంభవమైనను, ఆ త్రైవిధ్యము ప్రతియోగి ఉపాధివశమున స్ఫురత్తయేగాని, పారమార్థికముగా లేదు. అభేదమైన తుర్యమేకవిధమే. ఈ చెప్పిన దశా చతుష్టయమే బాహుచతుష్టయముగా ఒప్పుచున్నది. త్రిపురేశ్వరికి బాహుచతుష్టయ మున్నదని సంప్రదాయము. దశాచతుష్టయమును, అంగముగా గల్గినదని సంకేతముకాని, పారమార్థికముగా బాహుచతుష్టయము కాదని సద్గురు కటాక్షముచేత నశింపగలవు. ఇట్లు నశించిన సంశయములు కలిగిన మహాభాగ్యవంతునకే ఈ మహారహస్యము వేద్యమని సాంప్రదాయిక సిద్ధాంతము.

సౌషుప్త జాగ్రదబహిః పద జాగరేషు
తోయ క్షమా నిల మయే వ్యకళాత్మ శక్త్యా
అత్తే చవర్గ యమస్వగుణేషుక్షు చాప
పుష్పేషు పాశనిగృహీత చితా త్రిబాహుః ॥ ౨౪
24)

ఈ బాణచతుష్టయ సంకేతమే ఆయుధచతుష్టయ సంకేతములో కూడ ప్రస్ఫుటముగా చెప్పబడుచున్నది. సుషుప్తి, జాగ్రత్స్వప్నములు జల, పృథివీ, వాయు, రూపములు. సుషుప్తి జడముగాన జలరూపము. జాగ్రత్ సంకోచరూపమగుటచే కాఠిన్యమువలన పృథివి. స్వప్నము వాయుపర్యాయమైన మనోవిలాసము గాన వాయురూపము. క్రమముగా ఈ దశలయందు అకార, కకార, లకార, రూపశక్తి కలదు. చైత్యాత్మకమైనది పృథివీరూపము. కఠినరూపమైన పృథివియే పరమచైత్యమగును. ఆ శక్తి ఏవిధమైన దనగా, సుషుప్తి జాగ్రత్స్వప్నములయందు క్రమముగా పరిగృహీతములైన ఇకార, చవర్గ, యకారమయములైన స్వకీయధర్మములగు భూతపంచకాధిష్ఠాతృభూతమైన పృథివికి శబ్దాదిపంచకముగ దాధర్మను. నియమముచేత వాటినే ఆశ్రయించునవీ శబ్దాదులు. ఇట్టి శబ్దాది స్వగుణములు సుప్త్యాదిదశాత్రయ ప్రాప్త్యాల్పాణ్య తారతమ్యము కలవి. గనుకనే సుప్తి జలమయమగుటచేత, మధురమగుటచేత, జీవస్వరూపావర్జకమగుట వలన ఇక్షుచాపమని సంకేతముగలదు. జాగ్రత్ యందు ప్రవృద్ధమైన భేదము గలవై వశీకరణ మాత్రవ్యాపారము కలవగుటచేత సుమబాణములని సంకేతముగలవి. కించిదుచ్ఛూనదశయగు స్వప్నమగు వాయురూపమగుటవలన వాయువవలెను భ్రమణవ్యాపారము కలదు. అభేదమందు భేదభ్రాంతి కలిగించుటచేత పాశమని

సంకేతము గలవి. ఈ ప్రకారము ఇకార, చవర్గ, యకార, ప్రతిపాద్యములైన శబ్దాదులే, ఇక్షు, చాప, పుష్పబాణ పాశములుగా సంకేతములైనవి. ఇటువంటి సాధనములచేత నిగృహీతమైన అనగా ఆవృతమైన, జీవస్వరూపముగలది. ఇటువంటి పృథివీశక్తిచేత మూడు బాహువులుకలది. ఈరీతిగా సుప్త్యాదిదశాత్రయాధిష్ఠాత్రియగు త్రిపురేశ్వరి అను చైత్యాత్మికశక్తికి బాహుత్రయమున్నది. తదాశ్రితమైన శబ్దాది పంచకమే ఆయా దశలయందు వ్యవస్థితమైన స్వరూపవిశేషమగుచు ఇక్షుచాపాద్యాయుధత్రయమైనదని మహోపదేశము.

తుర్యాగ్నిధామ్ని హచితా సపృణి ప్రణున్న
చైత్యాతి పశ్వి భ జడత్వరుజైక బాహుః
ఏవం చతుర్భుజ విభావ్య చతుర్దశాంగా
హాత్మాంగినీ జయతి మధ్యపదేతి తుర్యా ॥ ౧౯

ఈ ప్రకారము బంధకమైన బాహుత్రయమును, వాటి ఆయుధములతో సహా చెప్పి, మోచకమైన చతుర్థబాహువును తదాయుధముతో కూడ వివరించుచున్నారు. చిద్వ్యాప్తి పరమగుటచే అగ్నిస్వరూపమైన చతుర్థదశయందు (పారిశేష్యము వలన తుర్యాతీతము ఆకాశస్వరూపమని తెలియవలెను), సకారరూపమగు అంకుశముచేత నశింపచేయబడినది చైత్యమే మహాపశువగు గజముయొక్క చిద్వ్యతిరేకస్ఫురణ అను రోగము గల హకారప్రతిపాద్యమగునది చిత్తు. (మహాపశు

వైన గజమును అంకుశముచేత బోధించిరి) చైత్రము కూడ సకారరూపమైన సదాశివవిమర్శచేత బోధింపబడును. చిదేక రసరూపమును పొందింపబడునవి సకారమునకు అంకుశ సంకేతోపపత్తి. అభేదవిమర్శమైన సకారము -హాకారాత్మకమగు సంవిచ్ఛక్తికి అంగమగుటవలన, ధర్మము. ఆ సకారమునకు తదాయుధత్వము. ఈ రీతిగనే సకారమను అంశమును ధరించిన హాకారశక్తిచేత ఏకబాహువుకలది. ఈ ప్రకారము చతుర్దశాంగా చతుర్భుజములతో ఊహింపబడిన నాల్గుదశలే అంగముగా గల్గిన ఉకార, మకారములయొక్క సంసృష్టి రూపమైనది అంగి. ఉకార, మకారములచేతనే దశాచతుష్టయము అధిష్ఠింపబడినది. తదుభయ సంసృష్టికే అంగిత్వము. త్రిపురేశ్వరికి ప్రాణస్వరూపమను ఉపపత్తి బాగున్నది. నిర్వికల్పకమైన తుర్యముయొక్క మధ్యభాగమందు బీజభూతమైన ఉకారము అధిష్ఠాత. వికల్పపదమైన సుషుప్త్యాదిదశాత్రయముయొక్క మధ్యభాగమందు బీజభూతమైన మకారము. తదుభయసంసృష్టియే సర్వమూలము గనుక తుర్యాతీతస్వభావమని ఉపదేశించుచున్నారు.మధ్యపదమందు తుర్యాతీతాత్మకమై సర్వోత్కృష్టముగా నున్నది. జయతి అనుశబ్దముచే ఈ పదమునకే సర్వోత్కృష్టతయని తెలిపిరి.

సుప్తిప్రశ్న త్ర్యుదిత చైత్య విజృంభితస్య
జాగ్రత్పదప్రభృతి చిద్వినిమజ్జనం యత్

తుర్యం పదం ఖలు తదత్ర సుషుప్తిభాగో
యశ్చిన్మయశ్శివవపుస్తదతీతతుర్యమ్ । ౨౦

పంచభూతములు, పంచామ్నాయములు, దేవునకు పంచముఖములు ఉండగా, దశలు కూడ ఐదు అంగములుగా నున్న ఈఐదింటికి తత్సమరసమైన అంగి వేరుగానుండవలెను. ఐదవది యగు తుర్యాతీతమునకు అంగిత్వమెట్లు కలుగును. సుప్తిదశను ఆరంభించి వచ్చిన చైత్యవిజృంభణకు జాగ్రత్పద మును మొదలుకొని ఏ చిన్మయతావభాసనమో, అదిగదా తురీయపదము. సుషుప్తి స్వప్నజాగ్రత్క్రమముచేత బయలు వెడలిన భేదాభావనకు జాగ్రత్స్వప్న సుషుప్తి క్రమమువలనగే అభేదావభాసనము కలదు. అది తుర్యదశ. ఈదశయందు ఏ చిన్మయమైన సుషుప్తిభాగము కలదో, అనగా జాగ్రత్స్వప్న ములు చిన్మయములుగా భాసించిన పిమ్మట సంభావ్యమాన మగు చిన్మయీభూత సుషుప్తిరూప విశ్రమము కలదో, అది తుర్యాతీతస్వభావమైన శివుని శరీరము. చిన్మయములైన జాగ్రత్స్వప్నములు శివుని జఘన్యరూపమైన శరీరము. చిన్మయసుషుప్తి శివునిశిరఃపదమని తెలియవలెను. ఎవరికి నాలుగేదశలని మతమో వారు చిన్మయసుషుప్తికి అతితుర్య మని, అనగా తుర్యముబాగా అతిశయించినదను భావముతో తుర్యమునందే అంతర్భావమని అనిరి. తుర్యాతీతత్వ సంభావనా విషయమైన చిన్మయసుషుప్తి తుర్యమందే అంత

ర్భావము కలిగినది. కనుక తుర్యాతీతమని వేరుగా దశకాదు. అందువలన తుర్యాతీతము సర్వదశాసమవాయరూపముగాని దశామాత్రముకాదు. సర్వదశాధిష్ఠాతయగు అంగి అని తన్మతానుసారముగ సర్వదశాధిష్ఠాతృభూతమైన ఉకార, మకార సమవాయమునకు తుర్యాతీగస్వభావత్వము అంగిత్వాభిప్రాయముచేత చెప్పబడినది గాని దశామాత్రపరమ గాదని పూర్వసూత్రాభిప్రాయము. తుర్యాతీతస్వభావము అంగిపరత్వముగా అభిమతమైనప్పుడు సర్వదశాంగ సమవాయమేయుక్తము గాని ఏకదేశమందు నియతముగ ఉకార మకారసంసృష్టియొక్క సన్నివేశౌచిత్యము తగదని చెప్పుచున్నారు. ఏప్రకారముగా దేహికి సర్వశరీరసమవాయమున్నను, శరీరముయొక్క ఏకదేశమైన హృదయకమలమందు సన్నివేశాంగీకారమో, ఆ ప్రకారమే, సర్వదశాసమవాయమున్నను, తుర్యాతీతస్వభావమునకు ఉకార, మకారసంసృష్టిరూపమధ్యచక్రమందు సన్నివేశము తగినదేయని భావము. ఎవరిమతమందు తుర్యాతీతమనగా చిన్మయసుషుప్తిపదము పంచమదశయో, వారి మతమందు ఉకార, మకార సంసృష్టిరూపమైన పదము సర్వదశాసమవేతమైన మహాతత్త్వమని, త్రిపురేశ్వరీప్రాణపర్యాయమైన దనియు వ్యవహారము.

తుర్యం ద్విఖండ మథవక్య జఘన్యభాగో
మూర్ధాతితుర్య మనయో రసు భూః తమధ్యం
జాగ్రచ్ఛిరా స్స్వపన సుప్తి జఘన్య భాగో
మప్రాణకః పశురసౌ విపరీతబోధః ॥ ౨౧

పూర్వసూత్రమందు సామాన్యముగా చెప్పబడిన దానికి వివరించుచున్నారు. ఖండద్వయముతో కూడుకొన్న (అభేదజాగ్రత్స్వప్నరూపమునిభావము) తురీయము శివునకు జఘన్యభాగము.అభేదసుషుప్తిరూపతుర్యదశాభాగము శిరస్సు. శివునకు నిర్వికల్పము ప్రధానము. వికల్పము అప్రధానము. ఈ అప్రధాన ప్రధానాంగములకు తకారరూపమధ్యస్థానము ప్రాణస్థానము. జఘన్యశిరోరూపములైన అంగముల మధ్య స్థానమైన కంఠమందు ప్రాణస్థితి. ఉభయాధిష్ఠాతకు ఉభయ మధ్యస్థితి ఉపపన్నమైనదే యని తాత్పర్యము. శివప్రసంగ ముచే జీవునియొక్క అంగవివేకమునుకూడ చెప్పుచున్నారు. జాగ్రత్ శిరస్సుగా గలిగినది. స్వప్నము, సుషుప్తి, జఘన్య భాగముగా గలిగినది, శివునికంటె విపరీతజ్ఞానము కల్గినట్టిది. (వికల్పము ప్రధానము, నిర్వికల్పము అప్రధానము కనుక పశువునకు శివునికంటె వైపరీత్యము) జీవుడు మకారస్థానమును ప్రాణపదముగా గలవాడు. ఉభయాంగ మధ్యవర్తియగు మకారమే పశువుయొక్క ప్రాణస్థానమని పూర్వమువలెనే తెలియవలెను.

మాత్మాపశుః ప్రకృతి రేవ తయా నిగర్ణో
హాత్మాపి చిత్ప్రకృతి రేవ నివృత్తిరూపా
ఇత్థం ద్విధా ప్రకృతి విశ్రమభూః సకారః
శంభుః పరః వరత ఏవ భవేత్ప్రకృత్యాః । ౨౨

భేదసంసార ప్రవర్తకమైన ప్రకృతిచేత ఏ ప్రకారము మకార, రూపుడగు పశువుబద్ధుడో, ఆ ప్రకారము అభేద సంసార ప్రవర్తకమగు ప్రకృతిచేత, సకారరూప శివునకు బంధము భావింపబడుచుండగా ఎట్లు నియతబంధము కలిగిన సకార, మకారసామరస్యము ఉపాస్యముగా అంగీకరించి రని చెప్పుచున్నారు. మకారరూపుడైన జీవుడు, ప్రకృతి. ఆ ప్రకృతి చేత మ్రింగబడినవాడు. ప్రకృతిచే నిగర్ణుడు ప్రకృతియేగాని తదుత్తీర్ణుడుగాడు. హాకారరూపమగు చిత్తుకూడ నివృత్తి రూపమైన ప్రకృతియే. ఆ ప్రకృతితో యతానుషంగము నలన అని భావము. సకారమైతే, ఈ ప్రకారము, రెండు విధములైన ప్రకృతులకు విశ్రమస్థానము. శుద్ధాంతరున్ముఖతచే రెండువిధములైన సంసారకళలచే స్పృశింపబడలేదు. కనుక, ప్రకృతిచే ఆవరింపబడనివాడు. ఇంకను, ప్రకృతిచే అవరకుడని అభిప్రాయము. అందువలన సకారము పరశంభువు. ప్రకృతికంటె పరమందే ఉన్నవాడు. కాని ప్రకృతికిలోబడిన వాడుగాడు. అందుచే సకారరూపుడు నిత్యముక్తుడు. ఆ సకారముయొక్క బహీరూపమే. హాకారము అత్యంత

బహీరూపము మకారము. ఆ ఇద్దరికే ప్రకృతిపారతంత్ర్య ముచే ప్రకృతిత్వము. తుకారమునకు లేదు. అందుచే ఆ తుకారమునకు ఉపస్యత్వము ఉచితమని భావము.

యద్వా శివః తు ఇహ మప్రతియోగి భావా
త్సౌషుప్త మేవ పరశంభు పదం చిదాత్మా
య చ్చప్రకమధ్య పదతా తదధీశతా
శంభో స్తదస్య గుణగంధియా రత్స్యభావాత్ ॥ 93

తుకారమునకు మకారప్రతియోగి కనుక వికల్పగంధము దుర్నివారము. అందుచే శుద్ధనిర్వికల్పకమైన చిత్సుప్తిపదమే పరమతత్త్వము. అదియే ఉపాస్యమని తలంచువారిని ఆక్షేపించుచు చెప్పుచున్నారు. అట్లుకానిచో జీవప్రతిప్రాదికమైన మకారమునకు ప్రతియోగి భావమువలన అన్యోన్య వ్యాప్య వ్యాపక భావ సంసర్గవలన తుకారము శివుడు పరశివుడు మాత్రముకాదు. వికల్పగంధముయొక్క నైయ్యత్యము వలన వని భావము. చిన్మయమైన సుషుప్తియే పరశివతత్త్వము. ఈ చిన్మయసుషుప్తియందు వికల్పముయొక్క అత్యంతోచ్ఛేద మును సాధించుటదుర్లభము. సాధించినను,పర్యవసానమునకు జడత్వము సంభవించును. జడము ఉపాస్యముకాదు. అందుచే వికల్పగంధము గలిగిన తత్త్వమే ఉపాస్యమని తుకారమునకు మధ్యస్థితినిబట్టి విభావ్యమగు చక్రాధిష్ఠాతృత్వము. ఉపాస్య

త్వము స్ఫుటీభూతమైనదని సమాధానము చెప్పుచున్నారు. కకారరూప శంభువునకు ఏ చక్రమధ్యమందు ప్రతిష్ఠయు, ఆ చక్రాధీశ్వరత్వము కలదో అది ఈ కకారరూప శివునకు గుణవాసన కలవాడగుట చేతనే సిద్ధమైనట్టి అర్చనాభావము వలన ఉపపాదింపబడుచున్నది. గుణగంధము కలవాడే అర్చింపదగినవాడు గాని నిర్గుణుడు కాడను ప్రతిపత్తియే. కకార శంభువునకు చక్రమధ్యస్థితి సంప్రదాయికము.

చంద్రాగ్నిభు శ్చశిభు గగ్ని రథ స్సమత్వం
భానుః పదే పద ఇదం త్రితయః స్వరాదా
ఖండత్రయాత్మక మఖండపదం చ తద్వ
త్తద్విక్రమ శ్చ తిథిభి స్సమసంఖ్య తైషామ్ ॥ ౨౪

పునఃపునః తిరుగుచున్నదశలే తిథులని, అట్టి తిథుల చేత కాలవ్యవస్థ చేయబడున్నది అనియు చెప్పబడుచున్నారు. తిథులు శుక్లపక్షమందు పదిహేను,కృష్ణపక్షమందు పదిహేను కలసి ముప్పది, పునఃపునః తిరుగుచుండును. యోగదృష్టి యందు తిథులనగా దశలే. ఆ దశలకు తిథిసమానసంఖ్య సాంప్రదాయికోపదేశ గమ్యము. ఆ ప్రమేయము నుపదేశించుచున్నారు. చంద్రాగ్నిభుగిత్యాది సూత్రాద్వయము. ప్రతి దశయందు దశానురూపమైన సంసారము పంచభూతాత్మకమైన కలాపముచేతనే ఏర్పడుచున్నది. ఆ భూతములు దశా స్వభావములే.జలతత్వాత్మకమైన చంద్రుడు సుషుప్తిరూపము

వాయుతత్వాత్మకమైన సూర్యుడు జాగ్రద్రూపము. తేజస్తత్వాత్మకమైన వహ్ని స్వప్నరూపము. పృథివీతత్వాత్మకమైన ప్రకృతి గుణత్రయపర్యాయమైన తేజస్త్రయమునకు, బీజభూతమైన తుర్యము. ఆకాశతత్త్వాత్మకమైన పురుషుడు సకల ప్రపంచమునకు బీజరూపమైన ప్రకృతికి విశ్రాంతిస్థానమైన తుర్యాతీతము. విచారింపగా, సుప్త్యాదుల యందు కళలు బాహుళ్యముగా నుండెను. అయినప్పటికిని అకళలు అన్నియు ఐదుతత్త్వములయందే అంతర్భవించును. కనుక, ప్రతిదశకు అవే అంగదశలు. సుషుప్తి జలము. సుషుప్తిజాగ్రత్ వాయువు. సుషుప్తి స్వప్నము వహ్ని. సుషుప్తితుర్యము పృథివి. సుషుప్తి తుర్యాతీతము ఆకాశము. ఈ రీతిగా జాగ్రత్స్వప్నముల యందును అంగదశాపంచకస్వభావము కలదు. ఇట్లు ప్రవృత్తి రూపమైన సుషుప్తి జాగ్రత్స్వప్నములయందు ప్రతిదశ పైన చెప్పిన ప్రకారము అంగదశాగణనము చేయుగా, అవృత్తి సంసార పంచదశాంగముకలది అగును. ఆప్రవృత్తిసంసారము యొక్క అంగములే శుక్లపక్షములోని పంచదశతిథు లని వివేకము. పిమ్మట నివృత్తి సంసారమందు ప్రవృత్తిసంసారాంగకములకే నివృత్తిరూపత. కావున కృష్ణపక్షమందు పంచదశతిథు లగుచున్నవి. ప్రవృత్తిసంసారమందు వేద్యమయుడైన చంద్రునకు అభివృద్ధిగాన, ఆసంసారమునకు శుక్లపక్షత. నివృత్తిసంసారమందు వేద్యమయుడైన చంద్రునకు

క్షయముగాన నివృత్తిసంసారమునకు కృష్ణపక్షత అనివివేకము. సూత్రము యొక్క అక్షరార్థమేమన అగ్ని వ్యాపకుడు, చంద్రుడు చంద్రవ్యాపకుడు అగ్ని. ఇది చంద్రాగ్నుల స్వభావోక్తి. కాని సర్వదశలయందు అగ్నిచే చంద్రకబళన మని, చంద్రునిచే అగ్నికబళనమని వివక్షింపబడలేదు. అట్లు వివక్షించిన ప్రవృత్తి, నివృత్తిసుషుప్త్యాదుల యందు అగ్ని చంద్రకబళనముచేత శుక్లకృష్ణపక్షత్వసిద్ధికే వ్యాహతి వచ్చును. ఈ చంద్రాగ్నులకు సమానావస్థ సూర్యుడు సర్వ వర్గాదులయందు ప్రతిపదమందును, ఈమూడు సంసారకలాప మగుటచే నియతముగానుండును. ఆ చంద్రాదులవలెనే చంద్రాద్యాకారముగా భాసించు అఖండపదమైన ప్రకృతి పర్యాయ పృథివీరూపమును(చంద్రాగ్నులు గుణత్రయమయ మైన ప్రకృతికి పర్యాయమైన పృథివియొక్క విలాసరూపులు అని వివేకము) ప్రకృతి గుణత్రయసమష్టిరూపము గనుక అఖండపదమగును.. ఈ పదము గూడ ప్రతిపదమందు చంద్రాదిపదమువలెనే ఉన్నది. ఆ ప్రకృతిరూపపదమునకు విశ్రాంతిస్థానమైన ఆకాశరూపస్వాత్మతత్త్వము ప్రతిదశ యందు నియతముగా నుండునదే. ఏ దశలకు అంగదశా పంచకనైయత్యము చెప్పబడెను. దశలయందు నియతములైన ఈ అంగదశలకు తిథులతో సమానసంఖ్య యని తెలిసికొన వలెను.

భేదావిభేదసమతా తనుభి స్సుషుప్తిః
స్వప్నప్రజాగర పదై స్త్రిగుణకృతాభిః
పృథ్వ్యాదిఖాంత తిథిభి ర్నను శుక్లపక్షః
కృష్ణస్తు జాగర పదాదిక తన్నివృత్త్యా ॥ ౨౫

భేదము, అభేదము తదుభయము సామ్యస్వరూపములైన సుషుప్తి, స్వప్నప్రజాగరలచేత త్రిగుణీకృతములైన పృథివ్యాది ఆకాశాంత దశారూపములగు ఐదుతిథులచేత శుక్లపక్షమగును. తుర్యదశయందు జాగ్రదాది ప్రవాహముచేత ఆ తిథులకు నివృత్తి రూపాంగీకారముచేత కృష్ణపక్షమగును. ఈరీతిగా సిద్ధుల సాంప్రదాయికమైన కాలవివేకమును యోగమందు నిలిపినదృష్టిగల పురుషునకు కాలపంచకత్వము సిద్ధించును.

దేహాత్మికా ప్రకృతిరేవ పరావిమర్శా
స్సైవ ప్రవృత్తి-వినివృ త్త్యుభయాది భూతా
వాగర్థమిశ్ర వపురిద్వనలార్య మత్ర
వ్యైకైక యుక్త్రిపుటికా నవమూర్తి రేకా । ౨౬

మహాప్రకృతిరూపిణి యగు పరారూప విమర్శశక్తి యొక్క ప్రతిబింబరూపమైన శ్రీచక్రమను విశేషరూపములైన అంగములు నవసంఖ్యాకములగుటచే నవచక్రసమవాయ రూపమని చెప్పుచున్నారు. పరాశక్తి దేవరూపిణి, ఇందుచే

త్రిపురసుందరికి శరీరచక్రమే ముఖ్యము. ప్రకృతి స్వరస్రవవహణలక్షణము గలిగిన పరాప్రాగ్రూపిణీ. ఈప్రకారము ప్రకృతియని, పరావాక్కని, చెప్పబడినది విమర్శశక్తియే. ఆవిమర్శ శక్తియే ప్రవృత్తి, నివృత్తికూప సంసారద్వయమునకు కారణభూతురాలు. ప్రకృతియొక్క విలాసరూపము గనుక సర్వసంసారము ప్రకృతిమూలకము. కేవల పరావాగ్రూప మగుటవలన శబ్దరూపమే కాదు, అర్థరూపము, మిశ్రరూపము కూడ అగును. సమస్త వస్తువులకు శబ్దమే మూలము గనుక శబ్దమందంతర్భావము. ఇట్టిది త్రిపురేశ్వరీ త్రిపుటయనప్రమేయ, ప్రమాణ ప్రమాతృసముదాయ లక్షణమైనది. చంద్రాగ్ని సూర్యులయొక్క త్రయముచేత ప్రత్యేకము కూడుకొన్నట్టిది. అనగా ప్రత్యేకము. ప్రవృత్తిరూపుడగు చంద్రునితో, నివృత్తి రూపుడగు అనలునితో కూడుకొనినది. ప్రమేయాది పుర త్రయీస్వరూపురాలగుచు యథార్థముగా విశ్రాంతిదశ యందు అద్వితీయురాలైనను, నవసంఖ్యాక స్వరూపభేదము కలది. జడమగుట వలన ప్రమేయరూపమగు చతుర్దశా రాత్మక సుషుప్తి పురము విసర్గప్రాధాన్యము. బిందు ప్రాధాన్యమువలన ఉభయప్రాధాన్యము, ప్రమాతృరూపమగు అష్టారాత్మక స్వప్నపురము కలదు. ఇట్లు నవచక్రవివేకము. ఈ చక్రము అయాదశారూపముచే నవవిధముగా ప్రకాశించు త్రిపురేశ్వరి బింబ మని యభిప్రాయము.

చైతన్యతా చ జడతా చ విమర్శచితోః
తుల్యా యదిన్ద్వనలయో రుభయం తదిచ్ఛా
స్యాత్కర్మభావ గళితం తు మిథోజడత్వా
జ్ఞానం తయో స్సమపదం చ తథా ద్విరూపమ్। ౨౭


శివుని సగుణస్వరూపమైన ప్రకృతినే ఉత్కృష్టముగ ఉపాసింపవలసిన దనుభావనచేత నవచక్రేశ్వరినిగా చెప్పి ఆ ప్రకృతికి చైత్యత్వప్రసిద్ధిచే ఉపాసించుటకు అనర్హమను శంక కలిగించుచున్న జడత్వప్రవాదమును తొలగించువారై చెప్పుచున్నారు. విమర్శప్రకాశలకు చైతన్యమును, జడత్వమును సమానము. రెంటికి ప్రత్యేకముగా చైతన్యము, జడత్వము సంభవించునని చమత్కారము. ఈ చమత్కార మన్యోన్య వ్యాప్తిచే వచ్చినది. వ్యాపకత్వమే చైతన్యము. వ్యాప్యమే జడము. రెంటికిని వ్యాపకత్వము. వ్యాప్యత్వము కలుగు చుండగా చిదచిద్భావ చమత్కారమును నిర్విశేషముగా అంగీకరింపవలెనని భావము. ఈ ప్రకాశవిమర్శద్వయమును ఇచ్ఛాజ్ఞానక్రియలే గాన విమర్శకును అజడత్వప్రతిపాదన మందు హేతువును చెప్పుచున్నారు. ఒక కారణము వలన చంద్రాగ్నులయొక్క ద్వయము. ఆ ప్రకాశవిమర్శలకు ఇచ్ఛఅగును. (ఆ ప్రకాశకు ఒకప్పుడు వ్యాపకత్వమందు అనలుడు ఇచ్ఛయగును. ఒకప్పుడు వ్యాప్యత్వమందుచంద్రుడు ఇచ్ఛయగును. విమర్శకును అప్రకారమే. విమర్శకు చంద్రుడే

ఇచ్ఛ అని శంకించదగదు. ఆ విమర్శకు వ్యాపకదశయందు తదిచ్ఛయైన చంద్రునకు అగ్నివైభవము వచ్చుటవలన అగ్నిత్వమే. ప్రకాశయొక్క ఇచ్ఛయైన అగ్నికి తద్వ్యాప్య దశయందు చంద్రజాడ్యము ప్రాప్తించుటచే ఇందుత్వమే. ఈ ప్రకారము ప్రకాశవిమర్శలకు వ్యవహారపదమందు స్వరూపమైన అనలేందుద్వయముయొక్క అన్యోన్యము అభిలషింపదగిన ఇచ్ఛారూపముచేత ప్రత్యేకము జడాజడత్వమును చెప్పి అన్యోన్యము కర్తృకార్యరూపముచేత జడాజడత్వమును చెప్పుచున్నారు. పరస్పరము జడమగుటవలన వ్యాపింపబడుచున్నది. కర్తచేత కర్మ వ్యాపింపబడును. అందుచే పరస్పరము గ్రసితమగుచు, కర్మ అగును కర్త కూడ నగునని యర్థము. ఆ రెంటియొక్క సమానపదము అన్యోన్య విషయమగుటవలన తుల్యరూపమైనది. అటువంటి జ్ఞానము కూడ ఆ ప్రకారమే రెండురూపములు అగుచున్నది. అన్యోన్యము జ్ఞాతఅగును. జ్ఞానము కూడ అగునని యర్థము ఈ ప్రకారము విమర్శప్రకాశలకు ఇంద్వనలముల అభిలషింపదగిన ఇచ్ఛాభావమందు, కార్యకర్తృభావమందు జ్ఞాతృజ్ఞేయభావమందు, పరస్పరము విశేషములేకుండ ప్రకాశతత్త్వము అజడమని, విమర్శతత్త్వము జడమని, దురాగ్రహము వివేకహీనతను ఆపాదించునని యర్థము.

పక్షద్వయేపి పరివృత్తి వశాత్త్రియాణా
మిచ్ఛాదిక త్రితయతా ప్రతిధామ ధామ్నాం

మత్స్వత్ర వృత్తిషు చ కారణ కార్యతాస్య
బిందుక్షయో ర్మ బ భయోః ప ఫ వర్గయోశ్చ॥ ౨౫

ఖండత్రయాత్మకమైన మాతృకామహామంత్రము యొక్క ప్రతిఖండము ఉభయపక్షావర్తముచేత మడావర్తమును పొందగా ఖండములకు అన్యోన్యము ఆదిమధ్యాంతత్వము సహజమైనపుడు, అన్యోన్యకార్యకారణభావ చమత్కారము. చక్రాకారత కలుగునని ఈ రహస్యమును చెప్పుచున్నారు. మూడు పదములలో(అనగా మంత్రఖండములలో) పక్షద్వయమందును(అనగా దక్షిణతః వామతః)ఆవృత్తివశము వలన ప్రతిపదము ఇచ్ఛాత్వము, జ్ఞానత్వము, క్రియాత్వము అగును.ఏ ఖండమునగాని ప్రారంభించిన దానికి ఇచ్ఛాత్వము, మధ్యదానికి జ్ఞానత్వము, చివరదానికి క్రియాత్వము, అని వివేకము. ఈఖండత్రితయమందు ఆరైనప్రవృత్తులయందుస్వరవర్గయందున్న బిందువునకు వ్యాపకవర్గయందు సన్నివేశము గల్గిన క్షకారమునకు వ్యాపకవర్గయందు సన్నివేశము కల్గినమకారమునకు స్పర్శవర్గయందు సన్నివేశము గల్గిన బకార,భకార, యుగళమునకు, స్పర్శవర్గయందున్న పకార, ఫకారయుగళమునకు, స్వరవర్గయందున్న విసర్గకును అన్యోన్యము కార్యకారణభావము కలదు. ప్రతిఖండము హృదయప్రదేశము నుండి ప్రాణమువలె ఆవర్తోదయమగును. ప్రతిఖండమునకు



హృదయప్రదేశమందు బిందువిసర్గలుండును. స్వరవర్గ యొక్క ఉదరమందు అం అః అను బిందువిసర్గ లుండును. స్పర్శవర్గముయొక్క ఉదరమందు చతురస్రచక్ర సన్నివిష్టము లైన ప్రకృత్యహంకారబుద్ధి మనః ప్రతిపాదకము లైన ప, ఫ బ, భలలో విసర్గ స్థానీయ మ, ప ఫ లు, బిందుస్థానీయములు. బ, భ లు వ్యాపకవర్గయొక్క ఉదరమందు మకార, క్షకార ములు విసర్గబిందుస్థానీయములు. ఇట్లుండ స్వరములయందు బిందువు ప్రారంభించి ప్రతిలోమావర్తముచేత వ్యాపకవర్గ యందున్న క్షకారపర్యంతము ఆవర్తము. అపుడు బిందువు కారణము, క్షకారము కార్యము. క్షకారమును ప్రారంభించి అనులోమావర్తముచేత బిందుపర్యవసానమందు క్షకారము కారణము. బిందువు కార్యము. స్వతోదరగతమైన విసర్గ ప్రారంభించిన స్పర్శోదరగతమైన ప ఫవర్గరూపవిసర్గాంతము, అనులోమావర్తమందు స్వరవర్గయందున్న విసర్గకారణము, ప ఫకారరూపవిసర్గ కార్యము. ప ఫరూపవిసర్గతో ప్రారంభించిన స్వరస్థవిసర్గాంతము ప్రతిలోమావర్తమందు ప ఫవిసర్గ కారణము. స్వరస్థవిసర్గ కార్యము స్పర్శోదరగతమైన బ భ వర్గరూపమైన బిందువుతో ప్రారంభించి అనులోమముచేత వ్యాపకవర్గోదరస్థ మకారబిందుపర్యంతము ఆవర్తమైనపుడు బభరూపబిందువు కారణము. బభరూపబిందువు కార్యము. ఈ ప్రకారము వివేకము. ఇచట బిందుక్షకారములకు బిందుత్వము శుద్ధము. విసర్గ ప ఫవర్ణయుగ్మమునకు విసర్గ

త్వముశుద్ధము. బభవర్ణయుగ్మ మకారములకు సాంకర్యము చేత బిందుత్వము, విసర్గత్వమని సాంప్రదాయికోపదేశము. ప్రమేయ, ప్రమాణ, ప్రమాతృ, ఖండములలో ప్రతిఖండము నకు మూలత్వాభ్యుపగత సిద్ధాంతము సిద్ధులచేత అనుభవానురోధముచే అంగీకరింపబడినది. అనుభవము ఇట్లే ఘటపటాది స్ఫురణము, చక్షురాది స్ఫురణము, ప్రమాతృస్ఫురణము అను వాటిని భావించి క్రమముగా అనుభవింపబడును. అందు ఒకరు ఘటస్ఫురణమును ప్రధానముగా తలంతురు. ఇంకొకరు ఇంద్రియస్ఫురణము వేరొకరు ప్రమాతృస్ఫురణను ఇట్లు వారి వారి ప్రతిభయందు వ్యవస్థాపితమైన సిద్ధాంతత్రయము ప్రతిషేధవిషయ మగుచుండగా సిద్ధసిద్ధాంతము ప్రకాశవిమర్శ చమత్కారభూతమైన ఘటపటాదిస్ఫురణయందు సిద్ధాంతత్రయసమిష్టిగనే చెప్పుచున్నదని వివేకము.

చంద్రాగ్ని విశ్రమణయో స్స్వరయాది ధామ్నో
ర్విశ్వస్య బీజదశయోః ప్రథమే పదే చిత్
చైత్యే నిమజ్జతి పరత్ర చితౌ తు చైత్య
మేత త్సమస్త ముభయో ల్లసితే తు భానో। ౨౯

చైత్యమందు నిమగ్నమైన చిత్స్వరూపము గల్గిన చతుర్దశారస్వరూపమగు సుష్ప్యాత్మకమైన శాక్తేయమగు స్వరఖండమును ప్రధానముగా పూజించుట శాక్తసిద్ధాంతము. చిత్తునందు నిమగ్నమైన చైత్యస్వరూపమునుకల్గిన అష్టారాత్మక

మగు స్వప్నాత్మక శివసంబంధవ్యాపకఖండమును ప్రధాన ముగా పూజించుట శైవసిద్ధాంతము. చతురశ్రగర్భిత దశార ద్వయవిన్యాసము కల్గిన జాగ్రదాత్మక స్పర్శఖండమునకు పశుదశ అను శంకచేత ప్రధానముగా పూజించుట అవివేక జనము. ఇది ఉపేక్షావిషయమగునని ఆ ఖండమునే ముఖ్య ముగా పూజించుటయందు ఔచిత్యము సాంప్రదాయికమని సూత్రచతుష్టయముచేత చెప్పుచున్నారు. చంద్రాగ్ను లకు విశ్రాంతిస్థానములైన స్వరవర్గవ్యాపక వర్గాత్మక పదములకు విసర్గమైన చంద్రునకు విశ్రాంతిస్థానము స్వరవర్గ పదము. బిందురూపమగు అగ్నికి విశ్రాంతిస్థానము వ్యాపక వర్గపదము. స్వరవర్గయందు చిత్తుయొక్క నిగరణముచే చైత్యమున కేశాధిపత్యము. వ్యాపకవర్గయందు చైత్యము యొక్క నిగరణముచే చిత్తునకు ఏకత్రతత అనిభావము. ప్రపంచముయొక్క బీజదశలలో చైత్యము విశ్రమచిద్విశ్రమ పదములకు ప్రత్యేకము విశ్వబీజత్వము. విశ్వము విమర్శ మయముగను, ప్రకాశమయముగాను అనుభవమువలన తెలియనగును. స్వరపదమందు చిత్తు చైత్యమందు మునిగి పోవును. చిత్తుయొక్క దర్శనము లేదు. వ్యాపకవర్గపదమందైతే చైత్యము చిత్తునందు మునిగిపోవును. చైత్యము కనబడదు. చిచ్చైత్యములరెంటికి ఉల్లాసరూపమైన స్పర్శఖండమందైతే ఈ చిచ్చైత్యములు రెండను సమముగానుండును. చిచ్చైత్య

ములు రెండును అన్యోన్యము అని గీర్ణస్వరూపముగుచు కలిసి కనబడుచుండును. శివశక్తుల ఇద్దరికి దర్శనస్థానముగాన, భాను రూపమైన జాగ్రచ్చక్రమే ప్రధానముగా ముందు పూజనీయ మని వివేకము.

ఇందౌ చ హవ్యభుజి చో దరసీమ్ని యుక్త్వా
చ్చక్రద్వయం చిదచిద భ్యవమర్దరూపం
బింబద్వయో ర్యుగళమేత దశీత భానో
ర్బింబస్థలే హి చతురస్రతయా సమస్తమ్ ॥ 30

చతుర్దశారచక్రమందు గర్భితమైన చిత్స్వరూపముగల చైత్యము అష్టారమందు గర్భితమైన చైత్యస్వరూపము గల చిత్తు (అనగా ఈ చక్రద్వయాధిష్ఠాతృభూతమగు దేవతా యుగళము)దశారద్వయమునకు అధిష్ఠాతృభూతమైనచతురస్ర చక్రమందు కలిసికొనెను. అందువలననే ఈ చక్రమునకు చతురస్రభావమనినారు. చతుర్దశారచక్రమందు అష్టారచక్ర మందును బింబస్థలమందు రశ్మిచక్రమధ్యయందు బింబచక్ర స్థితిగనుక ఏ చక్రద్వయము కలదు. (అనగా ప్రతిచక్రము యొక్క ఉదరమందు చక్రద్వయము కలదని యర్థము.) చతు ర్దశారముయొక్క ఉదరమందు అష్టదళ, షోడశదళాత్మకమైన చిచ్చైత్యరూపచక్రద్వయము. అష్టారముయొక్క ఉదరమందు త్రికోణబిందురూపమైన చైత్యచిదాత్మక చక్రద్వయము. ఆ చక్రద్వయమెట్టిదన, చిచ్చైత్యములయొక్క అన్యోన్యక్రమణ

రూపమైనది. చతురశ్రారమందు షోడశదళాత్మకమైన చైత్య చక్రముచేత అష్టదళాత్మక చిచ్చక్రాక్రమణము. అందు వలననే షోడశదళమునకు బాహ్యమందు రశ్మిరూపముగా అష్టదళముయొక్క అవస్థానము. అష్టారమందు బిందు రూపచిచ్చక్రముచే త్రికోణాత్మక చైత్యచక్రముయొక్క ఆక్రమణము. అందువలననే బిందువునకు బాహ్యమందు రశ్మిరూపముగా త్రికోణముయొక్క అవస్థానము. ఈప్రకార ముగా నున్న అష్టదళ షోడశదళాత్మక త్రికోణబింద్వాత్మక చక్రద్వయముయొక్క యుగళము కలిసిచతురూపమైనది. సూర్యునియొక్క దశారద్వయముయొక్క ఉదరమందు చతురస్రరూపముచేత కలిసికొని యున్నది. అష్టదళ, షోడశ దళ, త్రికోణబిందురూపమైన చక్రచతుష్టయము చతురస్ర మందు చతుష్కోణ రూపముగా నున్నది. అందుచే చతు రస్రము ప్రాధాన్యముగా పూజింపవలసినదని నిష్కర్ష.

తస్మా చ్చతుష్పద మిదం చతురశ్రబింబం
చిచ్చైత్య నిర్ఝర సరిద్యమునా ప్రయాగః
అర్చ్యం భవేత్ప్రథమతోఽథ తదంగభూత
చిచ్చైత్య చక్రయుగళం త్వితి పూర్వత స్తత్ ॥ 39

చతురశ్రచక్రము పైనచెప్పిన ఉపపత్తి చేత ముందుగా పూజించుటను దృఢపరచుచున్నారు. పైసూత్రమందు చెప్పిన ఉపపత్తివలన అంగాంగిరూపముతో ఉన్నటువంటి దేవతా

చతుష్టయముయొక్క సమవాయస్థలమైన ఈ చతురశ్ర బింబము చిచ్చైత్యములను భాగీరథీ, యమునలయొక్క సంగమస్థానమైన పుణ్యతమమగు తీర్థవిశేషము. చిత్తు స్వచ్ఛమైనది గాన ధావళ్యముచేత భాగీరథీసామ్యము. చైత్యము సంసారరూపమగుటచేత కళంకితమైనదిగాన నైల్యముచేత యమునా సామ్యము. ప్రయాగ యనగా గంగాయమునల యొక్క సంగమరూపమైన పుణ్యతమమగు తీర్థవిశేషము. చతురశ్రబింబముకూడ ఆప్రకారమే పుణ్యతమమైనది.అచట నిమజ్జనముచే అపుడే దేవతాభావ మేర్పడును. ఆ ప్రకారము నిరూపింపబడినది. ముందుగా పూజింపదగినది అగును. చతురశ్రమమును పూజించిన తర్వాత ఆ చతురశ్రచక్రమునకు అంగభూతములైన అష్టార, చతుర్దశారములయొక్క యజన మని ఆ చతురశ్రచక్రము, ప్రముఖముగా కల్పింపబడినది. అనగా పురత్రయాత్మకమగు శ్రీచక్రమందు చతురశ్రమే ముందుగా పూజింపవలసినదను ఉపదేశముకొరకు చక్రము యొక్క ప్రముఖపదమందు సర్వచక్రవ్యాపకస్థము గాన బాహ్యపదమందు కల్పించబడినది. చతురశ్రచక్రముయొక్క నైసర్గికస్థితి అయితే, చతుర్దశార, అష్టారమధ్య దేశమందు ముందుగా పూజింపవలెనను ఉత్పాదన కొరకు ఆ చక్రములకు వ్యాపకత్వేన అభిమతమైన బాహ్యస్థలమందు సన్నివేశను చూపబడిన దవిభావము. చతురశ్రచక్ర మనగా దశార

ద్వయమునకు ఉపలక్షణము. రశ్మిచక్రములేకుండా బింబచక్ర ముండుట అనుపపన్నము.

అంతస్థ మేవ చతురశ్ర ముదర్కభేందో
రర్కాత్మకం చిదచిదుద్భవ మేత దంగమ్
ఏవం చ సత్యపి జడాజడ సార మేత త్త్వా
గేవ పూజ్యమితి పూర్ణపదే కృతం తత్ ॥ 3౭

చతురశ్రముచేత ఉపలక్షితమైన జాగ్రచ్చక్రము యొక్క బహిఃసన్నివేశ శిష్యవ్యుత్పాదనకొరకే. వుత్పన్నుడు ఈ కల్పనను అనుసరించుచు మధ్యనున్న చతురశ్రచక్రమే ప్రధానదృష్టిచేత ముందుగా పూజింపవలసినదను సిద్ధికొరకు బాహ్యమందు సన్నివేశమును కల్పించినారు. వాయమును పరిహరించుచున్నారు. దశారద్వయముయొక్క ఉదరమందు నియతసన్నివేశము గలిగిన చతురశ్రచక్రము అష్టార చతుర్దశారములచేత ఉపక్షితములైన అగ్నిచంద్రులయొక్క మధ్యయందే కలదు. ఏ వశారముచేతనై యత్నము చెప్పబడినది, గాని బహిర్దేశమందు దాని సన్నివేశము శంకింప పనిలేదు. చిదచిత్తులవలన ఉద్భవమైనది. ఈ అగ్నిచంద్రులకు అంగమైనది. చతురశ్రము భానురూపము. భానుడు అగ్నిచంద్రులకు అంగము, అగ్నిచంద్రాధీనమైన, సిద్ధికలవాడు. కానఈ రీతి చతురశ్రము అంగమైనను, చంద్రాగ్నితత్త్వముల యొక్క సారభూతమైన చతురశ్రరూపమైన అంగము. ముందుగానే

పూజింపదగిన దను వృత్పాదనకొరకు ఆ చతురశ్రచక్రము వ్యాప్తిస్థలమందు అనగా బాహ్యదేశమందు, సన్నివేశితమై నది. అదిసిద్ధునిచేత'నని అధ్యాహార్యము. ఎవరు మూలాంయు రాపేక్షయా మధ్యనున్న బీజమును వలె చతురశ్రోపలక్షిత మైన మధ్యచక్రమునే ఉపాసింపదగిన దని తలంతురో, వారు చతురశ్రమము మధ్యనున్నప్పటికిని, బీజప్రాధాన్యదృష్టిచే ముందుగానే అర్చింతురు. ఎవరు ఈస్థలమందు అవ్యుత్పన్నులో వారిని గురించియే చతురశ్రచక్రమునకు ఈ బహిస్సన్నివేశ రూపకల్పన. చక్రమందున్నట్లుగనే వ్యాఖ్యను చేసినపుడు ప్రత్యవాయము లేదని తాత్పర్యము.

ఇక అష్టదళ, షోడశదళములకు చతుర్దశారమధ్య యందే సన్నివేశము అయితే చతురశ్రమునకు ఉత్తరభాగ మందు ఆ రెంటియొక్క కల్పన. చతురశ్రయజనానంతరము చతుర్దశార, అష్టారములు అర్చనచేయదగినది. చతురశ్ర మన్నప్పుడు దశారత్వయమునకు ఉపలక్షకమే. చతుర్దశారో పలక్షకత్వముచేత షోడశదళము, అష్టారోపలక్షకముగా అష్ట దళముకూడ శిష్యులయొక్క వ్యుత్పాదనకొరకు బాహ్య మందు కల్పింపబడినవని తెలియవలెను. సుషుప్తి జాగ్రత్స్వ ప్నాత్మకమైన చక్రత్రయమును ప్రత్యేకము ప్రధానముగా పూజింపవచ్చును. ఆ త్రయమందు చతుర్దశారాత్మకమైన సుషుప్తిచక్రముయొక్క వ్యాప్తిస్థలమందు అనగా బహిర్దేశ

మందు స్థితిచేత ప్రాధాన్యము తోచుచుండును. విలోమ సంప్రదాయమును బట్టి అష్టదళాత్మక స్వప్నచక్రము ప్రధాన మనిపించును. తదుభయమధ్యపతితమైన జాగ్రచ్చక్రమునకు బీజనివేశన్యాయము వలన, ఎవరు ప్రధానమని ఎంచెదరో, వారికి జాగ్రత్సుప్తి స్వప్నోపలక్షితములైన చతురస్ర, షోడశదళ, అష్టదళముల బహిః సన్నివేశ కల్పనను అనుసరింప నక్కరలేదు. ఎవరీ విషయములో అవ్యుత్పన్నులో, వారిని గురించి జాగ్రచ్చక్రము ప్రధానమని బాహ్యమందు చతురస్రాది చక్రత్రయమును సన్నివేశ వశమున చూపించినారు. కావున ఈ కల్పన వ్యుత్పాదనమాత్ర పరమైనది. సన్నివేశ కల్పనను గుర్తించిన సాధకులచే చతుర్దశారపర్యంతమే శ్రీచక్రమందు సుషుప్త్యాది చక్రత్రయసంచారము చేయదగినది.

ఇతి పరమరహస్యం మాతృకార్థస్వరూపం
స్ఫుటపదముపద ముపదిష్టం శ్రీచక్రరాజాభినీతమ్ ।
లగతి యదయ మర్థః శక్తివిద్ధేఽన్తరంగే
న తు పునరపరత్ర ప్రత్యవాయో న చాత్ర ॥ 33

ఇతి శ్రీస్వతంత్రానందనాథ విరచిత శ్రీమాతృకాచక్రవివేకః సమాప్తః

పరమరహస్యమైనది శ్రీమాతృకాచక్ర స్వరూపము. శ్రీచక్రరాజమున గల భావమును స్ఫుటముగా ఈ రీతిన ఉపదేశించినారు. శక్తివిద్ధులు అంతరంగమున ఈ అర్థము బాగుగా నాటుకొనినచో ఎట్టి ప్రత్యవాయము కలుగజాలదు.

ఇది శ్రీస్వతంత్రానందనాథ విరచితమగు శ్రీమాతృకాచక్ర వివేక మందలి తురీయవివేకమను ఐదవ స్కంధమునకు ఆంధ్రవివృతి.


విమర్శానందనాథేన విరజానందపుత్రేణ
మాతృకాచక్ర వివృతౌ
స్కంధోఽయం పంచమః స్ఫుటః।


స్వతంత్రానందనాథేనరహస్యం మాతృకాచక్రస్య
స్కంధేషు పంచమేష్వేవసమగ్రం ప్రతిపాదితమ్।

శివానందమునినాచ దేశికాదేశవర్తినా
వ్యాఖ్యాతమిద మపూర్వం
గ్రంథోఽయం పూర్ణతాగతా.

విరజానంద దేశికైః ఉపదిష్ట రహస్యకమ్
విమర్శానందనాథేన ఆంధ్రీకృతం యథామతి.

శ్రీ స్వతంత్రానందనాథ విరచితమగు శ్రీమాతృకాచక్ర
వివేకమునకు ఆంధ్రవివృతి సమాప్తము





సుందరయ్య గ్రంథాలయ
8751

మన్యుసూక్తము 6-00

పరిష్కర్తలు : కూర్పరులు

బ్రహ్మశ్రీ పోతుకూచి శ్రీరామమూర్తి
బ్రహ్మశ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

మన్యుసూక్తము ఋగ్వేదాంతర్గతము. "నమస్తే రుద్రమన్యవే" అనుచు రుద్రాధ్యాయము ఆరంభమగుచున్నది. కావున మన్యుదేవత రుద్రుడనియు, రుద్రాంశ సంభూతు డగుటచే శ్రీఆంజనేయస్వామియు మన్యుదేవతయనియు తెలియనగును. మన్యుసూక్తము పారాయణము, మన్యుసూక్తముతో రుద్రాభిషేకము, ఆంజనేయస్వామికి అభిషేకము చేయుటయు ప్రసిద్ధముగానున్నది.

మన్యుసూక్త పారాయణము వలన సకలారిష్టములు తొలిగి, అంతశ్శత్రు, బాహ్యశత్రువులను జయించి సుఖశాంతులను కలిగించును.

మన్యుసూక్తముతో పూజావిధానమును, శివ, ఆంజనేయ అష్టోత్తరశత నామములను, హనుమన్మంత్రముతో పాదర్చ, అర్ధర్చ, పూర్ణర్చలుగా విభజించి ఉపాసకులకు పారాయణోక్తముగా ఈకల్పము రూపొందింపబడినది.

ఈ మన్యుసూక్తమునకు సాయణులు ఆదిభౌతికపరముగాను, పృథ్వీధరాచార్యులు ఆధ్యాత్మికపరముగాను భాష్యములు వ్రాసిరి. భాష్యములు ఆంధ్రానువాదముతో కలవు.

ఈ మన్యుసూక్తము సాధక. ఉపాసకులకు కల్పవృక్షము వంటిది.

షరా:- రు. 11-00లు పంపిన రిజిష్టరు పోష్టులో పంపబడును. వి. పి. పి పద్ధతి లేదు. కొలది ప్రతులు మాత్రమే కలవు.

సాధన గ్రంథ మండలి, తెనాలి - 522 201